www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 31-3-2024 | పేజీలు: 14+ 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 64 సంచిక (Issue) : 346 | శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: షష్ఠి రా. 9.32 తదుపరి సప్తమి; నక్షత్రం: జ్యేష్ఠ రా. 10.57 తదుపరి మూల; వర్జ్యం: లేదు; దుర్ముహూర్తం: సా. 4.48-5.37; అమృతఘడియలు: మ. 1.49-3.29; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.14; సూర్యాస్తమయం: 6.25 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

భారతరత్నగా పీవీ

- పీవీ తరఫున స్వీకరించిన కుమారుడు ప్రభాకర్ రావు
- దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసిన రాష్ట్రపతి
- మరో ముగ్గురికీ ప్రదానం.. స్వీకరించిన కుటుంబీకులు
- నేడు అద్వాణీకి ఆయన నివాసంలో అందజేత 2
- పీవీ సేవలను దేశ ప్రజలంతా గౌరవిస్తారు: ప్రధాని మోదీ



పీవీ తరఫున పురస్కారం స్వీకరిస్తున్న కుమారుడు ప్రభాకర్ రావు

ట్యాపింగ్ దొంగలు!



చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడమే కాకుండా న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ నిత్య కృత్యం అయింది.

సంఘ విద్రోహులు, దేశ ద్రోహులు, టెర్రరిస్టులు, తీవ్రవాదుల ఫోన్‌లను చాటుగా వినడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తుంటాయి. ప్రభుత్వాలు సమాజ హితం కోసం ఈ పని చేసేవి. కాలక్రమంలో... మరీ ముఖ్యంగా అటు కేంద్రంలో, ఇటు తెలుగు రాష్ట్రాలలో రాజకీయ ప్రత్యర్థుల ఫోన్‌లను ట్యాప్ చేయడం సర్వసాధారణ విషయంగా మారిపోయింది. ఇందుకు న్యాయమూర్తులు కూడా మినహాయింపు కాదు.

ఆంధ్రాకు చెందిన కొంత మంది వైసీపీ ముఖ్యులు కూడా నన్ను కలిసేవారు. అయితే వారు తమ వెంట ఫోన్లు తెచ్చుకొనేవారు కారు. అదేమని ప్రశ్నిస్తే 'మా ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి' అని చెప్పేవారు. ఒక సందర్భంలో మా కొలీగ్ ఒకరు నాకు ఫోన్ చేసి, 'నిన్న రాత్రి ఫలానా వ్యక్తి మీతో ఫేస్‌టైం ద్వారా మాట్లాడారా?' అని అడిగారు. నేను ఔనని చెప్పగా, 'మీ కదలికలన్నీ ఏపీ ప్రభుత్వం గమనిస్తోంది. జాగ్రత్త!' అని హెచ్చరించారు.

నేను ఎక్కడ ఉన్నదీ, ఎవరిని కలుస్తున్నదీ, ఎవరితో మాట్లాడుతున్నదీ తెలుసుకొని జగన్ అండ్ కో ఏం చేస్తారో తెలియదు. నేనేమీ సంఘ విద్రోహ చర్యలకు పాల్పడటం లేదు కనుక నా ఫోన్ నుంచి స్వేచ్ఛగా మాట్లాడతాను. ముఖ్యమంత్రులను కూడా విమర్శిస్తుంటాను. ఇతరులు తమను ఏమి తిడుతున్నారో తెలుసుకుంటే ముఖ్యమంత్రులకే మనశ్శాంతి ఉండదు కదా!

కొత్త పలుకు ఆర్కే విశ్లేషణ 4లో..



ప్రొద్దుటూరు ప్రజాగళం సభకు హాజరైన జనం, మాట్లాడుతున్న చంద్రబాబు

తొలి సంతకం

మెగా డీఎస్సీపైనే

గాడితప్పిన పాలనను దారిలో పెడతా

- ఒక డ్రైవర్‌లా మిమ్మల్ని గమ్యం చేరుస్తా
- జగన్ బెండు తీసే ట్రెండ్ వచ్చింది
- ఆయన్ను పులివెందులలోనే నమ్మడం లేదు
- నువ్వు గోలీలాడుకునేటప్పుడే, మీనాన్న కంటే ముందే ఉమ్మడి ఆంధ్రకు నేను సీఎంను
- నువ్వు అప్పుచేసి ఇస్తే.. నేను సంపాదించి ఇస్తా
- పోలీసులు ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాలి
- ప్రొద్దుటూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తి 'ప్రజాగళం'లో చంద్రబాబు

నా వయసు గురించి జగన్ మాట్లాడుతున్నాడు. నాలా ఎండలో రెండు గంటల పాటు మాట్లాడితే నీ కథేంటో తేలిపోతుంది. అలాగే నా చదువు గురించి మాట్లాడుతున్నాడు. నేను శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీలో ఎంఏ ఆర్థికశాస్త్రం చదివా. నువ్వు ఎక్కడ చదివావ్? జగన్ రహస్య యూనివర్సిటీలో చదివాడు. ఇలాంటి ఫేక్ ఫెలోస్ నా గురించి మాట్లాడితే బాధేస్తోంది. - చంద్రబాబు

కడప/నాయుడుపేట/శ్రీకాళహస్తి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): 'ఏటా జాబ్ క్యాలెండర్ తీసుకొస్తా'నని నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్ రెడ్డికి డీఎస్సీ గురించి మాట్లాడే అర్హతే లేదు. 14ఏళ్లలో సీఎంగా 8సార్లు డీఎస్సీని తీసుకొచ్చా. ఈసారి తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైలు పైనే

మిగతా 12వ పేజీలో...

లోకేశ్‌కు జెడ్ కేటగిరీ

- నేటి నుంచి సీఆర్‌పీఎఫ్ కమాండోలతో రక్షణ
- ఆయుధాలతో రానున్న 33 మంది సిబ్బంది
- కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం 2

వలంటీర్లకు ఈసీ చెక్!

వారితో పింఛన్ల పంపిణీ వద్దు

ఎన్నికల విధుల నుంచీ దూరం పెట్టండి

- ఏ పథకాలూ పంపిణీ చేయించొద్దు
- ప్రభుత్వోద్యోగులతో అమలు చేయించండి
- వలంటీర్ల వద్ద ఉన్న ట్యాబ్, మొబైల్ కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయించాలి
- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం



అమరావతి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): వలంటీర్లతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలని మరోసారి స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను పెన్షన్ పంపిణీ కార్యక్రమం నుంచి దూరం పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు వెల్లడించారు. వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ఎటువంటి పథకాలు, పింఛన్, నగదు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఎన్నికల సంఘం సీఈవోకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు

మిగతా 11వ పేజీలో...

విపక్షంపై విషం చిమ్మండి 11

- టీడీపీ ఫిర్యాదు వల్లే పింఛన్ల పంపిణీకి దూరం చేశారని చెప్పండి
- వలంటీర్లకు వైసీపీ ఆదేశాలు.. ఇంటింటికీ వెళ్లిచెప్పాలని హుకుం

డీఎస్సీ పరీక్షలు వాయిదా

- టెట్ ఫలితాలు కూడా కొత్త ప్రభుత్వంలోనే
- కోడ్ ముగిసేవరకూ వాయిదా వేయాల్సిందే
- ఆదేశించిన కేంద్ర ఎన్నికల కమిషన్: మీనా

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అనుకున్నంతా అయ్యింది. ఐదేళ్ల కాలయాపన అనంతరం జగన్ ప్రభుత్వం హడావుడిగా జారీ చేసిన టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు మధ్యలోనే ఆగిపోయాయి. నిరుద్యోగులను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందే ఉద్దేశంతో సరిగ్గా ఎన్నికలకు ముందు సర్కారు వీటిని జారీ చేసింది. అయితే పరీక్షలు సజావుగా

మిగతా 11వ పేజీలో...



కాంగ్రెస్ హామీల పోస్టరును ఆవిష్కరిస్తున్న షర్మిల, ఇతర నేతలు

కడప బరిలో షర్మిల!

- ఎంపీ స్థానానికి పోటీ
- అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థుల జాబితా రెడీ
- అధిష్ఠానానికి పంపిన ఏపీసీసీ
- 2 రోజుల్లో అధికారిక ప్రకటన

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు, సీఎం జగన్ సోదరి వైఎస్ షర్మిల కడప లోక్‌సభ బరిలో దిగడం దాదాపుగా ఖాయమైంది. వివేకా హత్యకేసులో నిందితుడు, వైసీపీ సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని ఆమె ఢీకొననున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ తరఫున

మిగతా 12వ పేజీలో...

అడ్డగోలు జీవోలకు బ్రేక్ 11

- మునిసిపల్ శాఖలో బిల్లుల చెల్లింపులపై 'ఆంధ్రజ్యోతి' కథనం
- తోకముడిచిన రాష్ట్ర ప్రభుత్వం
- చెల్లింపుల ఉత్తర్వులకు సవరణలు
- పనులు పూర్తి చేసిన వారికే నిధులు

20 వేల కోట్లు దోచుకున్న జగన్ పేదోడా?

- 'సిద్ధం' సభలకు 600 కోట్లు ఖర్చు చేసిన వాళ్లు పేదోళ్లా?
- 60 నియోజకవర్గాలపై పడి దోచుకున్న మిథున్‌రెడ్డి పేదోడా?
- సాక్షి పత్రిక పేదదా? భారతి సిమెంట్ పేదదా? సజ్జల పేద వ్యక్తా?
- జగన్ మాయమాటలు నమ్మి ఓటేయొద్దు
- ఈ 'ఫ్యాన్'కు సౌండ్ ఎక్కువ... గాలి తక్కువ
- కూటమి చేతిలో వైసీపీ ఓటమి ఖాయం: పవన్
- లక్ష ఓట్ల మెజార్టీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి
- పిఠాపురంలో ఎన్నికల ప్రచారానికి పవన్ శ్రీకారం



పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులో వారాహిపై నుంచి ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్

పవన్ పర్యటనకు అడుగడుగునా అడ్డంకులు

- తొలుత 'వారాహి'కి అనుమతి నో.. తర్వాత ఓకే
- నాలుగు గంటలు ఆలస్యంగా చేబ్రోలులో సభ
- బందోబస్తు ఏర్పాటులో పోలీసుల వైఫల్యం
- పవన్ రాగానే తోపులాట.. పలువురికి గాయాలు

కాకినాడ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి కలిసికట్టుగా వైసీపీని ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మాయమాటలు నమ్మి ఎవరూ వైసీపీకి ఓటేయొద్దని విజ్ఞప్తి చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పవన్ తొలిసారిగా శనివారం ఆ నియోజకవర్గంలో పర్యటించారు. జ్వరంతో బాధపడుతున్నప్పటికీ.. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో నిర్వహించిన బహిరంగసభలో వారాహి వాహనంపై నుంచి ప్రసంగించారు. తనను

మిగతా 12వ పేజీలో...

అనంతలో జగన్ మూగనోము



కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాతన గ్రామంలో జగన్ బస్సు యాత్ర

- ప్రచారంలో అభివాదంతోనే సరి
- అభ్యర్థులకు ఓటేయాలనీ కోరలేదు
- వైసీపీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి
- రోడ్డు షోలో పోలీసులే అధికం
- గుత్తిలో ముఖ్యమంత్రిపైకి చెప్పు
- యాత్రతో పగలంతా విద్యుత్ కట్
- ఎక్కడికక్కడ ఆగిన ఆర్టీసీ బస్సులు
- స్థానికులు, ప్రయాణికులకు ఇక్కట్లు

అనంతపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కరువు జిల్లా అనంతపురంలో సీఎం వైఎస్ జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర చప్పగా సాగింది. రోడ్డు షోలో జగన్ అభివాదంతోనే సరిపెట్టారు. ఒక్కమాటలో చెప్పాలంటే మూగనోము పాటించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన మౌనంగా ముందుకు సాగడం ఆ పార్టీ అభ్యర్థులను, శ్రేణులను సైతం తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. శనివారం గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి నుంచి శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం సంజీవపురం వరకూ జగన్ రోడ్‌షో

మిగతా 12వ పేజీలో...

జగన్ 'పేద' పలుకులు!

- బుట్టా రేణుక ఆర్థిక పరిస్థితి అంతంతే
- ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలూ అంతే
- తమ అభ్యర్థులెవరికీ డబ్బుల్లేవట.. జగన్ మాట
- నవ్వుకున్న జనం, వైసీపీ కార్యకర్తలు

12



ADMISSIONS 2024, NOW OPEN

ENGINEERING
B.Tech (CSE, CSE-AI&ML, ECE, Mech, EEE, & BT)
M.Tech

COMMERCE
B.Com (Day/Evening) / B.Com (Hons.) with ACCA / B.Com (Hons.) with CMA

ARCHITECTURE
B.Arch

LAW
BBA, LLB (Hons.) / BA, LLB (Hons.)

PERFORMING ARTS
BA (Hons.)

PHARMACY
B.Pharm / M.Pharm / Pharm.D

DESIGN
Bachelor of Design

RESEARCH
Ph.D / M.Tech by Research

PSYCHOLOGY
B.Sc (Hons.) / M.Sc. Psychology

MANAGEMENT
MBA / BBA (Hons.) in Business Analytics / BBA - General / Sports Management / Hospitality & Event Management

COMPUTER APPLICATIONS
BCA / MCA

EXECUTIVE EDUCATION
Executive M.Tech in Cybersecurity

NURSING
B.Sc (Bachelor of Science)

ECONOMICS
B.Sc (Hons.)

ALLIED HEALTH SCIENCES
B.Sc (Hons) in Cardiac Care Technology, Anaesthesia & Operation Theatre Technology, Medical Radiology & Imaging Technology, Dialysis Therapy Technology, Emergency Medical Technology, Medical Laboratory Technology, Medical Science

PHYSIOTHERAPY
Bachelor of Physiotherapy (BPT)

PESSAT
All India Online Entrance Exam for Admission to PES University
REGISTER TODAY
www.pessat.com
5% of B.Tech seats reserved for students with JEE Main scores

#1 UNIVERSITY IN KARNATAKA
New Universities Under 5 Years, KSURF 2019

PESU SCHOLARSHIPS
₹30+ Crore merit scholarships given till date
pes.edu/scholarships
FLEXIBLE CURRICULUM
B.Tech Major/Minor & M.Tech Switch Program
pes.edu/btech
RESEARCH DRIVEN LEARNING
pes.edu/research
INTERNATIONAL INTERNSHIPS
pes.edu/summer

Some leading companies our students are placed at include: Adobe, Amazon, Apple, Netflix, Facebook, Google, Goldman Sachs, Mercedes Benz, Microsoft, Morgan Stanley...

PES UNIVERSITY
8010 297 297 admissions@pes.edu
100 Feet Ring Road, BSK III Stage
Bengaluru 560085

సునీతా కేజ్రీవాల్‌తో కల్పనా సోరెన్ భేటీ



న్యూఢిల్లీ, మార్చి 30: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌తో ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ శనివారం భేటీ అయ్యారు. కేజ్రీవాల్ నివాసంలో సునీతను కలిసిన కల్పన ఆమెకు తన సంఘీభావం తెలిపారు. వారిద్దరూ దాదాపు 20 నిమిషాలపాటు మాట్లాడుకున్నట్టు తెలిసింది. రెండు నెలల క్రితం ఝార్ఖండ్‌లో ఏం జరిగిందో.. ఇప్పుడు ఢిల్లీలో అదే జరిగిందని, దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ప్రతిజ్ఞ చేసినట్టు భేటీ తర్వాత కల్పన తెలిపారు. సునీతా, కల్పన భేటీ అనంతరం ఢిల్లీ మంత్రి అతిషి 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలకు సారథ్యం వహిస్తున్న వారి భర్తలకు వ్యతిరేకంగా కేంద్ర సంస్థల క్రూరమైన అధికారాలను వినియోగించినా బెదరని ఇద్దరు దృఢమైన మహిళల వీడియోను చూసి బీజేపీ భయపడాలి" అని ఆమె ట్వీట్ చేశారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం హేమంత్ సోరెన్ జైల్లో ఉన్నారు. భూకుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఆయనను గత ఫిబ్రవరిలో ఈడీ అరెస్ట్ చేసింది.

గుండెపోటుతో నటుడు డేనియల్ బాలాజీ మృతి



చెన్నై, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ప్రముఖ నటుడు డేనియల్ బాలాజీ (48) గుండెపోటుతో మృతిచెందారు. శుక్రవారం రాత్రి ఆయనకు ఛాతీ నొప్పి రావడంతో స్థానిక కొట్టివాక్కంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. డేనియల్ బాలాజీ పుట్టినరోజు మార్చి 29 కాగా, అదే రోజు ఆయన కన్నుమూశారు. పాతికేళ్ల క్రితం 'చిత్తి' (తెలుగులో 'పిన్ని') టీవీ సీరియల్‌లో 'డేనియల్' పాత్రతో ఆయన కెరీర్ ప్రారంభించారు. 50కి పైగా చిత్రాల్లో నటించారు. 'సాంబ'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. 'ఘర్షణ', 'చిరుత', 'సాహసం శ్వాసగా సాగిపో'లో వైవిధ్యమైన పాత్రల్లో మెప్పించారు. 'టక్ జగదీష్'లో విలన్‌గా నటించారు.

23 మంది పాకిస్థానీయులను కాపాడిన నేవీ

న్యూఢిల్లీ, మార్చి 30: భారత నౌకా దళం మరోసారి సత్తా చాటింది. సముద్రపు దొంగల ఆట కట్టించి, 23 మంది పాకిస్థానీయులను కాపాడింది. చేపల వేటకు వెళ్లిన ఓడను 9 మంది సాయుధులైన సముద్రపు దొంగలు ఏడెన్ జలసంధి సమీపంలో హైజాక్ చేశారు. ఈ సమాచారం అందుకున్న ఇండియన్ నేవీ ఐఎన్ఎస్ సుమేధాతో రంగంలోకి దిగింది. సముద్రపు దొంగల ఆధీనంలోని 'ఏఐ కంబార్' ఓడను అడ్డగించింది. సుమేధాకు ఐఎన్ఎస్ త్రిశూల్ బాసటగా నిలిచింది. 12 గంటల పాటు సాహసోపేతంగా కొనసాగిన ఈ ఆపరేషన్‌తో సముద్రపు దొంగలు లొంగిపోయారు. ఓడలోని 23 మంది పాక్‌కు చెందిన సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. 'ఆపరేషన్ సంకల్ప్'లో భాగంగా భారతనౌకాదళం సముద్రపు దొంగల బారి నుంచి వంద రోజుల్లో 110 మందిని కాపాడింది.

మహిళలపట్ల ఆ వ్యాఖ్యలు తగవు: సైనా నెహ్వాల్

బెంగళూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మహిళలు వంటింటికే పరిమితం అన్నట్టుగా కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, అఖిల భారత వీరశైవ మహాసభ అధ్యక్షుడు శ్యామనూరు శివశంకరప్ప చేసిన వ్యాఖ్యలపై ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ మండిపడ్డారు. మహిళల పట్ల అలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని దావణగెరె లోక్‌సభ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా గాయత్రి సిద్దేశ్వర్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఇటీవల అక్కడ ప్రచారంలో పాల్గొన్న శివశంకరప్ప.. గాయత్రి సిద్దేశ్వర్‌ను ద్దేశించి 'రాజకీయాల్లోకి వచ్చాక ఎలా మాట్లాడాలో తెలుసుండాలి.. కానీ ఆమెకు వంట చేయడం మాత్రమే వస్తుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై సైనానెహ్వాల్ 'ఎక్స్' ద్వారా తీవ్రంగా స్పందించారు. 'మన మధ్య ఎలాంటివారు ఉన్నారో..' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

భారతరత్నగా పీవీ!

పీవీ తరపున స్వీకరించిన కుమారుడు ప్రభాకర్ రావు

- మరో ముగ్గురికీ ప్రదానం.. స్వీకరించిన కుటుంబసభ్యులు
- నేడు అద్వాణీకి అందజేత.. ఆయన ఇంటికి వెళ్లనున్న ముర్ము
- పీవీ సేవలను దేశ ప్రజలంతా గౌరవిస్తారు: ప్రధాని మోదీ
- ఆర్థిక సంస్కరణలకు పీవీ బాటలు పరిచారు: కిషన్ రెడ్డి



ఎంఎస్ స్వామినాథన్ తరపున భారతరత్న అవార్డును అందుకుంటున్న ఆయన కుమార్తె నిత్యారావు

న్యూఢిల్లీ, భీమదేవరపల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారతరత్న పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. మాజీ ఉపప్రధాని ఎల్‌కే అద్వాణీకి గత ఫిబ్రవరిలో కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. అలాగే బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, మాజీ ప్రధానమంత్రులు పీవీ నర్సింహారావు, చౌదరీ చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు మరణానంతరం దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. పీవీ తరపున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు భారతరత్నను స్వీకరించారు. చరణ్ సింగ్ తరపున ఆయన మనుమడు జయంత్ సింగ్, ఎంఎస్ స్వామినాథన్ తరపున ఆయన కుమార్తె నిత్యారావు, కర్పూరీ ఠాకూర్ తరపున ఆయన కుమారుడు రామ్‌నాథ్ పురస్కారాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ , కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు పాల్గొన్నారు. ఎల్‌కే అద్వాణీకి ఆదివారం ఆయన నివాసంలో రాష్ట్రపతి ముర్ము భారతరత్నను ప్రదానం చేయనున్నారు. ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. పీవీ తరపున పురస్కారాన్ని అందుకున్న అనంతరం ప్రధాని మోదీకి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ప్రభాకర్ రావు ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి పీవీ నర్సింహారావుకు భారతరత్న ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని కొడుకు ప్రభాకర్‌రావు, కూతురు శారదా దేవి తెలిపారు. దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం అవార్డును ప్రకటించిందని అన్నారు. పీవీ చేపట్టిన సంస్కరణలను ఇప్పటికీ కేంద్రప్రభుత్వం అమలు చేస్తోందని వారు పేర్కొన్నారు. దేశ అభ్యున్నతిలో కీలక పాత్ర పోషించిన మహనీయులను భారతరత్నతో సత్కరించుకోవడం గర్వంగా ఉందని తెలంగాణ హైకోర్టు జడ్జి ఎన్వీ శ్రవణ్ కుమార్ అన్నారు.



అవార్డును అందుకుంటున్న జయంత్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్


పీవీ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి: మోదీ

రాష్ట్రపతి చేతుల మీదుగా భారతరత్న అందుకున్న వారి సేవలను ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ప్రశంసించారు. పీవీ దేశానికి చేసిన సేవలను భారతీయులందరూ గౌరవిస్తారని, ఆయనకు భారతరత్న దక్కినందుకు తనకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. దేశ పురోగతికి పీవీ అవిరళ కృషి చేశారని, ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధికి, ముఖ్యంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో చౌదరీ చరణ్‌సింగ్ చేసిన కృషికి గుర్తింపుగా భారతరత్న లభించిందని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న తగిన నివాళి అని అన్నారు. ఎంఎస్ స్వామినాథన్ గురించి ప్రస్తావిస్తూ.. జన్యు, వ్యవసాయ శాస్త్ర రంగంలో ప్రపంచంలోనే గౌరవింపదగిన వ్యక్తి స్వామినాథన్ అని పేర్కొన్నారు. ఆయన కృషి వల్ల దేశం ఆకలిబాధల నుంచి బయటపడి ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి వైపు నడిపించిందని కొనియాడారు. ఆయనకు లభించిన భారతరత్న పురస్కారం ద్వారా వ్యవసాయం, ఆహార భద్రతపై పరిశోధనలు చేసేలా మరింత మందికి ప్రేరణ లభిస్తుందని చెప్పారు. దేశంలో ఆర్థిక సంస్కరణలకు బాటలు వేసిన మహనీయుడు పీవీ అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

లిక్కర్ స్కాంకు బీజేపీకి లింక్!

- అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవరెడ్డి తండ్రికి ఏపీలో ఎన్‌డీఏ టికెట్ దక్కటమే నిదర్శనం: ఆతిషి

న్యూఢిల్లీ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవరెడ్డి తండ్రి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఏపీలో ఎన్‌డీఏ కూటమి.. లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ కేటాయించటంపై ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) తీవ్ర ఆరోపణలు చేసింది. ఇది ఈ కేసుతో బీజేపీకి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తోందని పేర్కొంది. ఆప్ నేతలు, ఢిల్లీ మంత్రులు ఆతిషి, సౌరభ్ భరద్వాజ్ శనివారం విలేకర్లతో మాట్లాడారు. ఈడీ నిజంగానే స్వతంత్ర సంస్థ అయితే, మద్యం కేసుకు బీజేపీకి ఉన్న సంబంధంపై దర్యాప్తు జరపాలని ఆతిషి సవాల్ విసిరారు. సౌత్‌లాబీ పేరుతో ఉన్న మద్యం వ్యాపారులతో బీజేపీకి సంబంధాలున్నాయని ఆరోపించారు. ఇదే కేసులో అప్రూవర్‌గా మారిన శరత్‌చంద్రారెడ్డి కూడా ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి రూ.55 కోట్లు చెల్లించారని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చే వరకూ సాక్షులను ఈడీ తీవ్ర వేధింపులకు గురి చేస్తోందని ఆతిషి ఆరోపించారు. ఢిల్లీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న మాగుంట రాఘవరెడ్డి, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి తొలుత అరెస్టయ్యారు. అనంతర కాలంలో అప్రూవర్‌గా మారి బెయిల్‌పై విడుదలయ్యారు. మరోవైపు, ఢిల్లీ వాటర్‌బోర్డులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఈడీ దాదాపు 8 వేల పేజీలతో కూడిన తొలి చార్జిషీటును గురువారం మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రత్యేకకోర్టులో దాఖలు చేసింది. దీనిపై విచారణ ఏప్రిల్ 1వ తేదీన జరగనుంది. ఈ వివరాలు శనివారం వెల్లడయ్యాయి. ఇదిలా ఉండగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో 'ఆప్' మంత్రి కైలాస్ గెహ్లోత్‌ను ఈడీ 5 గంటల పాటు విచారించింది. శనివారం ఆయనకు రెండోసారి సమన్లు జారీ చేసిన ఈడీ వెంటనే విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఢిల్లీ మద్యం విధానాన్ని రూపొందించిన మంత్రుల సంఘంలో ఆయన కూడా ఉన్నారు. విచారణ పూర్తయ్యాక ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈడీ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చానన్నారు.



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
కడప	41.6	24.0
తిరుపతి	41.5	24.8
అనంతపురం	41.0	25.0
పశ్చిమగోదావరి	40.0	23.0
విజయవాడ	38.7	25.2
ఒంగోలు	36.5	25.7

రాష్ట్రంలో వడగాడ్పులు

- మరో మూడు రోజులు వేడి వాతావరణం

విశాఖపట్నం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో శనివారం వేడి వాతావరణం కొనసాగింది. రాయలసీమ, ఉత్తర కోస్తాల్లోని ఏడు మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 52 మండలాల్లో గాడ్పులు వీచాయి. కర్నూలు జిల్లా అవుకులో గరిష్ఠంగా 43.5 డిగ్రీలు నమోదైంది. రానున్న మూడు రోజులు రాయలసీమ, ఉత్తర కోస్తాల్లో వడగాడ్పులు, వేడి వాతావరణం కొనసాగుతాయి.

భార్యను పిశాచి అనడం క్రూరత్వం కాదు

పట్నా, మార్చి 30: దంపతుల మధ్య తిట్లు సర్వసాధారణమేనని, భార్యను భూతం, పిశాచి అని దూషించడం క్రూరత్వం కిందికి రాదని పట్నా హైకోర్టు వ్యాఖ్యానించింది. ఝార్ఖండ్‌లోని బొకారోకు చెందిన తండ్రీ కుమారులు సహదేవ్, నరేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వెలువరించిన ఏకసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్య చేసింది. కింది కోర్టు విధించిన శిక్షను రద్దు చేయాలని నరేశ్ పట్నా హైకోర్టును ఆశ్రయించాడు. దీన్ని, అతని మాజీ భార్య వ్యతిరేకించారు. తనను భూతం, పిశాచం అని తిట్టారని, ఇది క్రూరత్వం కిందికే వస్తుందని వాదించారు. అయితే న్యాయమూర్తి జస్టిస్ బిబేక్ చౌధరి మాత్రం ఈ వాదనతో ఏకీభవించలేదు. జైలు శిక్షను రద్దు చేశారు.

సంగీత ప్రపంచంలో సం'కుల' సమరం

కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణకు 'సంగీత కళానిధి అవార్డు'పై తీవ్ర వ్యతిరేకత

- త్యాగయ్య కీర్తనల్లో కుల, లింగ వివక్ష అని గతంలో కృష్ణ వ్యాఖ్యలు
- ఆయనకు అవార్డు ఇవ్వడంపై నిరసనలు



సంగీత కళానిధి అవార్డు.. మద్రాస్ మ్యూజిక్ అకాడమీ ఎన్నో దశాబ్దాలుగా ఏటా ఇస్తూ వస్తున్న ఈ పురస్కారం ఈసారి వివాదాస్పదమైంది. కర్ణాటక సంగీత కళాకారులు, అభిమానుల మధ్య చర్చకు.. ఇంకా చెప్పాలంటే సంఘర్షణకు దారి తీసింది. ఈసారి ఆ పురస్కారాన్ని ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు.. టీఎం కృష్ణగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తోడూర్ మాడభూషి కృష్ణకు (48) ప్రకటించడమే ఈ వివాదానికి కారణం. ఈ ఏడాది డిసెంబరులో మార్గళి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న అకాడమీ వార్షికోత్సవాల్లో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్టు మద్రాస్ మ్యూజిక్ అకాడమీ వెల్లడించింది. కానీ, పలువురు కర్ణాటక సంగీత విద్వాంసులు, సంగీతాభిమానులు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టీఎం కృష్ణకు ఈ అవార్డును ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ.. త్రిచూర్ బ్రదర్స్ (కృష్ణమోహన్, రామ్‌కుమార్ మోహన్) తాము మార్గళి ఉత్సవాల్లో పాల్గొనబోమని ప్రకటించారు. ప్రముఖ కర్ణాటక సంగీత విదుషీమణులైన కల్పన, గాయత్రి సిస్టర్స్ కూడా అదే తరహాలో బహిరంగ ప్రకటన చేశారు. చిత్రవీణ రవికిరణ్.. తనకు 2017లో అకాడమీ ఇచ్చిన 'సంగీత కళానిధి' అవార్డును తిరిగి ఇచ్చేస్తున్నట్టు ప్రకటించారు. ఇంకా.. సంగీతాభిమానులైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వీరికి మద్దతుగా గళం కలిపారు. అదే సమయంలో... అటు టీఎం కృష్ణకూ చాలామంది సంగీతాభిమానులు, సామాజిక కార్యకర్తలు మద్దతు తెలుపుతున్నారు. ఇంతకీ కృష్ణకు ఈ అవార్డు ఇవ్వాలన్న నిర్ణయంపై ఎందుకింత వ్యతిరేకత? అంటే..

విద్వాంసుడు.. సంస్కరణవేత్త..

సంగీతాభిమానులకు టీఎం కృష్ణ కర్ణాటక సంగీత విద్వాంసుడుగానే తెలుసు. కానీ, ఆయన కులవివక్షకు వ్యతిరేకంగా.. మరీ ముఖ్యంగా కర్ణాటక సంగీత రంగంలో కులదురభిమానానికి వ్యతిరేకంగా చాలాకాలంగా పోరాడుతున్న సామాజిక కార్యకర్త. ఎన్నో పుస్తకాలు రాసిన రచయిత. రామన్ మెగసెసే పురస్కార గ్రహీత. రెండుసార్లు కేంద్ర మంత్రిగా పనిచేసిన దివంగత టీటీ కృష్ణమాచారి మనవడు. 12వ ఏట నుంచే సంగీత ప్రదర్శనలిస్తున్నారు. అయితే.. ప్రస్తుత కర్ణాటక సంగీత వ్యవస్థ అన్ని వర్గాలనూ కలుపుకొనిపోయేలా లేదని, బ్రాహ్మణేతర సంగీత కళాకారులకు, కొన్ని కళారూపాలకు ఈ వ్యవస్థలో చోటు లేదని నిరసిస్తూ వందేళ్ల చరిత్ర ఉన్న చెన్నై మ్యూజిక్ సీజన్‌ను బహిష్కరించారాయన. దీనికి పోటీగా.. 2016లో 'ఉరూర్-ఆల్కాట్ కుప్పం మార్గళి విళ' పేరుతో ఒక ప్రత్యేక కర్ణాటక సంగీత ఉత్సవాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 'స్వానుభవ' పేరుతో నిర్వహించిన మరో సంగీత ఉత్సవంలో.. ప్రధాన స్రవంతి కర్ణాటక సంగీత విద్వాంసులు గుర్తించని అనేక కళారూపాలను ఒకదగ్గరికి చేర్చడానికి టీఎం కృష్ణ కృషి చేశారు. ద్రవిడ సిద్ధాంత రూపకర్త ఈవీ రామస్వామి పెరియార్‌ను ఎంతగానో అభిమానిస్తారాయన. అయితే, అంతకుముందు.. త్యాగరాజ స్వామి వారి కృతులు కొన్నింటిలో కులవివక్ష, లింగ వివక్ష ఉన్నాయంటూ చేసిన విమర్శ.. త్యాగరాజును మహాత్ముడుగానో, దైవాంశసంభూతుడుగానో చూడడం సరికాదని.. ఆయన కృతుల్లో కొన్ని ఇప్పటి కాలానికి అనుగుణంగా ఉండవని చేసిన వ్యాఖ్యలు.. కర్ణాటక సంగీత వర్గాల్లో టీఎం కృష్ణపై తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయి. అలాగే 2017లో ఎమ్మెస్ సుబ్బులక్ష్మి గురించి ఆయన చేసిన వ్యాఖ్యలపైనా వివాదం చెలరేగింది. కర్ణాటక సంగీత రంగంలో అందరి ఆమోదం పొందడానికి ఆమె తన దేవదాసీ మూలాల నుంచి దూరం జరిగి, ఆదర్శ బ్రాహ్మణ మహిళగా మారిపోయారని వ్యాఖ్యానించారు. "అదే ఎమ్మెస్ సుబ్బులక్ష్మి.. నల్లని వర్ణం కలిగిన, బ్రాహ్మణేతర మహిళ అయి ఉంటే ఆమెను మనందరం ఈస్థాయిలో కీర్తించేవాళ్లమా?" అని ప్రశ్నించారు. కర్ణాటక సంగీతం కేవలం హిందూ దేవుళ్లను కీర్తించడానికే కాదని, ఇకపై తాను నెల నెలా జీసస్, అల్లాను కీర్తిస్తూ కర్ణాటక సంగీత కృతులను విడుదల చేస్తానని ప్రకటించడంపైనా గతంలో వివాదం రేగింది.

సంప్రదాయ వ్యతిరేకి..

సామాజిక సంస్కరణలకు సంగీతాన్ని ఒక ఉపకరణంగా వాడుకుంటున్నందుకు టీఎం కృష్ణను ఈ పురస్కారానికి ఎంపిక చేశామని మద్రాస్ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షుడు ఎన్.మురళి మార్చి 18న ప్రకటించగానే.. చాలా మంది వ్యతిరేకించారు. కృష్ణ నేతృత్వంలో జరిగే మార్గళి ఉత్సవాలకు తాము రాబోమని 'కర్ణాటక ఓకలిస్ట్ విదుషీ సిస్టర్స్'గా పేరొందిన రంజని, గాయత్రి మద్రాస్ మ్యూజిక్ అకాడమీకి లేఖ రాశారు. ఈ లేఖపై మద్రాస్ మ్యూజిక్ అకాడమీ తీవ్రంగా స్పందించింది. అవార్డు ఎవరికివ్వాలో నిర్ణయించే హక్కు అకాడమీకి ఉందని.. సంగీతంలో ఆయన విద్వత్తుకే ఈ అవార్డు ప్రకటించాం తప్ప, మరే ఇతర అంశాలూ తమ నిర్ణయాన్ని ప్రభావితం చేయలేరని అకాడమీ చైర్మన్ మురళీ వారికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖకు స్పందనగా రంజని, గాయత్రి మరింత ఘాటుగా విమర్శిస్తూ మరో లేఖ రాశారు. సంస్కరణల మీద అంత ప్రేమ ఉంటే.. బ్రాహ్మణులతో నిండిపోయిన అకాడమీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నుంచే సంస్కరణలు మొదలుపెట్టాలని సూచించారు. అందుకు కొంతమంది (ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల) రాజీనామాలు చేస్తే చాలని.. సంస్కరణ అక్కణ్నుంచే మొదలవుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని ట్విటర్‌లో ఫాలో అవుతున్న చాలా మంది నెటిజన్లు రంజని, గాయత్రి సిస్టర్స్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. తన సోదరుడు ఎన్.మురళికి మద్దతుగా ట్వీట్ చేసిన హిందూ ఎడిటర్ ఎన్.రామ్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.



రంజని, గాయత్రి

బీజేపీలో చేరితే దావూద్‌పైనా కేసులుండవు!

రాజ్యసభ ఎంపీ కూడా కావచ్చు: రాహుల్



న్యూఢిల్లీ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం బీజేపీలో చేరితే ఆయన మీద కూడా ఎటువంటి కేసులు ఉండవని, ఏకంగా ఆ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడు కూడా కావచ్చని కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేసింది. బీజేపీ మిత్రపక్షం ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) నేత ప్రఫుల్ పటేల్‌పై గతంలో నమోదు చేసిన అభియోగాలను సీబీఐ తాజాగా ఉపసంహరించుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఈ పోలిక తీసుకొచ్చింది. ఇతర పార్టీలలో ఉన్నప్పుడు కళంకితులుగా ఆరోపణలు ఎదుర్కొన్న నాయకులు బీజేపీలోగానీ, దాని మిత్రపక్షాలలోగానీ చేరగానే ఎలా పునీతులవుతారని ప్రశ్నించింది. బీజేపీ 'వాషింగ్ మెషిన్'లో వారిని 'మోదీ వాషింగ్ పౌడర్'తో కడిగి శుభ్రపరుస్తున్నారా? అని నిలదీసింది. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నేత పవన్ ఖేరా అధ్వర్యంలో.. 'బీజేపీ వాషింగ్ మెషిన్' పేరుతో విలేకరుల ఎదుట ఒక వినూత్న ప్రదర్శన నిర్వహించారు. సదరు 'వాషింగ్ మెషిన్' లోకి వెళ్తే ఎటువంటి అవినీతిపరులకైనా క్లీన్‌చిట్ లభిస్తుందని ఎద్దేవా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న హిమంత బిశ్వశర్మ, ముకుల్ రాయ్, సువేందు అధికారి, నారాయణ్ రాణే, అశోక్ చవాన్ తదితర 21 మంది నేతలు బీజేపీలో చేరగానే వారిపై ఉన్న ఆరోపణలు అన్నీ తొలగిపోయాయని, బీజేపీలో వారికి ఎంతో ప్రాధాన్యం కూడా ఇచ్చారని పవన్‌ఖేరా గుర్తు చేశారు. ఇదే విధంగా దావూద్ ఇబ్రహీం బీజేపీ వాషింగ్ మెషిన్‌లోకి వెళ్లినా కూడా స్వచ్ఛంగా బయటకు వస్తాడన్నారు.

బలవంతపు వసూళ్ల సర్కార్: రాహుల్

బీజేపీతో ఉంటే బెయిలు.. లేకుంటే జైలు అన్న విధానాన్ని కేంద్రం పాటిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. ఓవైపు బీజేపీ ప్రభుత్వం వసూళ్ల దందాకు పాల్పడుతోందని, మరోవైపు ప్రతిపక్షాల బ్యాంకుఖాతాలను స్తంభింపజేస్తూ, విపక్ష సీఎంలను జైలు పాలు చేస్తూ, విమర్శకులను అణచివేస్తూ, ఎన్నికలు కూడా పారదర్శకంగా జరగకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. చూడబోతే దేశాన్ని ఒక ప్రభుత్వం నడుపుతున్నట్లుగా లేదని ఓ క్రిమినల్ గ్యాంగ్ (నేరగాళ్ల ముఠా) నడుపుతున్నట్లుగా అనిపిస్తోందన్నారు. మరోవైపు, ఆదివారం ఢిల్లీలో రాంలీలా మైదానంలో ఇండియా కూటమి బహిరంగసభను 'ప్రజాస్వామ్య పరిరక్షణ సభ' పేరుతో నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాంరమేశ్ వెల్లడించారు. కూటమికి చెందిన 28 పార్టీల నేతలు హాజరవుతారని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో ఈ సభను నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్‌కు నగదు విరాళాలు రూ.626 కోట్లు!

కాంగ్రెస్ పార్టీకి జారీ చేసిన తాఖీదులు, ఇది ట్యాక్స్ టెర్రరిజం అంటూ ఆ పార్టీ చేసిన ఆరోపణలపై ఐటీ శాఖ స్పందించింది. పన్నుల చెల్లింపుల్లో ఆ పార్టీ అవకతవకలకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే సేకరించామని ఐటీశాఖ వర్గాలు శనివారం వెల్లడించాయి. ఎన్నికల బాండ్ల పథకంలో రెండో అతిపెద్ద దాతగా ఉన్న మేఘా సంస్థతోపాటు మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ అనుచరుడి కంపెనీ నుంచి కాంగ్రెస్ నిబంధనలకు విరుద్ధంగా నగదు విరాళాలను సేకరించినట్టు 2019 ఏప్రిల్‌లో తాము జరిపిన సోదాల్లో గుర్తించామని ఐటీ అధికారులు తాజాగా వెల్లడించారు. 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి 2019 ఏప్రిల్ వరకు రూ.626 కోట్ల వరకు విరాళాలను ఆ పార్టీ నగదు రూపంలో స్వీకరించినట్టు తెలిపారు. అందువల్లే తాజా నోటీసులు జారీ చేశామన్నారు. కాంట్రాక్టులు కట్టబెట్టినందుకే మేఘా సంస్థ ఆ నగదు విరాళాలు ఇచ్చిందని, కమల్‌నాథ్ సన్నిహితుల విరాళాలు కూడా కుంభకోణమేనని తెలిపారు.

హిమాలయాలను పరిరక్షించండి

- మెగా ప్రాజెక్టులను పూర్తిగా నిషేధించాలి
- పర్యావరణ, సామాజిక సంస్థల డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 30: అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో హిమాలయాల్లో పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని పర్యావరణ, సామాజిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాజెక్టుల కారణంగా వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని చెబుతున్నాయి. హిమాలయాల్లో అన్నిరకాల మెగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పూర్తిగా నిషేధం విధించాలని 60కి పైగా పర్యావరణ, సామాజిక సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. అన్ని అభివృద్ధి ప్రాజెక్టులపై తప్పనిసరిగా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని కోరుతున్నాయి. ఈ సంస్థలన్నీ కలసి హిమాలయాల పరిరక్షణకు 'పీపుల్ ఫర్ హిమాలయా' పేరిట ప్రచారం చేపట్టాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు ఐదు అంశాలతో కూడిన డిమాండ్లు ఉంచాయి. రైల్వేలు, డ్యామ్‌లు, హైడ్రో ప్రాజెక్టులు, సొరంగాలు, నాలుగు లేన్ల హైవేలు, విద్యుత్ లైన్లు తదితర సంబంధిత మెగా ప్రాజెక్టులపై పూర్తిగా మారటోరియం విధించాలని కోరాయి. ఇప్పటికే ఉన్న ప్రాజెక్టుల ప్రభావంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని సూచించాయి. పర్యావరణ పరిరక్షణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ మీడియాతో మాట్లాడుతూ... పరిశ్రమల పేరుతో హిమాలయాల సంపదను దోచుకుంటున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు.

లోకేశ్‌కు జెడ్ కేటగిరీ

- నేటినుంచి సీఆర్‌పీఎఫ్ కమాండోలతో రక్షణ
- నిత్యం చుట్టూ పదిమంది సాయుధులు
- కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం



అమరావతి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రత కల్పించింది. నిత్యం పదిమంది సాయుధులు ఆయనకు రక్షణ కల్పించనున్నారు. ఆదివారం నుంచే కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)లోని వీఐపీ వింగ్‌కు చెందిన సాయుధ కమాండోలు రక్షణగా నిలుస్తారు. ఆదివారం 33 మంది కేంద్ర సిబ్బంది ఆయుధాలతో లోకేశ్ ఇంటికి చేరుకోనున్నారు. శనివారం సాయంత్రం ఢిల్లీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి, లోకేశ్‌కు ఈ మేరకు సమాచారం అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తగ్గించిన సెక్యూరిటీని జాతీయ భద్రతా దళ విభాగం భర్తీ చేసింది. 2019కు ముందు రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేసిన లోకేశ్‌కు జడ్ కేటగిరి భద్రత అవసరమని అప్పటి సెక్యూరిటీ రివ్యూ కమిటీ కేంద్రానికి సిఫారసు చేసింది. మావోయిస్టుల ప్రభావం ఏవోబీలో ఉండటం, చంద్రబాబు కుటుంబాన్ని అంతం చేస్తామని మావోయిస్టులు పలుమార్లు హెచ్చరించడం, ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎమ్మెల్యేను గత ఎన్నికలకు ఆర్నెళ్ల ముందు మావోయిస్టులు హత్య చేయడం లాంటి ఘటనలతో లోకేశ్‌కు గత ప్రభుత్వంలో పోలీసులు భద్రత పెంచారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో లోకేశ్‌కు భద్రత తగ్గించింది. సెక్యూరిటీ రివ్యూ కమిటీ సిఫారసుల్ని పక్కన బెట్టి వై కేటగిరీ భద్రత కల్పించి లోకేశ్ బయట స్వేచ్ఛగా తిరగకుండా చేసింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీలో కీలక నాయకుడైన ఆయనకు జడ్ కేటగిరీ భద్రత కల్పించాలంటూ పద్నాలుగు సార్లు రాష్ట్ర హోంశాఖ, పోలీసు బాస్‌కు లేఖలు రాసినా కనీసం స్పందించలేదు. ముఖ్యమంత్రి జగన్ కోసం 400మందికి పైగా ప్రత్యేక సాయుధులతో ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి దేశ, విదేశాల్లోని ఆయన కుటుంబ సభ్యులకు సైతం రక్షణ కల్పించేలా చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లోకేశ్‌కు భద్రత పెంచాలని గవర్నర్, కేంద్ర హోంశాఖకు ఆయన సెక్యూరిటీని పర్యవేక్షించే అధికారులు లేఖలు రాశారు. యువగళం పాదయాత్రలో ఆయన్ను వైసీపీ ప్రేరేపిత అల్లరిమూకలు కవ్వించిన వీడియోలు, భౌతిక దాడులకు దిగిన దృశ్యాలతో పాటు ఇతరత్రా భద్రతా పరమైన ఆవశ్యకతను వివరిస్తూ లేఖ రాయడంతో కేంద్రం స్పందించింది.

ఆ అధికారి ఆస్తులు రూ.70కోట్లు

- కడప తహసిల్దార్ ఇల్లు, కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు
- గతంలో రేణిగుంటలో పనిచేసిన శివప్రసాద్
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 9 ప్రాంతాల్లో సోదాలు
- ఇప్పటి వరకు భారీగా స్థిరాస్తులు గుర్తింపు
- 390 గ్రాముల బంగారం, పలు డాక్యుమెంట్లు స్వాధీనం


కడప తహశీల్దారు శివప్రసాద్

కడప (క్రైం)/తిరుపతి క్రైం, మార్చి 30: కడప తహశీల్దారు శివప్రసాద్ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. కడపలోని ఆయన నివాసం, కార్యాలయంతో పాటు గతంలో ఆయన పనిచేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు జరిపారు. తిరుపతి జిల్లా రేణిగుంట నుంచి గత నెల 5వ తేదీన ఆయన కడపకు బదిలీపై వచ్చారు. కడప ద్వారకానగర్‌లోని అపార్ట్‌మెంటులో నివాసం ఉంటున్నారు. రేణిగుంట తహశీల్దార్‌గా ఉన్నప్పుడు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వడం, అసైన్‌మెంటు, డీకేటీ భూములకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వడం ద్వారా అక్రమంగా ఆస్తులు సంపాదించారన్న ఆరోపణలు రావడంతో విజయవాడ నుంచి వచ్చిన ఏసీబీ బృందం కడపలో ఆయన నివాసంలో సోదాలు నిర్వహించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, పీలేరు, బంగారుపాళ్యం, రేణిగుంట మండలం యర్రమరెడ్డిపాలెంలోని తొమ్మిది ప్రాంతాల్లో ఆయన.. ఆయన బంధువుల ఇళ్లలో ఏఎస్పీ సౌమ్యలత నేతృత్వంలో దాడులు జరిపారు. వీటిలో ప్రధానంగా శివప్రసాద్ ఎక్కువ కాలం పనిచేసిన తిరుపతిలోనే ఆయన భార్య పేరు మీద భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ అధికారులు చెబుతున్నారు. సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు.. తిరుపతి నగరం వైకుంఠపురంలో 266.66 చదరపు గజాలు కలిగిన రెండు అంతస్తుల భవనంలోని మాతృత్వ ఆస్పత్రి, పీలేరులో 158.89 చదరపు గజాల స్థలంలో రెండు అంతస్తుల భవనం, తిరుపతి, రేణిగుంటలో ఐదు ఇళ్ల స్థలాలు, దామినేడు వద్ద 33 సెంట్ల భూమి, చెర్లోపల్లెలో 1685 చదరపు అడుగులు కలిగిన స్థలం, వైకుంఠపురంలోని అలంకృతి మాల్ భవనం ఉన్నట్టు అధికారులు గుర్తించారు.వీటి విలువ రూ.70 కోట్లు ఉండొచ్చని అంచనా. ఇక, అత్యంత ఖరీదైన రెండు కార్లు, మూడు ద్విచక్ర వాహనాలు, ఇంట్లో ఖరీదైన వస్తువులు ఉన్నాయి. రూ 2.31 లక్షల నగదు, 390 గ్రాముల బంగారు నగలను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. విలువైన డాక్యుమెంట్లు, బ్యాంకు పాసు పుస్తకాలు, కొన్ని భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాలు మరో వారం రోజుల పాటు జరగనున్నాయి. బినామీ పేర్లతో ఉన్న ఆస్తులు, బ్యాంకు లాకర్లు, లావాదేవీలపై దృష్టి సారించినట్టు ఏసీబీ అధికారి ఒకరు చెప్పారు. కాగా.. కడప ద్వారకానగర్‌లో ఆయన నివాసం ఉంటున్న ఇంటిని సోదా చేయగా రూ.36 లక్షల నగదు పట్టుబడింది. అయితే ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ.59 లక్షలు డ్రా చేసి, కొంత నగదు ఖర్చు చేసి మిగిలిన మొత్తాన్ని తన నివాసంలో భద్రపరిచారని ఆ నగదు ఆర్డీవోకు అప్పగిస్తామని ఏసీబీ సీఐ గిరిధర్ తెలిపారు. మరో బృందం కడప తహసీల్దారు కార్యాలయంలో కూడా తనిఖీలు చేసింది.

శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రచారకర్తగా శ్రీలీల



హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): శ్రీచైతన్య విద్యాసంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటి శ్రీలీల వ్యవహరించనున్నట్లు ఆ సంస్థ అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ బొప్పన తెలిపారు. 39 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన తమ విద్యాసంస్థలకు ప్రచారకర్తగా శ్రీలీలను నియమించడం మరో ముందడుగు అని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యాసంస్థలు కొత్త మైలురాళ్లు అధిగమించేందుకు శ్రీలీల ఒక సమగ్ర పాత్ర పోషిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఎన్నో సంచలనాలు నమోదు చేస్తూ జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షలు ఐఐటీ-జేఈఈ, నీట్‌లలో గత ఏడాది మూడు నెంబర్ వన్ ర్యాంకులు సాధించామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక బోధనా పద్ధతులతో ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లుగా దేశానికి అందించామని సుష్మశ్రీ తెలిపారు. ప్రణాళికాబద్ధమైన బోధనను ప్రవేశపెట్టి విశ్వవిజేతలను అందించిన ఘనత తమదేనన్నారు. అగ్రశ్రేణి అధ్యాపక బృందం పర్యవేక్షణలో ఒత్తిడిలేని విద్యతోపాటు, పోటీ పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని సుష్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా తనను ప్రచారకర్తగా నియమించడంపై సినీ నటి శ్రీలీల సంతోషం వ్యక్తం చేశారు.


ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న క్యాపిటల్ ఆసుపత్రి ప్రతినిధులు, వనాటు ప్రభుత్వ ప్రతినిధులు

క్యాపిటల్ ఆసుపత్రితో రిపబ్లిక్ ఆఫ్ వనాటు ఒప్పందం

పెనమలూరు (కృష్ణాజిల్లా), మార్చి 30: విజయవాడ సమీపంలోని పోరంకిలోని క్యాపిటల్ ఆసుపత్రి, రిపబ్లిక్ ఆఫ్ వనాటు దేశ ప్రతినిధుల మధ్య ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించే ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని క్యాపిటల్ ఆసుపత్రి ఎండీ డాక్టర్ హరీష్ మన్నే తెలిపారు. రిపబ్లిక్ ఆఫ్ వనాటు ఆరోగ్య మంత్రి జాన్ స్టిల్ తారికేటు, వనాటు ప్రభుత్వ ఎంపీ డాన్ కెన్, ప్రభుత్వ ఆరోగ్య సలహాదారు డాక్టర్ సుందర్ శనివారం క్యాపిటల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డయాలసిస్ కోసం టెలి మెడిసిన్ సేవలకు ఒప్పందం కుదుర్చుకున్నామని డాక్టర్ హరీష్ తెలిపారు. ఏడేళ్లుగా కృష్ణాజిల్లాలో మూడు లక్షల మంది లబ్ధిదారులకు సేవలందిస్తూ విజయవాడలోని ఉత్తమ ఆసుపత్రుల్లో తమ ఆసుపత్రి ఒకటిగా నిలిచిందన్నారు. మెడికల్ టూరిజంలో విజయవాడను ఉత్తమ గమ్యస్థానాల్లో ఒకటిగా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఆసుపత్రిలోని అన్ని సౌకర్యాలను గమనించిన వనాటు ప్రభుత్వ ప్రతినిధులు అన్ని రకాల మెడికల్, సర్జికల్ సేవలకు క్యాపిటల్ ఆసుపత్రిని తమ ఎంప్యానెల్ ఆసుపత్రిగా చేయడానికి అవసరమైన అనుమతుల కోసం వారి ప్రభుత్వానికి సిఫారసు చేశారని మెడికల్ డైరెక్టర్ వి.సురేష్‌కుమార్ తెలిపారు.

CSIR-NATIONAL ENVIRONMENTAL ENGINEERING RESEARCH INSTITUTE (NEERI), HYDERABAD ZONAL CENTRE (HZC)
(An ISO 9001:2008 certified organization)
IICT Campus, Tarnaka, Hyderabad – 500 007
Website : http://www.neeri.res.in

ENGAGEMENT OF PROJECT ASSISTANTS UNDER SPONSORED PROJECTS
ADVERTISEMENT NOs. RECRUIT_V6_6D_HYDERABAD_11032024, RECRUIT_V6_6D_HYDERABAD_12032024_D RECRUIT_V6_6D_HYDERABAD_11032024_B , RECRUIT_V6_6D_HYDERABAD_11032024_C

Applications from eligible & interested candidates are invited via WALK-IN INTERVIEW on April 4, 2024 from 10.30 am onwards at CSIR-NEERI, HZC, IICT campus, Tarnaka, Hyderabad -500007 for engagement of Project Assistant (6 no.s) on purely temporary basis with remuneration of Rs. 20000/- per month plus HRA (as applicable) under various sponsored projects tenable at CSIR-NEERI, Hyderabad Zonal Centre. For essential qualification and job requirement the full advertisement may be seen on the above website of the Institute under the caption "Recruitment".

Project Leader

జిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
25/1, స్కిప్ హౌస్, మ్యూజియం రోడ్, బెంగళూరు 560 025.
కన్సెషనర్ యొక్క ప్రమోటర్స్: జిఎమ్ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్.
CIN U45201KA2009PTC050109

పంతంగి టోల్ ప్లాజా (కి.మీ 60 + 650), కొర్లపహాడ్ టోల్ ప్లాజా (కి.మీ 118 + 250) మరియు చిల్లకల్లు టోల్ ప్లాజా (కి.మీ 205 + 025) ల వద్ద తేది 1 ఏప్రిల్ 2024 నుండి అమలు చేయబడనున్న టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన బహిరంగ ప్రకటన.

1. ప్రజానీకానికి అందరికీ ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణకు సంబంధించిన NHAI అనుమతి లెటరు తేది 26.03.2024 ప్రకారం, జాతీయ రహదారి నెం. 9 (కొత్త నెం. 65) యొక్క హైదరాబాద్ విజయవాడ సెక్షన్ కి.మీ 40.00 నుండి కి.మీ 221.500 నకు సంబంధించి, తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి జిల్లా పరిధి లోని పంతంగి టోల్ ప్లాజా (Chainage: km 60 + 650), నల్గొండ జిల్లా పరిధిలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా (Chainage:km 118 + 250) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని చిల్లకల్లు టోల్ ప్లాజా (Chainage:km 205 + 025) ల వద్ద వినియోగదారుని ఫీజు యొక్క వార్షిక సవరణ దిగువ తెలిపిన విధంగా తేది 1 ఏప్రిల్ 2024 నుండి వర్తించును.

(Amount in Rs.)

వాహనం రకం	(60 + 650 కి.మీ) గ్రామం - పంతంగి			(118 + 250 కి.మీ) గ్రామం - కొర్లపహాడ్			(205 + 025 కి.మీ) గ్రామం - చిల్లకల్లు		
	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)	సింగిల్ జర్నీ	రిటర్న్ జర్నీ	నెలసరి పాస్ (50 ట్రిప్స్)
కార్, జీపు, వ్యాన్ లేదా లైట్ మోటారు వాహనం	95	145	3200	130	195	4335	110	160	3610
లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం లేదా మిని బస్	150	230	5055	205	310	6880	170	255	5700
బస్ లేదా ట్రక్ (2 యాక్సిల్)	315	470	10455	430	640	14265	355	530	11785
హెచ్‌సిఎమ్/ఇఎమ్‌వి లేదా మల్టి యాక్సిల్ వాహనం (ఎమ్ఎవి) (3 నుండి 6 యాక్సిల్)	485	725	16155	665	995	22120	545	820	18215
పెద్ద వాహనాలు (7 లేదా మరిన్ని యాక్సిల్స్)	605	910	20225	825	1240	27525	685	1025	22810

టోల్ ప్లాజాకు 20 కి.మీ సరిహద్దు పరిధిలో నివసిస్తున్న మరియు నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక కారు/జీపు/వాన్ వాహనాలకు 2024-25 సం॥ నకు గాను రూ. 340/- నెలసరి పాస్ వర్తిస్తుంది.

2. పైన పేర్కొనబడిన రేట్లు
   i) పంతంగి టోల్ ప్లాజా వద్ద 45.45 కి.మీ రహదారి పొడవు మరియు 51.60 కోట్ల ఖర్చుతో నిర్మించిన 4 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 49.45 కి.మీ పొడవునకు వర్తించబడును.
   ii) కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద 67.130 కి.మీ రహదారి పొడవు మరియు 60.00 కోట్ల ఖర్చుతో నిర్మించిన 5.15 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 72.280 కి.మీ పొడవునకు వర్తించబడును.
   iii) చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 50.780 కి.మీ రహదారి పొడవు మరియు 62.22 కోట్ల ఖర్చుతో నిర్మించిన 9 కి.మీ బైపాస్ పొడవు కలిపి మొత్తం 59.780 కి.మీ పొడవునకు వర్తించబడును.
3. పైన పేర్కొన్న టోల్ ప్లాజాల వద్ద దిగువ తెలిపిన రాయితీలు వర్తింపబడును.
   i) తిరుగు ప్రయాణానికి సంబంధించి టికెట్ కొనుగోలు చేసిన సమయం నుండి 24 గంటల సమయం వరకు అన్ని రకాల వాహనాలకు రుసుములో 25% మినహాయింపు వర్తించును.
   ii) నెలసరి పాస్ తీసుకున్న వాహన దారులు పాస్ ధర చెల్లించిన దగ్గర నుండి ఒక్క నెలలో 50 లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ట్రిప్పులు వాడుకునే అన్ని రకాల వాహనాలకు రుసుములో 33% మినహాయింపు వర్తించును.
   iii) టోల్ ప్లాజా కు 20 కి.మీ పరిధిలో నివసిస్తూ నాన్ కమర్షియల్ ఉద్దేశ్యం ప్రకారం రిజిస్టరు చేసుకున్న స్థానిక వాహనాలకు ఒక్క కాలెండరు నెలకు నెలసరి పాస్ రేటు రూ.340/-
4. టోల్ రుసుము మినహాయింపు ఇచ్చిన వాహనాల యొక్క లిస్టు తేది: 06.06.2012 న ఫీ నోటిఫికేషన్‌లో ఇవ్వబడింది.
5. పరిమితికి మించి బరువు కలిగిన వాహనాలపై పది రెట్లు అదనపు ఫీజు వర్తించును మరియు అదనపు బరువు ను తీసివేసిన తరువాతే రహదారిపై సదరు వాహనమును అనుమతించబడును.
6. తేది: 09.10.2009 నాటి కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం కన్సెషన్ పీరియడ్ 2035 సం. వరకు కొనసాగబడును. కన్సెషన్ అగ్రిమెంట్ కాల పరిమితి పూర్తి అయిన పిమ్మట టోల్ ఫీజు 40% కు తగ్గించబడును.
7. తేది:06.06.2012 న గెజిట్‌లో ప్రచురించబడిన ఫీ నోటిఫికేషన్,తేది 26.03.2024 న NHAI చే అనుమతి పొందిన టోల్ ఫీజు యొక్క వార్షిక సవరణ రేట్లకు సంబంధించిన లెటరు మరియు కన్సెషన్ అగ్రిమెంట్ యొక్క ఇతర నిబంధనలకు http://nhtis.org ను చూడగలరు.
8. ఏదైనా సమాచారం/ ఫిర్యాదులు/సలహాల నిమిత్తం ఈ దిగువ తెలిపిన పేరు మరియు చిరునామాలో సంప్రదించగలరు:

	కన్సెషనర్	ఇండిపెండెంట్ ఇంజనీర్	NHAI యొక్క PIU
ప్రతినిధి పేరు	శ్రీ. కెవియస్‌యస్ శ్రీకాంత్	శ్రీ. వి.ఎన్.ఎస్. సాయికుమార్ సీతంశెట్టి	శ్రీ. పి. నాగేశ్వర రావు
చిరునామా	మేస్సర్స్. జిఎమ్ఆర్ హైదరాబాద్ విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేస్ ప్రై. లి. టోల్ ప్లాజా - 2, కి.మీ 118+250, కొర్లపహాడ్ గ్రామం కేతెపల్లి మండలం నల్గొండ జిల్లా తెలంగాణ - 508 211.	మేస్సర్స్. ఆర్వీ అసోసియేట్స్ ఇం.నం. 1-2-270-103/8/7, 1వ అంతస్తు, కృష్ణానగర్ కాలనీ, రోడ్ నం. 03, సూర్యాపేట్, తెలంగాణా - 508213.	నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవే) ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, 25ఎ అండ్ 28ఎ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ), కాలేజ్ పార్క్ క్యాంపస్ రోడ్ నం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ.
మొబైల్ నెం:	+ 91-7318082840	+ 91-8121003908	+91-9437037066

a) గెజిట్ల నెం.జి ఎస్ ఆర్ (298E): ఫాస్టాగ్ లేని మరియు చెల్లుబాటి కాని వాహనములు ఫాస్టాగ్ లైన్ లోకి ప్రవేశించిన ఎడల , ఆ వాహన వర్గానికి చెల్లుబాటు అయ్యే రెండింతల రుసుము చెల్లించవలెను. ఫీ రూల్ 4 యొక్క ఫీ సబ్ రూల్ (2) ప్రకారము.
b) NHAI/12013/CO/2019-20/147464: భారతదేశం మొత్తంలో టోల్ చెల్లింపుల కోసం ఫాస్టాగ్ మరింత చొచ్చుకుపోవడం మరియు విస్తృతంగా ఉపయోగించడాన్ని ప్రారంభించడానికి, రిటర్న్ ఛార్జీల తగ్గింపు వంటి టోల్ ప్లాజాపై వర్తించే అన్ని రాయితీలు/ తగ్గింపు, స్థానిక మినహాయింపు ఫాస్టాగ్ ద్వారా మాత్రమే చెల్లించే టోల్ చెల్లింపులకు పరిమితం చేయబడుతుంది.

GMR GROUP - HVE / 9-H / PREM ASSOCIATES - TEL

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో...

సోనోవిజన్ ఇయర్ ఎండ్ సేల్





అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

మా నూతన షోరూంలు సందర్శించండి

విజయవాడ, కానూరు, యం.జి.రోడ్. 8712600536, 8712600537.	శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్డు, విజయవాడ. 8712600531, 32, 33	మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు. 7331149379, 80, 81	కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368
విజయవాడ, ఏలూరు రోడ్, రామమందిరం దగ్గర. 9440804182, 9246666202	విజయవాడ, విజయప్లాజా, ఏలూరు రోడ్, విజయవాడ 9154281648, 649, 650.	విజయవాడ, ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట. 9246666664, 9100991701, 9440804184	విజయవాడ, యం.జి.రోడ్, ఆల్ ఇండియా రేడియో ఎదురు. 9246666203, 9154281640

విజయవాడ, పటమట, మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. 9246661616, 9100991702	విజయవాడ, కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్ 9440804183, 9246666209	గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్. 8333924930, 9154281628	ఎనికేపాడు, ఏలూరు రోడ్. 9100991703, 9154281626	పోరంకి, మెయిన్ రోడ్ సెంటర్. 9154281645, 46, 47	గుడివాడ, ఏలూరు రోడ్. 9154281178, 79

ఆంధ్రజ్యోతి

▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆర్కే RK



కొత్తపలుకు

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ట్యాపింగ్ దొంగలు!

నిన్న మొన్నటి వరకు సాధారణ విషయంగానే పరిగణిస్తూ వస్తున్న ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో చేయిస్తున్న విచారణతో సంచలనంగా మారింది. తెలుగు రాష్ట్రాలలో ఫోన్ ట్యాపింగ్ విచ్చలవిడిగా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమ ఫోన్లు ట్యాప్ చేస్తున్నారని జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడమే కాకుండా న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ నిత్యకృత్యం అయింది. అధికార పార్టీ ముఖ్యులు కూడా స్వేచ్ఛగా మాట్లాడుకోలేని పరిస్థితి. తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఇదే తంతు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్‌ను అప్పట్లో ట్యాప్ చేయడం వల్లనే ఓటుకు నోటు కేసులో ఆయనను ఇరికించి జైలుకు పంపారు. ప్రస్తుతం అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి నాటి సంఘటనకు ప్రతీకారంగా విచారణకు ఆదేశించారు. కొంతమంది అధికారులు అప్పట్లో విచ్చలవిడిగా వ్యవహరించినట్టు పోలీసుల విచారణలో వెల్లడవుతోంది. ఈ విచారణలో విస్తుపోయే విషయాలు బయటకు వస్తున్నాయి. సంఘ విద్రోహులు, దేశ ద్రోహులు, టెర్రరిస్టులు, తీవ్రవాదుల ఫోన్‌లను చాటుగా వినడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తుంటాయి. ప్రభుత్వాలు సమాజ హితం పేరుతో ఈ పని చేసేవి. కాలక్రమంలో... మరీ ముఖ్యంగా అటు కేంద్రంలో, ఇటు తెలుగు రాష్ట్రాలలో రాజకీయ ప్రత్యర్థుల ఫోన్‌లను ట్యాప్ చేయడం సర్వసాధారణ విషయంగా మారిపోయింది. 1988లో కర్ణాటక ముఖ్యమంత్రిగా రామకృష్ణ హెగ్డే ఉన్నప్పుడు రాజకీయ ప్రత్యర్థుల ఫోన్లు ట్యాప్ చేశారు. అప్పుడు అదొక సంచలనం. హెగ్డే తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇప్పుడు అటు జాతీయ స్థాయిలోనూ, ఇటు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయ ప్రత్యర్థులే కాదు— సమాజంలో ప్రముఖ స్థానాల్లో ఉన్న వారి ఫోన్లను కూడా దొంగచాటుగా వింటున్నారు. ఇందుకు న్యాయమూర్తులు కూడా మినహాయింపు కాదు. అంతెందుకు, పోలీసు ఉన్నతాధికారులు కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితులుగా మిగులుతున్నారు. తెలుగునాట డీజీపీలు సైతం స్వేచ్ఛగా ఫోన్లో మాట్లాడలేక పోతున్నారు. 1995లో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సెల్‌ఫోన్లు అప్పుడే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. దీంతో మావోయిస్టులు కూడా సెల్‌ఫోన్లు వాడటానికి అలవాటుపడ్డారు. ఈ పరిస్థితులను అనుకూలంగా మలుచుకున్న నాటి ఎస్ఐబీ అధికారులు ప్రముఖ మావోయిస్టు నాయకులను ఫోన్ ట్యాపింగ్ ద్వారా పట్టుకొని హతమార్చారు. ఫలితంగా మావోయిస్టు ఉద్యమం తెలుగునాట బలహీనపడటం జరిగింది. అప్పట్లో హోంమంత్రిగా ఉన్న దేవేందర్ గౌడ్ మావోయిస్టు అగ్రనేతల వేటతో తనకు సంబంధం లేదని వరవరరావుతో సెల్‌ఫోన్‌లో చెప్పిన విషయం కూడా ఎస్ఐబీ అధికారులు తెలుసుకున్నారు. ఇంతకు మించి రాజకీయ ప్రముఖుల ఫోన్ల జోలికి వెళ్లలేదు. కాలక్రమంలో ఇదో నిత్యకృత్యమైంది.

> చెరువులో నీళ్లు లేకపోతే చేపలు ఎందుకుంటాయి? కే.కేశవరావు విషయమే తీసుకుందాం. రాజ్యసభ సభ్యుడిగా ఆయనకు కేసీఆర్ రెండు పర్యాయాలు అవకాశం కల్పించారు. ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్కసారి కూడా గెలవలేదు. 'పార్టీ ఏం తక్కువ చేసిందని ఇప్పుడు వెళ్లిపోతున్నావ్?' అని కేసీఆర్ ఆయనను ప్రశ్నించారట! ఈ ప్రశ్నలో న్యాయం ఉంది. కేసీఆర్ ఆవేదనను కూడా అర్థం చేసుకోవచ్చు. అయితే రాజకీయాలు క్రూరంగా ఉంటాయని కేసీఆర్‌కు తెలియదా? అధికారంలో ఉన్నప్పుడు కొందరి విషయంలో క్రూరంగా వ్యవహరించిన కేసీఆర్ ఈ చిన్న లాజిక్ ఎలా మిస్సయ్యారో? పార్టీ నుంచి ఒక్కొక్కరుగా వెళ్లిపోతుంటే బేలగా చూస్తుండిపోవడం కేసీఆర్ వంతయింది. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తనను పిచ్చోణ్ని చేశారని కేటీఆర్ శుక్రవారం నాడు వాపోయారు. కేటీఆర్ ఈ మాటలు అన్నప్పుడు వేదికపై ఉన్న కొందరు కూడా ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లిన విషయం ఆయనకు తెలియకపోవడం అసలైన గమ్మత్తు.

అంతులేని అరాచకం...

ఫోన్ ట్యాపింగ్ బాధ్యతలు చేపట్టిన అధికారులు ఎంత అరాచకంగా వ్యవహరించారో ఇప్పుడు తెలంగాణ పోలీసుల విచారణలో బయటపడుతోంది. కొంతమంది అధికారులు తాము అధికారులం అన్న విషయం విస్మరించి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకంటే అధ్వానంగా వ్యవహరించారు. తెలంగాణ పోలీసులు ఇప్పుడు అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారులలో అత్యధికులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడితనంతో వ్యవహరిస్తున్నారు. మీడియాకు చెందిన వ్యక్తిగా వివిధ పార్టీలకు చెందినవారు నన్ను కలుస్తుంటారు. ఎన్నికల ముందు వరకు భారత రాష్ట్ర సమితికి చెందిన నాయకులు నన్ను కలవడానికి భయపడేవారు. ఎందుకంటే ముఖ్యమంత్రికి తెలిసిపోతుందని. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంత మంది వైసీపీ ముఖ్యులు కూడా నన్ను కలిసేవారు. అయితే వారు తమ వెంట ఫోన్లు తెచ్చుకొనేవారు కారు. అదేమని ప్రశ్నిస్తే 'మా ఫోన్లు కూడా ట్యాపింగ్‌లో ఉన్నాయి' అని చెప్పేవారు. ఒక సందర్భంలో మా కొలీగ్ ఒకరు నాకు ఫోన్ చేసి, 'నిన్న రాత్రి ఫలానా వ్యక్తి మీతో ఫేస్‌టైం ద్వారా మాట్లాడారా?' అని అడిగారు. నేను ఔనని చెప్పగా, 'మీ కదలికలన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గమనిస్తోంది. జాగ్రత్త!' అని హెచ్చరించారు. ఈ మధ్య ఒక మిత్రుడు ఫోన్ చేసి 'మీరు ఊర్లో లేరా?' అని ప్రశ్నించి, మీరు ఫలానా నగరానికి వెళ్లారని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీసు అధికారులు రఘురామి రెడ్డి, రిషాంత్ రెడ్డి ఎవరితోనో అంటుంటే విన్నాను అని చెప్పుకొచ్చాడు. నేను ఎక్కడ ఉన్నదీ, ఎవరిని కలుస్తున్నదీ, ఎవరితో మాట్లాడుతున్నదీ తెలుసుకొని జగన్ అండ్ కో ఏం చేస్తారో తెలియదు. నేనేమీ సంఘ విద్రోహ చర్యలకు పాల్పడటం లేదు కనుక నా ఫోన్ నుంచి స్వేచ్ఛగా మాట్లాడతాను. ముఖ్యమంత్రులను కూడా విమర్శిస్తుంటాను. ఇతరులు తమను ఏమి తిడుతున్నారో తెలుసుకుంటే ముఖ్యమంత్రులకే మనశ్శాంతి ఉండదు కదా! ఈ దిక్కుమాలిన ఫోన్ ట్యాపింగ్ వల్ల తెలుసుకున్న విషయాల ఆధారంగా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ తనకు ముఖ్యులైన హరీశ్ రావును కొంతకాలం పక్కన పెట్టారు. మరో ముఖ్యుడు ఈటల రాజేందర్‌ను పార్టీ నుంచి బయటకు పంపారు. ఈ రెండు సంఘటనల వల్ల నికరంగా నష్టపోయింది కేసీఆర్ మాత్రమే. నిజానికి సెల్ ఫోన్లు వచ్చాక మన జీవితాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. మానవ సంబంధాలు దెబ్బతిన్నాయి. నూతన దంపతులు కూడా ఫోన్లకే పరిమితం అవుతున్నారు. ఒకేచోట కూర్చొని కూడా మెసేజ్‌లు పంపుకొనే పరిస్థితి. కొంతకాలం క్రితం తమిళంలో ఒక సినిమా వచ్చింది. అందులో పెళ్లి చేసుకోవాలనుకున్న హీరో హీరోయిన్లను కొంతకాలంపాటు మీ ఫోన్లు మార్చుకొని అప్పుడు కూడా ఇంతే ప్రేమతో ఉంటే పెళ్లి చేస్తానని హీరోయిన్ తండ్రి షరతు పెడతాడు. దీంతో వాళ్లిద్దరూ ఫోన్లు మార్చుకుంటారు. అంతే... పనీ పాటా లేని వారు పంపిన మెసేజ్‌లూ, ఎమోజీలతో వారిద్దరి మధ్యా అపోహలూ, అనుమానాలూ ఏర్పడి విడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. నిజ జీవితంలో కూడా ఇలాంటి సంఘటనలు చూస్తున్నాం. భార్యాభర్తలు సైతం ఒకరి ఫోన్లను ఒకరు రహస్యంగా పరిశీలించి అపోహలు పెంచుకుంటున్నారు. మొత్తంమీద సెల్‌ఫోన్లు వచ్చాక వ్యక్తిగత జీవితంలో రహస్యాలు లేకుండా పోయాయి. ఇప్పుడు ప్రభుత్వాలు కూడా మన వ్యక్తిగత జీవితాల్లోకి ప్రవేశిస్తున్నాయి.



నిత్యం 'నిఘా చెవులు'

'భార్యాభర్తల మాటలు వినడమేమిటి? అంతకంటే దుర్మార్గం ఉంటుందా?' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రశ్నించారు. ఒకరిద్దరి ఫోన్లు వింటే తప్పేమిటి అన్నట్టుగా మాజీ మంత్రి కేటీఆర్ అనడం కచ్చితంగా ఆక్షేపణీయమే. ఇతరుల వ్యక్తిగత సంభాషణలను వినే హక్కు ఎవరికీ ఉండదు. చట్ట ప్రకారం ఎవరి ఫోనైనా ట్యాపింగ్ చేయాలనుకుంటే అందుకు ఒక ప్రొసీజర్ ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రొసీజర్‌ను పట్టించుకోకుండా ఇజ్రాయెల్ నుంచి అనధికారికంగా సమకూర్చుకుంటున్న టెక్నాలజీతో విచ్చలవిడిగా ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నాయి. ఈ టెక్నాలజీ ఏర్పాటు చేసిన వాహనాలను మన ఇంటికి లేదా ఆఫీసుకు 200 మీటర్లలోపు పార్క్ చేసి మనం ఎవరితో మాట్లాడుతున్నదీ తెలుసుకోవచ్చు. మన దేశంలో ఇలాంటి వాహనాలు 20 వరకూ ఉన్నాయని ఒక పోలీసు ఉన్నతాధికారి చెప్పారు. కొంత మంది బడా వ్యాపారవేత్తలు కూడా ఈ టెక్నాలజీ సమకూర్చిన వాహనాలను వాడుతున్నట్టు సమాచారం. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా వారు ఏం చేశారో కూడా విచారణ సందర్భంగా నిందితులైన అధికారులు చెప్పుకొచ్చారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీలు నగదు తరలించకుండా కట్టడి చేయడంతోపాటు అధికార పార్టీకి చెందిన నగదును పోలీసు వాహనాల్లో తరలించామని చెప్పారు. పోలీసు అధికారులు చేయాల్సిన పనేనా ఇది? ప్రభుత్వాలు శాశ్వతం కాదని తెలియదా? ఒక ప్రభుత్వానికి కట్టు బానిసలుగా పనిచేయడమేమిటి? ఆంధ్రప్రదేశ్‌లో పీఎస్సార్ ఆంజనేయులు, రఘురామి రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి వంటి వాళ్లు అన్ని రకాల పరిధులను అతిక్రమించి వ్యవహరిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అదేమంటే, ఒక్క ఆంజనేయులు మినహా మిగతా వాళ్లు తమకు చాలా సర్వీసు ఉందని, ఐదేళ్ల తర్వాత మళ్లీ జగన్మోహన్ రెడ్డే అధికారంలోకి వస్తారు కదా అనే స్థాయికి దిగజారారని చెబుతున్నారు. అఖిల భారత సర్వీసుకు చెందిన అధికారులు ఇలా వ్యక్తులకు విధేయులుగా మారడం ఏమిటి? అధికార యంత్రాంగంలో కులతత్వం ఈ స్థాయిలో ఉంటే సామాన్యులకు ఉపశమనం లభిస్తుందా? హద్దులు దాటి ప్రవర్తించే అధికారులు ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోవలసిందే! ఇప్పుడు తెలంగాణలో విచారణ ఎదుర్కొంటూ జైలుకు వెళ్లిన, వెళ్లబోయే అధికారుల పరిస్థితి చూస్తున్నాం కదా! రేపు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారితే ఇప్పుడు హద్దూ అదుపూ లేకుండా ప్రవర్తిస్తున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు కదా! ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులపై టెలిగ్రాఫ్ చట్టం ప్రయోగించాలని తెలంగాణ పోలీసులు నిర్ణయించుకొని న్యాయస్థానం అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతిస్తే నిందితులపైన టెలిగ్రాఫ్ చట్టం కింద కేసు పెడతారు. అప్పుడు విచారణలో నేరం రుజువైతే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. కేసీఆర్ మెప్పుకోసమో, కేటీఆర్ మెప్పుకోసమో, లేదా తాత్కాలిక ప్రయోజనాల కోసమో ఈ తప్పుడు పనులు చేసి ఉండవచ్చును గానీ ఫలితాన్ని వారు అనుభవించక తప్పదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ సేఫ్‌గానే ఉంటారు. ఫలానా ఫలానా వారి ఫోన్లు ట్యాప్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేయరు కదా? మహా అయితే మౌఖికంగా చెప్పి ఉంటారు. ప్రొసీజర్ ప్రకారం వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుంది. ప్రభుత్వ వ్యవహారాల్లో న్యాయస్థానాలు కూడా ప్రతివాదులుగా అధికారులకే నోటీసులు ఇస్తాయి. రాజకీయంగా పదవుల్లో ఉన్న వారికి ఇవ్వవు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫోన్ ట్యాపింగ్ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసి ఉండరు. అక్కడ కూడా ప్రభుత్వం మారితే అధికారులే శిక్షించబడతారు. 2018 నుంచి 2023 మధ్య కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ఎంత అడ్డగోలుగా వ్యవహరించిందో తెలిపే సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వంలో జవాబుదారీతనం లేకుండా పోయింది. అధికారులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులు స్వామి కార్యంతో పాటు స్వకార్యాలు కూడా చక్కబెట్టుకున్నారు. ప్రైవేటు వ్యక్తుల వ్యక్తిగత, వ్యాపార రహస్యాలు తెలుసుకొని డబ్బు సంపాదించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. అధికార యంత్రాంగం కట్టుదప్పితే ఎవరికీ రక్షణ ఉండదని ఈ ఉదంతం చెబుతోంది.

> ఇప్పుడు తెలంగాణలో విచారణ ఎదుర్కొంటూ జైలుకు వెళ్లిన, వెళ్లబోయే అధికారుల పరిస్థితి చూస్తున్నాం కదా! రేపు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారితే ఇప్పుడు హద్దూ అదుపూ లేకుండా ప్రవర్తిస్తున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు కదా! విచారణలో నేరం రుజువైతే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లాల్సి వస్తుంది.

హద్దూ అదుపూ లేకుండా ఫోన్లు ట్యాప్ చేయడానికి అనుమతించిన పాపానికి పాలకుల రహస్యాలు కూడా సదరు అధికారులకు తెలియకుండా ఉంటాయా? రాజకీయ ప్రత్యర్థుల, కుటుంబ సభ్యుల ఫోన్ సంభాషణలను వినడానికి అనుమతించిన వాళ్లు తమ కుటుంబ సభ్యుల సంభాషణలకు కూడా రక్షణ ఉండదన్న సూక్ష్మాన్ని ఎలా విస్మరించారో తెలియదు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంత నిక్కచ్చిగా వ్యవహరిస్తుందో తెలియదు. నిజాయితీగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తే మాత్రం ప్రస్తుతం జైలుకు వెళ్లిన వారితో పాటు మరికొంత మంది ఉన్నతాధికారులు కూడా జైలుకు వెళ్లవలసి వస్తుంది. ఈ పాపం చివరకు కేసీఆర్‌కు చుట్టుకుంటుందో లేదో చూడాలి. విచారణ హేతుబద్ధంగా జరిగితే దేశవ్యాప్తంగా ఈ కేసు ఒక కేస్ స్టడీ అవుతుంది. రాజకీయ పార్టీలకు, నాయకులకు గుణపాఠంగా మిగులుతుంది. వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించిన ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యహారంపై న్యాయస్థానాలు కూడా సీరియస్‌గా దృష్టి సారించాలి. లేని పక్షంలో ఇప్పటివలె ఇకపై కూడా న్యాయమూర్తులూ స్వేచ్ఛగా మాట్లాడుకోలేని పరిస్థితులే మిగులుతాయి.

కేసీఆర్ సాధించిందేమిటి?

వందల మంది ఫోన్లను ట్యాప్ చేయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం బావుకున్నారో తెలియదు. సొంత మనుషులను పరాయివాళ్లలా అనుమానించి దూరం చేసుకున్నారు. ఇప్పుడు ఆయనే ఒంటరి అయ్యారు. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించడం వల్లనే కేసీఆర్‌కు ప్రస్తుత దుస్థితి దాపురించింది. నిన్నటి వరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం కాంగ్రెస్—బీజేపీలు వెతుక్కొనేవి. ఇప్పుడు బీఆర్ఎస్ తరఫున టికెట్ పొందినవారు కూడా కాడి పారేసి పారిపోతున్నారు. కేసీఆర్ తరహాలో అధికారంతో విర్రవీగిన వారికి ఈ తరహా పతనమే ఎదురుచూస్తూ ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు బలమైన నాయకులను పక్కన పెట్టుకోగూడదని కోరుకుంటారు. ప్రాంతీయ పార్టీలలో ఈ ధోరణి అధికంగా ఉంటుంది. కేసీఆర్ కూడా ఇదే మార్గంలో పయనించి ఇప్పుడు అధికారం కోల్పోయాక ఒంటరిగా మిగిలారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్లను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ నింపుకొన్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోతున్నారు. చెరువులో నీళ్లు లేకపోతే చేపలు ఎందుకుంటాయి? కే.కేశవరావు విషయమే తీసుకుందాం. రాజ్యసభ సభ్యుడిగా ఆయనకు కేసీఆర్ రెండు పర్యాయాలు అవకాశం కల్పించారు. ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్కసారి కూడా గెలవలేదు. 'పార్టీ ఏం తక్కువ చేసిందని ఇప్పుడు వెళ్లిపోతున్నావ్?' అని కేసీఆర్ ఆయనను ప్రశ్నించారట! ఈ ప్రశ్నలో న్యాయం ఉంది. కేసీఆర్ ఆవేదనను కూడా అర్థం చేసుకోవచ్చు. అయితే రాజకీయాలు క్రూరంగా ఉంటాయని కేసీఆర్‌కు తెలియదా? అధికారంలో ఉన్నప్పుడు కొందరి విషయంలో క్రూరంగా వ్యవహరించిన కేసీఆర్ ఈ చిన్న లాజిక్ ఎలా మిస్సయ్యారో? పార్టీ నుంచి ఒక్కొక్కరుగా వెళ్లిపోతుంటే బేలగా చూస్తుండిపోవడం కేసీఆర్ వంతయింది. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తనను పిచ్చోణ్ని చేశారని కేటీఆర్ శుక్రవారం నాడు వాపోయారు. కేటీఆర్ ఈ మాటలు అన్నప్పుడు వేదికపై ఉన్న కొందరు కూడా ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లిన విషయం ఆయనకు తెలియకపోవడం అసలైన గమ్మత్తు. అధికారం పోవడంతో ఫోన్ ట్యాపింగ్ చేయించలేక పోతున్నారు కదా! మరి... ఇటువంటి విషయాలు ఎలా తెలుస్తాయిలే! నిజానికి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బీఆర్ఎస్‌కు చెందిన అనేక మంది పోటీ పడుతున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించుకుంది. బీఆర్ఎస్ పూర్తిగా దెబ్బ తింటే బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం అంత సులువు కాదని రేవంత్ రెడ్డికి తెలియదా? లోక్‌సభ ఎన్నికల కోసం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులలో రంజిత్ రెడ్డి, కడియం కావ్య కాంగ్రెస్‌లోకి జంప్ చేయగా మరికొందరు అదే బాటలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంలేదు. 'రంజిత్ రెడ్డికి డబ్బు ప్రధానం. ఆయన ఇంత స్వార్థపరుడు అనుకోలేదు' అని కేటీఆర్ ఇప్పుడు వాపోతున్నారు గానీ... రంజిత్ రెడ్డి వంటి వారిని చేరదీసి ఎందుకు మేళ్లు చేశారో కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. వాస్తవానికి అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్‌కు డబ్బున్న వారి అవసరం లేదు. తెలంగాణ ఉద్యమంలో మమేకమై పార్టీనే నమ్ముకున్న వారిలో ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిచే పరిస్థితులు అప్పుడు ఉన్నాయి. కానీ... కేసీఆర్ అలా చేయలేదు. ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నారు. 'తెలంగాణ బాపు'గా పిలిపించుకున్న కేసీఆర్ పట్ల ఇంత జరుగుతున్నా ప్రజల నుంచి కనీసం సానుభూతి రావడం లేదు. కేసీఆర్ కుటుంబంపై తెలంగాణ సమాజంలో ఇంత వ్యతిరేకత ఎందుకొచ్చింది? అంటే అందుకు ఆ కుటుంబ వ్యవహార శైలే కారణం. ప్రాంతీయ పార్టీలన్నింటికీ ఈ సూత్రం వర్తిస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి ఇంకెంత మంది బీఆర్ఎస్‌ను వీడతారో తెలియదు. ధర్మో రక్షతి రక్షితః అంటారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించి ఉంటే ఈ పాటికి కేసీఆర్‌పై సానుభూతి ఏర్పడి ఉండేది. కేసీఆర్ ఇప్పటికైనా దొరతనాన్ని విడనాడాలి. తన ప్రస్తుత దుస్థితికి కారణమేమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలి. తనకు అండగా ఉంటూ వచ్చిన సమూహాలు ఎందుకు దూరమయ్యాయో ఆత్మపరిశీలన చేసుకోవాలి.

కులానికి చేటు చేసిన...

ఫోన్ ట్యాపింగ్ పుణ్యమా అని తెలంగాణ సమాజంలో వెలమ సామాజిక వర్గం ఇవాళ దోషిగా నిలబడాల్సి వచ్చిందంటే అందుకు కేసీఆర్ మాత్రమే కారణం. గుప్పెడు మందిని ప్రోత్సహించి మొత్తం సామాజిక వర్గానికే నష్టం చేశారు. రాజకీయాల్లో ఉత్థాన పతనాలు సహజం. తెలంగాణ సమాజం చైతన్యవంతంగా ఉంటుంది. ఆత్మపరిశీలన చేసుకొని, చేసిన తప్పులకు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తే కేసీఆర్‌ను మళ్లీ ప్రజలు ఆదరించవచ్చు. ఓటమికి కుంగిపోవడం నిజమైన నాయకుల లక్షణం కాదు. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని లేచి నిలబడే ప్రయత్నం చేస్తే భవిష్యత్తు ఉండవచ్చు. భేషజాలకు పోవడం వల్ల ప్రయోజనం ఉండదు. రాష్ట్రం విడిపోయిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎవరైనా అనుకున్నారా? అయితే, తన తప్పులను తెలుసుకోవడానికి కేసీఆర్ ఇప్పటికీ సిద్ధంగా ఉన్నట్టు అనిపించడం లేదు. నిన్నగాక మొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమానాశ్రయంలో చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమై మంతనాలు జరిపారని పచ్చి అబద్ధాలను తన పత్రికలో అచ్చువేయించారు. జగన్‌కు మద్దతుగా ఉంటూ చంద్రబాబును టార్గెట్ చేసుకోవడం వల్ల ఉభయ భ్రష్టత్వం చెందడం మినహా ప్రయోజనం ఉండదని కేసీఆర్ తెలుసుకోలేకపోతే ఎవరు మాత్రం ఏమి చేయగలరు? కుల బలం లేకపోయినా ప్రాంతీయ వాదంతో కేసీఆర్ ఇంత కాలం రాజకీయాల్లో రాణించారు. ఇప్పుడు పార్టీ పేరు మార్చి దాన్ని కూడా వదులుకున్నారు. ఫాం హౌజ్‌లో కాలక్షేపం చేస్తున్న కేసీఆర్ కాసేపు కళ్లు మూసుకొని ప్రశాంతంగా ఆత్మపరిశీలన చేసుకుంటే తన లోపాలు ఏమిటో తెలిసిపోతాయి. అధికారంలో ఉన్నప్పుడు మీడియాను భయపెట్టి లొంగదీసుకున్నారు. ఇప్పుడు భయానికి అలవాటు పడిన మీడియా ప్రభుత్వంలో ఉన్నవారిని కాదని కేసీఆర్‌కు అండగా ఎందుకు నిలుస్తుంది? కర్మ మనల్ని వెంటాడుతుంది! 80వేల పైచిలుకు పుస్తకాలు చదివానని చెప్పుకొనే కేసీఆర్‌కు ఈ విషయం కూడా తెలిసే ఉంటుంది. కాకపోతే కర్మ వెంటాడుతోంది. అనుభవించాల్సిందే!

> ఒక సందర్భంలో మా కొలీగ్ ఒకరు నాకు ఫోన్ చేసి, 'నిన్న రాత్రి ఫలానా వ్యక్తి మీతో ఫేస్‌టైం ద్వారా మాట్లాడారా?' అని అడిగారు. నేను ఔనని చెప్పగా, 'మీ కదలికలన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గమనిస్తోంది. జాగ్రత్త!' అని హెచ్చరించారు. ఈ మధ్య ఒక మిత్రుడు ఫోన్ చేసి 'మీరు ఊర్లో లేరా?' అని ప్రశ్నించి, మీరు ఫలానా నగరానికి వెళ్లారని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీసు అధికారులు రఘురామి రెడ్డి, రిషాంత్ రెడ్డి ఎవరితోనో అంటుంటే విన్నాను అని చెప్పుకొచ్చాడు. నేను ఎక్కడ ఉన్నదీ, ఎవరిని కలుస్తున్నదీ, ఎవరితో మాట్లాడుతున్నదీ తెలుసుకొని జగన్ అండ్ కో ఏం చేస్తారో తెలియదు. నేనేమీ సంఘ విద్రోహ చర్యలకు పాల్పడటం లేదు కనుక నా ఫోన్ నుంచి స్వేచ్ఛగా మాట్లాడతాను. ముఖ్యమంత్రులను కూడా విమర్శిస్తుంటాను. ఇతరులు తమను ఏమి తిడుతున్నారో తెలుసుకుంటే ముఖ్యమంత్రులకే మనశ్శాంతి ఉండదు కదా!

> 2018 నుంచి 2023 మధ్య కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ఎంత అడ్డగోలుగా వ్యవహరించిందో తెలిపే సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వంలో జవాబుదారీతనం లేకుండా పోయింది. అధికారులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులు స్వామి కార్యంతో పాటు స్వకార్యాలు కూడా చక్కబెట్టుకున్నారు. ప్రైవేటు వ్యక్తుల వ్యక్తిగత, వ్యాపార రహస్యాలు తెలుసుకొని డబ్బు సంపాదించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. అధికార యంత్రాంగం కట్టుదప్పితే ఎవరికీ రక్షణ ఉండదని ఈ ఉదంతం చెబుతోంది. హద్దూ అదుపూ లేకుండా ఫోన్లు ట్యాప్ చేయడానికి అనుమతించిన పాపానికి పాలకుల రహస్యాలు కూడా సదరు అధికారులకు తెలియకుండా ఉంటాయా? రాజకీయ ప్రత్యర్థుల, కుటుంబ సభ్యుల ఫోన్ సంభాషణలను వినడానికి అనుమతించిన వాళ్లు తమ కుటుంబ సభ్యుల సంభాషణలకు కూడా రక్షణ ఉండదన్న సూక్ష్మాన్ని ఎలా విస్మరించారో తెలియదు.

సుప్రీం తీర్పు సంస్కరణేనా?

> వ్యక్తుల, కార్పొరేట్ల వ్యాపారాల్లో, ఇతర ఆర్థిక కలాపాలలో రాజకీయ పక్షపాతాలు, అనూహ్య నిర్ణయాలకు ఆస్కారం లేనప్పుడు మాత్రమే రాజకీయ కార్యక్రమాలకు దాతలు బహిరంగంగా విరాళాలివ్వగలుగుతారు.



ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీంకోర్టు ప్రకటించటం డబ్బు రాజకీయాలపై మనం దృష్టి కేంద్రీకరించేందుకు ఓ అవకాశం. న్యాయస్థానం తీర్పుపై ప్రస్తుత చర్చంతా, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఏ పార్టీ ఎంత డబ్బు అందుకుంది అన్న అంశం చుట్టూనే ఎక్కువగా తిరుగుతోంది. కానీ భారత రాజకీయాల్లో డబ్బు ప్రాబల్యాన్ని, పర్యవసానాల్ని అర్థం చేసుకోవాలంటే మనకు మరింత లోతైన పరిశీలన అవసరం. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో చట్టబద్ధ రాజకీయ కార్యకలాపాలకు డబ్బు అవసరం. కానీ, లోపభూయిష్ట ప్రజాస్వామ్యంలో ఓట్ల కొనుగోలు సహా అక్రమ వ్యవహారాల కోసం లెక్కలుచూపని డబ్బు కూడా భారీ మొత్తాల్లో అవసరమవుతుంది. తమ ఓటుకి, తమ జీవితాల్ని ప్రభావితం చేసే పర్యవసానాలకి మధ్య సంబంధాన్ని ఓటర్లు స్పష్టంగా అర్థం చేసుకోలేనప్పుడు, వారు చెల్లించే పన్నుల డబ్బుకి, వారికి అందుతున్న సేవలకు మధ్య సంబంధం చాలామేర తెగిపోయినప్పుడు, ప్రజాస్వామ్యం ఓటింగ్, నిరసనలకే పరిమితమవుతుంది. కేంద్రీకృత పాలన సాగుతూ, కనీస సేవలు సక్రమంగా అందని ఒక పేద దేశంలో, ఓటు వేయటానికి డబ్బు, బహుమతులతో ఓటర్లను ప్రలోభ పెట్టటం తప్పనిసరి అయ్యింది. అటువంటి పందేరం వల్ల ఓటు పడుతుందని గ్యారంటీ లేదు, కానీ ఆ రకంగా పంచితేనే ఆ అభ్యర్థి గానీ, పార్టీ గానీ ఓటర్ల దృష్టిలో అధికారం కోసం బలమైన, నిజమైన పోటీదారు. దీంతో పోటీ మొత్తం డబ్బు పంచే ప్రధాన పార్టీల మధ్యకే పరిమితమవుతోంది. అటువంటి చట్టవిరుద్ధ, లెక్కచూపని ఖర్చు దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇప్పుడు అసాధారణ స్థాయిలకు చేరింది. అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన అభ్యరులు రూ.25—30 కోట్లు ఖర్చు పెట్టటం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో సర్వసాధారణం. లోక్‌సభ నియోజకవర్గానికి ఆ వ్యయం అభ్యర్థికి రూ.100 కోట్లు దాకా ఉంది. ఈ చట్టవిరుద్ధ, లెక్కలు చూపని వ్యయం, ఎన్నికల్లో చట్టబద్ధ, లెక్కలు చూపే వ్యయం కంటే పది రెట్లు ఎక్కువ. అయితే, ఎలక్టోరల్ బాండ్లపై, పార్టీలు లెక్కలు చెప్పే నిధులపై జరుగుతున్న చర్చలో ఈ నిజమైన, రాజకీయాల్లో దాచిపెడుతున్న ఖర్చు ప్రస్తావన లేదు. చట్టవిరుద్ధ, లెక్కలు చూపని ఆ భారీ వ్యయం రాజకీయ ఆర్థిక వ్యవస్థని, పాలనను అస్తవ్యస్తం చేస్తోంది. దాంతో పోలిస్తే, ఎలక్టోరల్ బాండ్లు, ఇతర మార్గాల ద్వారా పార్టీలు సేకరిస్తున్న లెక్కచూపే ఖర్చు నామమాత్రం.

భారత్‌లోని ఎలక్టోరల్ బాండ్ల పథకం వెనక ఒక చరిత్ర ఉంది. రాజకీయ కార్యక్రమాల కోసం నగదు విరాళాల్ని తీసుకుంటూ 2001లో ప్రధాన రాజకీయ నేతలు టేప్‌లో దొరికారు. దాంతో చెలరేగిన దుమారం అప్పటి బీజేపీ అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్ రాజీనామాకు దారితీసింది. రక్షణ మంత్రి జార్జి ఫెర్నాండెజ్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. న్యాయ విచారణ కమిషన్ (జస్టిస్ ఫుకాన్) ఆయన పేరును కేసు నుంచి తొలగించాకే తిరిగి కేబినెట్‌లోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్య పీఠం, లోక్‌సత్తా ఉద్యమం ఆ అవకాశాన్ని ఒక ప్రధాన రాజకీయ సంస్కరణకు అవకాశంగా ఉపయోగించుకుంది. రాజకీయ పార్టీలకు చట్టబద్ధంగా విరాళలిచ్చే పద్ధతి ఉండాలని వాదించింది. రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలపై వ్యక్తులకు (పరిమితి లేదు), కార్పొరేట్లకు (మూడు సంవత్సరాల లాభాల సగటులో 5శాతం) పన్ను మినహాయింపు ఇచ్చేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసేలా ప్రభుత్వ, ప్రతిపక్షంలోని ప్రధాన నాయకులందరినీ నేను ఒప్పించాను.

ప్రచారంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం పెరుగుదలను అంచనా వేసి ఎన్నికల సమయంలో ప్రభుత్వ, ప్రయివేటు ఛానళ్లలో ఉచిత ప్రచారావకాశం కల్పించాలని కూడా మేం వాదించాం. అన్ని పార్టీలూ ఈ ఆలోచనను అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు, ఇతర సంబంధిత చట్టాల సవరణ చట్టం, 2003 రూపొందటంలో అప్పటి న్యాయశాఖా మంత్రి అరుణ్‌జైట్లీ కీలక పాత్ర వహించారు. పార్లమెంటు ఆ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. అప్పట్నుంచి చెక్కు ద్వారా మాత్రమే విరాళాలు తీసుకోవాలని బీజేపీ నిర్ణయించింది. కానీ పూర్తి పన్ను రాయితీ ఉన్నా కూడా ప్రత్యర్థి పార్టీలు ఎక్కడ వేధిస్తాయో, ప్రతీకారం తీర్చుకుంటాయోనన్న భయంతో దాతలు చెక్కు ద్వారా విరాళాలివ్వటానికి ముందుకు రాలేదు. తమ పార్టీ సంకట స్థితిని జైట్లీ స్వయంగా పలు సందర్భాల్లో నాకు వివరించి వాపోయారు.

బహుశా ఈ అనుభవం నుంచే 2018లో ఎలక్టోరల్ బాండ్లను జైట్లీ ప్రవేశపెట్టి ఉండొచ్చు. చట్టబద్ధ కార్యక్రమాలకు లెక్కలు చూపే డబ్బును సేకరించటం, అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల చేతిలో బాధితులు కాకుండా దాతల వివరాల్ని గోప్యంగా ఉంచటం బాండ్ల లక్ష్యంగా కనిపిస్తుంది. ఆ పథకం లోపభూయిష్టమైనది, అసమగ్రమైనది అనటంలో సందేహం లేదు. ఆశ్రిత పక్షపాతానికి, బలవంతపు వసూళ్లకి అవకాశం కల్పిస్తుంది. విషయం న్యాయవ్యవస్థ ముందుకెళ్లాక, వివరాల్ని పూర్తిగా వెల్లడించాలనటం, పారదర్శకత ఉండాలనటం తప్ప సుప్రీంకోర్టుకు మరో మార్గం లేదు.

అయితే, ఈ తీర్పుని వాస్తవిక విజయం కన్నా, ప్రతీక విజయంగా భావించవచ్చు. ఎందుకంటే, దీనివల్ల సమస్య మరింత జటిలమయ్యే అవకాశముంది. చట్టబద్ధ రాజకీయ కార్యకలాపాలకు కూడా నగదు చెల్లింపులు పెరిగి విరాళాలు రహస్యంగా చేతులు మారవచ్చు. 2004—2012 మధ్య ఎనిమిదేళ్లలో మొత్తం పార్టీల నిధుల్లో వివరాలు వెల్లడించినవి కేవలం 8.9శాతం. పార్టీలు లెక్కలు చూపిన మిగిలిన 90శాతంకి పైగా నిధులు గుర్తుతెలియని వ్యక్తులు, సంస్థల నుంచే వచ్చాయి! రాజకీయ విరాళాల ప్రక్రియలో పారదర్శకత ఉండాలనటంలో సందేహం లేదు. కానీ పార్టీల చట్టబద్ధ వ్యయాలకిచ్చే విరాళాల్లో కూడా 90శాతంకి పైగా నగదు ద్వారా వస్తుంటే, అది మన ప్రజాస్వామ్యాన్ని మెరుగుపరచటానికి ఉపయోగపడదు. మన రాజకీయ ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పుకి మనం సుదీర్ఘ కృషి చేయాల్సి ఉంది. వ్యక్తుల, కార్పొరేట్ల వ్యాపారాల్లో, ఇతర ఆర్థిక కలాపాలలో రాజకీయ పక్షపాతాలు, అనూహ్య నిర్ణయాలకు ఆస్కారం లేనప్పుడు మాత్రమే రాజకీయ కార్యక్రమాలకు దాతలు బహిరంగంగా విరాళాలివ్వగలుగుతారు. పరిణతి చెందిన ప్రజాస్వామ్యాలలో తమ రాజకీయ ప్రాధాన్యతలను కార్పొరేట్లు బాహాటంగా చెబుతారు, ప్రతీకార చర్యలుంటాయనే భయం లేకుండా పార్టీలు, అభ్యర్థులకు విరాళాలిస్తారు. అటువంటి చట్టబద్ధపాలన వాతావరణం మనకు అవసరం.

• డాక్టర్ జయప్రకాష్ నారాయణ్
లోక్‌సత్తా వ్యవస్థాపకులు

ఒకటి కాదు.. రెండు కాదు.. 2,836.72 ఎకరాల భారీ కుంభకోణం. నెలన్నరలో ఎన్నికలు జరగనుండగా, బందరు పోర్టు నిర్మాణాన్ని బూచిగా చూపిస్తూ ప్రభుత్వ పెద్దలు ఆడుతున్న జగన్నాటకం. పోర్టు నిర్మాణం పేరుచెప్పి.. రైతులకు తెలియకుండా, అసలు ఇండస్ట్రియల్ జోన్‌గా పనికిరాని భూములను తప్పుడు రికార్డుల్లో చూపి భారీగా బ్యాంకు రుణం తీసుకునేందుకు తెరవెనుక జరుగుతున్న కుట్ర తాజాగా వెలుగులోకి వచ్చింది. మచిలీపట్నంలో సముద్రతీరం వెంబడి సహజసిద్ధంగా ఏర్పడిన మడ అడవులున్న భూములను గుట్టుచప్పుడుగా తనఖా పెట్టేందుకు 'రెవెన్యూ'పై ఒత్తిడి పెరిగింది.

మడత పెట్టేస్తున్నారు..!

మచిలీపట్నంలో భారీ భూ కుంభకోణం



పోర్టు రుణం పేరిట రూ.2,836 ఎకరాల స్వాధీనానికి కుట్ర

- ఎన్నికల సమయంలో ప్రభుత్వ పెద్దల తెరవెనుక పన్నాగం
- సాగు చేసుకుంటున్న రైతులకు తెలియకుండానే తతంగం
- పోర్టు నిర్మాణానికి కేంద్రం నుంచి అందినవి రూ.3,666 కోట్లు
- తాజాగా మళ్లీ రుణం కోసం 'రెవెన్యూ'పై ఒత్తిడి
- ఎన్నికల వేళ సతమతమవుతున్న అధికారులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : గిలకలదిండి నుంచి క్యాంప్‌బెల్‌పేట వరకు సముద్రతీరం వెంబడి ఉన్న 2,836.72 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులపై 20 రోజులుగా ఒత్తిడి వస్తోంది. పోర్టుకు రుణం తీసుకునేందుకు ఈ భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు పైకి చెబుతున్నా.. ఇందులో ఏదో మతలబు దాగి ఉందనే వాదన వినిపిస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ భూమిని కాజేసేందుకు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇంతకాలంగా ఆ భూమిలో రొయ్యలు, పీతలు, చేపల పెంపకంతో పాటు ఉప్పుకొటార్లు సాగు చేసుకుంటున్న రైతులకు తెలియకుండానే స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు జరగడం గమనించదగ్గ అంశం.

677-1 సర్వే నెంబరుతో భూమికి ఎసరు

పోర్టు కోసం బందరు మండలంలోని సముద్రతీరం వెంబడి ఉన్న కరగ్రహారం, గోపువానిపాలెం, తపసిపూడి, మంగినపూడి గ్రామాల పరిధిలోని 1,723 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే సేకరించి ఏపీ మేరీటైమ్ బోర్డుకు అప్పగించింది. సముద్రపు అంచు నుంచి గ్రామాల పరిధి వరకు ఉన్న భూమికి సంబంధించి గతంలో సర్వే నెంబర్ లేకపోవడంతో 354తో నూతన నెంబర్ సృష్టించి పోర్టుకు భూమిని స్వాధీనం చేశారు. ఈ భూమిలో పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.3,666 కోట్లు ప్రభుత్వానికి అందాయి. ఇందులో ఇప్పటి వరకు జరిగిన పోర్టు నిర్మాణానికి సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేశారు. ఇదిలా ఉంటే, పోర్టు నిర్మాణం నివి ఎత్తం రుణం తీసుకునేందుకు అధికంగా భూమి కావాల్సి వచ్చింది. దీంతో వైసీపీ పెద్దలు సముద్రతీరం వెంబడి ఉన్న భూమిని తనఖాగా పెట్టేందుకు తెరవెనుక యత్నాలు ప్రారంభించారు. బందరు మండలంలోని గిలకలదిండి, కరగ్రహారం తదితర రెవెన్యూ గ్రామాల పరిధిలో సముద్రతీరం వెంబడి 2,836.72 ఎకరాలు ఉంది. ఈ భూమిలో స్థానిక గ్రామాల ప్రజలు రొయ్యలు, పీతలు, చేపల చెరువులు సాగు చేసుకుంటున్నారు. ఇటీవల ఈ భూమి వివరాలు సేకరించారు. గిలకలదిండి రెవెన్యూ రికార్డుల్లో 677-1 సర్వే నెంబరులో ఖాతా నెంబరు 20000102లో పోర్టు భూమి 453 ఎకరాలు ఉన్నట్టుగా చూపారు. ఈ భూమిని గతంలోనే పోర్టుకు అప్పగించారు. ఇదే ఖాతాలో 2,348.98 ఎకరాల్లో మడ అడవులు ఉన్నట్టుగా చూపారు. అలాగే, ఐదుగురు రైతులను ఐదు ఎకరాల చొప్పున పట్టాదారులుగా లేదా అనుభవదారులుగా చూపి, మరో మహిళా రైతు పేరున రెండున్నర ఎకరాలు ఉన్నట్టుగా పేర్కొన్నారు.


గిలకలదిండిలోని మడ భూములు

మాయ చేస్తున్నారా..?

బందరు పోర్టుకు అవసరమైన భూమిని రైతుల నుంచి కొనేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) నుంచి రూ.200 కోట్లను రుణంగా తీసుకున్నారు. ఈ నగదుతో 1,181 ఎకరాలకు పైగా భూమిని ఎకరం రూ.25 లక్షల చొప్పున కొన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బందరు పోర్టుకు 2,200 ఎకరాలు సరిపోతుందని, రైతుల నుంచి భూమిని కొనుగోలు చేయడం గానీ, బలవంతంగా తీసుకోవడం గానీ చేయమని ప్రకటించారు. అయితే, కొంతకాలంగా రైతులకు తెలియకుండానే, వారికి పరిహారం ఇవ్వకుండానే భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. గిలకలదిండి, క్యాంప్‌బెల్‌పేట గ్రామాల మధ్య ఉన్న భూమిని సర్వేయర్లతో, రెవెన్యూ సిబ్బందితో సర్వే చేయించి రికార్డులు తయారు చేయించారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదోననే భయంతో ఈ 2,836.72 ఎకరాలను ఏపీ మేరీటైమ్ బోర్డుకు అప్పగించాలని చెబుతూ అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల సమయంలో ఈ భూములను అప్పగిస్తే తమ ఉద్యోగాలకు ఇబ్బంది అవుతుందని రెవెన్యూ అధికారులు చెప్పినా వినకుండా 'మేము తయారు చేయించిన రికార్డుల ప్రకారం సంతకాలు చేయాల్సిందే..' అని ఒత్తిడి తెస్తున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు బెంబేలెత్తిపోతున్నారు.

తెరవెనుక కుట్ర

బందరు పోర్టుకు మొదటి విడతలో నాలుగు బెర్తులు నిర్మిస్తున్నారు. ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి. ఈ నాలుగు బెర్తుల ద్వారా వ్యాపార లావాదేవీలు లాభదాయకంగా ఉంటే, ఆ తరువాత మరిన్ని బెర్తులను నిర్మించడానికి అవకాశం ఉంటుంది. రెండో విడతలో బందరు పోర్టు వద్ద మరో 12 బెర్తులను నిర్మించడానికి సరిపడినంత భూమి ఉంది. ఈ 12 బెర్తులను ఇప్పట్లో నిర్మించేది లేదని వైసీపీ పాలకులే చెబుతున్నారు. మరో నెలన్నర రోజుల్లో ఎన్నికలు వస్తున్న తరుణంలో పోర్టుకు అనుబంధంగా లేదా పోర్టు నిర్మాణం పేరుతో రుణం తీసుకునేందుకు ప్రయత్నించడం ఆలోచించాల్సిన విషయమే. 2,836.72 ఎకరాల మేర స్వాధీనానికి చేసే ప్రయత్నం వెనుక ఏదో బలమైన కుట్ర దాగి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ఎన్నికల సమయంలో ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

గతంలోనూ ఇంతే..

బందరు మండలంలోని పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప రెవెన్యూ గ్రామాల పరిధిలో 6,500 ఎకరాల విస్తీర్ణంలో భారత్ సాల్ట్ కంపెనీ ఉంది. ఈ భూములను ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా ఇండస్ట్రియల్ జోన్‌గా ప్రకటించారు. సాల్ట్ ఫ్యాక్టరీని తొలగించి ఆ భూములను స్వాధీనం చేసుకుని తమ గుప్పెట్లో పెట్టుకోవాలని చూశారు. సాల్ట్ ఫ్యాక్టరీకి కేటాయించిన భూములను ఖాళీ చేయాలంటూ గత నవంబరులో నోటీసులు కూడా జారీ చేశారు. 2,500 కుటుంబాలకు ఉపాధి చూపుతూ, అన్నం పెడుతున్న ఫ్యాక్టరీని మూసేస్తే ప్రతిపక్ష నాయకులతో కలిసి ఉద్యమబాట పడతామని పల్లెతుమ్మలపాలెం, కోన, పోలాటితిప్ప గ్రామస్తులు హెచ్చరించారు. ఈలోగానే సాల్ట్ కంపెనీ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. దీంతో భూములను స్వాధీనం చేసుకోకుండా తాత్కాలికంగా విరామం ప్రకటించారు. దీంతో గిలకలదిండి, క్యాంప్‌బెల్‌పేట గ్రామాల మధ్య మడ అడవులుగా ఉన్న భూములను ఏపీ మేరీటైమ్ బోర్డుకు అప్పగించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ మడ అడవులున్న భూములను కూడా రెవెన్యూ రికార్డుల్లో సాగుకు అనుకూలమైన వాటిగా నమోదు చేయడం గమనించదగ్గ అంశం. సముద్రపు ఆటుపోట్ల సమయంలో ఈ భూముల్లోకి ఉప్పునీరు వచ్చిపోతూ ఉంటుంది. ఇక్కడ ఎలాంటి పరిశ్రమలు స్థాపించడానికి, నిర్మాణాలు చేయడానికి అవకాశం లేదు. ఈ భూములున్న ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ జోన్‌గా రెవెన్యూ రికార్డుల్లో చూపి పోర్టు పేరుతో రుణం తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే అంతకంటే వింత ఉండదు.

జీవోచ్ఛవాలు

విమానాశ్రయ నిర్వాసితులకు ప్రభుత్వ జీవోల దెబ్బ

- నష్టపరిహారంపై మూడోసారి జీవో ఇచ్చి నయవంచన
- రెండు నెలల ముందు కొత్త జీవో జారీ
- పక్షం రోజుల్లో డబ్బులొస్తాయని ప్రకటన
- ఇప్పటివరకు పైసా విదల్చని రాష్ట్ర ప్రభుత్వం
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో బాధితుల ఆవేదన


గన్నవరంలోని ఆర్‌అండ్‌ఆర్ లే అవుట్

విమానాశ్రయ అభివృద్ధి అనగానే.. తమ విలువైన భూములను త్యాగంచేసిన గన్నవరం నిర్వాసితుల ఉసురు తీస్తున్నారు. ఎప్పటికప్పుడు దొంగ జీవోలు ఇచ్చి మభ్య పెడుతున్నారు. ఐదేళ్లు దాటినా నష్టపరిహారం అందక, కనీసం ఉండటానికి ఆవాసం కూడా లేక విజయవాడ విమానాశ్రయ నిర్వాసితులు అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండు నెలల ముందు జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. పక్షం రోజుల్లో రూ.83 కోట్లు విడుదల చేస్తామని చెప్పి దొంగదెబ్బ తీసింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇక నిధులొచ్చే అవకాశం లేక నిర్వాసితులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ కోసం ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు మళ్లీ నిరాశే ఎదురైంది. మరో దొంగ జీవో పేరు చెప్పి డబ్బులు కేటాయిస్తున్నామంటూ వైసీపీ ప్రభుత్వం మూడోసారి కూడా నిర్వాసితులను నవ్వించి నట్టేటముంచింది. పాపం నిర్వాసితులు.. విమానాశ్రయ అభివృద్ధి కోసం ఇళ్లు కోల్పోయి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందక నానా అవస్థలు పడుతున్నారు.

టీడీపీ హయాంలో..

విమానాశ్రయ నిర్వాసితుల పునరావాసానికి కిందటి టీడీపీ ప్రభుత్వ హయాంలో చిన్న అవుటపల్లిలో 48 ఎకరాలు సేకరించారు. ఆ భూముల్లో లే అవుట్ వేసి, నిర్వాసితులకు మోడల్ ఇళ్లు కట్టించాలని ఆ ప్రభుత్వం నిర్ణయించింది. ఓ ప్రముఖ సంస్థకు డిజైన్ల బాధ్యతలను కూడా అప్పగించింది. ఈలోపు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ లే అవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పన పనులు కూడా చేపట్టింది. ఇదే సందర్భంలో ఎన్నికలు రావటం, ఆ తర్వాత ప్రభుత్వం మారటంతో నిర్వాసితుల సమస్య అలాగే ఉండిపోయింది.

వైసీపీ వచ్చాక..

ఇళ్ల నిర్మాణ బాధ్యతల నుంచి వైసీపీ ప్రభుత్వం తప్పుకొంది. ఇళ్లు కట్టుకోండి.. డబ్బులిస్తామని నిర్వాసితులను మభ్యపెట్టింది. పునరావాసంపై ఆశలు వదులుకున్న నిర్వాసితులు ప్రభుత్వ ప్రతిపాదనకు అంగీకరించారు. ఇంటికి రూ.9 లక్షలు ఇస్తామని, అది కూడా రెండు విడతలుగా చెల్లిస్తామని, మొదటి విడతగా రూ.4.50 లక్షలు, రెండో విడతగా రూ.4.50 లక్షలు ఇస్తామని చెప్పింది. కాగా, మొదటి విడతగా చెల్లించాల్సిన రూ.4.50 లక్షలు ఇవ్వకపోవటంతో నిర్వాసితులు ఆందోళన ప్రారంభించారు. ఈ ఆందోళనను అణచివేయటానికి ఆర్‌అండ్‌ఆర్ లే అవుట్‌లో ప్లాట్లకు లాటరీ తీశారు. ఆ తర్వాత కొద్దికాలానికి నిర్వాసితులు మళ్లీ ఆందోళనకు తెరతీయటంతో రూ.110 కోట్లు విడుదల చేస్తున్నట్టుగా ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఈ డబ్బు కోసం జిల్లా యంత్రాంగం చుట్టూ తిరిగినా అందలేదు. దీంతో మళ్లీ నిర్వాసితులు ఆందోళనకు సిద్ధం కాగా, లాటరీ తీసిన ప్లాట్లను స్వాధీనం చేసుకోమని చెప్పి నిర్వాసితులను శాంతింపజేశారు. ఇలా కొంతకాలం గడిపారు. తిరిగి నిర్వాసితులు నిరాహార దీక్షకు దిగటంతో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమం చేపట్టారు. ఇలా ఇంకొంత కాలం నెట్టుకొచ్చారు. రిజిస్ట్రేషన్ చేపట్టినా పట్టాలు చేతికి అందలేదు. ఇలా మరికొంత కాలం గడవగా, చివరికి నిర్వాసితులు విమానాశ్రయ మైనర్ ఇరిగేషన్ కాల్వను తవ్వేస్తామని కార్యాచరణకు పిలుపు ఇవ్వటంతో రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను అందజేశారు. ఇళ్లు నిర్మించుకోవటానికి డబ్బు ఎప్పుడిస్తారని, ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చేస్తోందని అడగ్గా, మళ్లీ ప్రభుత్వం రూ.83 కోట్లు కేటాయిస్తున్నట్టు జీవో ఇచ్చింది. పక్షం రోజుల్లో డబ్బులు పడిపోతాయని చెప్పింది. ఇప్పటి వరకు పైసా అందకపోవడంతో మరోసారి మోసపోయామని నిర్వాసితులు తలలు పట్టుకున్నారు.


గన్నవరం విమానాశ్రయంలో బాలశౌరికి స్వాగతం పలుకుతున్న జనసేన నేతలు

మచిలీపట్నం కూటమి ఎంపీ అభ్యర్థి

బాలశౌరినే..

ఖరారు చేసిన జనసేన అధిష్ఠానం

- అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిపై రెండు రోజుల్లో నిర్ణయం
- సరైన వారినే నిలబెడతాం : జనసేన

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరిని ఖరారు చేశారు. ఈ మేరకు జనసేన కార్యాలయం నుంచి శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. బాలశౌరికి టికెట్ ఖరారు కావడంతో ఆయన అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మచిలీపట్నంలోని ఆయన కార్యాలయం వద్ద జనసేన కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. బాలశౌరి శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ కూడా అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం అవనిగడ్డ నియోజకవర్గం చేరుకున్నారు. అక్కడ ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. బాలశౌరి 2004 ఎన్నికల్లో తెనాలి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 2009లో నరసరావుపేట పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 2014లో గుంటూరు పార్లమెంట్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2019లో మచిలీపట్నం పార్లమెంట్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. ఈసారి మచిలీపట్నం పార్లమెంట్ నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో జనసేన తరఫున ఆయన పోటీకి దిగుతున్నారు.

ఐదుసార్లు టీడీపీదే గెలుపు

టీడీపీ ఆవిర్భావం తర్వాత మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి 10 సార్లు ఎన్నికలు జరగ్గా, ఐదుసార్లు టీడీపీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. ఈ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థులుగా గెలుపొందిన వారిలో కైకాల సత్యనారాయణ, కేపీ రెడ్డయ్య వంటివారు ఉన్నారు. సామాజికవర్గాల వారీగా చూస్తే కాపు, బీసీ అభ్యర్థులే ఎక్కువ సార్లు ఇక్కడి నుంచి గెలుపొందారు. మాగంటి అంకినీడు, కావూరి సాంబశివరావు కమ్మ సామాజికవర్గానికి చెందిన వారైనా

- మిగతా 6లో



రన్ ఫర్ జీసస్

ఏపీ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్, నగర క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నగరంలో శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీ జరిగింది. సెయింట్ పాల్ కథెడ్రల్ చర్చి నుంచి పిన్నమనేని పాలిక్లినిక్, సిద్ధార్థ కాలేజీ రోడ్డు, మదర్ థెరిస్సా సర్కిల్ మీదుగా సెయింట్ పాల్స్ బసలికా సీఎస్ఐ చర్చికి చేరుకుంది. - పటమట

ఐదేళ్ల తర్వాతా వచ్చేది..?

గన్నవరం ఎమ్మెల్యే వంశీని నిలదీసిన మహిళ

ఉప్పునీరిచ్చి తాగండని ఆగ్రహం

- ఐదేళ్లుగా తాము తాగేది ఇదేనని ఆవేదన
- ప్రచారంలో డబ్బు కవర్ల పంపిణీ



(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : ప్రచారం ప్రారంభించిన తొలిరోజే గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి చుక్కెదురైంది. సుదీర్ఘకాలం నియోజకవర్గానికి దూరంగా ఉన్న వంశీ శనివారం నియోజకవర్గంలో 'ఎన్నికల శంఖారావం' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన వంశీ ప్రస్తుతం వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఆయనతో పాటు మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు కాల్వగట్ల ప్రాంతంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఎనికేపాడు కాల్వగట్ల వద్ద ఓ ఇంటికి వెళ్లిన వంశీ తాగడానికి నీళ్లు అడగ్గా, ఆ ఇంటి యజమానురాలు పంపులో నీళ్లు పట్టి ఇచ్చింది. అవి ఉప్పగా ఉండటంతో.. 'ఈ నీళ్లు ఇచ్చావేంటమ్మా..' అని వంశీ ప్రశ్నించారు. ఐదేళ్ల క్రితం తమ వద్దకు వచ్చారని, తాము ఏం కష్టాలు పడుతున్నామో.. ఏ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో.. పట్టించుకోకుండా మళ్లీ ఇప్పుడు ఓట్ల కోసం వచ్చారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేయడంతో వంశీ ఖిన్నుడయ్యారు. మారుమాట్లాడకుండా అక్కడి నుంచి ముందుకు వెళ్లిపోయారు.

కవరులో డబ్బు పంపిణీ

రామవరప్పాడులో ఏలూరు కాల్వకట్టపై శనివారం రాత్రి వంశీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కొంతమందికి డబ్బు కవరులో పెట్టి పంచుకుంటూ వెళ్లారాయన. ఇంటింటికీ వెళ్లిన వంశీ తనకే ఓటు వేయాలని అభ్యర్థించి తేలప్రోలుకు చెందిన ఓ వ్యక్తికి కంటి సైగ చేస్తూ ముందుకు కదలగా, సదరు వ్యక్తి కవరులో డబ్బు పెట్టి అక్కడున్న వారికి పంపిణీ చేశాడు. కొన్నిచోట్ల వంశీనే స్వయంగా డబ్బు అందజేశారు. ప్రచారం ముగిసి ఒకటి, రెండు రోజుల్లో పోలింగ్ అనగా రాజకీయ పార్టీలు డబ్బు, తాయిలాలు పంపిణీ చేయడం వినేవాళ్లం. ఏకంగా ఎన్నికల ప్రచారంలోనే డబ్బు కవర్లు పంపిణీ చేసుకుంటూ వెళ్లడం ఇదే మొదటిసారని స్థానికులు గుసగుసలాడుకున్నారు.

యథావిధిగా ఇంటి వద్దకే పెన్షన్లు

3వ తేదీన పంపిణీ

విజయవాడ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : పెన్షన్ల పంపిణీ బాధ్యతను వలంటీర్ల నుంచి తప్పించినప్పటికీ లబ్ధిదారులకు యథావిధిగా ఇంటి వద్దనే అందజేయనున్నారు. ఏప్రిల్ మూడో తేదీన పింఛన్లు సచివాలయ, పంచాయతీ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 2,72,000 మంది పెన్షనర్లు ఉన్నారు. వీరికి రూ.71 కోట్ల మేర పెన్షన్ సొమ్మును అందించాల్సి ఉంది. సచివాలయ, పంచాయతీ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయిద్దామని కలెక్టర్ ఢిల్లీరావు వద్ద డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు ప్రతిపాదించినట్టుగా తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుందామని కలెక్టర్ సూచించినట్టుగా సమాచారం. సచివాలయ ఉద్యోగులు కానిపక్షంలో, పంచాయతీ ఉద్యోగుల ద్వారా అయినా పెన్షన్లు పంపిణీ చేయించవచ్చని తెలుస్తోంది. గతంలో మాదిరిగానే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్లు అందిస్తామని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు తెలిపారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) : 6-22 (శని)
సహర్ (ఉదయం) : 4-51 (ఆది)





తీవ్రంగా గాయపడిన రాజేష్(ఇన్‌సెట్‌లో), దాడిచేసిన వ్యక్తిని అప్పగించాలని రోడ్డుపై బైఠాయించిన బాధితుడి వర్గం

కత్తితో దాడి.. నలుగురికి గాయాలు

- ఒకరికి తీవ్రంగా.. ముగ్గురుకి స్వల్పంగా..
- దాడి చేసిన వ్యక్తిని అప్పగించాలని బాధితుల సామాజికవర్గం రోడ్డుపై బైఠాయింపు

పెనుగంచిప్రోలు, మార్చి 30: పెనుగంచిప్రోలులో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణ నలుగురిపై కత్తిదాడికి దారి తీసింది. ఈ ఘటనలో నలుగురికి తీవ్రంగా, ముగ్గురికి స్వల్పంగా గాయాలయ్యాయి. సత్రం సెంటర్‌కు చెందిన గుంజా యాదగిరికి డౌన్‌సెంటర్‌కు చెందిన నందికోలు రాజేష్‌కు మధ్య ఈనెల 28వ తేదీ రాత్రి తిరుపతమ్మ తిరునాళ్లలో గొడవ జరిగింది. శుక్రవారం రాత్రి రాజేష్ బంధువు దొడ్ల ఆనంద్‌మోహన్‌పై యాదగిరి దాడి చేశాడు. శనివారం రాత్రి 7గంటలకు యాదగిరి డౌన్ సెంటర్‌కు వెళ్లి గొడవ పడి కత్తితో నందికోలు రాజేష్, గేరా నవీన్, ఐదుమళ్ల గోపాలరావు, ఐదుమళ్ల విజయ్‌పై దాడి చేశాడు. ఈదాడిలో రాజేష్‌కు బలమైన గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. తమ సామాజికవర్గానికి చెందిన యువకులపై కత్తితో దాడి చేశాడని రాజేష్ బంధువులు యాదగిరి కుటుంబానికి చెందిన కూరగాయల కొట్టును ధ్వంసం చేశారు. యాదగిరి కోసం రాజేష్ వర్గీ యులు ఊరంతా గాలించారు. కనపించకపోవడంతో యాదగిరిని తమకు అప్ప గించే వరకు కదలబోమని డౌన్‌సెంటర్లో రహదారిపై మహిళలతో సహా బైఠాయించి నినాదాలు చేశారు. నందిగామ ఏసీపీ డాక్టర్ రవికిరణ్ అదనపు బలగాలతో అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. యాదగిరిని అప్పగించే వరకు రోడ్డు పై నుంచి కదలబోమని పట్టుబట్టి కూర్చున్నారు.

జగన్ పాలన రాష్ట్రానికి శాపం: దేవినేని ఉమా

గొల్లపూడి, మార్చి 30: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రానికి శాపమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం గొల్లపూడిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి వలసలు అరికడతానని జగన్ ఊదరగొట్టారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల మాట దేవుడెరుగు కనీసం తాగునీరు కూడా అందించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏ ముఖం పెట్టుకుని జగన్ బస్సుయాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. జలవనరుల నిర్వహణ వైఫల్యంతో రాష్ట్రాన్ని ఎడారిగా మార్చారని ఆరోపించారు. రివర్స్ టెండరింగ్ డ్రామాతో ప్రాజెక్టులను నాశనం చేశారన్నారు. సొంత ప్రయోజనాల కోసం ప్రత్యేకహోదా, రైల్వేజోన్, స్టీల్‌ప్లాంట్‌ను తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రజధనాన్ని కొల్లగొట్టి అడ్డదారుల్లో సొంత సంపద పెంచుకున్న వైఎస్ జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

రేపటి నుంచి పది మూల్యాంకనం

- లేడీయాంప్తిల్ కళాశాల, నిర్మలా కాన్వెంట్‌లో నిర్వహణ

మచిలీపట్నం టౌన్, మార్చి 30: మచిలీపట్నం లేడీయాంప్తిల్ కళాశాల, నిర్మలా కాన్వెంట్‌లో పదోతరగతి జవాబుపత్రాలను ఏప్రిల్ 1వతేదీ నుంచి మూల్యాంకనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఈవో, క్యాంపు ఆఫీసరు తాహెరా సుల్తానా తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రెండు లక్షల జవాబు పత్రాలు మూల్యాంకనం చేసేందుకు 600 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లను నియమించామని తెలిపారు. ప్రతి ఆరుగురు అసిస్టెంట్ ఎగ్జామినర్లకు ఒక చీఫ్ ఎగ్జామినర్‌ను, ప్రతి చీఫ్ ఎగ్జామినర్ వద్ద ఇద్దరు స్పెషల్ అసిస్టెంట్లను నియమించామని పేర్కొన్నారు. లేడీయాంప్తిల్‌లో తెలుగు, ఇంగ్లీషు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, నిర్మలాలో గణితం, సైన్సు, సోషల్ జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తామన్నారు. లేడీయాంప్తిల్ వద్ద డిప్యూటీ క్యాంపు ఆఫీసర్లుగా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ డేవిడ్‌రాజు, లలితామోహన్, సీఈ బోర్డు సెక్రటరీ షేక్ జాన్‌సాహెబ్, నిర్మలాలో డిప్యూటీ క్యాంపు ఆఫీసరుగా డీవైఈవో పద్మారాణి, ఎంఈవో మోమిన్‌లు వ్యవహరిస్తారన్నారు.

4తో ముగియనున్న ఇంటర్ మూల్యాంకనం

మచిలీపట్నం టౌన్, మార్చి 30: నోబుల్ కళాశాలలో మార్చి 9వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 4వ తేదీతో ముగియనుంది. మార్చి 9న సంస్కృతం, 18న ఇంగ్లీషు, తెలుగు, హిందీ, గణితం, సివిక్స్, 22న ఫిజిక్స్, ఎకనామిక్స్, 24న కెమిస్ట్రీ, 26న హిస్టరీ, 28న బోటనీ, జువాలజీ, కామర్స్ జవాబు పత్రాల మూల్యాంకనాలను ప్రారంభించారు. ఏప్రిల్ 15వ తేదీలోగా ఫలితాలు ప్రకటించేందుకు అధికారులు సన్నద్ధం చేస్తున్నారు.

ఎట్టకేలకు వైసీపీ నేతలు పి.గౌతమ్‌రెడ్డి, రుహుల్లాపై కేసు

సత్యనారాయణపురం, మార్చి 30: ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా అనుమతులు లేకుండా వైఎస్సార్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించినందుకు, అనుమతి లేదని అడ్డుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఆదేశాలను మీరినందుకు పోలీసులు వైఎస్సార్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పి.గౌతమ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రుహుల్లాపైన ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. వైఎస్సార్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నిబంధనలకు విరుద్ధంగా వేడుకలను నిర్వహిస్తున్నారని, అనుమతి లేదని ఉదయం 10 గంటలకు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అడ్డుకుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని జెండా, బ్యానర్ తొలగించింది. వైఎస్సార్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పి.గౌతమ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రుహుల్లాపైన చర్యలు తీసుకోవాలని సత్యనారాయణపురం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి పోలీసు స్టేషన్‌లో ఉదయం 11 గంటలకు ఫిర్యాదు చేశారు. వారిపైన కేసు నమోదు చేయొద్దని ఒత్తిడి రావడంతో పోలీసులు తాత్సారం చేశారు. చివరకు రాత్రి 10గంటల తర్వాత ప్రభుత్వ అధికారి ఆదేశాలు మీరినందుకు ఐపీసీ 188, అనుమతులు తీసుకోనందుకు సెక్షన్ 32 పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ప్రతిపక్షపార్టీలపైన వెంటనే కేసు నమోదు చేసేవారని, ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాలని ప్రతిపక్షాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బాలికపై అత్యాచారం.. యువకుడిపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు

కోడూరు, మార్చి 30: బాలికను అపహరించి, అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. "కోడూరుకు చెందిన ఎస్సీ బాలిక (17)ను మందపాకల గ్రామానికి చెందిన యువకుడు(19)అపహరించి తీసుకెళ్లాడని బాలిక తల్లిదండ్రుల సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువకుడిని, బాలికను హైదరాబాద్‌లో గుర్తించి పోలీసులు తీసుకొచ్చారు. బాలికను విచారించగా, యువకుడు తనపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపింది. దీంతో యువకుడిపై ఎస్సీ, ఎస్టీ, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అవనిగడ్డ సబ్ జైలుకు శనివారం రిమాండ్‌కు పంపాం." అని కోడూరు ఎస్ఐ శిరీష తెలిపారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

కంచికచర్ల రూరల్, మార్చి 30: అత్తింటి వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల వివరాల ప్రకారం..కొత్తపేట గ్రామానికి చెందిన గొంది పూర్ణచంద్రరావు- నాగమల్లేశ్వరిల కుమార్తె శ్రీలక్ష్మి(24)ని పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన కసుకుర్తి సతీష్‌కు ఇచ్చి ఏడాది క్రితం వివాహం చేశారు. ఇద్దరూ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. శ్రీలక్ష్మి రెండుసార్లు గర్భం దాల్చి అబార్షన్ అయ్యింది. దీంతో ఆమె కొత్తపేటలో ఉన్న పుట్టింటికి వచ్చింది. నీకు పిల్లలు పుట్టరు.. మాకు దరిద్రం దాపురించిందని నీకు గర్భం నిలవదు..నీ పుట్టింటి దగ్గరే చావు అని భర్త, అత్తమామల నుంచి ఆమెకు వేధింపులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ వచ్చినా చంపేస్తామని ఫోన్‌లోనే బెదిరించారు. రెండ్రోజుల క్రితం భర్త సతీష్ కొత్తపేట వచ్చి వెళ్లాడు. అప్పట్నుంచి శ్రీలక్ష్మి అన్నపానాలు మానేసింది. ఏం జరిగిందని తల్లిదండ్రులు బతిమాలితే భర్త, అత్తమామలు వేధిస్తున్నారని, పుట్టింటిలో చెబితే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపింది. శుక్రవారం తల్లిదండ్రులు బయటకు వెళ్లాక చీరతో ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులు వచ్చాక శ్రీలక్ష్మిని కిందకు దింపి ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే చనిపోయిందని వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లి నాగమల్లేశ్వరి ఫిర్యాదు మేరకు భర్త సతీష్, అత్తమామ సత్యవతి, నరసింహారావులపై పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

విమానాశ్రయం కేంద్రంగా సైబర్ టార్గెట్

- ఓఎల్ఎక్స్‌లో ఖరీదైన గృహోపకరణాల పోస్టింగ్
- తక్కువ ధరకు అమ్మకానికి ఉన్నాయంటూ ప్రకటనలు
- ఎయిర్‌పోర్టు కార్గో విభాగంలో ఉన్నాయని సందేశాలు
- ఆసక్తిపరులకు నకిలీ గుర్తింపు కార్డులు పంపుతున్న నేరగాళ్లు.. సీఐఎస్ఎఫ్ ఉద్యోగులుగా చెలామణి

(ఆంధ్రజ్యోతి - విజయవాడ/చిట్టినగర్): తమకు అనుకూలంగా అన్ని అంశాలను నేరాలకు ఉపయోగించుకుంటున్న సైబర్ నేరగాళ్లు ఇప్పుడు గన్నవరం విమానాశ్రయాన్ని ఎంచుకున్నారు. ఇక్కడ ఉండే కార్గో విభాగం, విమానాశ్రయ సిబ్బంది క్వార్టర్స్‌ను ఉపయోగించుకుని ఓఎల్ఎక్స్ కేంద్రంగా సైబర్‌నేరాలకు తెరతీస్తున్నారు. షోరూంలో ఖరీదైన వస్తువులను అతి తక్కువ ధరకు విక్రయిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు.

గృహోపకరణాలు, ఖరీదైన వాహనాలపై ఆసక్తి ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈ మోసాలు చేస్తున్నారు. ఈ మాయలో పడి వేలాది రూపాయలను కోల్పోయిన బాధితులు గన్నవరం విమానాశ్రయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

సీఐఎస్ఎఫ్‌కు సంబంధం లేదు

సైబర్ నేరగాళ్లు ఓఎల్ఎక్స్‌లో మోసాల కోసం మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్నారు. వాస్తవానికి గన్నవరం విమానాశ్రయంలో భద్రత మొత్తం ఎస్పీఎఫ్ ఆధీనంలో ఉంటుంది. ఇక్కడ సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉండరు. ఈ విషయాన్ని ఓఎల్ఎక్స్‌లో వస్తువులను పరిశీలిస్తున్న వారు గమనించాలి. ఓఎల్ఎక్స్‌లో అమ్మకానికి ఉన్న వస్తువులను కొనుగోలు చేయాలనుకున్న వారు ముందు వాటిని భౌతికంగా పరిశీలించుకోవాలి.

- కోమాకుల శివాజీ, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్



సీఐఎస్ఎఫ్‌ను వాడేస్తున్నారు

ఉపయోగించిన వస్తువులను ఇతరులకు విక్రయించాలని నిర్ణయించుకున్న వారు ఓఎల్ఎక్స్‌ను ఎంచుకుంటారు. ఆ వస్తువుల ఫొటోలను ఈ యాప్‌లో పోస్టు చేసి ధరను పేర్కొంటారు. సంప్రదించడానికి వాటికి దిగువన ఫోన్ నంబర్ ఇస్తారు. ఇప్పటికే ఓఎల్ఎక్స్‌లో వస్తువులు అమ్మకానికి ఉన్నాయని చెప్పి డబ్బులు ఆన్‌లైన్‌లో బదిలీ చేయించుకుని తర్వాత ఫోన్లు స్విచ్ఛాఫ్ చేశారు. ఈ మోసాలపై ఇంతకుముందు అనేక కేసులు నమోదయ్యాయి. ఉత్తరాది కేంద్రంగా ఈ మోసాలు చేస్తున్న సైబర్ నేరగాళ్లు ఇప్పుడు గన్నవరం విమానాశ్రయాన్ని ఎంచుకున్నారు. తాము ఇక్కడే ఉద్యోగాలు చేస్తున్నామని, అత్యవసరంగా వేరే ప్రాంతానికి బదిలీ కావడంతో గృహోపకరణాలను అమ్మేస్తున్నామని ఓఎల్ఎక్స్‌లో పోస్టింగ్‌లు పెడుతున్నారు. 60 ఇంచెస్ స్మార్ట్ టీవీ రూ.20వేలకు, కుషన్ సోఫా సెట్ రూ.10వేలు, వాషింగ్ మిషన్ రూ.15వేలకు విక్రయిస్తున్నట్టు పోస్టింగ్‌లు పెడుతున్నారు. వాటికి దిగువన ఇచ్చిన ఫోన్ నంబర్లకు ఫోన్ చేస్తే హిందీ, ఇంగ్లీష్‌లో మాత్రమే మాట్లాడతామని చెబుతున్నారు. తాము సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) ఉద్యోగులమని చెబుతున్నారు. గన్నవరంలో ఎయిర్‌పోర్టు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నామని నమ్మిస్తున్నారు. వస్తువులు ఎయిర్‌పోర్టు కార్గోలో ఉన్నాయని, బెంగళూరుకు బదిలీ కావడంతో ఈ వస్తువులను అమ్మకానికి పెట్టామని చెబుతున్నారు. చిరునామాతోపాటు 20శాతం మొత్తాన్ని ఆన్‌లైన్‌లో పంపితే వస్తువులను ఉచితంగా డెలివరీ చేస్తామని హామీ ఇస్తున్నారు. ఒకవేళ వస్తువులు నచ్చకపోతే తిరిగి డెలివరీ చేయవచ్చని నమ్మిస్తున్నారు.

నళిని జయంతి ఓ సాధారణ గృహిణి. ఆమెకు గృహోపకరణాలు అంటే చాలా ఆసక్తి. ఓఎల్ఎక్స్ యాప్‌లో తక్కువ ధరకు అందుబాటులో ఉన్న గృహోపకరణాల కోసం వెతికింది. తక్కువ ధరకు అందుబాటులో ఉన్న గృహోపకరణాలను చూసి వాటికి దిగువ ఉన్న మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసింది. తన పేరు ఎం.లక్ష్మీనారాయణ అని, సీఐఎస్ఎఫ్ ఉద్యోగినని, ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తానని హిందీలో చెప్పాడు. ఇక్కడి నుంచి బెంగళూరు బదిలీ కావడంతో వస్తువులను అమ్మేస్తున్నానని వివరించాడు. 20శాతం డబ్బులు ముందుగా ఆన్‌లైన్‌లో బదిలీ చేసి, చిరునామా పంపితే వస్తువులను ఉచితంగా డెలివరీ చేస్తానని తెలిపాడు. ఇదే విషయాన్ని ఆమె భర్తకు తెలియజేసింది. అతడు విమానాశ్రయానికి వెళ్లి ఆరా తీయగా అసలు అక్కడ సీఐఎస్ఎఫ్ భద్రత లేదని తేలింది. విమానాశ్రయం భద్రత మొత్తం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధీనంలో ఉంటుందని విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది చెప్పారు. తాజాగా జరిగిన ఘటన ఇది.

బుల్లెట్ కోసం రూ.50 వేలు ఆన్‌లైన్‌లో పంపి..

ఆర్మీ ఉద్యోగికి సంబంధించి బుల్లెట్‌ను ఈవిధంగానే పోస్టు చేయడంతో ఓఎల్ఎక్స్‌లో చూసిన ఓ వ్యక్తి పోస్టు చేసిన వ్యక్తిని ఫోన్‌లో సంప్రదించాడు. ముందుగా రూ.50వేలు ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తే మిగిలిన మొత్తాన్ని ఎయిర్‌పోర్టులో వాహనాన్ని తీసుకునేటప్పుడు చెల్లిస్తే సరిపోతుందని చెప్పాడు. దీనితో వాహనాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చిన వ్యక్తి రూ.50వేలను ఆన్‌లైన్‌లో పంపాడు. తర్వాత అతడి కోసం కొనుగోలుదారుడు విమానాశ్రయం చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. చివరికి అతడి చిరునామా లభించక, వాహనం చేతికి రాకపోవడంతో నిలువునా మునిగిపోయానని గ్రహించాడు. ఈవిధంగా మోసం పోయిన వారు ఇప్పటికీ విమానాశ్రయం చుట్టూ తిరుగుతున్నారని విమానాశ్రయ సిబ్బంది చెబుతున్నారు. తమను సంప్రదించిన వ్యక్తులను నమ్మించడం కోసం గుర్తింపు కార్డులను, ఆర్మీ క్యాంటీన్ కార్డులను వాట్సా‌ప్‌లో పంపుతున్నారు. దీనితో వస్తువులను మీద మనస్సుపడిన వారు ఇట్టే బుట్టలో పడిపోతున్నారు.



ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని కాపాడే

2కే రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ కాంతిరాణా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ తదితరులు

వజ్రాయుధం ఓటు

నిర్లిప్తత వీడండి..ఓటేసేందుకు ముందుకు రండి ● ఓటర్లకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పిలుపు

కృష్ణలంక, మార్చి 30: "ఓటు రాజకీయ పార్టీలకు సంబంధించినదనే భావన నుంచి బయటకురండి. ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడే గొప్ప వజ్రాయుధమని గుర్తించండి. నిర్లిప్తతను వీడండి. విలువైన ఓటు వేసేందుకు ముందుకు రండి."అని ఓటర్లకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పిలుపునిచ్చారు. నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణం వద్ద శనివారం సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను సీపీ కాంతిరాణా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కళాశాలలతో పాటు విద్యాసంస్థల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వివిధ నియోజకవర్గాల పరిధిలోనూ వినూత్న ఓటరు జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

విజయవాడ అర్బన్‌లో 85 శాతం ఓటింగ్ లక్ష్యం

గత ఎన్నికల్లో విజయవాడ అర్బన్ పరిధిలో సగటు 66 శాతం ఓటింగ్ నమోదైందని, దీన్ని 85 శాతానికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నిర్లిప్తతను తొలగించి ఓటింగ్ శాతాన్ని పెంచడంలో విస్తృత ప్రజా భాగస్వామ్యం అవసరమన్నారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటు నమోదుకు వీలు కల్పించే ఫాం-6లను స్వీకరించి, పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. స్వీప్ జిల్లా నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్(జనరల్) ఎ.మహేష్, అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) సత్యవతి, చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్వీ ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్, సీఎంవోహెచ్ రత్నావళి, ఏసీపీ మోహన్‌బాబు, విద్యార్థులు, సచివాలయాల సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వీఎంసీ, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట ఏర్పాట్లు: కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

కృష్ణలంక, మార్చి 30: సాధారణ ఎన్నికల దృష్ట్యా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం మిషనింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గానికి ఏర్పాట్లు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. శనివారం నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని ఆయన సందర్శించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అవసరానికి అనుగుణంగా టేబుళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సిబ్బందికి తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలని, ఇందుకు ఇన్‌చార్జి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లకు కూడా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

మచిలీపట్నం కూటమి ఎంపీ అభ్యర్థి బాలశౌరినే..

(ఐదో పేజీ తరువాయి)

ఈ స్థానం నుంచి మూడేసి సార్లు గెలుపొందడం గమనార్హం. సనకా బుచ్చికోటయ్య, మండలి కృష్ణారావు, మండలి వెంకటస్వామి వంటి హేమాహేమీలు ఈ స్థానం నుంచి విజయం సాధించారు.

అవనిగడ్డ అభ్యర్థిపై ఉత్కంఠ

పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం జనసేన ఖాతాలో ఉంది. ఇక్కడి నుంచి అభ్యర్థిని రెండు రోజుల్లో ఖరారు చేస్తామని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆశావహుల జాబితా పెద్దదిగా ఉండటంతో జాప్యం జరుగుతోందని జనసేన వర్గాలు తెలిపాయి. ప్రముఖ వ్యాపారవేత్త విక్కుర్తి శ్రీనివాస్, ఎన్ఆర్ఐ బొబ్బా గౌతమ్‌తో పాటు పలువురు ఆశావహులు ఇక్కడి నుంచి టికెట్ ఆశిస్తున్నారు. మరోవైపు టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జి మండలి బుద్ధప్రసాద్ జనసేన తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

బాలశౌరి బయోడేటా

పేరు: వల్లభనేని బాలశౌరి
పుట్టిన తేదీ: 1969, సెప్టెంబరు 18
స్వగ్రామం: మోర్జంపాడు, ఉమ్మడిగుంటూరు జిల్లా
తండ్రి: జోగయ్య నాయుడు
భార్య: భానుమతి
పిల్లలు: అనుదీప్, అరుణ్, అఖిల్

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించండి

- పీవోలు, ఏపీవోల శిక్షణ తరగతుల్లో ఆర్డీవో ఎం.వాణి

మచిలీపట్నం టౌన్, మార్చి 30: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విధుల్లో పీవోలు, ఏపీవోలు అప్రమత్తంగా వ్యవహరించాలని బందరు ఆర్డీవో, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.వాణి సూచించారు. నోబుల్ కళాశాలలో శనివారం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడారు. 530 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పీవోలకు, ఏపీవోలు ఈ తరగతుల్లో పాల్గొన్నారు. పీవోలు, ఏపీవోలు హ్యాండ్‌బుక్ బాగా చదవాలని, ఈవీ ఎంల ద్వారా ఓటింగ్ నిర్వహించడంపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి వేరే నియోజక వర్గాల్లో విధులు కేటాయిస్తామని తెలిపారు. నోబుల్ కళాశాలలో జువాలజీ ల్యాబ్‌లో మచిలీ పట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 202 పోలింగ్ కేంద్రాల ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం కేటాయించామన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, తహసీల్దార్ పి.సతీష్ పాల్గొన్నారు. ఎన్నికల విధులకు హాజరుకాలేమని, మినహాయింపు ఇవ్వాలని ఆర్డీవోను దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులు, దివ్యాంగ ఉపాధ్యాయులు కోరారు. మెడికల్ సర్టిఫికెట్లు ఉన్నవారికి మినహాయింపు ఇస్తామని, దరఖాస్తులను మెడికల్ బోర్డుకు రిఫర్ చేస్తామని ఆమె తెలిపారు.

రూ.10.55 లక్షలు, 79 గ్రాముల బంగారం పట్టివేత

వన్‌టౌన్, మార్చి 30: ఎన్నికల కోడ్ అమలులో భాగంగా వన్‌టౌన్ పోలీసులు శనివారం నిర్వహించిన తనిఖీల్లో రూ.10,55,000 నగదు, 79 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణాలోని ఖమ్మం నుంచి బంగారు నగల తయారీదారులు ముగ్గురు రైలులో వచ్చి విజయవాడలో దిగారు. టూటౌన్ వెళ్లడానికి తారాపేటవైపు వచ్చి అక్కడ పశ్చిమ బుకింగ్ కౌంటర్ వద్ద ఆటో ఎక్కారు. కొద్దిదూరం వెళ్లాక పోలీసులు ఆటోను నిలిపి తనిఖీలు చేశారు. తనిఖీల్లో వారి వద్ద రూ.10.55 లక్షలు, 79 గ్రాముల బంగారం దొరికింది. వాటికి ఆధారాలు చూపకపోవడంతో సీఐ దుర్గాశేఖరరెడ్డి ఐటీశాఖకు అప్పగించారు.

తిరుపతమ్మ హుండీ ఆదాయం రూ.1.01 కోట్లు

పెనుగంచిప్రోలు, మార్చి 30: తిరుపతమ్మ అమ్మవారి హుండీలను శనివారం తెరిచి లెక్కించగా 62 రోజులకు రూ.1,01,35,366 ఆదాయం సమకూరిందని ఈవో కె.రమేష్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదానానికి రూ.5,95,845 వచ్చాయని ఆయన పేర్కొన్నారు. హుండీల్లో 9 అమెరికన్ డాలర్లు, 58 ఆస్ట్రేలియ డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 135 గ్రాముల బంగారం, 350 గ్రాముల వెండిని భక్తులు కానుకగా వేశారని ఈవో తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా దర్శనం టికెట్లు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు, ద్వారా రూ.50,60,405 సమకూరిందని రమేశ్‌నాయుడు పేర్కొన్నారు.

ఓటును అమ్ముకోం

- అభివృద్ధి చేసే నాయకుడినే ఎన్నుకుంటాం
- గుణదల లక్ష్మీకాంతమ్మ ఎస్టేట్స్‌వాసుల నిర్ణయం

గుణదల, మార్చి 30: అభివృద్ధి కావాలంటే నాయకత్వ లక్షణాలున్న నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం.. కానీ, నోటుకు ఓటును అమ్మే ప్రసక్తే లేదని గుణదలలోని లక్ష్మీకాంతమ్మ ఎస్టేట్స్ వాసులు ముక్తకంఠంతో తేల్చి చెబుతున్నారు. ఓటు అమ్మలాంటిది దానిని అమ్మే ఆలోచన లేదని లక్ష్మీకాంతమ్మ ఎస్టేట్స్ నివాసులు శనివారం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కాదూ కూడదని ఎవరైనా తమ వద్దకు వచ్చి ఓటుకు బేరం పెట్టి డబ్బు ఇచ్చే ఆలోచన చేస్తే మాత్రం వారికి ఓటు వేసేది లేదని తేల్చి చెబుతున్నారు. తమ ప్రాంత అభివృద్ధికి దోహదపడేవారిని నాయకుడిగా ఎన్నుకోవాలని నిర్ణయిం చుకున్నామని తెగేసి చెబుతున్నారు. ఈ మార్పు అందరిలోనూ రావాలన్న తమ ఆకాంక్ష అంటున్నారు. ఎ.ఎస్.ఎస్.రామ్‌ప్రసాద్, ఆర్.వి.కృష్ణ, పట్ వర్మ, ఎన్.బి.కె.రాజు, శ్రీనివాసరావు, ఉదయకుమార్ తదితరులు ఫెక్సీ ఏర్పాటు చేసినవారిలో ఉన్నారు.



నోటుకు ఓటును అమ్మే ప్రసక్తేలేదని బోర్డు ఏర్పాటు చేసిన గుణదల లక్ష్మీకాంతమ్మ ఎస్టేట్స్‌వాసులు

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	128, 137, 148
చికెన్ విత్ స్కిన్	244
చికెన్ స్కిన్‌లెస్	254

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.00

నగదు అపహరించిన వ్యక్తికి రిమాండ్

విద్యాధరపురం: గవర్నరుపేట గోపాలరెడ్డి రోడ్డులోని నూనె వ్యాపార సంస్థ అనురాధ ట్రేడర్స్ అధినేత పాశం కృష్ణారెడ్డి ఈ నెల 27న మధ్యాహ్నం తన స్నేహితుడు టి.శ్రీనివాసరావు వ్యాపారానికి సంబంధించి తనకు రూ.25వేల నగదు ఇచ్చారు. ఈ నగదును క్యాష్ కౌంటర్‌లో పెట్టారు. ఇంతలో గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన నల్లబిల్లి వెంకటేశ్వరరావు వచ్చి సరుకులు కావాలన్నాడు. సరుకులు తీస్తుండగా వెంకటేశ్వరరావు క్యాష్‌బాక్సులోని నగదును అపహరించి పారిపోయాడు. పాశం కృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సీసీ ఫుటేజీని పరిశీలించి వెంకటేశ్వరరావును అరెస్టు చేసి రూ.25వేలు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా శనివారం రిమాండ్ విధించారు. ఇతడిపై తెనాలి, పామర్రు, రాజమండ్రి, విజయవాడ, గుంటూరులో పలు కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

వేధింపుల భర్తపై కేసు

అజిత్‌సింగ్‌నగర్: భార్యను వేధింపులకు గురి చేస్తున్న భర్తపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. న్యూ రాజరాజేశ్వరిపేట ప్రాంతానికి చెందిన సయ్యద్ లలిత లావణ్య, అదే ప్రాంతానికి చెందిన మున్నాలు ప్రేమ వివాహం చేసుకున్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైన మున్నా భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడు. ఎంతకీ మున్నా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విసిగిపోయిన భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల తరువాతే డీఎస్సీ, టెట్ ఫలితాలపై నిరుద్యోగుల సంఘం హర్షం

వన్‌టౌన్: ఎన్నికల తరువాతే డీఎస్సీ, టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ఫలితాలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ప్రకటించడంపై ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంతకుమార్ ఆనందం వ్యక్తంచేశారు. డీఎస్సీ ప్రక్రియను వాయిదా వేయించి నిరుద్యోగులను ఎన్నికలలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల అనంతరం మరల ఏరోజున పరీక్షలు జరుగుతాయో తెలిపాలన్నారు.

నిత్యావసరాల అందజేత



గవర్నర్‌పేట: రంజాన్‌ను పురస్కరించుకుని శనివారం లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీషిరిడీ నాగసాయిబాబా-నాగమానసాదేవి మందిరంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో నిత్యావసరాలతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. భక్తులు బాబాను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





8వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న గద్దె అనూరాధ, 11వ డివిజన్‌లో ఆర్‌ఆర్ చికెన్ సెంటర్లలో ప్రచారం నిర్వహిస్తున్న గద్దె క్రాంతి కుమార్, గద్దె రామ్మోహన్‌ను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

అన్ని వర్గాల ప్రజలు టీడీపీనే కోరుకుంటున్నారు

● జడ్పీ మాజీ చైర్ పర్సన్ గద్దె అనూరాధ

మొగల్రాజపురం, మార్చి 30: పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా తన సొంత నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నియోజకవర్గాన్ని ప్రజలను కాపాడుకుంటున్న గద్దె రామ్మోహన్‌కు ఓటేసి గెలిపించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనూరాధ కోరారు. 8వ డివిజన్‌లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, జనసేన బలపరిచిన ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్‌ను గెలిపించాలంటూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయని, ఈ ఐదు సంవత్సరాల్లో యువత వలస వెళ్లిపోతున్నారన్నారు. తన తండ్రికి, తనకు రాజకీయ జన్మనిచ్చి పెంచి పోషించిన టీడీపీ రాష్ట్ర కార్యాలయం మీదకు వెళ్లి దాడి చే సిన దేవినేని అవినాష్ పోకడను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉషారాణి, జాస్తి లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, ధూళిపాళ్ల రమేష్, మాచర్ల శ్రీకాంత్, దాకమూరి రమణ, నాగేంద్రమ్మ, జ్యోతి, వెంకటేశ్వరరావు, గిరిబాబు, కర్రా సురేష్, నారు రామారావు , వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో యువత భవిత నాశనం: క్రాంతికుమార్

పటమట: జగన్‌రెడ్డి తన చేతగాని పాలనతో యువత భవిష్యత్, ముఖ్యంగా ఉన్నత చదువులు చదివిన వారి ఆశలను సర్వనాశనం చేశారని గద్దె క్రాంతికుమార్ అన్నారు. 11వ డివిజన్ ఆర్‌ఆర్ చికెన్ ఏరియాలో కూటమి బలపర్చిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గద్దె రామ్మోహన్, కేశినేని శివనాథ్(చిన్ని)లను గెలిపించాలని శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సంపూర్ణంగా జరగాలంటే వచ్చే ఎన్నికల్లో రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చే సుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కోనేరు రాజేష్, పి.సుజాత, పి. కిషోర్, డి.ఆంజనేయులు, కె. నాగమణి, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గద్దె విజయం తథ్యం: శివనాగేశ్వరరావు

కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు రావడం ఖాయమని, తూర్పు నియోజకవర్గంలో గద్దె రామ్మోహన్ హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమని బీజేపీ నాయకులు తోట శివ నాగేశ్వరరావు అన్నారు. అశోకనగర్‌లోని తూర్పు టీడీపీ కార్యాలయంలో శనివారం గద్దెను కలిసి మద్దతు తెలిపారు. గద్దె గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాతంగి ప్రకాష్, తోట శివ శంకర్, నదీమ్ బాషా, కర్రా ఈశ్వర్, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ లక్ష్యం: అడ్డూరి

విద్యాధరపురం, మార్చి 30 : భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ బీజేపీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని శనివారం భవానీపురం స్వాతి థియేటర్ రోడ్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు బీజేపీని పెత్తందార్ల అనే దుష్ప్రచారాన్ని చేయడం దుర్మార్గమన్నారు. సీఎం జగన్‌పెత్తందారిగా వ్యవహరిస్తూ పరదాల మాటున తిరుగుతూ ఎంపీ, ఎమ్మెల్యేలకు కనీసం కాల్‌షీట్ కూడా ఇవ్వకుండా తాడేపల్లి ప్యాలెస్ నుంచి పెత్తందారీ వ్యవస్థను నడుపుతున్నారని విమర్శించారు. నీతికి, నిజాయితీకి మారుపేరుగా ఉన్న పురందేశ్వరికి డ్రగ్స్ వ్యవహారంలో సంబంధం ఉందన్న దుష్ప్రచారం చేయడం తగదన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుజనాచౌదరి గెలుపు ఖాయమన్నారు. రానున్న ఎన్నికలలో జగన్‌రెడ్డిని, వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలపడం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు కిలారు దిలీప్, భోగవల్లి శ్రీధర్, పట్నాయక్, బుల్లబ్బాయ్, శ్రీహరి, నాళం ఠాగూర్, నున్న కృష్ణ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బొడ్డు నోబుల్ చేరిక



లబ్బీపేట, మార్చి 30: లబ్బీపేట ఎస్ఎస్ కన్వెషన్‌లో శనివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పలువురు వైసీపీ రాష్ట్ర నాయకులు చేరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఆధ్వర్యంలో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ బొడ్డు నోబుల్ చేరారు, అయనతో పాటు మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వరిగంజి సామ్యేలు రాజు, ఆచవరం మాజీ సర్పంచ్ దండె సైమాన్ రాజు, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్‌పై శిక్షణ

వన్‌టౌన్, మార్చి 30: పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీలో సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సీఎస్‌ఈ ఐవోటీ విభాగం ఆధ్వర్యంలో రెండువారాల పాటు సుప్రజా టెక్నాలజీ సంస్థ శిక్షణ ఇచ్చింది. చివరి రోజు శనివారం సంస్థ ఎండీ చలువాది సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టడంతో పాటు సైబర్‌సెక్యూరిటీ హ్యాకథాన్‌పై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు తమ సంస్థలో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాల సెక్రటరీ పి.లక్ష్మణస్వామి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సుప్రజా టెక్నాలజీ సంస్థ సిబ్బంది సిద్దు, సహచర బృందం, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పతంజలిశాస్త్రి, పి.శిల్ప, మహలక్ష్మి, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీలో సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్‌పై శిక్షణ

హింసకు తావులేని పాలన రావాలి: గాంధీ నటరాజన్



భవానీపురం, మార్చి 30: ప్రజాస్వామ్య పరిరక్షణ కోరుతూ ఒక రోజు సత్యాగ్రహ దీక్షను గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆర్. గాంధీ నాగరాజన్ శనివారం ఊర్మిళానగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. రానున్న ఎన్నికలకు పార్టీలకే కాకుండా ప్రజలకు చాలా కీలకమని, హింసా ప్రవృత్తితో రాజ్యమేలుతున్న ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అర్హులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళిని పాటించాలని అధికారులను కోరారు. మద్యం ఏరులై పారకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్. శివరంజని, బంగారు భారతి పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తాం: మాధవ

పాత రాజరాజేశ్వరిపేట, మార్చి 30: టీడీపీ అధికారంలోకి రాగానే అన్న కాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని పశ్చి మ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ అన్నారు. కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో 56వ డివిజన్ మహంకాళి రోడ్డు సెంటర్ వద్ద శనివారం అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. నేతలు దనేకుల సు బ్బారావు, ఈశ్వర్, దనేకుల నాని, సురేష్, శ్యాంసుందర్, కాశిం పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

జగ్గయ్యపేట, మార్చి 30: ఆన్లూరుపాడు గ్రామానికి చెందిన మల్లాది అరుణ, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన లక్కు వెంకటరమణల వద్ద నుంచి శనివారం 13.86 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్టు జగ్గయ్యపేట ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి వీటి విలువ సుమారు రూ.11వేలు ఉంటుందన్నారు.

మహిళల్లో నిద్రాణమైన శక్తిని మేల్కొలపాలి

● న్యాయాధికారి గూడూరి రజని

విజయవాడ కల్చరల్, మార్చి 30: మహిళల రక్షణకు ఎన్ని చట్టాలు చేసినా ఉపయోగం లేదని, వారిలో నిద్రాణమైన శక్తిని మేల్కొలపాలని విజయనగరం జిల్లా ప్రథమ అదనపు న్యాయాధికారి గూడూరి రజని అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ అంజలి, దు ర్గాతేజ, గీతాంజలి, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మహిళా ది నోత్సవం, భారత మహిళా శిరోమణి అవార్డుల ప్రదానం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళలు ఆత్మన్యూనతా భావం విడనాడి ముందడుగు వేయాలని రజని సూచించారు. లయన్స్ క్లబ్ దుర్గాతేజ అధ్యక్షురాలు దుంపల లక్ష్మీకుమారి, మాజీ రాష్ట్ర మంత్రి నన్నపనేని రాజకుమారి, లయన్స్‌క్లబ్ దుర్గాతేజ అధ్యక్షులు డాక్టర్ యక్కటి సుధాకర బాబు, ఎక్స్‌రే కార్యదర్శి బి.ఆంజనేయరాజు, కందికొండ రవికిరణ్, సీహెచ్‌వీ సుబ్బయ్య, లయన్స్‌క్లబ్ అంజలి వ్యవస్థాపకురాలు కొల్లూరి, ప్రత్యేక సినీ అతిథి, హాస్యనటుడు కాదంబరి కిరణ్ తన సినీ అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా భారత మహిళా శిరోమణి అవార్డుతో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను ఘనంగా సత్కరించారు.

జగన్ పాలనలో ఎమ్మెల్యే ఎందుకయ్యానా..?

వెలగలేరు ఆత్మీయ సమావేశంలో టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్



జి.కొండూరు, గొల్లపూడి, మార్చి 30: పోయి పోయి జగన్ పాలనలో ఎందుకు ఎమ్మెల్యే అయ్యానా అని బాధపడని రోజు లేదని బీజేపీ, జనసేన బలపర్చిన మైలవరం టీడీపీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. చంద్రబాబు, వైఎస్ పాలనలోనో ఎమ్మెల్యే అయ్యివుంటే బాగుండేదని అనిపించిదన్నారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు, పైడూరుపాడు, జి.కొండూరు మండలం వెలగలేరుల్లో శనివారం రాత్రి ఆత్మీయ సమావే శాలు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడదామని పిలుపు నిచ్చారు. కక్షలు, కార్పణ్యాలతో దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తున్న విధ్వంసకర వ్యక్తుల మధ్య ఇమడలేకపో యానన్నారు. అందుకే వైసీపీ టికెట్ ఇస్తానన్నా పోటీ చేయ నని చెప్పానన్నారు. కేంద్రం నిధులను పంచాయతీలకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో శాసనసభ్యుడైనా వార్డు సభ్యుడైనా కీలుబొమ్మల మాదిరిగానే చూస్తారన్నారు. అధికార వికేంద్రీకరణకు అర్థం లేకుండా వైసీపీ చేసిం దన్నారు. రాజధాని విషయంలో సీఎం జగన్ మాటతప్పి ఈప్రాంతానికి అన్యాయం చేశారన్నారు. ఎన్నికల ముందు ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని చెప్పి 151 సీట్లు వచ్చిన తర్వాత అన్ని విషయాల్లో మాట తప్పాడన్నారు. ఒక్క విన్నపానికి సమాధానం ఇవ్వలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదన్నారు. రోడ్లు వేయలేక, వంతెనలు కట్టలేదని ఇబ్బందులు పడ్డానన్నారు. ఏపీకి పరిశ్రలురాక సరైన ఆదాయం లేక నిరుద్యోగుల సంఖ్య పెరగిందన్నారు. ఉద్యోగాలు రానందుకు వైసీపీకి ఓటు వేయాలా అని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్ త్యాగాలు స్ఫూర్తిదాయకమ న్నారు. ఆయన ఆకాంక్ష మేరకు ఏపీలో ఎన్డీఏలో కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమాల్లో జంపాల సీతారామయ్య, కె.విజయబాబు, బోయపాటి విపిన్, కిలారు వెంకటరత్నం, రంగినేని నరేంద్రబాబు, శీలంనేని సాంబశివరావు, ఉయ్యూరు వెంకట నరసింహారావు, పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ, పటాపంచల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని తిరుగులేని శక్తిగా మారుద్దాం..

ఇబ్రహీంపట్నం : తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా మారుద్దామని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుదామని మైలవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ 29వ వార్డులో మహమ్మద్ అఫ్సర్ బాయ్ నివాసంలో ఆదివారం వసంత ముస్లింలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లింలకు ఆయన ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మైనార్టీ నాయకులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడే చూడండి
అప్సర సినిమా



రోజూ 4 ఆటలు : 11-15AM, 02-30PM, 06-15PM, 9-30PM
www.justickets.in
www.bookmyshow.com

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది
at NAVRANG A/c




(IN TELUGU 3D) DAILY 4 SHOWS
11-45 AM, 3-00 PM, 6-45 PM, 9-45 PM
ADVANCE BOOKING OPEN ONLINE "BOOK MY SHOW" FOR ALL SHOWS

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets: Paytm TICKETNEW
NOW SHOWING



TILLU SQUARE (U/A) (TEL) 9:25 AM,10:40 AM
11:15 AM,12:00 PM,1:30 PM,2:10 PM,2:45 PM
4:15 PM,4:50 PM,5:30 PM,7:00 PM,,7:40 PM
8:20 PM,9:50 PM,10:20 PM,11:05 PM
THE GOAT LIFE - AADUJEEVITHAM (U/A) (TEL)
10:00 AM,4:25 PM,10:50 PM
GODZILLA X KING :THE NEW EMPIRE (U/A) (3D) (TEL)
10:30 AM,5:50 PM,10:40 PM
CREW (U/A) (HINDI)
10:30 AM,1:10 PM,4:40 PM,7:15 PM,10:45 PM
OM BHEEM BUSH (U/A) (TEL)
10:50 AM,1:40 PM,7:45 PM,9:55 PM
GODZILLA X KONG THE NEW EMPIRE (U/A) 3D ENG
1:00 PM,3:25 PM,8:15 PM
PREMALU (U) (TEL) 1:20 PM,4:00 PM,7:45 PM
*NOTE: Timings are subject to change without any prior notice.

STAR BOY SHATTERING RECORDS



విజయవాడ : జయరామ్	మచిలీపట్నం : రేవతి
విజయవాడ : అప్సర	గుడివాడ : ABR సినిమాస్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	గుడివాడ : జి3సింధూర
విజయవాడ : ఊర్వశి INOX	పెడన : శ్రీకృష్ణతులసి
విజయవాడ : మిరాజ్ సినిమాస్	గుడ్లవల్లేరు : రామకృష్ణ
ఎం.జి.రోడ్డు : లైలా INOX	ముదినేపల్లి : పూర్ణిమ
లబ్బీపేట : పివిపి సినీపోలీస్	కైకలూరు : శ్రీ వెంకట రమణ
లబ్బీపేట : పివిఆర్ సినిమాస్	బంటుమిల్లి : శ్రీదుర్గామహల్
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	లక్ష్మీపురం : అంజనసినీమ్యాక్స్
పటమట : LEPL INOX	గన్నవరం : శాంతి
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	[illegible] : కె.ఎస్.టాకీస్
వన్‌టౌన్ : సాయిరామ్ స్క్రీన్స్	నూజివీడు : ద్వారకకాంప్లెక్స్
భవానీపురం : స్వాతి	ఆగిరిపల్లి : అనుడీలక్స్
పాయకాపురం : రవీంద్రసినిమాస్	ఇబ్రహీంపట్నం : స్వర్ణ సినిమ్యాక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మీ	కొండపల్లి : శివకృష్ణ
పోరంకి : బాలాజీసినివిల్లా	కంచికచర్ల : పివిఆర్‌సినీప్లెక్స్
కంకిపాడు : శ్రీరామచంద్ర	నందిగామ : విజయ
ఉయ్యూరు : శాంతి	జగ్గయ్యపేట : శ్రీ అలంకార్ సినిమాస్
పామర్రు : గగన్‌మహల్	వత్సవాయి : వెంకటేశ్వర
కూచిపూడి : సత్యసాయి	మైలవరం : సంఘమిత్ర
చల్లపల్లి : కోమల	తిరువూరు : న్యూ ప్యాలెస్
అవనిగడ్డ : వెంకటేశ్వర	విస్సన్నపేట : వెంకటేశ్వర
	గంపలగూడెం : రామమోహన్

DHEERAJ MOGILINENI ENTERTAINEMENT LLP release

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

WANTED

» విజయవాడలో రిటైల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు 18 to 24 సం. లోపు అభ్యర్థులు వెంటనే కావలెను. సంప్రదించండి. సెల్ : **99 499 41 469**
AJB-181690

» పోరంకి, శారదా క్యాటరింగ్ వారికి అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. సంప్రదించండి. సెల్ : **91829 88388, 99631 12277**
AJB-182490

» ప్రముఖ ITC కంపెనీ నందు పనిచేయుటకు 35 సం.లోపు ఉత్సాహవంతులైన సేల్స్‌మెన్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. సెల్ నెం. **95337 86243**
AJB-182108

» మార్కెటింగ్ రిప్రజెంటేటివ్స్ - 2 Nos. కావలెను. వారాహీ స్టీల్స్, విజయవాడ, గన్నవరంలో పనిచేయుటకు 2 వీలర్, 40 సం.లోపు ఉన్నవారు కావలెను. మంచి జీతం + ఏడాదికి బోనస్ + పెట్రోల్ + భోజనం చార్జెస్ ఇవ్వబడును. అమ్మిన దాంట్లో టన్నుకు 100/- ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్రదించండి. : కొనకళ్ళ శంకర్ (చిన్న) సెల్ : **92900 09111**
AJB - 2516

» పనిమనిషి కావలెను. విజయవాడ, భవానీపురం, స్వాతి రోడ్డులో 3 బెడ్ రూమ్ ఫ్లాట్‌లో ఇంట్లో పనిచేయుటకు అమ్మాయి కావలెను. వంట పనికాదు. ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఇంట్లో ఉండే 5గురు సభ్యులు గురించి ఇల్లు శుభ్రపరచి మరియు బట్టలు నిమిత్తం కావలెను. సంప్రదించండి. సెల్ :**92469 81118, 92900 09111**
AJB - 2517

రియల్ ఎస్టేట్

2 కంతేరు, కొప్పురావూరు, నంబూరు, కాజ, చిన్నకాకాని, గుంటూరు, గోరంట్ల, మంగళగిరి లో, పొలాలు, ఫ్లాట్లు, అమ్మదలిచిన, కొనదలచిన సంప్ర॥ దుర్గా రియల్ ఎస్టేట్, సెల్ : 9966417186.
AJG-184913

TO-LET

విజయవాడ, బుడమేరు వంతెన దగ్గర, దేవి నగర్ 8వ లైను, ట్రెండ్‌సెట్ వెంచర్ ఎదురు, 80 అడుగుల రోడ్డులో గ్రౌండ్ ఫ్లోర్ నందు 2000 Sq.ft గోడౌనుకు, 2nd ఫ్లోర్ నందు 2000 Sq.ft ఆఫీసుల కొరకు ఫుల్ ఫర్నీష్డ్‌తో అద్దెకు కలదు.
Cell: 9866074009

TO - LET

» 100 అ. రోడ్డు, న్యూ ఆటోనగర్ H.P. పెట్రోల్ బంక్, Opp : నారాయణపురం కాలనీ రోడ్డులో బొబ్బావారి వీధిలో 1వ, 2వ ఫ్లోర్ 3 BHK ఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒకటి అద్దెకు కలవు. సం.ప్ర. **98491 94512, 93931 17900**
AJB-182483

VEHICLE FOR SALE

» TATA WINGER (DIESEL) 2011 మోడల్ స్కూల్ బస్సు రన్నింగ్ కండీషన్‌లో ఉన్నది (13+1) సీటర్ బస్సు అమ్మకమునకు ఉన్నది సంప్రదించండి. సెల్ : **94417 91134**
AJB - 182482

SERVICES

» షెడ్లు వేయబడును. చార్మినార్, విశాఖ సిమెంట్ రేకులు, జిందాల్ కలర్ షీట్లు, అపోలో బ్లాక్ పైపులు, పాలీ కార్బోనేట్ షీట్లు, వైసస్ పానల్ హోల్‌సేల్. సంప్ర : **95422 23449**
AJB - 1068

COACHING

» పాలిటెక్నిక్, APRJC - ఎంట్రన్స్ కోచింగ్, POLYCET - 2024. ప్రారంభం : 28-3-2024. గత 19 సం.లుగా మెరిట్ ర్యాంకులు సాధించిన సంస్థ, సీటు గ్యారంటీ శిక్షణ. పరీక్ష తేది : 27-04-2024. IV to to X అడ్మిషన్లు జరుగుచున్నవి. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12. సంప్ర.**0866 - 2411914, 94402 80263**
AJB - 182110

ఫర్నిచర్స్ అమ్మకం

» సీటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 6,500/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,000/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ.1500/- కే డ్రస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 2,500/-కే న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ **99661 09136**
AJB-181681

FLAT FOR SALE

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: **98492 42413**
AJB-181683

PLOT FOR SALE

» పోరంకి, NTR గార్డెన్స్ దగ్గర RS No. 237 / 4 నందు 60 సెంట్లు భూమి అమ్మకం. సెంటు 5,00,000/- రూ. లకే అమ్మకమునకు కలదు. **81429 75999**
AJB-3240

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ.గ 1,900/- నుండి 18,500/- సంప్ర :**63028 55524**
AJB-243

» VJA బందరు రోడ్డు CRDA LP No : 2/23, నున్న L.P. No. 70/23 RERA ఇళ్ళ మధ్యలో గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్స్, హౌసెస్, విల్లాలు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజి. **94404 83810, 97054 33765**
AJB - 182026

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286. పటమట, పెనమలూరు : 99854 11868.
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733.
గన్నవరం, కంకిపాడు : 99854 11733. 99854 09240


SRI VENKATESWARA CREATIONS
'DIL' RAJU PRODUCTION
VIJAY DEVERAKONDA
THE FAMILY STAR
PARASURAM
RAJU SHIRISH VASUVARNA
IN THEATRES
APRIL 5
WORLDWIDE


PR FILMS
FROM THE DIRECTOR OF DORASAANI
ఏప్రిల్
5
విడుదల
IN THEATRES
భరతనాట్యం
BHARATHANATYAM
KVR MAHENDRA
PAYAL SARAF


NIZAM.. THRU..
NTR CINEMAS-9030161717
VIZAG
SRI VEERANJANEYA PICTURE
9290495533
EAST
ADITYA PRIME CINEMAS
9542551234
WEST
RAGHAVENDRA PICTURES
9392216151
KRISHNA
MURALI
9866010970
GUNTUR : ?
9182789051
NELLORE
ABHI CINEMAS
9866554495
CEDED
SANTHOSH FILMS
9550740062
WORLDWIDE
APRIL
05
IN THEATRES
బహుముఖం
GOOD, BAD & THE ACTOR
HARSHIV KARTHIK


మలయాళంలో 200 కోట్లు సాధించిన
మంజుమ్మల్ BOYS
ఇప్పుడు తెలుగులో ఏప్రిల్ 6న విడుదల
CHIDAMBARAM
BABU SHAHIR, SOUBIN SHAHIR, SHAWN ANTONY
MYTHRI


SBK BANNERS
IN THEATRES
APRIL
06
ప్రాజెక్ట్ Z
S.K. KARIMUNNISA
C.V. KUMAR
SBK FIIMS CORPORATION : 9652052424 | 9550819036


AMIGOS CREATIONS Pvt. Ltd.
a Sekhar Kammula film
హ్యాపీ డేస్
APRIL
12TH
RE-RELEASE
AP-TS-BENGALURU
RELEASE BY
GLOBAL



STAR BOY
SHATTERING RECORDS
అట్లుంటది మనతోని
SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS
FORTUNE FOUR CINEMAS
'STAR BOY' SIDDU IN
TILLU 2
MALLIK RAM
SURYADEVARA NAGA VAMSI


SUPER HIT ALL OVER INDIA
music
The GOATLIFE
ఆడు జీవితం
A BLESSY FILM
AN A R RAHMAN MUSICAL
TELUGU KANNADA HINDI TAMIL MALAYALAM
MYTHRI



అలనాటి కథ

మా చాచా... సాలార్‌జంగ్



నేను చరిత్రను కాదు. కానీ కాలం రాసిన ఆ చరిత్రకు ప్రత్యక్ష సాక్షిని. జ్ఞాపకాల పొరలను తడిమినప్పుడు ఎందరో వ్యక్తులు బయటకు వచ్చి పలకరిస్తూ ఉంటారు. తరచుగా నన్ను పలకరించే ఓ వ్యక్తి... చాచా సాలార్ జంగ్. చాలామందికి ఆయన ఒక నవాబు. ప్రపంచంలో అతి గొప్ప సాలార్‌జంగ్ మ్యూజియం సృష్టికర్త. చరిత్ర తెలిసిన కొందరికి ఆయన హైదరాబాద్‌కు రీజెంట్. కానీ నాకు మాత్రం చిన్నప్పటి నుంచి నాతో ఆడుకున్న చాచా (మామ).

సాలార్‌జంగ్ కుటుంబంతో మాది తరతరాల అనుబంధం. సాలార్‌జంగ్-2 పూణేలో మా ప్యాలెస్ పక్కనే నివాసం ఉండేవారు. ఆయన కుటుంబం నిజాం వంశానికి చాలా నమ్మకస్తులు. రెండో సాలర్‌జంగ్ కూడా నిజాం సంస్థానంలోనే ఉండేవారు. ఆ సమయంలో రాజకుటుంబీకులందరూ చదువుకోవటానికి ప్రత్యేకమైన స్కూళ్లు ఉండేవి. అలా నాన్నకు, సాలార్ జంగ్-3కు మధ్య పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం గాఢమైన స్నేహానికి దారి తీసింది. మా కుటుంబం మాదిరిగానే సాలార్ జంగ్ కుటుంబానికి కూడా పూణే, హైదరాబాద్, ఊటీలలో ప్యాలెస్‌లు ఉండేవి. ఒకరింటికి మరొకరు వచ్చిపోతూ ఉండేవాళ్లం. ఆ తర్వాతి కాలంలో సాలార్ జంగ్-3 హైదరాబాద్‌కు రీజెంట్ (ప్రధాని) అయ్యారు. ఆయనకు అనేక అధికారాలు వచ్చాయి. నిజాం తర్వాత ఎక్కువ అధికారాలు ఆయనకే ఉండేవి. అయినా ఆ అధికార బలం నాన్నతో ఆయనకు ఉన్న స్నేహంపై ప్రభావం చూపించలేదు. మా ఇంటికి ఆయన తరచూ వస్తూ ఉండేవారు. మేము వాళ్లింటికి వెళ్లేవాళ్లం. పార్టీలు జరుగుతూ ఉండేవి. ఈ సందర్భంలో అప్పటి ఆచారం ఒకటి చెప్పాలి. రాజకుటుంబీకుల ఇళ్లలో బంగారపు పాన్‌దాన్‌లు ఉండేవి. రాజ కుటుంబాలలో కూడా హోదాలు ఉంటాయి కాబట్టి పాన్‌దాన్ ఎంత ఖరీదుదైతే అంత హోదా ఉన్నట్లు లెక్క. పాన్‌దాన్‌లో సుగంధ ద్రవ్యాలను ఉంచి అతిథులందరి దగ్గరకూ తీసుకువచ్చేవారు. పాన్‌దాన్ వచ్చిందంటే సమావేశం పూర్తయిపోయినట్లే.

చాచా సాలార్‌జంగ్‌తో నాకు కొన్ని అందమైన జ్ఞాపకాలు ఉన్నాయి. నాకు మూడేళ్లు ఉన్నప్పుడనుకుంటా... నాన్న నన్ను రమ్మని కబురు చేశారు. అక్కడికి వెళ్లేసరికి చాచా, నాన్న నిలబడి ఉన్నారు. చాచా ముందుకు వచ్చి... "ఇందిర కోసం నేను ఏం బహుమతి తెచ్చానో చూడు.." అన్నారు. పక్కకు తిరిగి చూసేసరికి ఒక అందమైన పోనీ (చిన్న గుర్రం) నిలబడి ఉంది. నాన్న నన్ను దానిపై కూర్చోబెట్టారు. ఆ సంతోష క్షణాలను నేను ఎన్నటికీ మరిచిపోలేను. ఆ తర్వాత ఆ గుర్రం పైనే స్వారీ నేర్చుకున్నా.

హైదరాబాద్‌కు క్రికెట్

చాచాతో నాకు ఉన్న ఇంకో అనుభవం క్రికెట్. హైదరాబాద్‌కు తొలిసారి క్రికెట్‌ను తీసుకువచ్చింది నాన్నే! సి.కె.నాయుడు, పటియాలా మహారాజా మొదలైనవారు ధనరాజ్‌గిర్ టీమ్‌లో ఆడేవారు. సాధారణంగా ఈ టోర్నమెంట్స్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగేవి. వీటిని చూడటానికి రాజకుటుంబాలకు వేర్వేరు టెంట్లు ఉండేవి. చాచా... మహారాజ కిషన్ ప్రసాద్ టెంట్లో కూర్చుని క్రికెట్ చూసేవారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పోలీస్ యాక్షన్ టైమ్‌లో చాచా మరణించారు. ఆయన మరణించినా... ఆయన జ్ఞాపకాలు మాత్రం ఇంకా మిగిలే ఉన్నాయి.



నల్ల ముత్యం కోసం...

చాచాకు సంబంధించి మరో మధుర జ్ఞాపకం ఏంటంటే.. నాకు 14 ఏళ్ల వయస్సు ఉన్నప్పుడు అనుకుంటా... నాన్న బిలియర్డ్స్ రూమ్‌లో ఎవరి కోసమో ఎదురుచూస్తున్నారు. నాన్న అలా ఒకరి కోసం ఎదురుచూడడం చాలా అరుదు. అందువల్ల వచ్చే అతిథి ఎవరనే ఆసక్తి నాలోనూ ఎక్కువైంది. అతిథి కోసం నేనూ ఆతృతగా ఎదురుచూస్తున్నా. ఇంతలో రోల్స్ రాయిస్ కారులో ఒక ఆంగ్లేయురాలు వచ్చింది. నాన్న వెళ్లి ఆమెను సాదరంగా స్వాగతించి, లోపలకు తీసుకువచ్చారు. తీరా చూస్తే... ఆమె లేడి కార్టియర్. నాన్న నన్ను పిలిచి ఆమెకు పరిచయం చేశారు. అల్పాహారం తిన్న తర్వాత ఆమె... "రాజా సాహెబ్! మీ దగ్గర గొప్ప ముత్యాల కలెక్షన్ ఉందని విన్నా. నా దగ్గర ఒక అపురూపమైన ముత్యం ఉంది. దానికి జోడి దొరకటం లేదు" అంటూ తన బ్యాగ్‌లో నుంచి అతి జాగ్రత్తగా ఒక నల్లని ముత్యాన్ని తీశారు. నాన్న దాన్ని తీసుకొని టేబుల్‌లో ఒక తెల్ల రుమాలుపై పెట్టారు. దానిని జాగ్రత్తగా చూసి... "ఇది నల్ల ముత్యం. నేను నలుపుని ఇష్టపడను. నా దగ్గర దీనికి జోడీ లేదు. కానీ నా స్నేహితుడు సాలార్‌జంగ్ దగ్గర ఉండచ్చు. మీరు నాతో వస్తే తన దగ్గరకు తీసుకువెళ్తా" అన్నారు. కొద్దిసేపు కబుర్లు చెప్పిన తర్వాత లేడీ కార్టియర్ తిరిగి వెళ్లిపోయారు. కొద్ది రోజుల తర్వాత నాన్న... లేడి కార్టియర్‌ను చాచా దగ్గరకు తీసుకువెళ్లారు. నాన్నతో నేను కూడా చాచా వాళ్లింటికి వెళ్లా. చాచా మా అందరినీ అయినా ఖానాలో కూర్చోబెట్టారు. "మీరు ఒక ముత్యం జోడీ కోసం వెతుకుతున్నారని ధన్‌రాజ్ చెప్పాడు" అని కార్టియర్‌తో చాచా అన్నారు. అప్పుడు లేడీ కార్టియర్... "అవును యువర్ హైనెస్.." అంటూ తన బ్యాగ్‌లో నుంచి నల్ల ముత్యాన్ని తీసి చాచాకు ఇచ్చారు. ఆ ముత్యాన్ని చూసిన వెంటనే చాచా కళ్లలో ఒక మెరుపు వచ్చింది. "అద్భుతం.. దీని షేప్ అద్భుతం. ఇలాంటిది నా దగ్గర ఉంది" అని చాచా తన సెక్రటరీని పిలిచి... "నా రూమ్‌లోని రైటింగ్ టేబుల్‌లో ఉన్న బాక్స్ తీసుకురా" అని ఆదేశించారు. సెక్రటరీ బాక్స్ తీసుకువచ్చారు. చాచా ఆ బాక్స్‌లో నుంచి ఒక ముత్యాన్ని బయటకు తీశారు. దానిని చూసిన వెంటనే లేడీ కార్టియర్ ముఖం విప్పారింది. దానిని జాగ్రత్తగా పరీక్షించి... "ఈ రెండూ సరైన జోడీ. మీరు అంగీకరిస్తే ఎంత ఖరీదైనాసరే దీన్ని నేను కొంటా" అన్నారు. చాచా ముఖంలో రంగులు మారాయి. "మీరు వెతుకుతున్న ముత్యం నా దగ్గర ఉండటం చాలా ఆశ్చర్యంగా ఉంది. కానీ నేను ఎవరికీ ఏదీ ఎప్పుడూ అమ్మను. మీరు అంగీకరిస్తే... ఎంత ఖరీదైనా నేనే మీ దగ్గరున్న ముత్యం కొంటా" అన్నారు. లేడీ కార్టియర్‌కు ఏం మాట్లాడాలో తెలియలేదు. 'రెండో ముత్యం దొరికితే చెవి రింగులు చేయించుకోవాలనుకున్నా. కానీ ఒకటే ఉందిగా... పెండెంట్ చేయించుకుంటా" అన్నారు. నాకు తెలిసి చాచా దగ్గర ఉన్నన్ని వజ్రాభరణాలు, బంగారపు నగల కలెక్షన్ ఎవరి దగ్గరా ఉండేది కాదు.

> మాకు... చాచా కుటుంబానికి మధ్య గొప్ప స్నేహం ఉండేది. అందుకే మా కుటుంబంలో ఏ వివాహం జరిగినా... మా రెజిమెంట్‌తో కలిసి చాచా రెజిమెంట్ బారత్‌లో ముందు నడిచేది. వాళ్లింట్లో వివాహాలకూ మా రెజిమెంట్ వెళ్లేది.

● రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

ప్రస్తుతం యువతరాన్ని ఉర్రూతలూగిస్తున్న యువనటుల్లో సిద్ధు జొన్నలగడ్డ ఒకరు. సిద్ధు నటించిన 'టిల్లు స్క్వేర్' తాజాగా విడుదలయి విజయం సాధించింది. ఈ నేపథ్యంలో- సిద్ధు తన సినీ ప్రస్థానం గురించి 'నవ్య'కు ఇచ్చిన ఇంటర్వ్యూ...

ప్రతి సినిమా... ఒక పాఠమే!



బెస్ట్ కాంప్లిమెంట్...

తారక్ అన్న ఒక ఇంటర్వ్యూలో - "డీజే టిల్లులో సిద్ధు జొన్నలగడ్డ ఇంటెన్సిటీ, పెర్ఫార్మెన్స్ చాలా బావుంది. టీవీలో నుంచి బయటకు వచ్చి నాతో మాట్లాడుతున్నట్లు అనిపించింది.." అన్నారు. ఇప్పటివరకూ నాకు వచ్చిన వాటిలో ఇది గొప్ప కాంప్లిమెంట్.

'డీజే టిల్లు' ఎలా పుట్టాడు?

టిల్లు నా ఆలోచనలలో నుంచి పుట్టిన ఒక విభిన్నమైన పాత్ర. నా జీవితంలో నేను ఎప్పుడూ అతనిలాంటి వ్యక్తిని చూడలేదు. 'డీజే టిల్లు'ను ఒక క్రైమ్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దాలనుకున్నాం. మేము ఊహించిన దాని కన్నా ఆ పాత్ర పెరిగింది. ఒక సంఘటనకు ఊహించని విధంగా రియాక్ట్ అవుతూ ఉంటాడు. 'డీజే టిల్లు' విజయంతో 'టిల్లు స్క్వేర్'పై అంచనాలు మరింతగా పెరిగాయి.

'డీజే టిల్లు' ఈ తరం యువతకు ప్రాతినిధ్యం వహిస్తాడా?

టిల్లు స్ట్రీట్ స్మార్ట్. ఇప్పటి తరం వారందరూ అలా ఉంటారని కూడా అనలేం. నా ఉద్దేశంలో తరాలు మారుతున్నప్పుడు ఒరవడి కూడా మారిపోతూ ఉంటుంది. ఒకప్పుడు- మా అమ్మ స్మార్ట్ ఫోన్ వాడటం రాదంటే - 'స్మార్ట్ ఫోన్ వాడటం ఎందుకు రాదు?' అనిపించేది. ప్రస్తుతం తరం వాళ్లు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) గురించి మాట్లాడుకుంటున్నారు. దాని గురించి తెలుసుకోవటం ఎంత కష్టమో అర్థమవుతోంది. వాళ్లు ఎంత ఫాస్ట్‌గా ఉన్నారా? అనిపిస్తోంది.

మీరు నటుడే కాదు... రచయిత కూడా. మీరు సినిమాను ఎలా నిర్వచిస్తారు?

సినిమా అనేది ఒక ప్రక్రియ. అమీబాలా దాని షేపు మారిపోతూ ఉంటుంది. మొదటి పెట్టిన దగ్గర నుంచి చివరి దాకా ఒక పరిణామక్రమం అనుకుంటే- మూల సూత్రం మాత్రమే మిగులుతుంది. కథలో మార్పులు వస్తాయి. స్క్రీన్‌ప్లే మారుతుంది. ఇక్కడ ఇంకో విషయం కూడా చెబుతాను. సినిమాతో పాటుగా మనం కూడా మారాలి. మన అభిప్రాయాలు మార్చుకోవాలి. అప్పుడే సినిమా విజయవంతమవుతుంది. కొన్నిసార్లు మనం ఊహించిన ఫలితాలు రావు. అప్పుడు ఎక్కువ నిరాశ చెందకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే- తామరాకు మీద నీటిబొట్టులా ఉండాలి.

మాట నెగ్గాలనే పట్టుదల ఎప్పుడూ ఉండదా?

నా కథ పట్ల నేను చాలా ప్రొటెక్టివ్‌గా ఉంటా. దాని కోసం పోరాటం చేస్తాను. కానీ అదే సమయంలో అవతల వ్యక్తి వాదన నిజమనిపిస్తే - దాని వెనక పడను. నాకు అలాంటి అనుభవాలు ఉన్నాయి. ఎడిటర్స్‌తో కూడా గొడవ పడిన సందర్భాలు ఉన్నాయి. కొన్నిసార్లు నా వాదన నిజమయింది. కొన్నిసార్లు ఇతరుల వాదన నిజమయింది. ఇతరుల వాదన నిజమయినప్పుడు- దాన్ని అంగీకరించాలి.

సిద్ధు బాగా ఈజీ గోయింగా?

అందరితో బావుంటా. కానీ మూడ్ ప్రభావం ఉంటుంది. నేను చాలా ఎమోషనల్ వ్యక్తిని. సినిమా రంగానికి వచ్చిన తర్వాత చాలా నేర్చుకున్నా. ప్రతి సినిమా ఒక పాఠమే! దీన్ని చదివి అర్థం చేసుకుంటే జర్నీ సులభమవుతుంది. లేకపోతే ఇబ్బంది అవుతుంది.



ఈ మధ్యకాలంలో వస్తున్న హీరో పాత్రలు- పురుషాధిక్యతను ప్రదర్శిస్తున్నాయనే విమర్శ బాగా వినిపిస్తోంది.. 'యానిమల్' తర్వాత ఈ విమర్శలు మరింత పెరిగాయి.. మీరేమంటారు?

టిల్లు అలాంటి పాత్ర కాదు. కానీ మీరు 'యానిమల్' ప్రస్తావన తీసుకువచ్చారు కాబట్టి చెబుతున్నా. నాకు 'యానిమల్' బాగా నచ్చింది. దానిలో హీరో పాత్రను- అతని చిన్నతనంలో పడిన వేదన కోణం నుంచి చూడాలి. నా ఉద్దేశంలో సినిమా నైతిక బాధ్యతలను పెంపొందించే ఒక సాధనం కాదు. సొసైటీని సరిదిద్దాల్సిన బాధ్యత దానికి లేదు. సినిమా కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ కోసమే! సినిమాలో హీరో పాత్ర నచ్చకపోతే వాడిని హీరో అనుకోవద్దు. నచ్చిన విధంగా నిర్వచించుకొనే అవకాశం ఉంది. ఇక్కడ ఇంకో విషయం చెబుతాను. బందిపోటు సినిమా చూసి నేను బందిపోటు అయిపోలేదు. గ్యాంగస్టర్ సినిమా చూసి గ్యాంగస్టర్ అయిపోలేదు. సినిమా చూశాను. ఎంటర్‌టైన్ అయ్యాను. ఇంటికి వచ్చేసి నా పని నేను చేసుకుంటున్నాను. అంతకన్నా ఎక్కువగా నేను ఆలోచించను.

కానీ సినిమాల ప్రభావం ఉంటుంది కదా...

తప్పనిసరిగా ఉంటుంది. దాని కోసమే సెన్సార్ ఉంది. దానికి కొన్ని విధివిధానాలు ఉన్నాయి. ఏ వయస్సు వారు ఎలాంటి సినిమాలు చూడాలో ఆ విధివిధానాలు చెబుతాయి..

కానీ ఆ విధివిధానాలను ఎవరు పాటించరు కదా...

చట్టం ఉంది. నేరాలు జరగకూడదఅనుకుంటే కుదరదు. ప్రపంచంలో ఆ విధంగా పనులు జరగవు.

సినిమాల విజయం సాధించటం మీ మీద ఎలాంటి ప్రభావం చూపించింది?

మార్పు తప్పనిసరిగా ఉంటుంది. ఆర్థికంగా బలపడతాం. గతంలో కొనలేనివి కొంటాం. కొత్త మనుషులను కలుస్తాం. వాళ్ల వల్ల కొత్త కోణాలు తెలుస్తాయి. కొత్త ద్వారాలు తెరుచుకుంటాయి. మనం పైకి వెళ్లాలంటే ఏం చేయాలో అర్థమవుతుంది. నా ఉద్దేశంలో గొప్పవారిగా ఎదగటానికీ, డబ్బుకూ సంబంధం లేదు. గొప్పతనమనేది మైండ్‌సెట్‌కు సంబంధించిన విషయం. దానికి డబ్బులకు మధ్య ఎటువంటి సంబంధం లేదు.

మీకు స్నేహితులు ఎక్కువేనా? పార్టీలకు వెళ్తూ ఉంటారా?

పార్టీలకు వెళ్తా. ఈ మధ్యకాలంలో తగ్గించా. బయటకు వెళ్తే కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల స్నేహితులను ఇంటికే పిలుస్తున్నా. ఇక్కడ మీకు ఒక విషయం చెప్పాలి. సహజంగా నాకు బయటకు వెళ్లటం అంత ఇష్టం ఉండదు. ఇంట్లో వంద మంది ఉన్నా- బానే ఉంటుంది. కానీ బయటకు వెళ్లినప్పుడు- ఇంటికి వెళ్లిపోవాలనిపిస్తుంది. నన్ను కలవటం, మాట్లాడటం చాలా ఈజీ! కానీ నేను కొద్దిమందితోనే కనెక్ట్ అవుతా!

చిరంజీవి సూపర్ హ్యూమన్...

నాకు వెంకటేష్‌గారు ఆల్‌టైమ్ ఫేవరెట్. నాపై ఆయన ప్రభావం చాలా ఉంది. నాకు అమితాబ్ గారు, చిరంజీవిగారు, రజనీకాంత్‌గారు, బాలకృష్ణగారు- ఇలా అందరితోనూ కలిసి పని చేయాలని ఉంది. నేను చిరంజీవిగారు కలిసి ఒక సినిమా చేయాలి. కానీ కొన్ని కారణాల వల్ల కుదరలేదు. మేము ఎప్పుడైనా కలిస్తే ఆ విషయం గురించే మాట్లాడుకుంటూ ఉంటాం. చిరంజీవిగారు ఒక సూపర్ హ్యూమన్. తెలుగు ఇండస్ట్రీ అంటే మొదటగా గుర్తుకొచ్చేది ఆయన పేరే! మా చిన్నప్పుడు- చిరంజీవిగారు, బాలకృష్ణగారు ఆకాశంలో తారల్లా కనిపించేవారు. అలాంటి తారతో కలిసి నటించే అవకాశం వస్తే - అది బెస్ట్ ప్రాజెక్ట్ అవ్వాలి. అవుటాఫ్ వరల్డ్ ఉండాలి. నా పిల్లలకు- "నేను చిరంజీవిగారితో పనిచేశాను" అని గర్వంగా చెప్పుకోవాలి. అది నా జీవితంలో ఒక మైల్‌స్టోన్‌గా మిగిలిపోతుంది. దేవుడి దయ ఉంటే ఏదో ఒక రోజు నాకు ఆ అవకాశం వస్తుంది. ఎవరో ఒక డైరక్టర్ ఒక కథ చెప్పి, అది ఆయనకు నచ్చి, ఆయన అంగీకరించే రోజు వస్తుంది. ఆయన స్టార్‌డమ్‌కి తగినట్లు తీయటం అంత సులభమైన విషయం కాదు. అలాంటి అవకాశం రావాలని కోరుకుంటున్నా!

● సివిఎల్‌ఎన్ ప్రసాద్

కథల విషయంలో... కీలక నిర్ణయం నాదే!

ఈ ముంబై భామ పేరు అలయా ఫర్నిచర్‌వాలా. బాలీవుడ్ నటి పూజా బేడీ కూతురు ఈమె. బ్రాండ్ అంబాసిడర్‌గానే కాకుండా నటిగానూ ప్రూవ్ చేసుకుంటోంది ఈ అమ్మడు. త్వరలో ఆమె నటించిన 'బడే మియా చోటే మియా' విడుదలవుతున్న సందర్భంగా అలయా గురించి..

'ఏదైనా స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటా. ఇంకొకరి మీద ఆధారపడను. ప్రజలు నా గురించి ఏమనుకుంటున్నారో అనే విషయం పట్టించుకోను. ఆఖరికి మా అమ్మ సలహా కూడా నా కెరీర్ విషయంలో వినను. ఎందుకంటే మా అమ్మ సినిమాలకు దూరమై చాలా కాలం అయ్యింది. నాక్కూడా సినిమాలతో అసోషియేషన్ సంవత్సరాల పాటు లేదు. అందుకే మా ఫ్యామిలీకి నా కెరీర్ కొత్తే. నా సొంత నిర్ణయం తీసుకోవటం వల్ల ఎవరినీ నిందించాల్సిన అవసరం లేదు. అందుకే స్క్రిప్టుల విషయంలో నాదే కీలక నిర్ణయం' అంటుంది అలయా.

ఇదీ నేపథ్యం...

అలయా.. తన ఇన్‌స్టాలో జస్ట్ ఎ రియల్లీ లక్కీ. గాళ్ అని ప్రొఫైల్‌లో రాసుకుంది. అలా రాసుకోవటానికి కారణమేంటో తెలీదు కానీ.. ఆమె నిజంగా లక్కీ. గాళే. ఎందుకంటే కరోనా లాక్‌డౌన్‌కు కాస్త ముందు రిలీజ్ అయింది. ఆ చిత్రమే.. 'జవానీ జానేమన్'. తొలి చిత్రానికే ఫిల్మ్‌ఫేర్ బెస్ట్ డెబ్యుడెంట్ యాక్ట్రెస్‌గా అవార్డు దక్కించుకుంది. 'నటిగా నన్ను జనాలు గుర్తించిన వేళ ఆ ఆనందం మరువలేన'ంటుంది అలయా. 2022 సంవత్సరంలో 'ఫ్రెడ్డీ' అనే చిత్రంలో నటించింది. ఆ సమయంలో వచ్చినా.. గుర్తింపు వచ్చిందని అలయా సంతోషంగా ఫీలవుతుందట. ఇకపోతే.. తన తల్లి పార్శీ మూలాలున్న వ్యక్తి. తన తండ్రి పేరు ఫర్హాన్ ఇబ్రహీం ఫర్నిచర్‌వాలా. అలయా.. నటుడు కబీర్ బేడీ మనమరాలు కూడా. సినిమా నేపథ్యముంది కాబట్టి.. ఆమె బాలీవుడ్ జనాలతో మూవ్ కావటం కొత్తగా ఫీల్ కాలేదు.



ఆ విషయం తెలుసు...

'నటిగా నాకు ఫ్లయింగ్ మూమెంట్స్ అయితే ఇక్కడ ఇంటిపేరు చెబితే కుదరదు. కష్టపడాలి. ప్రేక్షకుల మెప్పు పొందాలి. ఈ ప్రొఫెషన్ శాశ్వతం కాదు. ఏదీ అంచనా వేయలేం. ఎక్కువ రోజులూ పరిగెత్తలేం. దీంతో పాటు భయమూ లేదు. కరోనా సమయంలో నా స్టాఫ్‌కు జీతాలు ఇవ్వటానికే ఇబ్బంది పడ్డాను. ఆ తర్వాత నాకు బ్రాండ్ అంబాసిడర్‌గా అద్భుతమైన అవకాశాలు వచ్చాయి. కారు, ఆ తర్వాత కొత్త ఇల్లు.. అన్నీ దక్కాయి. మా అమ్మ ఇండిపెండెంట్‌గా ఉంటుంది. నాకది నేర్పింది. కష్టాల్లో ఆ ధైర్యమే నిలబెట్టింది. ఇపుడు జీవితాన్ని పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేసుకుంటున్నా'నంటుంది అలయా.

ఈ గేమ్ ఆపను...

'నాకో బలహీనత ఉంది.. సోషల్ మీడియా పోస్టులను కంట్రోల్ చేసుకోలేను. జనాలతో టచ్‌లో ఉంటా.. నా అప్‌డేట్స్ చెబుతున్నా కదా అనుకుంటా. నా గురించి పదిమంది జనాలు మాట్లాడుకోవటం ఇష్టం. ఇంతకంటే గొప్ప సాధనం కనిపించదు. పర్సనల్ లైఫ్, వ్యాయామం, సినిమా విశేషాలను.. సోషల్ మీడియలో షేర్ చేస్తుంటా. నిత్యం ప్రేక్షకులతో టచ్‌లో ఉండటమే నా ధ్యేయం. ఈ గేమ్ లాంగ్‌లైఫ్ కొనసాగించాలనుకుంటాను. ఎందుకంటే నేను పోస్ట్ చేసిన ప్రతి ఫొటోను జనాలు ఇష్టపడుతున్నారు' అంటూ సంబరపడిపోతుంది అలయా.

వేగం నచ్చదు...

'యు టర్న్' చిత్రం డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్. అతి త్వరలో నేను నటించిన 'బడే మియా చోటా మియా' విడుదలవుతోంది. ప్రస్తుతం 'శ్రీకాంత్' అనే డిఫరెంట్ కథలో నటిస్తున్నా. అవకాశాలు వస్తున్నాయి. అయితే వేగంగా అందుకోవాలన్న ఆతృత లేదు. ఎందుకంటే మంచి కథలను ఎంచుకుంటే.. ఆ పాత్రలే నన్ను నిలబెడతాయి అనే విషయం తెలుసు. మంచి నటిగా ప్రూవ్ చేసుకోవాలన్నదే నా లక్ష్యం'

మేకప్

ముఖం మీది మొటిమల మచ్చలను మేకప్‌తో దాచేయడం కూడా ఒక కళే! ఆ కళ మీద పట్టు సాధించాలంటే ఆ మచ్చలు చర్మంలో కలిసిపోయేలా కొన్ని మేకప్ టిప్స్ పాటించాలి.

ముఖం శుభ్రం: మేకప్ చర్మం మీద సమంగా అంటుకోవాలంటే, మొదట ముఖాన్ని శుభ్రంగా కడిగి, మాయిశ్చరైజర్ అప్లై చేయాలి. జిడ్డు చర్మం కలిగిన వాళ్లు మాయిశ్చరైజర్ అప్లై చేయకూడదు.

మచ్చ లేని చంద్రబింబంలా...



ప్రైమర్: స్కిన్ కేర్ రొటీన్ తర్వాత, మేకప్‌కు ముందు అనుసరించ వలసిన స్టెప్ ఇది. మేకప్ ఉత్పత్తులు చర్మంలోకి ఇంకిపోకుండా ప్రైమర్ తోడ్పడుతుంది. హెచ్చుతగ్గులు లేకుండా మేకప్ చర్మం మీద పరుచుకోవడానికి వీలుగా, ప్రైమర్ చర్మాన్ని సిద్ధం చేస్తుంది.

మచ్చలను ఇలా దాచేయవచ్చు: మచ్చల మీద ఆకుపచ్చని కరెక్టర్ అంటించి, కన్‌సీలర్‌ను వాటి మీద అద్దాలి. ఇలా చేయడం వల్ల మచ్చ నలుపు రంగు తగ్గి, చర్మంలో కలిసిపోతుంది. మచ్చ మరీ నల్లగా లేకపోతే, నేరుగా కన్‌సీలర్‌నే అద్దవచ్చు. అయితే కన్‌సీలర్‌ను మచ్చ మీద అద్దాలే తప్ప, రుద్దకూడదు. పాటిడ్ కన్‌సీలర్‌ను కాటన్ స్వాబ్‌తో అద్దడం మేలు.

లిక్విడ్ ఫౌండేషన్: స్టిప్లింగ్ బ్రష్ లేదా మేకప్ స్పాంజ్‌తో ముఖం మీద ఫౌండేషన్‌ను అప్లై చేయాలి. అంటే ముఖం మీద ఫౌండేషన్ చుక్కలుగా అద్ది, బ్రష్ లేదా స్పాంజ్‌తో ముఖాన్ని అద్దినట్టు చేస్తూ, ఫౌండేషన్ ముఖమంతా పరుచుకునేలా చేయాలి. తుడుస్తున్నట్టుగా అద్దితే, ఫౌండేషన్ ముఖానికి సమంగా అంటుకోదు. కాబట్టి స్టిప్లింగ్ టెక్నిక్ అనుసరించాలి.

మేపక్ సెట్టింగ్: ఫౌండేషన్ అప్లై చేసిన తర్వాత కొన్ని నిమిషాలు ఆగాలి. ఆ తర్వాత ప్రెస్‌డ్ లేదా లూజ్ పౌడర్‌ను అద్దుకోవాలి. ఈ మేకప్ లుక్‌ను సీల్ చేయడం కోసం ఫినిషింగ్ స్ప్రే కూడా వాడుకోవచ్చు.

మొటిమల మచ్చలను దాచాలంటే: ఫేస్ ప్రైమర్‌తో మేకప్ మొదలుపెట్టాలి. తర్వాత ప్రైమర్, కన్‌సీలర్, అంతిమంగా ఫౌండేషన్, లూజ్ పౌడర్ వాడాలి. మచ్చలు నల్లగా లేదా ఎర్రగా ఉంటే, కలర్ కరెక్టర్‌ను వాడుకోవచ్చు.

'దిక్సూచి' వెబ్ పేజీలో...
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/YdO0Dgqలో చదవండి.

నవ్య 'దృశ్యం పేజీ' లో ఆసక్తికర కథనాల కోసం...
ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/8pAE4e0 లో చదవండి.



జూన్ చివరి నాటికి

స్మార్ట్ టీవీలు మరింత ప్రియం

న్యూఢిల్లీ: ఈ ఏడాది జూన్ చివరి నాటికి స్మార్ట్ టీవీల ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ప్యానెళ్ల ధరలు పెరిగిన నేపథ్యంలో స్మార్ట్ టీవీ కంపెనీలు తమ ఉత్పత్తుల రేట్లను కూడా పెంచాల్సి రావచ్చని కౌంటర్‌పాయింట్ అధ్యయన నివేదిక పేర్కొంది. అయినప్పటికీ, ఈ ఏడాది స్మార్ట్ టీవీల విక్రయాలు 9 శాతం మేర పెరగవచ్చని అంచనా వేసింది. ప్రీమియం మోడళ్లకు గిరాకీ పెరగడంతోపాటు వినియోగదారులు బడా సైజు టీవీలకు అప్‌గ్రేడ్ అవుతుండటం ఇందుకు దోహదపడనుందని రిపోర్టులో ప్రస్తావించింది. గత ఏడాదిలో మాత్రం దేశంలో స్మార్ట్ టీవీల విక్రయాలు 16 శాతం తగ్గాయి. గత ఏడాది ప్రథమార్ధంలో ఆర్థికపరమైన సవాళ్లతోపాటు డీలర్ల వద్ద అప్పటికే నిల్వలు భారీ స్థాయిలో పేరుకుపోయి ఉండటం అందుకు కారణమైందని నివేదిక తెలిపింది.

ఆన్‌లైన్ కొనుగోళ్ల జోరు

ఈ-కామర్స్ పోర్టళ్ల ద్వారా స్మార్ట్ టీవీల కొనుగోళ్లు మరింత పుంజుకోవచ్చని.. ఈ వేదికలపై కొనుగోలుదారుల్లో నమ్మకం పెరుగుతోందని కౌంటర్‌పాయింట్ రిపోర్టు పేర్కొంది. ప్రీమియం మోడళ్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో మొత్తం టీవీ మార్కెట్ సగటు విక్రయ ధర (ఏఎస్‌పీ) కూడా పెరగనుంది. మొత్తం టీవీ విక్రయాల్లో స్మార్ట్ టీవీల వాటా ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 93 శాతానికి చేరుకుందని రిపోర్టు వెల్లడించింది. ఖరీదైన క్యూఎల్ఈడీ టీవీలకూ క్రమంగా ఆదరణ పెరుగుతోందని.. టీసీఎల్, హైసెన్స్, ఏసర్, కొడాక్, థామ్సన్ వంటి కంపెనీలు 43 అంగుళాల సైజులో మరియు రూ.30,000లోపు మోడళ్లలోనూ క్యూఎల్ఈడీ వేరియంట్లను అందుబాటులోకి తెచ్చాయంది. దాంతో గత ఏడాది ఈ టీవీల విక్రయాలు రెట్టింపునకు పైగా పెరిగాయి. ఓటీటీ స్ట్రీమింగ్ వేదికలు, ఐపీఎల్ ఇంకా ఇతర స్పోర్ట్స్ టోర్నమెంట్లు స్మార్ట్ టీవీలకు డిమాండ్ పెంచుతున్నాయని కౌంటర్‌పాయింట్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ అన్షిక జైన్ అన్నారు.

చైనాకూ మేలు చేసేలా మన ఈవీ పాలసీ!?

పెద్ద ఎత్తున చైనా కంపెనీల ఎంట్రీకి దోహదం..



ఆ దేశం నుంచి ఈవీ బ్యాటరీలతో పాటు

ఇతర దిగుమతులు మరింత పెరిగే చాన్స్: జీటీఆర్ఐ

న్యూఢిల్లీ: దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న విధానపరమైన చర్యలు భారత్‌లోకి పెద్ద ఎత్తున చైనా వాహన కంపెనీల ప్రవేశానికి బాటలు వేయవచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడింది. చైనా ప్రభుత్వ మద్దతుతో ఆ దేశంలోని ఆటో పరిశ్రమ ఈవీ టెక్నాలజీలో శరవేగంగా వృద్ధి చెందింది. దాంతో ఈవీలు, వాటి విడిభాగాల ఎగుమతిలో ప్రపంచ అగ్రగామి దేశంగా ఎదిగిందని జీటీఆర్ఐ రిపోర్టు పేర్కొంది. ఈవీ తయారీని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ చర్యలతోపాటు ప్రైవేట్ రంగ ప్రయత్నాలతో చైనా నుంచి వాహన విడిభాగాల దిగుమతి అన్యూహంగా పెరగనుందని ఈ నివేదిక అంటోంది. గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో భారత వాహన పరిశ్రమ 2,030 కోట్ల డాలర్ల విలువైన వాహన విడిభాగాలను దిగుమతి చేసుకోగా.. అందులో 30 శాతం చైనా నుంచి వచ్చినవే.

ఈవీ తయారీలో మెజారిటీ వాటా చైనాదే..

దేశంలో ఈవీలపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో చైనా నుంచి వాహన విడిభాగాల దిగుమతి మరింత జోరందుకోవచ్చని జీటీఆర్ఐ పేర్కొంది. ఎందుకంటే, ఈవీ విడిభాగాల ఎగుమతిలో ఇప్పటికీ చైనాదే ఆధిపత్యం. ఈవీ బ్యాటరీల ఉత్పత్తి సామర్థ్యంలో 75 శాతం, ప్రపంచవ్యాప్తంగా ఈవీల ఉత్పత్తి, ఎగుమతుల్లో 50 శాతం వాటా చైనాదే. మరికొన్నేళ్లలో భారత రోడ్లపైకి వచ్చే ప్రతి మూడు ఈవీల్లో ఒకటి చైనా కంపెనీ లేదా దేశీయ కంపెనీ భాగస్వామ్యంతో చైనా సంస్థ తయారు చేసినదే అయి ఉంటుందని జీటీఆర్ఐ రిపోర్టు అంచనా వేసింది. చైనా ఆటో కంపెనీలకు భారత మార్కెట్లోకి ప్రవేశం భారీ ఊరట కల్పించనుందని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ అన్నారు. ఎందుకంటే, యాంటీ సబ్సిడీ దర్యాప్తులతో పాటు సబ్సిడీ కార్లు, ఈవీ బ్యాటరీల ఎగుమతులపై వాణిజ్య ఆంక్షల కారణంగా యూరప్, అమెరికాకు చైనా ఈవీల ఎగుమతులు తగ్గుతున్నాయని అన్నారు.

ఇప్పటికే భారత్‌లోకి ప్రవేశించిన పలు కంపెనీలు

చైనాకు చెందిన అతిపెద్ద వాహన తయారీ సంస్థ ఎస్ఏఐసీ, భారత వ్యాపార దిగ్గజాల్లో ఒకటైన జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఉమ్మడి భాగస్వామ్యం (జేవీ)లో జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఏర్పాటైంది. బ్రిటిష్ కార్ల బ్రాండైన ఎంజీ మోటార్‌ను ఎస్ఏఐసీ గతంలో కొనుగోలు చేసింది. 2019లో భారత్‌లోకి ప్రవేశించిన ఎంజీ మోటార్.. ఇప్పటివరకు దాదాపు 2 లక్షల కార్లను విక్రయించింది. ప్రస్తుతం ఎంజీ మోటార్ హెక్టార్, ఆస్టర్, గ్లోస్టర్‌తో పాటు జెడ్ఎస్ ఈవీ, కొమెట్ ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. రూ.5,000 కోట్ల పెట్టుబడితో వాహన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోనున్నట్లు జేవీ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తాజాగా ప్రకటించింది. అలాగే, ఈ సెప్టెంబరు నుంచి ప్రతి 3-6 నెలలకు ఒక కొత్త మోడల్ కారును మార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. అంతేకాదు, చైనాకు చెందిన మరో కార్ల కంపెనీ బీవైడీ సైతం భారత్‌లో పలు ఎలక్ట్రిక్ కార్లు, బస్సులు, ట్రక్కులను విక్రయిస్తోంది. చైనాకు చెందిన చంగన్ ఆటోమొబైల్, జింకో సోలార్‌తో పాటు జోంగ్‌టాంగ్, ఫోటాన్ మోటార్స్ వంటి బస్సు, ట్రక్కుల తయారీ కంపెనీలు సైతం భారత మార్కెట్లో తమ ఉనికిని కలిగి ఉన్నాయి.

దేశీయ కంపెనీలపై ప్రతికూల ప్రభావం

భారత జీడీపీలో వాహన పరిశ్రమ వాటా 7.1 శాతంగా ఉంది. ప్రస్తుతం దేశీయ వాహన పరిశ్రమ 1.9 కోట్ల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. భారత మార్కెట్లోకి చైనా కంపెనీలు భారీ సంఖ్యలో ప్రవేశించడంతోపాటు మార్కెట్‌పై ఆధిపత్యం సాధించగలిగితే దేశీయ వాహన కంపెనీలు, విడిభాగాల తయారీ సంస్థలు, స్థానికంగా బ్యాటరీల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని జీటీఆర్ఐ నివేదిక అభిప్రాయపడింది. ప్రస్తుతం వాహన విడిభాగాల్లో 25 శాతం చైనా నుంచే దిగుమతి అవుతున్నాయంది. ఒకవేళ మరిన్ని చైనా కంపెనీలు భారత్‌లో కార్లను తయారు చేస్తే, అవి స్వదేశం నుంచే విడిభాగాలను దిగుమతి చేసుకోవచ్చని.. దాంతో చైనా నుంచి భారత్‌కు దిగుమతులు మరింత పెరగవచ్చని నివేదిక పేర్కొంది.

చైనా కంపెనీలకూ ఎంట్రీ పాస్..

టెస్లా సహా పలు అంతర్జాతీయ ఈవీ తయారీ కంపెనీలు భారత్‌లోకి ప్రవేశించేందుకు మార్గం సుగమం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే ఈవీ పాలసీకి ఆమోదం తెలిపింది. ఈ రంగంలోకి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఆధునిక సాంకేతికతతో కూడిన ఈవీల తయారీకి భారత్‌ను కేంద్రంగా తీర్చిదిద్దడమే ఈ పాలసీ ముఖ్యోద్దేశం. కనీసం 50 కోట్ల డాలర్ల పెట్టుబడితో భారత్‌లో ఈవీల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే గ్లోబల్ కంపెనీలకు ప్రభుత్వం దిగుమతి సుంకం రాయితీలు కల్పించనుంది. అయితే, ఈ పాలసీ చైనా కంపెనీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనకరం కానుందని జీటీఆర్ఐ అంటోంది. ఎందుకంటే, టెస్లాతోపాటు పాలసీ నిబంధనలకు అనుగుణంగా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే చైనా కంపెనీలకూ ఎంట్రీపాస్ లభించనుందని అభిప్రాయపడింది. టెస్లా, విన్‌ఫాస్ట్ వంటి చైనాయేతర కంపెనీలు భారత్‌లోకి ప్రవేశించినా.. అవి కూడా ఈవీ బ్యాటరీలు సహా ఇతర విడిభాగాల దిగుమతి కోసం చైనాపై ఆధారపడవచ్చని, దాంతో ఆ దేశం నుంచి దిగుమతులు మరింత పెరిగే అవకాశం ఉందని రిపోర్టులో పేర్కొంది.

ఇతర రాష్ట్రంలో సేవలందిస్తుంటే..?

ఇదీ GST



రాంబాబు గొండాల

సుందర్ ఒక కాంట్రాక్టర్. హైదరాబాద్‌లో నివాసముంటూ స్థానికంగా కాంట్రాక్ట్ పనులు చేస్తుండేవాడు. హైదరాబాద్‌లోని తన ఆఫీస్ చిరునామాతో అతనికి జీఎస్‌టీ కింద రిజిస్ట్రేషన్ ఉంది. ఇలా ఉండగా విజయవాడ నుంచి అతనికి అపార్ట్‌మెంట్ కట్టడానికి ఒక కాంట్రాక్ట్ వచ్చింది. స్థానికంగా ఉండే పని వాళ్లతో ఆ నిర్మాణం మొదలుపెట్టాడు. తనకు కావాల్సిన సిమెంట్, ఇటుక, స్టీల్ లాంటి సామాగ్రి కూడా స్థానికంగానే కొనుగోలు చేశాడు. అయితే జీఎస్‌టీకి సంబంధించి అతనికి ఒక సమస్య వచ్చింది. తనకు రిజిస్ట్రేషన్ తెలంగాణలో ఉంది. పనులు జరిగేది మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో కాబట్టి ఆ పనుల తాలూకు జీఎస్‌టీ.. తన తెలంగాణకు చెందిన రిజిస్ట్రేషన్ నుంచి చెల్లించవచ్చా? లేదా ఆంధ్రప్రదేశ్‌లో మరొక రిజిస్ట్రేషన్ తీసుకోవాలా? ఒకవేళ ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ తీసుకోవాలంటే.. ఏ అడ్రస్‌తో తీసుకోవాలి? ఎందుకంటే తనకు ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి అడ్రస్ లేదు. ఇలాంటి సమస్య చాలా మందికి ఉంటుంది. ఆఫీస్ ఒక రాష్ట్రంలో ఉంటూ తాము అందించే సేవలు మరొక రాష్ట్రంలో ఉన్నప్పుడు ఇలాంటి గందరగోళం కొంత మేర ఉంటుంది.

దీన్ని అర్థం చేసుకోవటానికి జీఎస్‌టీ చట్టం.. రిజిస్ట్రేషన్ గురించి ఏమి చెబుతుందో తెలుసుకోవాలి. దీని ప్రకారం, సరఫరా 'ఎక్కడ జరుగుతుంది' అనే దాని కంటే 'ఎక్కడి నుంచి జరుగుతుంది' అనే అంశం కీలకం. ఎందుకంటే సరఫరా ఏ రాష్ట్రం నుంచి జరుగుతుందో ఆ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ తీసుకోవాలి. ఇంకా వివరంగా చెప్పాలంటే, అపార్ట్‌మెంట్ నిర్మాణం విజయవాడలో జరుగుతున్నప్పటికీ, సరఫరా అందించే వ్యక్తి హైదరాబాద్‌లో ఉన్నాడు. మరి హైదరాబాద్ నుంచి సరఫరా జరుగుతున్నట్లు ఎలా నిర్ధారణ చేసుకోవాలి? సరఫరా అందించే వ్యక్తికి అంటే సుందర్‌కు విజయవాడలో లేదా ఆంధ్రప్రదేశ్‌లో ఏదేనీ ఆఫీస్ ఉండి, ఆ చిరునామాతో అగ్రిమెంట్ ఉన్నట్లయితే సరఫరా ఆంధ్రప్రదేశ్ నుంచి జరుగుతున్నట్లు భావించాలి. అక్కడి చిరునామాతో రిజిస్ట్రేషన్ తీసుకోవాలి. జీఎస్‌టీ అక్కడి రిజిస్ట్రేషన్ నుంచి చెల్లించాలి. అలాకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో తనకి ఎలాంటి చిరునామా లేకుండా కేవలం తెలంగాణలో మాత్రమే ఆఫీస్ ఉండి, సంబంధిత అగ్రిమెంట్ కూడా హైదరాబాద్ అడ్రస్‌తో ఉంటే సరఫరా తెలంగాణ నుంచి జరుగుతున్నట్లుగా భావించాలి. కొంతమందికి ఆఫీస్ ఉండకుండా నివాస గృహం నుంచి సర్వీస్‌లు అందిస్తుంటారు. వారికి ఇదే నియమం వర్తిస్తుంది. ఇంకా సులభంగా చెప్పాలంటే సరఫరా ఏ రాష్ట్రంలో జరుగుతుందో (పైన చెప్పిన ఉదాహరణలో ఆంధ్రప్రదేశ్) ఆ రాష్ట్రంలో సరఫరా అందించే వ్యక్తికి ఎలాంటి ఆఫీస్ లేదా ఫిక్స్‌డ్ ఎస్టాబ్లిష్‌మెంట్ గానీ లేకుండా ఉంటే సరఫరా ఆ రాష్ట్రం నుంచి జరగటం లేదు. తన నివాసం లేదా ఆఫీస్ ఏ రాష్ట్రంలో ఉందో ఆ రాష్ట్రం నుంచి జరుగుతుందని భావించాలి. కాబట్టి సుందర్‌కు కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ ఉండాలనే నిబంధన లేదు.

కాకపోతే, ఇలాంటి సందర్భాల్లో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) తీసుకోవటానికి కొంత ఇబ్బంది ఉంటుంది. దీనికి కారణం ఒక రాష్ట్ర ఇన్వాయిస్‌లకు సంబంధించిన సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ క్రెడిట్ వేరొక రాష్ట్ర రిజిస్ట్రేషన్ తీసుకోరాదు. అదే ఐజీఎస్‌టీ క్రెడిట్ అయితే ఎలాంటి సమస్య ఉండదు. కాబట్టి ఇలాంటి సందర్భాల్లో కేవలం రిజిస్ట్రేషన్ ఒక్క దాని గురించే కాకుండా మిగతా అంశాల గురించి కూడా సమగ్రంగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలి.అంతేకాకుండా, కొంతమందికి ఒక రాష్ట్రంలో నివాసం లేదా వ్యాపారం ఉండగా మరొక రాష్ట్రంలో అద్దెలు వచ్చేటట్లు ఆఫీస్‌లు, దుకాణాలు ఉంటాయి. వీటికి కూడా పైన చెప్పిన నిబంధనే వర్తిస్తుంది.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

సంగం టర్నోవర్ రూ.1,960 కోట్లు

చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్ (చేబ్రోలు): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో సంగం డెయిరీ రూ.1,960 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసిందని చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. శనివారం నాడిక్కడ పాలకవర్గం సమావేశానంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది రూ.2,000 కోట్ల టర్నోవర్‌ను లక్ష్యంగా పెట్టుకోగా నిర్దేశిత లక్ష్యానికి చేరువైనట్లు చెప్పారు. కాగా లాభం రూ.57 కోట్లు ఉండొచ్చని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లాభాలలో సుమారు రూ.37 కోట్లు రైతులకు బోనస్ రూపంలో చెల్లించాలన్ని పాలకవర్గం తీర్మానించినట్లు చెప్పారు. సంగం డెయిరీ విస్తరణలో భాగంగా తెలంగాణలోని మిర్యాలగూడ ప్లాంట్‌ను మరో రెండు నెలలలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఏడు చిల్లింగ్ సెంటర్లు, బల్క్ కూలర్లను పాల సేకరణలో భాగంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తూర్పు గోదావరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న మూడు బల్క్ కూలర్లను ఈ ఏడాది ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

31వ తేదీ



హైదరాబాద్	375	విజయవాడ	400
చిత్తూరు	458	విశాఖపట్నం	415
గోదావరి	400	వరంగల్	377
		దజను గుడ్లు రూ.72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	127	విజయవాడ	126
వరంగల్	127	గుంటూరు	127
కరీంనగర్	127	ఒంగోలు	127
మహబూబ్‌నగర్	127	చిత్తూరు	138
కర్నూలు	127	నెల్లూరు	138
విశాఖపట్నం	117	అనంతపురం	126
గోదావరి	126		

స్పోర్ట్స్

ఇప్పటికి వీరే..

పరుగులు	వికెట్లు
విరాట్ కోహ్లీ (బెంగళూరు)	ముస్తాఫిజుర్ (చెన్నై)
181 పరుగులు	6 వికెట్లు





నేటి మ్యాచ్‌లు

గుజరాత్ x హైదరాబాద్	మ.3.30 గం. నుంచి
ఢిల్లీ x చెన్నై	రాత్రి 7.30 గం. నుంచి

హార్దిక్‌ను గేలి చేశారో...

ఎంసీఏ హెచ్చరిక



ముంబై: రోహిత్ శర్మ నుంచి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ఏమీ కలిసిరావడం లేదు. జట్టు ఇప్పటిదాకా గెలవక పోగా.. అటు అహ్మదాబాద్, హైదరాబాద్‌లో రోహిత్ అభిమానులు అతన్ని తీవ్రంగా గేలిచేశారు. ఇప్పుడు ముంబై జట్టు ఏకంగా వాంఖడేలోనే రాజస్థాన్‌తో సోమవారం మ్యాచ్ ఆడబోతోంది. దీంతో హార్దిక్‌ను రక్షించేందుకు ముంబై క్రికెట్ సంఘం (ఎంసీఏ) నడుం బిగించింది. మ్యాచ్ సందర్భంగా హార్దిక్‌ను గేలి చేసిన వారిని పోలీసులు గమనించి స్టేడియం నుంచి బయటికి పంపేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొంది.

భారీస్కోరు దిశగా లంక

చట్టోగ్రామ్ (బంగ్లాదేశ్): టాపార్డర్ బ్యాటర్లు అర్ధ శతకాలతో సత్తా చాటడంతో బంగ్లాదేశ్‌తో శనివారం మొదలైన రెండో టెస్టులో శ్రీలంక భారీస్కోరు దిశగా దూసుకెళ్తోంది. కీపర్ కుశాల్ మెండిస్ (93), కరుణరత్నే (86), మదుష్క (57) రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు ఆఖరికి శ్రీలంక నాలుగు వికెట్లకు 314 పరుగులు చేసింది.

జాతీయ ఆర్చరీలో చికితకు కాంస్యం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ ఆర్చరీ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో తెలంగాణ ఆర్చర్ చికితరావు జూనియర్ కేటగిరీలో కాంస్యం సాధించింది. పశ్చిమ బెంగాల్‌లోని బోల్‌పూర్‌లో శనివారం జరిగిన కాంస్య పతక పోరులో విరణ్య రాణా (ఉత్తరప్రదేశ్)ను ఓడించి చికిత విజేతగా నిలిచింది. గతవారం చికిత దక్షిణ భారత ఖేలో ఇండియా క్రీడల్లో స్వర్ణం సాధించడం తెలిసిందే.

మయాంక్ మలుపు తిప్పాడు

నిప్పులు చెరిగిన యువ పేసర్



- లఖ్‌నవూ బోణీ
- పంజాబ్ చిత్తు
- ధవన్ పోరాటం వృథా

మయాంక్ యాదవ్ (4-0-27-3)

అబ్బో.. ఏమా వేగం!

21 ఏళ్ల యువ పేసర్ మయాంక్ యాదవ్ అరంగేట్ర మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. నిలకడగా గంటకు 150 కి.మీ వేగంతో బంతులు విసిరి ఔరా.. అనిపించాడు. అద్భుత పేస్, బౌన్స్‌తో పాటు లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు విసిరిన అతడు విజయం వైపు దూసుకెళుతున్న పంజాబ్‌కు ఓటమి రుచి చూపించాడు. వరుస ఓవర్లలో మూడు వికెట్లు తీసి ఝలక్ ఇచ్చాడు. 12వ ఓవర్‌లోనైతే ఏకంగా 155కి.మీ.వేగాన్ని టచ్ చేయడంతో తాజా సీజన్‌లో అత్యంత వేగంగా బంతి విసిరిన బౌలర్‌గా నిలిచాడు. ఇదే రీతిన నిలకడగా బౌలింగ్ చేయగలిగితే అతి త్వరలోనే భారత జట్టులోనూ ఆడే అవకాశం ఉంది.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
చెన్నై	2	2	0	0	4	1.979
కోల్‌కతా	2	2	0	0	4	1.047
రాజస్థాన్	2	2	0	0	4	0.800
హైదరాబాద్	2	1	1	0	2	0.675
లఖ్‌నవూ	2	1	1	0	2	0.025
పంజాబ్	3	1	2	0	2	-0.337
బెంగళూరు	3	1	2	0	2	-0.711
గుజరాత్	2	1	1	0	2	-1.425
ఢిల్లీ	2	0	2	0	0	-0.528
ముంబై	2	0	2	0	0	-0.925

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

లఖ్‌నవూ: రెండు వందల పరుగుల భారీ ఛేదన.. ఓపెనర్లు శిఖర్ ధవన్ (50 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70), బెయిర్‌స్టో (29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 42)ల బాదుడుకు 11 ఓవర్లలోనే పంజాబ్ కింగ్స్ స్కోరు వంద పరుగులకు చేరింది. ఈ దశలో గెలుపు ఖాయమనిపించినా.. యువ పేసర్ మయాంక్ యాదవ్ (4-0-27-3) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అత్యంత వేగంతో బంతులు విసిరిన అతను వరుస ఓవర్లలో కీలక వికెట్లు తీసి కింగ్స్‌కు ఝలకిచ్చాడు. ఫలితంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 21 రన్స్‌తో బోణీ చేసింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లకు 199 పరుగులు చేసింది. డికాక్ (38 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 54), క్రునాల్ (22 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 43), పూరన్ (21 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 42) చెలరేగారు. ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 178 రన్స్ చేసి ఓడింది. మొహిసిన్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా మయాంక్ యాదవ్ నిలిచాడు.

వేగంగా ఆరంభమై..: భారీ ఛేదనను పంజాబ్ ధాటిగా ఆరంభించినా.. తుది వరకు ఆ ఊపును కొనసాగించలేకపోయింది. మధ్య ఓవర్లలో అరంగేట్ర పేసర్ మయాంక్ యాదవ్ వారి జోరుకు కళ్లెం వేశాడు. మొదట ఓపెనర్లు ధవన్, బెయిర్‌స్టో చెరో ఎండ్ నుంచి బౌలర్లను ఆడేసుకోవడంతో స్కోరు చకచకా పెరిగింది. తొలి వికెట్‌కు ఏకంగా 102 పరుగులు జత చేరాయి. రెండో ఓవర్‌లో జానీ రెండు ఫోర్లు, మూడో ఓవర్‌లో ధవన్ 4,4,6తో అదరగొట్టారు. ఇక ఆరో ఓవర్‌లోనూ తను 4,4,6తో 16 రన్స్ అందించాడు. దీంతో పవర్‌ప్లేలో జట్టు 61 రన్స్ చేసింది. అటు క్రునాల్ ఓవర్‌లో బెయిర్‌స్టో 2 వరుస సిక్సర్లతో చెలరేగాడు. ఈ దెబ్బకు 11వ ఓవర్‌లోనే స్కోరు 101కి చేరింది. కానీ ఓపెనర్ల తుఫాన్ ఇన్నింగ్స్‌కు పేసర్ మయాంక్ బ్రేక్ వేస్తూ వరుస ఓవర్లలో బెయిర్‌స్టో, ప్రభ్‌సిమ్రన్ (19), జితేశ్ శర్మ (6)లను అవుట్ చేశాడు. అటు పరుగులు కూడా తగ్గడంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోయింది. దీనికితోడు ఓపిగ్గా ఆడిన ధవన్‌తో పాటు సామ్ కర్రాన్ (0)లను 17వ ఓవర్‌లో మొహిసిన్ అవుట్ చేయడంతో పంజాబ్‌కు నిరాశే మిగిలింది. చివర్లో గాయంతోనే బరిలోకి దిగిన లివింగ్‌స్టోన్ (28 నాటౌట్) వేగంగా ఆడి ఓటమి తేడాను తగ్గించాడు.

ఆ ముగ్గురి దూకుడు: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ డికాక్ నిలకడగా ఆడగా, కెప్టెన్ పూరన్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. ఇక ఫినిషర్‌గా క్రునాల్ చెలరేగడంతో జట్టు భారీ స్కోరు అందుకుంది. పేసర్ సామ్ కర్రాన్ ఒక్కడే పొదుపైన బౌలింగ్‌తో కట్టడి చేశాడు. అటు మిగతా బ్యాటర్లు వేగంగా ఆడే క్రమంలో వికెట్లను కోల్పోయారు. మూడో ఓవర్‌లో డికాక్ 4,6 బాదగా.. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ఓపెనర్ రాహుల్ (15) తర్వాతి ఓవర్‌లోనే 6,4తో జోరు చూపాడు. అయితే అదే ఓవర్‌లో అర్ష్‌దీప్‌నకు దొరికిపోయాడు. ఇక వచ్చీ రాగానే దేవ్‌దత్ (9) రెండు వరుస ఫోర్లు బాది పెవిలియన్‌కు చేరాడు. దీంతో పవర్‌ప్లేలో జట్టు 54/2 స్కోరుతో ఫర్వాలేదనిపించింది. స్టొయినిస్ (19) కూడా చాహర్ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లు సాధించి వెంటనే అవుటయ్యాడు. ఇక మధ్య ఓవర్లలో డికాక్‌కు కెప్టెన్ పూరన్ జత కలవడంతో స్కోరు దూసుకెళ్లింది. 12వ ఓవర్‌లో పూరన్ 6,4,6తో 20 పరుగులు సమకూరాయి. అటు డికాక్ ఓ ఫోర్‌తో 34 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. అయితే ఆ వెంటనే అతడిని అర్ష్‌దీప్ అవుట్ చేయగా.. పూరన్ అదే ఓవర్‌లో రెండు ఫోర్లతో దూకుడు కొనసాగించాడు. ప్రమాదకరంగా మారిన పూరన్‌ను 16వ ఓవర్‌లో రబాడ బౌల్డ్ చేయడంతో పంజాబ్ ఊపిరి పీల్చుకుంది. కానీ క్రునాల్ వారికి ఆ ఆనందం లేకుండా చేశాడు. 18వ ఓవర్‌లో 4,4,6తో 20 పరుగులు రాబట్టాడు. కర్రాన్ మాత్రం 19వ ఓవర్‌లో బదోని (8), బిష్ణోయ్ (0)ల వికెట్లను తీసి 9 పరుగులే ఇచ్చాడు. ఆఖరి ఓవర్‌లోనూ హర్షల్ 8 పరుగులే ఇవ్వడంతో స్కోరు 199 దగ్గరే ఆగిపోయింది.

స్కోరుబోర్డు



ధవన్ (70)

లఖ్‌నవూ: డికాక్ (సి) జితేశ్ (బి) అర్ష్‌దీప్ 54, రాహుల్ (సి) బెయిర్‌స్టో (బి) అర్ష్‌దీప్ 15, పడిక్కళ్ (సి) ధవన్ (బి) కర్రాన్ 9, స్టొయినిస్ (బి) చాహర్ 19, పూరన్ (బి) రబాడ 42, బదోని (సి) బెయిర్‌స్టో (బి) కర్రాన్ 8, క్రునాల్ (నాటౌట్) 43, బిష్ణోయ్ (సి/సబ్) త్యాగరాజన్ (బి) కర్రాన్ 0, మోహిసిన్ (రనౌట్) 2, నవీనుల్ హక్ (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం: 20 ఓవర్లలో 199/8; వికెట్ల పతనం:** 1-35, 2-45, 3-78, 4-125, 5-146, 6-189, 7-189, 8-197; **బౌలింగ్:** కర్రాన్ 4-0-28-3, అర్ష్‌దీప్ 3-0-30-2, రబాడ 4-0-38-1, రాహుల్ 3-0-42-1, హర్‌ప్రీత్ 2-0-14-0, హర్షల్ 4-0-45-0.

పంజాబ్: ధవన్ (సి) డికాక్ (బి) మొహిసిన్ 70, బెయిర్‌స్టో (సి) స్టొయినిస్ (బి) మయాంక్ 42, ప్రభ్‌సిమ్రన్ (సి) నవీనుల్ (బి) మయాంక్ 19, జితేశ్ (సి) నవీనుల్ (బి) మయాంక్ 6, లివింగ్‌స్టోన్ (నాటౌట్) 28, కర్రాన్ (సి) పూరన్ (బి) మొహిసిన్ 0, శశాంక్ (నాటౌట్) 9, **ఎక్స్‌ట్రాలు: 4; మొత్తం: 20 ఓవర్లలో 178/5; వికెట్ల పతనం:** 1-102, 2-128, 3-139, 4-141, 5-141; **బౌలింగ్:** సిద్ధార్థ్ 2-0-21-0, నవీనుల్ హక్ 4-0-43-0, మొహిసిన్ 4-0-34-2, క్రునాల్ 4-0-26-0, బిష్ణోయ్ 3-0-25-0, మయాంక్ యాదవ్ 4-0-27-3.

ఏప్రిల్ చివర్లో టీ20 వరల్డ్‌కప్ జట్టు ఎంపిక

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక టీ20 వరల్డ్‌కప్‌లో ఆడే భారత క్రికెట్ జట్టును ఏప్రిల్ నెలాఖరులో బీసీసీఐ ప్రకటించనుంది. ఈ మెగా టోర్నీలో తలపడే జట్లన్నీ తమ ఆటగాళ్ల జాబితాలను వెల్లడించేందుకు ఐసీసీ మే ఒకటి వరకు గడువు విధించింది. అలాగే అదే నెల 25లోపు జాబితాల్లో మార్పుచేర్పులు చేసుకోవచ్చు. జూన్ 1 నుంచి 29 వరకు విండీస్, యూఎస్ఏలో ఈ టోర్నమెంట్ జరగనున్న విషయం తెలిసిందే. 'ఏప్రిల్ చివరికల్లా ఐపీఎల్ తొలి భాగం పూర్తవుతుంది. దీంతో ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌పై సెలెక్టర్లు కూడా ఓ అంచనాకు రాగలుగుతారు' అని బోర్డు అధికారి పేర్కొన్నాడు.

మహిళా ఫుట్‌బాలర్లపై భౌతిక దాడులు



మద్యం మత్తులో ఏఐఎఫ్ఎఫ్ సభ్యుడి నిర్వాకం

విచారణకు ఆదేశించిన ఫుట్‌బాల్ సమాఖ్య

న్యూఢిల్లీ: అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు దీపక్ శర్మ మద్యం మత్తులో ఇద్దరు మహిళా ఫుట్‌బాలర్లపై భౌతిక దాడులకు పాల్పడ్డాడనే ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఖాద్ ఎఫ్‌సీ జట్టు.. గోవాలో జరుగుతున్న భారత మహిళల ఫుట్‌బాల్ సెకండ్ డివిజన్ లీగ్ కోసం వెళ్లింది. ఆ జట్టు యజమాని, హిమాచల్‌ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి కూడా అయిన దీపక్.. గురువారం రాత్రి తమ గదిలోకి చొరబడి తమను కొట్టాడని ఇద్దరు ప్లేయర్లు ఫిర్యాదు చేశారు. ఎప్పుడూ మద్యం తాగుతూ ఉండే దీపక్ వల్ల తమ ప్రాణాలకు హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఏఐఎఫ్ఎఫ్.. విచారణ ప్యానెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు శనివారం ప్రకటించింది. నివేదిక వచ్చేంత వరకు శర్మ.. ఆటకు సంబంధించిన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ట్వీట్ చేశారు.

సిక్కిరెడ్డి ద్వయానికి నిరాశ

మాడ్రిడ్: స్పెయిన్ మాస్టర్స్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరి టైటిల్‌పై ఆశలు రేపిన సిక్కిరెడ్డి జోడీ..ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది. శనివారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్ పోరులో సిక్కిరెడ్డి/సుమీత్ రెడ్డి జంట 17-21, 12-21తో ఆరోసీడ్ ఇండోనేసియా ద్వయం రినోవ్ రివాల్డీ/పిటా హనింగ్త్యస్ చేతిలో వరుస గేముల్లో పరాజయం చవిచూసింది.

ఫాగెర్నెస్ బ్లిట్జ్ విజేత ప్రణీత్



ఫాగెర్నెస్ (నార్వే): తెలంగాణ జీఎం ప్రణీత్ రావు (6 పాయింట్లు) ఫాగెర్నెస్ స్లో బ్లిట్జ్ గ్రూప్-ఎ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. లండ్ (నార్వే), అక్సెల్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. గ్రూప్-బిలో 13 ఏళ్ల తెలుగమ్మాయి శుశ్రుత రెడ్డి రన్నరప్ నిలిచింది. ఓడా స్కామ్‌స్పాడ్ (నార్వే)కు టైటిల్ దక్కింది.

ఖేలో ఇండియా సైక్లింగ్‌లో సౌమ్యకు స్వర్ణం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఖేలో ఇండియా సౌత్ జోన్ మహిళల సైక్లింగ్ లీగ్ 15 కి.మీ సీనియర్ విభాగంలో సౌమ్య (కర్ణాటక) స్వర్ణం సాధించింది. హైదరాబాద్‌లో శనివారం ప్రారంభమైన ఈ పోటీల్లో సౌమ్యతోపాటు కర్ణాటకకే చెందిన ధనమ్మ, సావిత్రి తర్వాతి స్థానాల్లో నిలిచారు. 15 కి.మీ అండర్-18 విభాగంలో అనుపమ (కర్ణాటక) స్వర్ణం గెలవగా, దివిన(కేరళ), పూజ (కర్ణాటక) రజతకాంస్యాలు నెగ్గారు.

అడ్డగోలు జీవోలకు బ్రేక్

- మునిసిపల్ శాఖలో బిల్లుల చెల్లింపులపై 'ఆంధ్రజ్యోతి' కథనం
- దీంతో తోకముడిచిన ప్రభుత్వం.. చెల్లింపుల ఉత్తర్వులకు సవరణలు

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ వైసీపీ నేతల పట్ల ఉదారం చూపిస్తూ మునిసిపల్ శాఖ ఇచ్చిన అడ్డగోలు జీవోలు నిలిచిపోయాయి. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో వైసీపీ నేతలకు అప్పనంగా దోచిపెట్టాలన్న దురాలోచన ఆగిపోయింది. ఇప్పటికే పనులు పూర్తి చేసిన వారికి బిల్లులివ్వకుండా చుక్కలు చూపిస్తున్న ప్రభుత్వం.. పనులు ఇంకా చేపట్టని వారికి బిల్లులు చెల్లించాలని ఆదేశాలివ్వడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. సాధారణంగా కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసిన తర్వాత బిల్లులు పెట్టుకుంటే.. సంబంధిత ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పని పూర్తి అయినట్లు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత చెల్లింపులు చేస్తారు. అయితే, మున్సిపల్ శాఖ అందుకు విరుద్ధంగా పనులు మంజూరై, ఇంకా ప్రారంభించని వారికి కూడా బిల్లులు చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వడం వివాదంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 మున్సిపాలిటీల్లో చేపట్టిన పనులకు సంబంధించి ఉత్తర్వులు జారీచేశారు. అయితే, ఇంకా మొదలేపెట్టని పనులకు కూడా బిల్లులు చెల్లించాలంటూ ఆదేశాలిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో వైసీపీకి మరింత ప్రయోజనం కలిగించేందుకు ఈ ఉత్తర్వులు ఇచ్చారని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చింది. ముఖ్యంగా మంగళగిరి, నర్సీపట్నం, పులివెందుల వంటి మున్సిపాలిటీల్లో పనులు చేయకపోయినా బిల్లులు చెల్లించాలన్న ప్రభుత్వ ఆదేశాలు అందరినీ ఆశ్చర్య పరిచాయి. దీంతో మున్సిపల్‌శాఖ వెనక్కి తగ్గింది. ఆయా జీవోలకు సంబంధించి సవరణలు చేసింది. ఆర్థిక శాఖ అభ్యంతరం చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు మునిసిపల్ శాఖ వివరించింది. కాగా, శుక్రవారం ఒక్క రోజే రూ.3500 కోట్లను కాంట్రాక్టర్లకు చెల్లించినట్టు తెలిసింది. అంతేకాదు, శనివారం కూడా పలు జీవోలను జారీ చేశారు.

డీఎస్సీ పరీక్షలు వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిచేసేలా నిబంధనలు రూపొందించకుండా అర్హతలను ఇష్టానుసారంగా మార్చివేసింది. దానిపై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో చివరికి పాత నిబంధనలనే తీసుకొచ్చింది. అలాగే పరీక్షలకు సన్నద్ధతకు తగిన సమయం లేకుండా డీఎస్సీ షెడ్యూల్ రూపొందించింది. తర్వాత హైకోర్టు జోక్యంతో షెడ్యూల్‌ను సవరించింది. ఈ మార్పులతో జరిగిన జాప్యంతో టెట్ పూర్తిచేసినా ఫలితాలు వెల్లడించలేకపోయారు. ఈలోగా ఎన్నికల షెడ్యూల్ రావడంతో టెట్ ఫలితాల విడుదల, డీఎస్సీ పరీక్షల నిర్వహణపై స్పష్టతనివ్వాలంటూ పాఠశాల విద్యాశాఖ కొద్దిరోజుల కిందట ఈసీకి లేఖ రాసింది. దాన్ని పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం.. కోడ్ ముగిసిన తర్వాతే వీటిని చేపట్టాలని స్పష్టంచేసింది. దీంతో డీఎస్సీ ప్రక్రియ మొత్తంగా ఆగిపోయింది. ఇక ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఈ ప్రక్రియ ముందుకు సాగనుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నంత వరకు ఏపీ టెట్, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని ఈసీ ఆదేశించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ఈసీ నిర్ణయంతో కోడ్ ముగిసే వరకూ అభ్యర్థులు టెట్ ఫలితాల కోసం ఎదురు చూడాల్సిందే.

విషం చిమ్మండి

టీడీపీ ఫిర్యాదు వల్లే పింఛన్ల పంపిణీకి దూరం చేశారని చెప్పండి

- వలంటీర్లకు వైసీపీ ఆదేశాలు
- ఇంటింటికీ వెళ్లిచెప్పాలని హుకుం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

అధికార వైసీపీ మరో విష ప్రచారానికి తెరలేపింది. వలంటీర్లను అధికార పార్టీ తన సొంత కార్యకర్తలకంటే ఎక్కువగా వాడుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని పింఛన్ల పంపిణీ నుంచి దూరం పెట్టాలని ఎన్నికల కమిషన్ జారీ చేసింది. ప్రత్యామ్నాయ మార్గాల్లో పింఛను, ఇతర సంక్షేమ పథకాల పంపిణీ జరగాలని స్పష్టం చేసింది. అయితే..టీడీపీ ఫిర్యాదువల్లే 'పింఛను అందడంలేదు' అన్నట్లుగా ఇంటింటికీ వెళ్లి చెప్పాలని వలంటీర్లను వైసీపీ ఆదేశించింది. వాస్తవానికి వలంటీర్లు వైసీపీ అనుకూల ప్రచారం చేయడాన్ని మాత్రమే టీడీపీ వ్యతిరేకించింది. పింఛన్ పంపిణీకి సంబంధించి ఈసీకి ఎలాంటి ఫిర్యాదులూ చేయలేదు. అయినా సరే... టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు వల్లే వలంటీర్లతో ఇంటింటికీ పెన్షన్ పంపిణీని ఈసీ నిలిపేసిందనే ప్రచారానికి వైసీపీ నేతలు పూనుకున్నారు. "మన అవ్వా తాతలకు బాధ్యతగా ఇచ్చే పెన్షన్ కార్యక్రమాన్ని ఆపింది టీడీపీనే అని ఆదివారం గడప గడపకు వెళ్లి చెప్పండి" అని వలంటీర్లకు వాట్సాప్ మెసేజ్‌లు పంపించారు. ఉద్యోగాలకు రాజీనామా చేసి పార్టీ కోసం బాహాటంగా పనిచేయాలని చెబుతున్నారు. పనిలో పనిగా టీడీపీ నేతల వేధింపులు తట్టుకోలేకే రాజీనామాలు చేస్తున్నామని ప్రతిపక్ష నేత చంద్రబాబుపై నిందలు వేయాలని ఆదేశిస్తున్నారు. ప్రజలకు ఇదే చెప్పాలని వలంటీర్లకు చెబుతున్నారు. వలంటీర్లను మానిటర్ చేస్తున్న ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ నుంచి ఈ మేరకు ఆదేశాలు వస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల నుంచి బయటపడి పార్టీకి ప్రచారం చేయాలని చెబుతున్నారు. వలంటీర్ల పోస్టులకు రాజీనామాలు చేయాలని, వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే విధుల్లోకి తీసుకుంటామని చెబుతున్నారు. 'ఈ నెల ప్రభుత్వం నుంచి జీతాలు అందుతాయి. వచ్చే నెల పార్టీ అభ్యర్థులు జీతాలు చెల్లిస్తారు. ఇక ఎన్నికల కదనరంగంలోకి దిగి జగనన్న గెలుపున కు సహకరించండి' అని వలంటీర్లకు మేసేజ్‌లు పంపుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వలంటీర్ల రాజీనామా లు పెరిగిపోతున్నాయి. పలు చోట్ల పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు. చాలాచోట్ల వలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారు. వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేయడంపై విపక్షాలు వ్యతిరేకించాయి. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. దీంతో వలంటీర్లను పూర్తిగా పార్టీ కోసం వాడుకునేందుకు వైసీపీ వారి చేత రాజీనామాలు చేయించేందుకు ముందుగానే సిద్ధం చేసింది. పైగా ఈ నెపం ప్రతిపక్షాలపై నెట్టాలని కుట్ర పన్నింది. ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటున్న వలంటీ ర్లు ప్రభుత్వ ఉద్యోగుల కిందకే వస్తారని, వారు ఎన్నిక ల ప్రచారంలో పాల్గొనరాదని ఇప్పటికే ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లపై పలు జిల్లాల్లో కలెక్టర్లు కేసులు కూడా నమోదు చేశారు.

ఆడియో లీక్.. విష్ణుకుమార్ రాజు ఫిర్యాదు

'టీడీపీపై విష ప్రచారం చేయండి' అంటూ వలంటీర్లకు పంపిన ఆడియో మెసేజ్ విశాఖలో లీక్ అయ్యింది. దీనిపై విశాఖ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి (బీజేపీ) విష్ణు కుమార్ రాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వలంటీర్లకు ఈసీ చెక్!

(మొదటి పేజీ తరువాయి)

వలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్‌తో పాటు ఇతర ఉపకరణాలు కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయించాలని ఈసీ ఆదేశించినట్లు మీనా తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలను, నగదు పంపిణీ పథకాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా, ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా అమలు చేయాలని ఈసీ సూచించినట్లు వెల్లడించారు. నగదు పంపిణీలో వలంటీర్ల పాత్ర లేకుండా చూడాలని హైకోర్టులో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ(సీఎఫ్‌డీ) పిటిషన్ వేసింది.

స్వాగతించిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ

పథకాల పంపిణీ నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ(సీఎఫ్‌డీ) స్వాగతించింది. శనివారం సీఎఫ్‌డీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియలో వలంటీర్ల జోక్యాన్ని పూర్తిగా లేకుండా చేయాలంటూ సీఎఫ్‌డీ గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికార వైసీపీ రాజకీయ ఆకాంక్షల మేరకు వలంటీర్ల వ్యవస్థ పనిచేసే ప్రమాదముందని హెచ్చరించినట్టు పేర్కొన్నారు.

రూ.7600 కోట్లు ఖర్చు

వైసీపీ సర్కార్ మళ్లీ అధికారంలోకి రావడానికి, జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. వలంటీర్లుగా సొంత పార్టీ కార్యకర్తలను నియమించుకుని వేల కోట్లు ప్రజాధనాన్ని వైసీపీ ప్రచారానికే వాడుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలను ప్రభుత్వ ఖర్చుతో చేయించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వలంటీర్ల కోసం గౌరవవేతనాలు, పురస్కారాల పేరిట రూ.7600 కోట్లు ఖర్చు చేసింది. ఒక్క పెన్షన్ పంపిణీ తప్ప వలంటీర్లు ప్రజల కోసం ప్రత్యేకంగా పనిచేసిన దాఖలాల్లేవు. జగన్ ప్రభుత్వం అమలు చేసిన నగదు బదిలీ పథకాలన్నీ సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగాయి. మొబైల్‌లో యాప్‌లు పెట్టి ఫోన్ల ద్వారా డేటా సేకరించడం, పార్టీకి అనుకూలంగా పనిచేయడమే ఇప్పటి వరకు వారి విధులు. కరోనా లాంటి క్లిష్ట సమయంలో కూడా వలంటీర్లు జనాలకు పెద్దగా ఉపయోగపడింది లేదు.

వాట్సా్ప్‌లో వైసీపీ ప్రచారం

- నంద్యాల జిల్లాలో సచివాలయ అడ్మిన్‌పై ఫిర్యాదు

నంద్యాల, మార్చి 30(ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా మహానంది మండలం తిమ్మాపురం గ్రామ సచివాలయానికి చెందిన అడ్మిన్ అధికార పార్టీకి మద్దతుగా ప్రచారం సాగిస్తున్నారు. 'తిమ్మాపురం సచివాలయం' పేరిట ఉన్న వాట్సాప్ గ్రూపులో అడ్మిన్ 6290377389 నెంబరు ద్వారా వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రపంచమంతా అచ్చెరువొందే విధంగా మేలు చేస్తోందని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ విషయం స్థానికులు జిల్లా అధికారులకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అడ్మిన్‌పై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరించడంపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైఎస్‌ఆర్‌టీఏ నాయకుడు జాలిరెడ్డి సస్పెన్షన్

ఒంగోలు, మార్చి 30: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, ఉపాధ్యాయుడు కే జాలిరెడ్డిని సస్పెండ్ చేస్తూ ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి డీ సుభద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారంలో పాల్గొన్నందుకు ఆయనపై వేటుపడింది. జాలిరెడ్డి సింగరాయకొండ మండలం బింగినపల్లి(వైసీ) ఎంపీపీ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో జరిగిన రాజకీయ పార్టీ సమావేశంలో జాలిరెడ్డి పాల్గొన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేశ్‌కుమార్‌కు ఫిర్యాదు అందింది. దీనిపై స్పందించిన ఆయన జాలిరెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీఈఓని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జాలిరెడ్డిని సస్పెండ్ చేస్తూ డీఈఓ ఉత్తర్వులు జారీచేశారు. డీఈఓ అనుమతి లేకుండా జిల్లా కేంద్రం వదిలి బయటకు వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్‌లో ఉన్న కాలానికి సబ్సిస్టెంట్ అలవెన్స్ చెల్లించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ 36y / రెండవ పెళ్ళి / డిగ్రీ / Fair / Govt. ప్రైవేట్ ... ఫోన్: 7995376608 AJH-002156

★ 80y / రెండవ పెళ్ళి / డిగ్రీ / Fair / Govt. Rtd / ... ఫోన్: 9000858258 AJH-002156

★ OC / కుల పట్టింపు లేదు /42y/5'5"/ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ / బెంగళూరు / ... డైరెక్ట్ : 9182734077 AJH-002156

★ అగ్నికులక్షత్రియ 21y & 23y & 25y & 26y &28y & 30y &32y & 34y ... "ఓం" (Since 1998) PH/WA: 9291503949 AJH-002156

★ కుల పట్టింపు లేదు / కమ్మ/ రెడ్డి ... ఫోన్: 8367713616 AJH-002244

★ కుల అస్సి పట్టింపు లేదు / చౌదరి/ 43y/5'4"/ Md General Medicine / ... ఫోన్: 7386832067 AJH-002244

★ ... ఫోన్: 7729803485 AJH-002244

★ (కుల పట్టింపు లేదు) రెడ్డి/ 26y/B.Tech/5'4"/ ... సెల్: 9885463158 AJH-002244

★ SC మాల/MBA/C.Govt. ... మంచి జీతం / 5'3" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8897389698 AJH-14093

★ 2వ పెళ్ళి/BA/కెనరా బ్యాంక్ ఆఫీసర్ / మంచి జీతం / 5'3" ఎత్తు / 30 సం.ల అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 9963757612 AJH-14093

★ గౌడ/M.Tech / C. Govt. Asst. Exe. ఇంజనీర్ / RWS/ Good Salary / 5'4" ఎత్తు / 24 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7032058965 AJH-14093

★ విశ్వబ్రాహ్మణ/B.Tech / C. Govt. బ్యాంక్ P.O. / SBI / Good Salary / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6305007091 AJH-14092

★ వడ్డెర/M.Sc Agri / Govt. AEO / అగ్రికల్చర్ Dept / Good Salary / 5'5" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618008271 AJH-14092

★ ముదిరాజ్/CA / చార్టెడ్ అకౌంటెంట్ / మంచి జీతం / 5'4" ఎత్తు / 24 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618007652 AJH-14092

★ బ్రాహ్మణ / 24y / 5'4" / డిగ్రీ / Pvt. జాబ్ / ... ఫోన్: 9701743336 AJH-14092

★ ... ఫోన్: 8008474869 AJH-14092

★ కుల పట్టింపు లేదు / 49y / Vijayawada /Govt. Teacher / Good Salary / Girl Settled / Own House / Rents / Lands / ... ఫోన్: 8374476725 AJH-002158

★ కుల అస్సి ప్రసక్తి లేదు / 52y / Andhra/ Family Pensioner / Good Salary / Own House / Rents / Agriculture Lands / ... ఫోన్: 7286976721 AJH-002158

★ బ్రాహ్మణ / 36y /5'5" 1st మ్యారేజ్ / Qua : Degree / Own Business / Good Salary /2nd మ్యారేజ్ Also OK ... ఫోన్: 8978808244 AJH-002158

★ బ్రాహ్మణ / 26y /5'5"/ Qua : Intermediate / 1st మ్యారేజ్ / Pvt. Job / Good Salary ... 2nd మ్యారేజ్ also OK. ... ఫోన్: 9347422789 AJH-002158

★ కుల పట్టింపు లేదు / 52y /Widow/ Andhra/ ఒక టే ... Govt. Job / Good Salary ... ఫోన్: 7075948409 AJH-002159

★ కుల పట్టింపు లేదు / 60y /Widow/ Andhra/ పిల్లలు లేరు / రిటైర్డ్ సెంట్రల్ Govt. ఆఫీసర్ / Good Salary /Lands / వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9989350417 AJH-002159

★ CNB : కాపు / 26y / 5'6"/ B.Tech ★ రెడ్డి/ 28y / 5'5"/ M.Sc / ★ కమ్మ / 29y / 5'4"/ MBA/ మంచి స్థిరాస్తి / ఎకరాల వ్యవసాయ భూమి గల అందమైన వధువులకు సెటిల్డ్ వరుడు కావలెను. ఫోన్: 9247217621 AJH-002161

★ రెడ్డి/ 2nd కుల ప్రసక్తి లేదు / Age:30 QLY:Degree, Business ... ఫోన్: 8121347478 AJH-002161

★ ... సెల్ : 90005 77349 AJL_180470

★ రాజు : ... సెల్ : 90005 77349 AJL_180470

★ ... అపార్ట్‌మెంట్ / మంచి ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. సంప్ర. 93924 55862 AJB-1071

★ అర్యవైశ్యులు, కళింగవైశ్యులు : మొదటి సంబంధం, 26 సం॥రాలు, డిగ్రీ, సొంత ఇల్లు, బ్రదర్స్ మ్యారీడ్, ఫేయిర్ ... (బిజినెస్ అయినా Ok) సెల్ : 90005 77349 AJL_180470

★ కుల పట్టింపు లేదు / డాక్టర్ / 57 Y / ... Own Hospital / ... సంప్ర. 91824 93429 AJH-1070

★ కమ్మ (చౌదరి) : ... సెల్: 90005 77349 AJL_180470

వధువు కావలెను



★ కుల ప్రసక్తి లేదు / రెండవ పెళ్ళి / రెడ్డి/ 45 సం.ల ఎలాంటి బాధరబందీలేని వరుడుకి ఎలాంటి బాధరబందీలేని చదువుకున్న అందమైన వధువు కావలెను. ఫోన్:9491124831 AJH-002161

★ BC/46y/2nd మ్యారేజ్, ... సంప్ర: 7013226716 (డైరెక్ట్) AJH-002159

★ వద్దెరాలు / ... డైరెక్ట్: 9396366561 AJH-14092

★ 2వ పెళ్ళి / MBBS, DNB / రేడియాలజిస్ట్ / Govt. Asst. ప్రొఫెసర్ / మంచి జీతం / 36 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్: 9963757612 AJH-14093

★ కుల ప్రసక్తి లేదు / ... M.Tech,IIT / C.Govt. సైంటిస్ట్ / ... మంచి జీతం / 5'8" ఎత్తు / 31 సం. వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్ : 8897389698 AJH-14093

★ వడ్డెర / BE మెకానికల్ / C.Govt. సైంటిస్ట్ / DRDO / 5'9" ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్ : 9618579861 AJH-14093

★ కమ్మ / M.Tech/C.Govt. Asst. మేనేజర్ / HPCL / Good Salary / 5'11" ఎత్తు / 29 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్ : 9618579861 AJH-14093

★ SC మాదిగ / B.Tech/C.Govt. అకౌంటెంట్ ఆఫీసర్ / ... ఫోన్ : 7032058965 AJH-14093

★ రెడ్డి / B.Tech/IIT / C.Govt. Asst. మేనేజర్ / ... మంచి జీతం / ... ఫోన్ : 9618007652 AJH-14092

★ కమ్మ /35y / 5'7"/ ఫామ్ హౌస్ / ... వధువు కావలెను. నో బ్రోకర్స్ / డైరెక్ట్ సంప్ర: 9885414720 AJH-14092

★ No Mediators Please / బ్రాహ్మణ అమ్మాయి మాత్రమే కావలెను / వియోగము / 2వ పెళ్ళి / 5 సం.రాల పాప / భార్య కోవిడ్ వలన చనిపోయింది / నల్గొండ / 32 Years / 5'6"/MBA / Electrical Shop / Ph: 94416 59376 AJH-002159

★ బలిజ / 35y /మొదటి పెళ్ళి / ఫెయిర్ / డిగ్రీ/ కంప్యూటర్ ఆపరేటర్ & మెడికల్ ఏజెన్సీ / కరీంనగర్‌లో సొంత ఇల్లు గల వరునికి తగిన వధువు కావలెను. డైరెక్ట్: 9440378427 AJH-002161

★ వైశ్య డైవర్సీ : వయస్సు: 56, పిల్లలు లేరు, మంచి సంపాదన కలిగిన వరునికి ఉద్యోగస్తులు, ఆర్థికంగా స్థిరపడిన వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, నోబ్రోకర్స్, Ph: 7386213167. AJG-184912

★ 65y వైశ్యా విడోవర్, బాధ్యతలు లేని వ్యక్తికి బాధ్యతలు లేని అందమైన వధువు కావలెను. (డైరెక్ట్). సం.ప్ర. సెల్: 79895 34230 AJR-178041

కళ్యాణ వేదిక

★ Free Registration. బ్రాహ్మణ మరియు అన్ని కులాల swe, Govt. Doctors,MNC Matches, Late - 2nd Matches కై సంప్ర: 9704656103, 9533608887 (Whatsapp) AJH-002157

★ 14/04/2024 బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) Free Registration. Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 (9533608887 - Whatsapp) AJH-002157

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే / అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066 AJH-002157

★ మన ముదిరాజ్ మ్యాట్రిమోని: ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ వేదిక : మార్చి 31 (ఆదివారం) పీకాఫల్ మండి సికింద్రాబాద్ నందు నిర్వహించబడును. రిజిస్ట్రేషన్ ఫీజు : రూ.500/-, ఫోన్ : 9985555136, 9014342767 AJH-002157

★ గుడె వెంకటప్పయ్య చౌదరి, కమ్మ వధూవరుల వివాహ వేదిక. కమ్మ వారికి మాత్రమే. కానూరు, విజయవాడ & చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ సంప్ర. 94401 53991 AJB-181894

★ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ : తెనాలి (గుంటూరు జిల్లా) వారి 13వ వివాహ పరిచయవేదిక కార్యక్రమము 28-04-2024, ఆదివారము ఉదయం 9 గంటల నుండి. ఫోన్ : 99639 24665 / 98498 51322 AJT - 6224

ధాత్రి జగద్ధాత్రి మ్యారేజి బ్యూరో

(అన్ని కులముల వారికి)

Head Office : Vijayawada, Contact : 96422 15777
B.O : HYD : 96429 57888

వధువు కావలెను

కాపు : 30, 5.8 DM (Neurology) 25Cr ★ 30, 5.6, MD (Dermotology) 30Cr ★ 32, 5.9, MD (GM) 10Cr ★ 96422 15777

రెడ్డి : 33, 6, MCH (Surgical Oncology) 130Cr ★ 33, 5.11, MBBS, MD (GM) JIPMER, DM (Cardiology) AIIMS (Delhi) 36Cr ★ 34, 5.10, MS (GS) 10Cr ★ 96429 57888

కమ్మ : 30, 5.9, MS (Ortho) 50Cr ★ 30, 5.11, MCH (Surgical Oncology) 50Cr ★ 30, 5.11, DM (Neounotology) 50Cr ★ 96422 15777

పద్మశాలి : 36, 6, MD (GM) 20Cr ★ 33, 5.11, MS (GS) 10Cr ★ 33, 6, MD (Pediatrics) 15Cr ★ 96429 57999

పద్మనాయక వెలమ : 30, 6, MD (Radiology) 25Cr ★ 29, 5.11, MD (GM) 15Cr ★ 31, 5.9, MS (Ortho) 15Cr ★ 96422 15777

కాపు : 32, 5.9, M.Tech, 25 LPA, 5Cr ★ 33, 6, M.Sc (Computers) 18LPA, 6Cr ★ 33, 5.8, B.Tech, 12LPA, 3Cr ★ 96429 57888

రెడ్డి : 32, 5.7, MS, MBA (Stanford) 300K, 20Cr ★ 33, 6, MS, 170K, 15Cr ★ 30, 5.9, MS, 180K, 10Cr ★ 96422 15777

యాదవపూజ : 30, 5.10, B.Tech, 16LPA, 10Cr ★ 31, 5.11, B.Tech, MBA, 25LPA, 5Cr ★ 32, 5.9, B.Tech, 10LPA, 8Cr ★ 96429 57888

ST కొండ దొర : 33, 5.11, IIT (KGP) MBA (IIM) CAL, 60LPA, 20Cr ★ 32, 5.6, IIT (KGP) 18LPA, 5Cr ★ 32, 5.10, IIT (Guhawati) 25LPA, 10Cr ★ 96422 15777

Munuru కాపు : 31, 5.7, MS, 120K, 10Cr ★ 32, 5.10, MS, 140K, 5Cr ★ 32, 5.11, MS, 160K, 10Cr ★ 96429 57888

కమ్మ Divorce: 33, 5.11, MCH (Surgical Oncology) 150LPA, 20Cr ★ 33, 6, MCH (Neuro Surgeon) 60LPA, 25Cr ★ 36, 5.9, DM (Medical Oncology) 200Cr ★ 96422 15777

వరుడు కావలెను

కాపు : 27, 5.6, MS (OBG) 10Cr ★ 30, 5.4, MS (Optamalogy) 10Cr ★ 32, 5.6, MD (Cardiology) 20Cr ★ 96422 15777

కాపు : 29, 5.6, MD (GM) 18LPA, 5Cr ★ 31, 5.7, MD (GM) 20 LPA, 10Cr ★ 31, 5.7, MD (GM) 20LPA, 10Cr ★ 96429 57888

కాపు : 29, 5.2, MD (Dermotology) 12LPA, 15Cr ★ 28, 5.2, MD (Radiology) 15LPA, 10Cr ★ 29, 5.3, MS (OBG) 36LPA, 20Cr ★ 96422 15777

రెడ్డి : 32, 5.5, MS (OBG) 36LPA, 10Cr ★ 32, 5.7, MS (OBG) 25LPA, 15Cr ★ 31, 5.7, MD (Radiology) 28LPA, 10Cr ★ 96429 57888

కొప్పుల వెలమ : 33, 5.6, MD (Radiology) 36LPA, 5Cr ★ 33, 5.5, MD (GM) 30LPA, 10Cr ★ 31, 5.4, MS (OBG) 36LPA, 10Cr ★ 96422 15777

దేవంగ : 29, 5.6, MS (OBG) 25Cr ★ 28, 5.5, MS (OBG) 20Cr ★ 30, 5.7, MS (OBG) 30LPA, 20Cr ★ 96429 57888

పద్మనాయక వెలమ : 30, 5.6, MS, 200K, 20Cr ★ 30, 5.5, MS, 160K, 10Cr ★ 31, 5.7, MS, 140K, 15Cr ★ 96422 15777

కాపు : 26, 5.4, MS, 100K, 10Cr ★ 28, 5.5, MS, 110K, 15Cr ★ 29, 5.7, MS, 160K, 10Cr ★ 96429 57888

Munuru కాపు : 25, 5.5, B.Tech, 10LPA, 25Cr ★ 28, 5.6, B.Tech, 18LPA, 5Cr ★ 29, 5.3, B.Tech, 9LPA, 10Cr ★ 96422 15777

యాదవ పూజ : 26, 5.4, B.Tech, 10LPA, 2Cr ★ 27, 5.5, B.Tech, 8PLA, 5Cr ★ 25, 5.3, B.Tech, 1Cr ★ 96429 57888

గౌడాస్ : 27, 5.5, B.Tech, 10LPA, 12Cr ★ 28, 5.5, B.,Tech, 12LPA, 10Cr ★ 32, 5.4, B.Tech, 18LPA, 5Cr ★ 96422 15777

కమ్మ Divorce: 32, 5.5, MD (Radiology) 36LPA, 60Cr ★ 32, 5.7, MS (OBG) 100Cr ★ 34, 5.6, MS (OBG) 36LPA, 80Cr ★ 96429 57888

స్నేహ మ్యారేజ్ బ్యూరో

(కమ్మవారికి మాత్రమే)

HEAD OFFICE : #11-160, గద్దం రత్తయ్యవీధి, Near Time హాస్పిటల్, అశోక్‌నగర్, VJA-7: 99481 29111, 99481 29222
Branch Office : Hyderabad : 87905 99799, 99510 32647 Khammam, Vizag, Rajhamundry
www.snehamarriage.com. 87905 99799 (whatsapp)

వరుడు కావలెను

కమ్మ : 27, 5.5, MBBS Jipmer, MD GM 30 LPA 50Cr ★ 27, 5.2, MD Pediatrics, 20 LPA, 15 Cr ★ 27, 5.5, MD Radiology 50 Cr ★ 99481 29111

కమ్మ : 27, 5.5, MD GM 50Cr ★ 27, 5.5, MD Pediatrics 60 LPA 15Cr ★ 27, 5.2, MD GM 20Cr ★ 27, 5.6, MD Radiology 20 LPA 30 Cr ★ 89782 17967

కమ్మ : 27, 5.5, MD Pediatrics, 20 LPA 30Cr ★ 27, 5.4, MD GM 18 LPA 15 Cr ★ 27, 5.4, MS OBG 15Cr ★ 98488 97778

కమ్మ : 28, 5.5, MS OBG 36 LPA, 25 Cr ★ 28, 5.4, MS OBG 20 LPA 15Cr ★ 28, 5.6, MBBS Osmania MD Radiology 30 LPA 20Cr ★ 96666 58789

కమ్మ : 28, 5.6, MS OBG IVF 36 LPA 100Cr ★ 28, 5.4, MS OBG 50Cr ★ 28, 5.7, MD GM 15 Cr ★ 95420 16659

కమ్మ : 29, 5.7, MDGM 40 LPA, 70Cr ★ 28, 5.3, MD GM 25 LPA, 15 Cr ★ 28, 5.2, MS OBG Osmania, 40 LPA 15 Cr ★ 98487 54267

కమ్మ : US Citizen Doctors : 29, 5.4, MD Internal Medicine 350K, 40Cr ★ 29, 5.6, MD Internal Medicine 300K, 50Cr ★ 29, 5.5, MD Internal Medicine 350K 20Cr ★ 99481 29222

కమ్మ : US Citizen : 27, 5.4, MD Internal Medicine 50Cr ★ 28, 5.6, MD Internal Medicine 40Cr ★ 28, 5.6, MD Internal Medicine 50Cr ★ 98488 97778

కమ్మ : Australia Citizen Doctor : 28, 5.7, MD Australia 200K$ AU Dollors 100Cr ★ 27, 5.4, MD Australia 50Cr ★ 29, 5.6, MD Australia 150K$ AU Dollors 30Cr ★ 96666 97778

కమ్మ : 27, 5.6, MDS 20Cr ★ 27, 5.5, MDS 30Cr ★ 28, 5.2, MDS 15 Cr ★ 27, 5.6, MDS 10Cr ★ 89782 17967

కమ్మ Divorce : 29, 5.7, MD GM 25 LPA 50Cr ★ 31, 5.5, MD Radiology 30 LPA 60 Cr ★ 33, 5.3, MDGM 36 LPA 50Cr ★ 99481 29222

కమ్మ Divorce : 34, 5.5, MD Radiology 30 LPA 50Cr ★ 35, 5.4, MS OBG IVF 36 LPA 20Cr ★ 34, 5.6, MS OBG 40 LPA, 30Cr ★ 98487 54267

కమ్మ : 26, 5.5, MS 120K, 20Cr ★ 26, 5.5, MS 140K 30Cr ★ 27, 5.7, MS 160K 30Cr ★ 27, 5.5 MS 160K 40Cr ★ 99481 29111

కమ్మ : 27, 5.7, MS 150K 50Cr ★ 27, 5.2, MS 140K 25 Cr ★ 27, 5.4, MS 172 K 35 Cr ★ 27, 5.6, MS 140K 15Cr ★ 99510 32647

కమ్మ : 28, 5.3, MS 195K 20Cr ★ 28, 5.5, MS 160K 15 Cr ★ 28, 5.8 MS 185K 30Cr ★ 28, 5.5, MS 180K 25 Cr ★ 99481 29222

కమ్మ : 28, 5.4, MS 140K 20Cr ★ 28, 5.7, MS 150K, 25Cr ★ 28, 5.5 MS 175K 15Cr ★ 28, 5.4, MS 110K 10Cr ★ 89782 17967

కమ్మ : 28, 5.3, MS, 160K, 100Cr ★ 28, 5.6, MS 165K 20Cr ★ 28, 5.6, MS 140K, 15Cr ★ 29, 5.9 MS 160K 15 Cr ★ 98488 97778

కమ్మ India MS : 32, 5.6, MS 2000 Cr ★ 32, 5.7, MS Stanford 1000Cr Property కలిగిన Own Business చేయుచున్న అందమైన వధువుకు Well settled Business వరుడు కావలెను ★ 96666 58789

కమ్మ : 28, 5.6, IIT BNG 30 LPA 100Cr ★ 32, 5.6, IIT KGP MBA IAM, CAL, 50 LPA, 100Cr ★ 30, 5.4, IIT Mumbai MBA IAM, AHMA 80 LPA 100Cr ★ 89782 17967

కమ్మ : 27, 5.7, M. Arch 40 LPA 50Cr ★ 27, 5.9, M. Arch 36 LPA 50Cr ★ 29, 5.6, M.Arch 36 LPA 50Cr ★ 99481 29222

కమ్మ : 27, 5.6, B.Tech, MBA 20 LPA 15Cr ★ 28, 5.6, B.Tech, MBA 20 LPA 15 Cr ★ 28, 5.3, B.Tech MBA 18 LPA 10Cr ★ 98487 54267

కమ్మ : 26, 5.4, B.Tech, 100Cr ★ 26, 5.3, B.Tech, 5 Cr ★ 26, 5.5, B.Tech, 100Cr ★ 26, 5.2, B.Tech 50Cr ★ 99481 29111

కమ్మ : 29, 5.4, B.Com 50Cr ★ 29, 5.6, BA 20Cr ★ 30, 5.8, B.Com, 40Cr ★ 30 5.4, B.Com, 100Cr ★ 99510 32647

కమ్మ : 26, 5.4, B.Tech MBA 150Cr ★ 28, 5.7, B.Tech 150Cr ★ 29, 5.2, B.Tech, MBA 100Cr ★ 30, 5.6, B.Tech, MBA 100Cr ★ 95420 16659

వధువు కావలెను

కమ్మ : 27.6", MCH (Surgical Oncology) 200Cr ★ 28, 5.8, MCH (Neuro Surgeon) 100Cr ★ 28, 5.10, DM (Cardiology) 30Cr ★ 96666 58789

కమ్మ : 28, 5.7, MCH (Surgical Oncology) 40Cr ★ 29, 5.8, DM (Neurology) 20Cr ★ 29, 5.10, MD (GM) 40Cr ★ 98488 97778

కమ్మ : 29, 5.10, DM (Cardiology) 20Cr ★ 30, 6.0, MCH (Surgical Oncology) 100Cr ★ 30, 5.10, MS Ortho, 50Cr ★ 89782 17967

కమ్మ : 30, 5.10, MS, GS, 30Cr ★ 30, 5.9, MS, GS, 100Cr ★ 30, 5.11, DM (Neounotology) 50Cr ★ 96666 58789

కమ్మ : 30, 6.0, MS, Ortho, 100Cr ★ 30, 6.0, MS, GS, 25Cr ★ 30, 6.0, MD (Pulmonology) 50Cr ★ 99481 29222

కమ్మ : 30, 5.10, Anthesia, 100Cr ★ 31, 5.0, MS (Ortho) 30Cr ★ 31, 5.11, MS (GS) 35Cr ★ 98487 54267

కమ్మ : 30, 5.11, MCH (Surgical Oncology) 150Cr ★ 31, 5.10, DM (Nephrology) CMC, 50Cr ★ 31, 5.11, MCH (Plastic Surgeon) 40Cr ★ 99481 29111

కమ్మ : 30, 6.1, MDS, 20 LPA, 15Cr ★ 31, 6.2, MDS, 25LPA, 30Cr ★ 32, 5.11, MDS, 12LPA, 10Cr ★ 32, 5.7, MDS, 18 LPA, 15Cr ★ 99481 29111

కమ్మ US Citizen : 29, 5.11, MD (Internal Medicine) 1000Cr ★ 30, 6, MD (Internal Medicine) 260K, 70Cr ★ 32, 6, MD (Internal Medicine) 400K, 150Cr ★ 99510 32647

కమ్మ MD (Australia) : 29, 60, MD in Australia, 100Cr ★ 31, 5.10, DM (Cardiology) 50Cr ★ 32, 5.11, MCH (Neuro Surgeon) 30Cr ★ 95420 16659

కమ్మ Divorce : 33, 5.8, DM (Cardiology) 100Cr ★ 35, 6.0, DM (Medical Oncology) 100Cr ★ 36, 5.9, DM (Medical Oncology) 100Cr ★ 96666 58789

కమ్మ : 30, 6.1, MS (Stanford) 400K, 1500Cr ★ 26, 5.11, MS Onward 270K, 25Cr ★ 28, 5.9, MS, 270K, 20Cr ★ 98488 97778

కమ్మ : 28, 6.1, MS, 170K, 25Cr ★ 28, 6, MS, 150K, 10Cr ★ 28, 5.9, MS, 120K, 25Cr ★ 28, 5.11, MS, 160K, 20Cr ★ 99481 29222

కమ్మ : 28, 5.11, MS, 140K, 15Cr ★ 29, 5.9, MS, 250K, 10Cr ★ 29, 5.11, MS, 130K, 15Cr ★ 28, 5.11, MS, 150K, 15Cr ★ 96666 58789

కమ్మ : 29, 5.8, MS, 160K, 40Cr ★ 30, 5.7, MS, 180K, 35Cr ★ 30, 5.10, MS, 160K, 30Cr ★ 30, 6, MS, 180K, 15Cr ★ 98488 97778

కమ్మ Indian (MS) : 30, 6.1, MS (Stanford) 1500Cr ★ 31, 5.8, MS, 300Cr Own Business Hyd, Bengalore ★ 89782 17967

కమ్మ : 30, 5.10, CA, 35 LPA, 30Cr ★ 31, 6, CA, 18LPA, 15Cr ★ 32, 6.1, CA ICW, 20LPA, 15Cr ★ 32, 6.1, CA, 30LPA, 20Cr ★ 99481 29222

కమ్మ : 27, 5.10, IIT (Gowhathi) 40 LPA, 20Cr ★ 29, 6, IIT (Gowhathi) 80 LPA, 50Cr ★ 30, 5.11, IIT (Delhi) 40 LPA, 20Cr ★ 98487 54267

కమ్మ : 31, 6, IIT KGP, MBA (IIM) AHMA, 1Cr LPA, 40Cr ★ 31, 5.11, IIT (Conpur) MBA (IIM), CAL, 50LPA, 20Cr ★ 33, 5.11, IIT (Mumbai) MBA (IIM) CAL, 50LPA, 50Cr ★ 99481 29111

కమ్మ : 31, 5.7, B.Tech, MBA, 20LPA, 20Cr ★ 33, 5.8, IIT (Chennai) 56 LPA, 15Cr ★ 32, 6, IIT, MBA (IIM) KOZ, 50LPA, 20Cr ★ 89782 17967

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9703618806, 9985921386

తొలి సంతకం మెగా డీఎస్సీపైనే



నాయుడుపేటలో ప్రజాగళం సభకు హాజరైన జనం, మాట్లాడుతున్న చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది' అని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. శనివారం వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా నాయుడుపేట, శ్రీకాళహస్తిల్లో నిర్వహించిన ప్రజాగళంలో బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. 'మన సభలు జనంతో కళకళలాడుతుంటే, జగన్ సభలు వెలవెలబోతున్నాయి. ఐదేళ్ల ఆయన పాలన ఎంత దారుణంగా తయారైందో ప్రజలంతా గమనించారు. ఒక సీఎం విధ్వంసకారుడైతే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో ఆంధ్ర రాష్ట్రాన్ని చూస్తే సరిపోతుంది. వైసీపీ అరాచకాలకు విసిగిపోయిన జనం ట్రెండు మారింది. జగన్‌కు బెండు తీసే సమయం వచ్చింది. కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలే తప్ప జగన్ ప్రభుత్వ ఆదేశాలు కాదన్న విషయం పోలీసులు గుర్తుపెట్టుకోవాలి. ఇప్పటికీ కొందరు పోలీసులు వైసీపీ నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్నారని, వారెవ్వరినీ వదిలిపెట్టం' అని చంద్రబాబు హెచ్చరించారు.

నాది విజనరీ, జగన్‌ది పాయిజనరీ

'తెలుగు రాష్ట్రాలకు నేనేమీ చేయలేదని, నా మార్క్ ఏమీ లేదని జగన్ చెప్పాడు. నువ్వు గోలీలాడుకునేటప్పుడే, మీనాన్న కంటే ముందే ఉమ్మడి ఆంధ్రకు నేను సీఎం. అప్పుడే హైదరాబాద్‌కు ఒక విజన్ ఇచ్చా. ఇప్పుడు దేశంలోనే నంబరు వన్ సిటీగా ఉందంటే నేను చేసిన పనులే. రూ.200 కరెంటు బిల్లు ఇప్పుడు వెయ్యి రూపాయలైంది. ఐదేళ్లు కరెంటు చార్జీలు పెంచకుండా కోతల్లేకుండా నాణ్యమైన విద్యుత్ ఇచ్చాం.. అదీ నా బ్రాండ్. నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయడం, అవినీతి లేకుండా అందించడమే నా బ్రాండ్. జాబు రావాలంటే బాబు రావాలనేది నా బ్రాండు. ఉద్యోగాలు లేని రాష్ట్రంగా మార్చిన బ్రాండ్ నీది. నేను వస్తే పెట్టుబడిదారులు ఉత్సాహంగా వస్తారు. నువ్వువస్తే పారిపోతారు. నేను కియా తెస్తే, నీ పాలనలో అమరరాజా పారిపోయింది. రిలయన్స్ వెళ్లిపోయింది. ఉచితంగా దొరికే ఇసుక కేజీల లెక్కన కొనే పరిస్థితి. అదీ నీ మార్కు. పోలవరాన్ని 72 శాతం పూర్తిచేయడం మా మార్కు, మిగిలిన పనులను పూర్తిచేయలేక చేతులెత్తేయడం మీ బ్రాండ్. దళితులను చంపి డోర్ డెలివరీ చేయడం మీ మార్కు, వారికి రక్షణ కల్పించడం మా మార్కు. దళితులను దగా చేయడం, రెడ్లకు డబుల్ ప్రమోషన్లు ఇవ్వడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. ఈ ఎన్నికల్లో దళితులందరినీ మార్చావు కానీ, రెడ్లను మార్చలేదు. పెద్దిరెడ్డిని కదిలించలేవు. చెవిరెడ్డి భాస్కరరెడ్డికి డబుల్ ప్రమోషన్ ఇచ్చి కొడుక్కు ఎమ్మెల్యే, ఆయనకు ఎంపీ టికెట్ ఇచ్చావు. రాజకీయంగా ఎదుగుతారనుకునే దళితులను అణగదొక్కడమే జగన్ రెడ్డి నైజం. సీనియర్లను గౌరవించి వారిని గెలిపించడం టీడీపీకి తెలిసిన సంస్కారం. వైసీపీ నేతల మాటలు నమ్మి మైనార్టీలు మోసపోవద్దు. నిర్దిష్టమైన ప్రణాళికతో వస్తున్నాం. సంపద సృష్టించి పేదలకు పంచుతాం.'

> అప్పుల అప్పారావు జగన్. అధికారంలోకి వచ్చిన తర్వాత 13 లక్షల కోట్లు అప్పు చేశాడు. ఆదాయం కంటే వడ్డీ ఎక్కువ కట్టాలి. ప్రభుత్వాస్పత్రులను కూడా తాకట్టు పెట్టాడు. ఇక మిగిలింది ప్రజల కొంపలు, భూములు.
>
> శిశుపాలుడు వంద తప్పులు చేస్తే జగన్ వెయ్యి తప్పులు చేశాడు. ప్రజలు క్షమించరు. నమ్మి ఓట్లు వేస్తే గొంతు కోశారు. ఫ్యాన్ కనిపిస్తే ముక్కలు చేసి చెత్తబుట్టలో వేసేందుకు యువత సిద్ధంగా ఉంది.
>
> - చంద్రబాబు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

'అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం నాకు తెలిసిన పాలన. రాష్ట్ర విభజన తర్వాత 2029కి దేశంలోనే నెంబరు వన్ రాష్ట్రంగా ఏపీని తయారుచేయాలన్న విజన్‌తో ముందుకొచ్చా. అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం పనులను పరుగులు తీయించా. నదుల అనుసంధానం పనులు మొదలెట్టడంతో పాటు పారిశ్రామికవేత్తల నుంచి పెట్టుబడులు తెప్పించా. అభివృద్ధి అంటే పేదల ఆదాయం పెరగాలి. మద్యం ఆదాయాన్ని సైతం తాకట్టు పెట్టి జగన్ రూ.25వేల కోట్లు అప్పు తెచ్చాడు. జీవితాంతం మందు తాగి అప్పులు కట్టాలని ఆయన ఉద్దేశం. రేపు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.13లక్షల కోట్లు అప్పులు కట్టాలి. అభివృద్ధి చేయాలి. ఆ సత్తా ఉన్న పార్టీ టీడీపీ. మాది సంక్షేమం.. మీది సంక్షోభం. ఈ రోజు నేను నిర్దిష్టమైన హామీలతో వచ్చా. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి 1,500 ఇస్తాం, ఇద్దరుంటే 3000, ముగ్గురుంటే 4500, నలుగురు ఉంటే 6000.. ఎలా ఇస్తారని అడుగుతున్నారు, సంపద సృష్టించే పార్టీ టీడీపీ. రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపిస్తా. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఇస్తా. ఏడాదికి 4లక్షల ఉద్యోగాలిస్తాం. రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. ప్రతి రైతుకు రూ.20వేలు ఇస్తా. 20లక్షల ఉద్యోగాలు ఐదేళ్లలో ఇస్తాం. మెగా డీఎస్సీ పెడతా. వర్క్‌ఫ్రం హోం తీసుకొస్తాం. ప్రొద్దుటూరులో ఒక ఐటీపార్క్ క్రియేట్ చేస్తాం. ఇంటింటికి మంచినీళ్లు ఇస్తాం. పింఛన్‌ను రూ.4వేలు చేస్తున్నాం.'

ఏమైనా చేశావా రాయలసీమకు?

'రాయలసీమకే గుండెకాయలాంటి ప్రొద్దుటూరు నుంచి ముఖ్యమంత్రికి సవాల్ విసురుతున్నా.. ఈ ఐదేళ్లు ఏమైనా చేశావా రాయలసీమకు? పోనీ కడప, ప్రొద్దుటూరు, పులివెందులకు ఏమైనా చేశావా? రెండుసార్లు స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశావ్ కదా.. అదే నేనుంటే శంకుస్థాపన కాదు ప్రారంభించేవాడిని స్టీల్ ఫ్యాక్టరీని. జగన్‌కు సీమ అంటే హింసా రాజకీయాలు, హత్యా రాజకీయాలు, పెత్తందారీ పోకడలు, సహజ వనరుల దోపిడీ, దాడులు, తప్పుడు కేసులు.. అదే టీడీపీకి సీమంటే నీళ్లు, ప్రాజెక్టులు, పరిశ్రమలు, డ్రిప్ ఇరిగేషన్, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేసి రైతును రాజును చేయడమే టీడీపీ సంకల్పం జనసైనికులు ఇక్కడే ఉన్నారు. ఈ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా, పేద వాళ్లకు న్యాయం జరగడమే ఆశయంగా పవన్ కల్యాణ్ ఒకమాట అన్నారు.. ఎట్టి పరిస్థితుల్లో జగన్ గెలవకూడదు. కరుడుగట్టిన దుర్మార్గుడు జగన్ గెలవకుండా ఉండడానికి, వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండడానికి పొత్తుపెట్టుకుంటామని చెప్పిన మొదటి వ్యక్తి పవన్‌కల్యాణ్. ఆయనను ఈ ప్రొద్దుటూరు సభలో మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నాకు ప్రాణసమానమైన టీడీపీ కార్యకర్తలు 42 ఏళ్లుగా టీడీపీ జెండా మోశారు. మీ పోరాటానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. మీ త్యాగాలు మరచిపోను. జగన్‌రెడ్డి గుట్టు అవినాశ్‌రెడ్డి చేతిలో ఉంది. కడప గడప నుంచి అడుగుతున్నా... హూ కిల్డ్ బాబాయ్?'

ఈసారి ఏమారితే రాతియుగమే

'ప్రజలను కాపాడుకునేందుకు ఐదేళ్లు నిద్రలేని రాత్రులు గడిపా. ఇప్పుడు రాష్ట్రాన్ని బాగుచేసుకోకపోతే నష్టపోతాం. జగన్ అనే సైకో చేతిలో ఏపీ బలైపోయింది. మతిస్థిమితం లేని వ్యక్తి వల్ల నాలాంటి వాళ్లకే శిక్షలు తప్పలేదు. ఇలాంటి వ్యక్తులను ఈసారి నమ్మి ఏమారితే రాతియుగమే. మావైపు నడిస్తే స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లే రథ సారథినవుతా. మాకు ఓట్లు వేస్తే పెట్టుబడులు వస్తాయి. పంటలకు గిట్టుబాటు ధర వస్తుంది. మీ పిల్లలకు ఉపాధి లభిస్తుంది. మహిళలకు భద్రత ఉంటుంది. గతంలో బాబాయ్‌కి గొడ్డలి వేటు చూశారు. కోడి కత్తి చూశారు. ఇప్పుడు కొత్తగా కంటెయినర్ డ్రామా చూస్తున్నారు. ఇసుక, మద్యం ద్వారా వచ్చిన కోట్లాది రూపాయల డబ్బు కంటెయినర్ ద్వారా పంపి గ్రామాల్లో నిల్వ ఉంచారు. ఒక్కో నియోజకవర్గంలో దాదాపు రూ.30కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో నీళ్లు లేవు. సీఎంకే ఖాళీ బిందెలతో స్వాగతం పలుకుతున్నారు. కర్నూలులో వారానికి ఒకసారే నీళ్లు వస్తున్నాయి. నీళ్లు లేక పెళ్లిళ్లు చేసుకోవడం కూడా మానేశారు. జగన్.. నువ్వు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేవ్.'

మండుటెండలో బాబుకు నీరాజనం

శనివారం ప్రొద్దుటూరులో చంద్రబాబు ప్రజాగళం రోడ్‌షోకు జనం నీరాజనం పట్టారు. 12.03గంటలకు చంద్రబాబు పుట్టపర్తి సర్కిల్‌కు చేరుకున్నారు. అప్పటికే గంట ఆలస్యమైనా భారీ సంఖ్యలో వచ్చిన జనం వేచి ఉన్నారు. 12.25 నుంచి ప్రసంగాన్ని ప్రారంభించి గంటకు పైగా మాట్లాడారు. పైన సూర్యుడు నిప్పులు కక్కుతున్నా.. జనం లెక్కచేయకుండా చంద్రబాబు ప్రసంగాన్ని విన్నారు. ఆయన మాటలకు చప్పట్లు కొడుతూ.. చేతులు పైకెత్తుతూ.. ఈలలు వేస్తూ సంఘీభావం తెలిపారు.



పిఠాపురంలో పవన్ రోడ్‌షోకు హాజరైన జనం



పిఠాపురంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ ఇంటికి వెళ్లి ఆయన్ని హత్తుకున్న పవన్

20వేల కోట్లు దోచుకున్న జగన్ పేదోడా?

(మొదటి పేజీ తరువాయి)

లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఫ్యాన్‌కు సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ. వైసీపీ కావాలా.. కూటమి కావాలా.. ప్రజలంతా ఆలోచించాలి. అధికారం అండతో ఇసుక, మద్యంలో వందలకోట్లు కొట్టేసిన వైసీపీ అవినీతి గురించి మాట్లాడుతోంది. జగన్ అవినీతి చేయలేదని చెప్పగలరా? పిఠాపురంలో నన్ను ఓడించడానికి వైసీపీ తెగ కుట్రలు చేస్తోంది. నన్ను ఓడించడానికి ఎందుకింత కక్ష. ఈ అసెంబ్లీ ఎన్నికలకు పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అని జగన్ పదేపదే అంటున్నారు. ఆ పార్టీలో ఒక్కో ఎమ్మెల్యే కోట్లలో సంపాదించారు. కానీ, జగన్ మాత్రం తమ అభ్యర్థి ఆస్తి అంతంతే అంటున్నారు. అంతంతే అంటే ఎంత? సాక్షి పత్రిక పేదదా? భారతి సిమెంట్ పేదదా? సజ్జల పేద వ్యక్తా? 60 నియోజకవర్గాలపై పడి దోచుకున్న ఎంపీ మిథున్‌రెడ్డి పేదోడా? రూ.20వేల కోట్ల అక్రమార్జన చేసిన జగన్ పేదోడా? రూ.600 కోట్లు సిద్ధం సభలకు ఖర్చు చేసిన వాళ్లు పేదోళ్లా? ఇసుకలో జేపీ సంస్థ పేరుతో, బినామీ పేర్లతో కోట్లు కొట్టేసిన జగన్ పేదోడా? ఒక్క ఎమ్మెల్యే కూడా లేని పవన్ పెత్తందారు అంట' అని పవన్ విమర్శించారు.

జగన్ జేబులోకి మద్యం డబ్బు..

'సీఎం తన సొంత మనుషులకు చెందిన 16 మద్యం కంపెనీలతో కుమ్మక్కయ్యారు. ఇప్పటివరకు రూ.20వేలకోట్లు మద్యం డబ్బు జగన్ జేబుల్లోకి వెళ్లాయి. అసలు మద్యపాన నిషేధం అమలు చేద్దామా.. వద్దా? ప్రజలంతా చెప్పాలి. జేబ్రాండ్స్‌తో జనం ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు. చివరకు పవర్‌స్టార్ పేరుతో బ్రాండ్ విక్రయిస్తున్నారంటే ఏమనాలి?

నన్ను ఓడించడానికి ఎందుకు వైసీపీకి అంత కక్ష? నాకు ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. ఇప్పుడు 21మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, ఇద్దరు ఎంపీ అభ్యర్థులను నిలబెట్టి గెలవాలని తపనపడుతున్నా. పిఠాపురం నుంచే నేను గెలిచి తీరుతా. ప్రతి ఒక్కరినీ అభ్యర్థిస్తున్నా.. లక్ష ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి. గెలిచాక.. లేదంటే ఈలోపే ఇక్కడే ఇళ్లు కట్టుకుంటా. స్థలం కొంటాను. అన్ని విధాలా రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా మార్చుతా' అని పవన్ పేర్కొన్నారు.

పవన్ పర్యటనకు అడుగడుగునా అడ్డంకులు

- నాలుగు గంటలు ఆలస్యంగా చేబ్రోలులో సభ
- బందోబస్తు ఏర్పాటులో పోలీసుల వైఫల్యం
- పవన్ రాగానే తోపులాట.. పలువురికి గాయాలు

పిఠాపురం/పిఠాపురం రూరల్, గొల్లప్రోలు రూరల్, మార్చి 30: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పర్యటనకు అధికారులు అడుగడుగునా ఆటంకాలు కల్పించారు. దీంతో ఆయన తన షెడ్యూల్‌ను పలుమార్లు మార్చుకోవాల్సి వచ్చింది. దీంతో చేబ్రోలులో బహిరంగ సభకు పవన్ 4గంటలు ఆలస్యంగా చేరుకున్నారు. పిఠాపురంలోని పాదగయ క్షేత్రానికి మధ్యాహ్నం ఒంటిగంటలోగా పవన్ వస్తారని జనసేన నాయకులు సమాచారం ఇవ్వగా, ఆలయాన్ని మధ్యాహ్నం 12.30 గంటలకు మూసివేస్తామని పాదగయ అధికారులు చెప్పారు. వారాహి వాహనాన్ని వినియోగించుకునేందుకు అనుమతి లేదని చెప్పిన అధికారులు.. విమర్శలు రావడంతో అనుమతులు ఇస్తున్నట్టు రాత్రి 7.30గంటలకు ప్రకటించారు. రాత్రి 8.30 గంటలకు వారాహి వాహనంపై ఎక్కి సభను ప్రారంభించారు. ఈ సమయంలో తోపులాట జరిగి కొందరికి గాయాలయ్యాయి. జనం అదుపుతప్పి ఒకరిపై ఒకరు పడిపోయారు. పోలీసులు కూడా కింద పడిపోయారు. మరికొందరు ఇరువైపులా ఉన్న మురుగు కాలువల్లో పడిపోయారు. తునికి చెందిన అశోక్ అనే యువకుడి కాలు నుజ్జునుజ్జయింది. చేబ్రోలుకు చెందిన చల్లపల్లి నాగు కాలు విరిగిపోయింది. ఉప్పాడ కొత్తపల్లికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ రాజేశ్ కాలికి తీవ్రగాయమైంది. క్షతగాత్రులను ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు.

వర్మ ఇంటికి పవన్..

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను పవన్ కలిశారు. పి.దొంతమూరులోని వర్మ ఇంటికి వెళ్లి ఆయన తల్లి అలివేలు మంగ పద్మావతి ఆశీర్వాదం తీసుకున్నారు. కుటుంబసభ్యులను పరిచయం చేసుకున్నారు. వర్మతోపాటు టీడీపీ జోన్-2 ఇన్‌చార్జి సుజయకృష్ణ రంగారావు, కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్‌తో సమావేశమై నియోజకవర్గ పరిస్థితులు, ఎన్నికల ప్రచారంపై చర్చించారు.



టీడీపీ ఆఫీసు ఎదుట ఫర్నిచర్, ఫ్లెక్సీలను దహనం చేస్తున్న ఆ పార్టీ కార్యకర్తలు

'అనంత అర్బన్'లో ఆరని మంటలు

- చౌదరికి మద్దతుగా దంపతుల ఆత్మహత్యాయత్నం
- టీడీపీ రుద్రంపేట కార్యాలయ ఫర్నిచర్ దహనం

అనంతపురం అర్బన్, మార్చి 30: టీడీపీ అనంతపురం అర్బన్ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించకపోవడంతో ఆయన వర్గీయులు శనివారం రెండో రోజు నిరసనలు కొనసాగించారు. అనంతపురం రూరల్ మండలం రుద్రంపేటలోని పార్టీ కార్యాలయంపై దాడికి దిగారు. ఫర్నిచర్, ఫ్లెక్సీలు, కరపత్రాలను బయట కుప్పగావేసి నిప్పు పెట్టారు. పార్టీ కార్యాలయ బోర్డును చించేశారు. చౌదరికి టికెట్ ఇవ్వకపోతే తాము ఎలా బతకాలంటూ అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పంచాయతీకి చెందిన దంపతులు నాగరాజు, మమత తమ వెంట తెచ్చుకున్నవిష రసాయనం తాగి ఆత్మహత్యాయత్నం చేశారు.

నేడు టీడీపీలోకి ఎమ్మెల్సీ జంగా

నరసరావుపేట, మార్చి 30: వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆదివారం తెలుగుదేశం తీర్థం పుచ్చుకోనున్నారు. గురజాల నియోజకవర్గంలోని పలువురు నేతలూ టీడీపీలో చేరనున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆదివారం చంద్రబాబు సమక్షంలో జంగా టీడీపీలో చేరేందుకు ముహూర్తం ఖరారయింది.

బీజేపీతో జగన్ రహస్య పొత్తు

- రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేశారు: షర్మిల

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీతో టీడీపీ, జనసేన ప్రత్యక్షంగా రాజకీయ పొత్తులు పెట్టుకుంటే, ప్రధాని మోదీతో వైసీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ రహస్య పొత్తు పెట్టుకున్నాడని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. రాష్ట్రాన్ని జగన్ తాకట్టు పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆమె అధ్యక్షతన గడపగడపకూ కాంగ్రెస్ సమావేశం జరిగింది. షర్మిల మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ రెండూ బీజేపీకి తొత్తులేనని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు 1500 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. టికెట్ దొరకని వారంతా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదాను పదేళ్లపాటు ఇస్తుందని షర్మిల చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే 9 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. మహిళా మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.8500 చొప్పున ఏడాదికి రూ.లక్ష ఇస్తామన్నారు. 2లక్షల దాకా రైతు రుణమాఫీ, సామాజిక పింఛను రూ.4వేలు, వికలాంగుల పింఛను రూ.6వేలు ఇస్తామన్నారు.

ఏఐసీసీకి ఐటీ నోటీసులపై నిరసన

దేశంలో ప్రస్తుతం అంబేడ్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం నడుస్తోందని షర్మిల దుమ్మెత్తిపోశారు. ఐటీ శాఖ ఏఐసీసీకి రూ.1823 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇవ్వడంపై షర్మిల నేతృత్వంలో శనివారం సాయంత్రం ఆంధ్రరత్న భవన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.



పీసీసీ కార్యాలయంలో నిరసనలో పాల్గొని మాట్లాడుతున్న షర్మిల

కడప బరిలో షర్మిల!

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో షర్మిల పేరును కూడా చేర్చారు. ఈ జాబితాను ఏఐసీసీ కేంద్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీకి శనివారం స్వయంగా షర్మిల పంపించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రాష్ట్ర స్థాయి నాయకత్వం ఇప్పటికే ఖరారు చేసింది. సుమారు 1500 మంది పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. వీరిలో అర్హత, సామాజిక సమీకరణలు, ప్రత్యర్థులను అన్ని విధాలా తట్టుకుని నిలబడగలిగే సత్తా వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక చేసినట్లు తెలిసింది. ఆయా అభ్యర్థుల జాబితాలను నియోజకవర్గాల వారీగా సిద్ధం చేసి ఏఐసీసీకి పంపారు. ఈ జాబితాలో కడప లోక్‌సభ అభ్యర్థిగా షర్మిల పేరు ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, కాంగ్రెస్ రాష్ట్ర అభ్యర్థుల జాబితాను ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే వీలుందని పీసీసీ వర్గాలు వెల్లడించాయి.

దళిత యువకుడిపై వైసీపీ వేధింపులు

- నీటి సమస్యపై ప్రశ్నించడమే నేరం
- తప్పుడు ఫిర్యాదుతో అజ్ఞాతంలోకి.. కుటుంబ సభ్యుల ఆందోళన



రంగనాథ్ (ఫైల్)

కణేకల్లు, మార్చి 30: అనంతపురం జిల్లా కణేకల్లు మండలంలోని యర్రగుంట గ్రామానికి చెందిన రంగనాథ్ అనే దళిత యువకుడు వైసీపీ నాయకుల వేధింపులు తాళలేక ఊరు విడిచి ఎటో వెళ్లిపోయాడు. తన సెల్‌ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. యర్రగుంట ఎస్సీ కాలనీకి చెందిన రంగనాథ్, తమ కాలనీలో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాడంటూ సర్పంచ్ వన్నూరమ్మ రంగనాథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగనాథ్ తమ ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పాటిల్ చెన్నకేశవరెడ్డి కూడా రంగనాథ్‌పై ఫిర్యాదు చేశారు. భయపడిన రంగనాథ్, అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.

మచిలీపట్నం లోక్‌సభ అభ్యర్థి బాలశౌరి

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం లోక్‌సభ నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి బరిలోకి దిగుతున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. శనివారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. జనసేన పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 18 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా ఇంకా పాలకొండ, అవనిగడ్డ, విశాఖ దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

అనంతలో జగన్ మూగనోము

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. గుంతకల్లు, శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల మీదుగా బస్సు యాత్ర సాగింది. ఎక్కడా ప్రజలనుద్దేశించి మాట్లాడలేదు. కనీసం పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కూడా చెప్పకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. సీఎం మౌనముద్రపై సొంత పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ విశ్లేషకులు సైతం పెదవి విరుస్తున్నారు. ప్రతిపక్ష నేత హోదాలో పాదయాత్రలోనూ, అధికారం చేపట్టిన తరువాత సీఎం హోదాలోనూ జిల్లాకు అనేక హామీలు గుప్పించారు. బటన్ నొక్కుడు తప్ప.. జిల్లాకిచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. గుత్తి పట్టణ శివారు నుంచి మిడుతూరు, పామిడి, కల్లూరు, గార్లదిన్నె, సోములదొడ్డి, అనంతపురంలోని తపోవనం సర్కిల్, రాప్తాడు మీదుగా శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం సంజీవపురం వద్ద ఏర్పాటు చేసిన విడిది కేంద్రం వరకూ జగన్ రోడ్‌షో సాగింది. గుత్తి పట్టణంలో వినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ పార్టీ శ్రేణులు, ప్రజల నుంచి స్పందన అంతంతమాత్రమే కనిపించింది. రోడ్డు షోలో వైసీపీ శ్రేణుల కంటే పోలీసు బలగాలే అధికంగా కనిపించాయి.

జగన్‌పైకి చెప్పు...

గుత్తి పట్టణంలో రోడ్ షోలో భాగంగా జగన్ బస్సు పైకెక్కి ప్రజలకు అభివాదం చేస్తుండగా... ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆయనపైకి ప్రజల్లో నుంచి ఒకరు చెప్పు విసిరారు. ఈ ఘటనలో బస్సుపైనున్న ఆ పార్టీ ముఖ్య నేతలు అవాక్కయ్యారు. జగన్‌పై నుంచి చెప్పు అవతలివైపునకు పడిపోయింది. జగన్ రోడ్‌షో సందర్భంగా బస్సుకు విద్యుత్ తీగలు అడ్డొస్తాయని ఉదయం 7 గంటల నుంచే పవర్ కట్ చేశారు. దీంతో పట్టణవాసులు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సీఎం రోడ్‌షో సందర్భంగా ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు.



అనంతపురం జిల్లా గుత్తి వద్ద జగన్‌పైకి చెప్పు విసిరిన దృశ్యం

మంచినీళ్ల కోసం జగన్‌ను నిలదీసిన మహిళలు

పత్తికొండ/తుగ్గలి: సీఎం జగన్‌ను వరుసగా రెండోరోజున మహిళలు అడ్డుకున్నారు. చెరువులకు నీళ్లు నింపేది లేదా అంటూ నిలదీశారు. కర్నూలు జిల్లా జొన్నగిరి వద్ద గ్రామానికి చెందిన మహిళలు బస్సును అడ్డుకున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో జగన్ బస్సు దిగి వారితో మాట్లాడారు. గుక్కెడు నీటికి నానా అగచాట్లు పడుతున్నామని మహిళలు వాపోయారు. అధికారుల చుట్టూ, నేతల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని తమగోడును వెళ్లబోసుకున్నారు. జొన్నగిరి చెరువుకు నీరు వస్తే భూగర్భ జలాలు పెరిగి బోర్ల ద్వారానైనా తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని వివరించారు. సమస్యను తానే పరిష్కరిస్తానని జగన్ చెప్పడంతో వారు శాంతించారు.

జగన్ 'పేద' పలుకులు!

- బుట్టా రేణుక ఆర్థిక పరిస్థితి అంతంతే
- ఆదోని, మంత్రాలయం ఎమ్మెల్యేలూ అదే ఖాతాలో

కర్నూలు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): 'మీ బిడ్డకు అంగబలం, అర్థబలం లేవు' అని తరచూ వాపోయే ముఖ్యమంత్రి జగన్... తన అభ్యర్థులనూ నిరుపేదల జాబితాలో కలిపేశారు. హైదరాబాద్‌లో అనేక బిల్డింగులు, వ్యాపారాలు ఉన్న ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకను 'పేదరాలి'గా అభివర్ణించారు. ఆమెతోపాటు వైసీపీ అభ్యర్థులందరినీ పరిచయం చేస్తూ 'వీరి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే' అంటూ చేతులు అడ్డంగా అటూ ఇటూ ఊపారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో 'మేము సిద్ధం' సభలో జగన్ పాల్గొన్నారు. వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను పరిచయం చేస్తూ 'వీరంత మంచోళ్లు. కానీ, డబ్బులు అంతంతగానే ఉన్నాయి' అని తెలిపారు. బుట్టా రేణుకను పరిచయం చేస్తూ 'నా చెల్లెలు.. సౌమ్యురాలు.. ఆర్థికంగా కూడా అంతంత మాత్రంగానే ఉంది' అని అని అన్నారు. బుట్టా రేణుక ఆర్థిక స్థితి గురించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో అందరికీ తెలుసు. హైదరాబాద్‌లో ఊర్వశి హోటల్, ప్రతుల్ హోండా ఏజెన్సీ, మెరీడియన్ స్కూల్, దాని బ్రాంచ్‌లు, వస్త్ర దుకాణాలు, ఒక కన్వెన్షన్ హాలు ఇలా తమకున్న ఆస్తులు, వ్యాపారాల గురించి బుట్టా రేణుక స్వయంగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. అయినా సరే... 'ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం' అని జగన్ పేద పలుకులు పలికారు. ఇక... ఆదోని, మంత్రాలయం సిట్టింగ్ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు సాయిప్రసాద్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డి (ఇద్దరు సోదరులు) లనూ పేదల ఖాతాలో కలిపారు. కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌కు (మంత్రి ఆదిమూలపు సురేష్ స్వయాన తమ్ముడు) కూడా డబ్బు అంతంతంగానే ఉందని జగన్ చెప్పారు. ఇదంతా విని వైసీపీ కార్యకర్తలే నవ్వుకున్నారు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.

కన్నుల పండువగా ఖాద్రీశుడి రథోత్సవం

▸▸ భారీగా తరలివచ్చిన భక్తజనం



కదిరి, మార్చి 30: శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి బ్రహ్మరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది తరలిరావడంతో తిరువీధులు కిక్కిరిసిపోయా యి. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. స్వామివారి బ్రహ్మరథోత్సవం ఉదయం 8.12 గంటలకు ప్రారంభమైంది. తిరువీధుల్లో భక్తులు స్వామివారికి దవణం, మిరియాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రథంపై ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు ఎండను లెక్కచేయకుండా తిరువీధుల్లోకి వచ్చారు. రథోత్సవం ముగిసిన తరువాత రథం వెనుక మొద్దులు తొక్కిన కుటాగుళ్ల, మూర్తిపల్లి, గజ్జలరెడ్డిపల్లి తదితర ప్రాంతాల భక్తులకు శ్రీవారి తొలి దర్శనం కల్పించారు.

తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓటర్ కార్డులపై
సీబీఐ విచారణ జరగాలి

▸▸ పెద్దిరెడ్డి కుటుంబం అక్రమాల చిట్టాకు అంతేలేదు: మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి



అన్నమయ్య జిల్లా కలికిరిలో ఎమ్మెల్యే అభ్యర్థులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

కలికిరి, మార్చి 30: 'తిరుపతి పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో 35 వేల దొంగ ఓటరు కార్డులు సృష్టించిన అధికార పార్టీ నాయకులు ఏకంగా భారత ఎన్నికల కమిషన్‌కే సవాలు విసిరారు. దానిపై సీబీసీఐడీతో కాకుండా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలి. దోషులను కఠినంగా శిక్షించాలి' అని మాజీ సీఎం, రాజంపేట పార్లమెంటు ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండు చేశారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి అన్నమయ్య జిల్లా కలికిరిలోని బీజేపీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భారతదేశ ఎన్నికల చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని అరాచకం. భారత రాజ్యాంగాన్ని తిరుపతి వీధుల్లో అపహాస్యం చేసిన దోషులు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల కమిషన్ బహిష్కరించాలి. ఒక చిన్న కుటుంబం నుంచి, అతి చిన్న కాంట్రాక్టరుగా వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలకు పాల్పడుతూ ఎదిగారు. ప్రభుత్వాలను అడ్డుపెట్టుకుని ఆర్థిక లావాదేవీలను తారుమారు చేస్తూ, పనులకు సంబంధించిన దొడ్డిదారి బిల్లులతో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నారు. మంత్రి, ఎంపీ, తంబళ్లపల్లె ఎమ్మెల్యేలు యథేచ్ఛగా ప్రజల సొమ్మును లూటీ చేశారు. సమావేశంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, షాజహాన్‌బాషా, జయచంద్రారెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, యనమల భాస్కర్‌రావు పాల్గొన్నారు.

మొదటిసారి పెద్దిరెడ్డిపై విమర్శలు

కాగా కిరణ్‌కుమార్ రెడ్డి మొత్తం రాజకీయ ప్రస్థానంలో ఎవరిపైనా తీవ్రమైన ఆరోపణలు చేసేవారు కాదు. పెద్దిరెడ్డితో 35 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ వైరమున్నప్పటికీ ఆయనను నేరుగా విమర్శించేవారు కాదు. అలాంటి కిరణ్‌కుమార్‌రెడ్డి తాజాగా పెద్దిరెడ్డి కుటుంబంపై విరుచుకుపడటం చర్చనీయాంశమైంది. కేంద్రం నుంచి అందిన సంకేతాల కారణంగానే శుక్రవారం ఆయన ఏకంగా మీడియా సమావేశంలోనే ఒకవైపు అధికార వైసీపీ ప్రభుత్వం పైనా, మరోవైపు పెద్దిరెడ్డిపైనా అనూహ్యంగా నిప్పులు చెరగడం పలువురిని విస్మయపరిచింది.



దాసరి కనకారావును సత్కరిస్తున్న నేతలు

కష్టపడేవారికి గుర్తింపు

అజిత్‌సింగ్‌నగర్, మార్చి 30: తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని అన్నారు. పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎన్టీఆర్ భవన్‌లో పలువురు సీనియర్ నేతలను శనివారం సత్కరించారు. 61వ డివిజన్‌కు చెందిన దాసరి కనకారావుకు శాలువా కప్పి సత్కరించిన అనంతరం కేశినేని చిన్ని మాట్లాడుతూ ఈఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. నెట్టెం రఘురామ్, మాజీ మేయర్ శ్రీధర్ పాల్గొన్నారు.



ఆరోగ్య సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీమన్నారాయణ

సీపీఆర్‌తో గుండె పనిచేసేలా చేయొచ్చు

ప్రముఖ గుండె వ్యాధుల నిపుణుడు డాక్టర్ శ్రీమన్నారాయణ

పటమట, మార్చి 30: ఆకస్మికంగా గుండెనొప్పి వస్తే పక్కనే ఉన్న వాళ్లు సీపీఆర్ చేయడంతో 60-80 శాతం మందికి తిరిగి గుండె కొట్టుకునేటట్టు చేయవచ్చునని ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కె.శ్రీమన్నారాయణ తెలిపారు. వాసవ్య నర్సింగ్‌హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో 'ఆకస్మిక హృద్రోగ మరణాలు' అనే అంశంపై డాక్టర్ కె.శ్రీమన్నారాయణ సవివరంగా వివరించారు. ఆకస్మిక హృద్రోగ మరణాల గురించి, సీపీఆర్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. ఆకస్మిక హృద్రోగ మరణాలకు కొందరిలో స్పష్టమైన కారణం కనబడదని, తలకి గట్టిదెబ్బ తగలడం, నీటిలో మునిగిపోవడం, గాలి అందకపోవడం, కరెంట్ షాక్ వంటివి కూడా కారణాలన్నారు. రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్, స్మోకింగ్, స్థూలకాయం, ఆహార లోపాలు కూడా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇలాంటి మరణాలకు కారణాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం, మంచి ఆహారం, నిద్ర, మానసిక ప్రశాంతత, రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు, ఆకస్మిక హృద్రోగ మరణాల నుంచి వ్యక్తులను రక్షించడానికి సీపీఆర్ ప్రక్రియ అద్భుతంగా తోడ్పడుతుందన్నారు. డాక్టర్ మారు వందన సమర్పణ చేశారు.

గన్నవరం రూపురేఖలు మార్చేస్తా!

● గన్నవరం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు



వెంకట్రావు సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకొన్న ఎంపీటీసీ మణికంఠ

గుణదల, మార్చి 30: తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి రావడం ఖాయమని అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపించి గన్నవరం రూపురేఖలు మార్చేస్తానని గన్నవరం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన నిడమానూరు రామానగర్లో రామాలయంలో పూజలు చేసి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న పథకాల గురించి వివరించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత గురించి స్థానికులకు తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక గన్నవరం నియోజకవర్గంలో 15వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గడచిన 5 ఏళ్ల కాలంలో అభివృద్ధి ఆగిపోవడంతో అవినీతి, పక్షపాత ధోరణి పెరిగిపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు, వైసీపీ ప్రభుత్వం చేసిందేమిటంటే విచ్చల విడిగా అప్పులు తెచ్చి సంక్షేమం పేరుతో దోచుకు తినడం తప్ప మరొకటి లేదన్నారు. ప్రశ్నించే వారిపై దాడులు కేసులు పెరిగిపోయాయన్నారు. రామానగర్ ఒకటో సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యుడు మత్తి మణికంఠ వైసీపీని వీడి యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీ మారారు. నిడమానూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు బండి వెంకట్రావు, టీడీపీ నేతలు మారుపూడి సాంబశివరావు, అరివల్లి రమేష్, సీసాల రామూర్తి, మాదాల నానిబాబు, యోగిశెట్టి రత్నాకరరావు, నల్లమోతు వందనం, పమిడిముక్కల దావీదు, గుంటుపల్లి హర్ష, సాయి, వాసు, ఫణీంద్ర, జనసేన నేతలు పొదిలి దుర్గారావు, బీజేపీ నేతలు డాక్టర్ ఫణికుమార్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

డీడీలో తేడా వస్తే వేటే

● ట్రాఫిక్ అధికారులకు సీపీ హెచ్చరిక

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

విజయవాడ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ పరిధిలో వారాంతంలో నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో తేడాలు వస్తే సంబంధిత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు కమిషనర్ టి.కాంతిరాణా హెచ్చరించారు. 'కాసులు... కేసులు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆయన ట్రాఫిక్ విభాగాధికారులు, ఇన్‌స్పెక్టర్లతో కమిషనర్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రతివారం ఎన్నెన్ని కేసులు నమోదు చేస్తున్నారో ఆ వివరాలను పరిశీలించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై కచ్చితంగా కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి కేసు వివరాలు సంబంధిత స్టేషన్‌లోని రిజిస్టర్‌లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ తనిఖీలో ఎవరు చేతివాటం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందితోపాటు అధికారులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి విషయంలోను పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ చక్రవర్తి, అదనపు డీసీపీ ప్రసాద్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన సుజనాచౌదరి



వన్‌టౌన్, మార్చి 30: టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌ను విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్న బీజేపీ నాయకుడు సుజనాచౌదరి కలిశారు. హైదరాబాద్‌లో లోకేష్‌ను ఆయన నివాసంలో కలిసిన సుజనాచౌదరి ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల ముఖచిత్రంపై మాట్లాడారు. అసమ్మతితో ఉన్న బుద్దావెంకన్న, పోతిన మహేష్‌తో మాట్లాడి వారిని సానుకూల దృక్పథంలోకి తీసుకురావాలని కోరారు .

'తెలుగు భాషపై నీ పట్టు.. చూపెట్టు'

● పీబీ సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో ఘనంగా సదస్సు



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాలడుగు లక్ష్మణరావు తదితరులు

విజయవాడ కల్చరల్, మార్చి 30: ముమ్మానేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం, సిద్ధార్థ విద్యాసంస్థల తెలుగు శాఖల సంయుక్త అధ్వర్యంలో యువతరానికి తెలుగు భాషపై అనురక్తి పెంచే సదుద్దేశంతో 'తెలుగు భాషపై నీ పట్టు చూపెట్టు' పేరిట శనివారం పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా సదస్సు జరిగింది. సిద్ధార్థ కళాపీఠం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఆంగ్ల పదాలకు తెలుగులో సమానార్థకాలు రాయడం, తల్లి, తండ్రి, గురువు, స్నేహితుడు వీరిలో నచ్చిన వారికి ప్రేమపూర్వక లేఖ రాయడం, చిత్ర సన్నివేశం-తక్షణ స్పందన (పద్య కవిత, వచన కవిత, చిన్న కథ, గేయం), తెలుగు వాక్యాలతో అంత్యాక్షరి, ఆంగ్ల పదాలు వద్దు తెలుగు మాటలే ముద్దు వంటి 5 అంశాల్లో పోటీలు నిర్వహించగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుంచి వివిధ కళాశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జీఏపీ కిషోర్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని, యువతరం తెలుగు భాష వారసత్వాన్ని కొనసాగించి భావితరాలకు మన మాతృభాష సంపదను అందించాలన్నారు. తెలుగు వాక్యాలతో అంత్యాక్షరీ పోటీలో ప్రథమ బహుమతి వైవీ రావు సిద్ధార్థ బీఈడీ కళాశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతి పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అందుకున్నారు. ఆంగ్ల పదాలు వద్దు తెలుగు మాటలే ముద్దు అనే పోటీలో ప్రథమ బహుమతి కేబీఎన్ కళాశాల విద్యార్థి ఆర్.అమృత్, ద్వితీయ బహుమతి జేకేసీ కళాశాల విద్యార్థిని బి.సౌమ్య, ప్రోత్సాహక బహుమతి సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థి టి.సాయిచరణ్ కైవసం చేసుకోగా తల్లి, తండ్రి, గురువు, స్నేహితుడు వీరిలో నచ్చిన వారికి ప్రేమపూర్వక లేఖ రాయడం పోటీల్లో సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థి ఎస్.అభిలాష్ ప్రథమ బహుమతి, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్.కీర్తన ద్వితీయ బహుమతి, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థిని ఎం.శ్రీవైష్ణవి ప్రోత్సాహక బహుమతిని అందుకోగా ఆంగ్ల పదాలకు తెలుగులో సమానార్థకాలు వ్రాయుట అనే పోటీలో సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థి బి.అమర నారాయణ ప్రథమ బహుమతి, నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థి ప్రభుకిరణ్ ద్వితీయ బహుమతి, సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థి వెంకట నారాయణ శర్మ ప్రోత్సాహక బహుమతులు గెలుపొందారు.

సిద్ధార్థ కళాపీఠం కోశాధికారి నూరెడ్డి వెంకటేశ్వరరావు, పీబీ సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, సిద్ధార్థ మహిళా కళాశాల డైరక్టర్ విజయలక్ష్మి, సిద్ధార్థ అకాడమీ పాలనాధికారి టి.రమేష్, నిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ కె.సరళ, డాక్టర్ పి.నీరజ, ఎం.లక్ష్మి వివిధ సిద్ధార్థ కళాశాలల తెలుగు అధ్యాపకులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడి మృతి

వన్‌టౌన్, మార్చి 30: జాతీయ రహదారి సత్యం గారి హోటల్ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొని తారకరామానగర్‌కు చెందిన యువకుడు సాతుపాటి సందీప్ (19) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడి బంధువు సాతుపాటి దాసు ఫిర్యాదు మేరకు శనివారం కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. తారకారామానగర్‌లో దుర్గారావు భార్య, కుమారుడు, కుమార్తెతో ఉంటున్నాడు. కుమారుడు సందీప్ బందర్‌రోడ్డులోని కాందారీ హోటల్ సమీపంలోని ఓ డ్రింక్ షాపులో పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం సందీప్ తన బైకుపై డ్యూటీకి వెళ్లాడు. శనివారం అర్ధరాత్రి 1 గంటకు డ్యూటీ ముగించుకుని బైకుపై షాపు నుంచి ఇంటికి బయలుదేరాడు. సత్యంగారి హోటల్ సమీపంలో వద్దకు వచ్చేసరికి ఎం హోటల్ నుంచి అతివేగంగా ప్రయాణించిన ప్రైవేట్ బస్సు సందీప్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో సందీప్‌కు తీవ్ర గాయాలై అక్కడిక్కడే చనిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రాంతం వద్దకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి అతడి వద్ద లభించిన ఆధారాల ద్వారా కుటుంబసభ్యులకు సమాచారం తెలియజేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు మేనమామ సాతుపాటి దాసు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇరువర్గాలపై కేసులు నమోదు

భూ వివాదంలో గొడవపడిన ఇరువర్గాలపై భవానీపురం పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. హెచ్‌బీ కాలనీకి చెందిన షేక్ నాగూర్ ఊర్మిళానగర్‌లో ఉంటున్న చిల్లా శంకర్‌రావుకు చెందిన అట్కిన్‌సన్ స్కూల్ రోడ్డులో 125 గజాలు తన పేరున, మరో 125 గజాలు తన భార్య షేక్ షకీలా పేరున 2021లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.

ఈ నెల 29న సాయంత్రం 4 గంటలకు ఆ స్థలంలో కొందరు జేసీబీ ట్రాక్టర్లతో పనిచేయిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని కుమారుడితో కలిసి అక్కడకు వెళ్లాడు. అక్కడ ఉన్న మహమ్మద్ ముస్తక్ అహ్మద్, అబ్దుల్ రహీం, అగ్గర్, ఇషాక్, సలీం, శ్యామ్, కరీముల్లా, నయాబ్ రసూల్ మరికొందరు బాధితుడు నాగూర్ అతడి కుమారుడితో గొడవపడి అసభ్యకరంగా దూషించి అతడి వద్ద ఉన్న స్థలానికి సంబంధించిన కాగితాలు, ఫోన్ లాక్కుని కొట్టి చంపుతానని బెదిరించారని బాధితుడు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇదే సంఘటనలో దర్గాకు సంబంధించిన రెండు ప్లాట్లలో కొందరు మట్టి చదును చేస్తున్నారని సమాచారం తెలుసుకుని భవానీపురం గాలిబ్ దర్గా ప్రెసిడెంట్ మహమ్మద్ ముస్తక్ అహ్మద్ మరికొందరు ప్లాట్‌ల వద్దకు వెళ్లారు. షేక్ నాగూర్ అధికంగా మద్యం సేవించి అసభ్యకరంగా దూషించి తమను బెదిరించారని ముస్తక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.



నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న బాబూరావు

మంచినీరు కూడా ఇవ్వలేని ప్రభుత్వం

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు

పాయకాపురం, మార్చి 30: పన్నులు వేయడంలో నగరపాలక సంస్థ చూపిస్తున్న అత్యుత్సాహం మంచినీటి సరఫరాలో చూపించడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు విమర్శించారు. పాయకాపురం 62వ డివిజన్‌లో కలుషిత నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా సీపీఎం నేతలు శనివారం 62వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలువురు మంచినీటి కుళాయిలో మురుగునీరు సరఫరా అవుతున్న విషయమై నేతలకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పార్టీ నేతలు ప్రకాష్‌నగర్ ప్రాంతంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కొన్ని రోజులుగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మురుగు నీరు సరఫరా అవుతోందని స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.


నీటి సరఫరాపై వీఎంసీ మొద్దు నిద్రవీడి వేసవి దృష్ట్యా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తక్షణం సమస్యను పరిష్కరించాలని లేకుంటే స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. నేతలు కె.దుర్గారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



దుర్గగుడి ధర్మపథం వేదికపై శనివారం జరిగిన కూచిపూడి నాట్యప్రదర్శన అలరించింది. ఇంద్రకీలాద్రిపై ఈ వేదికపై వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ నాట్యబృందం కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు. మొత్తం 12 మంది బృందం హావభావ సొబగులతో నృత్యప్రదర్శన చేసి అలరించారు.

\- వన్‌టౌన్,

దుర్గమ్మకు కానుకగా బంగారు నగలు



బంగారు పూసలు, పగడాల దండను ఇస్తున్న ఆంజనేయశాస్త్రి

వన్‌టౌన్, మార్చి 30: ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన చెరువు ఆంజనేయశాస్త్రి శనివారం 25గ్రాముల బంగారు పూసలు, పగడాల దండను కానుకగా సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ఆయన వాటిని ఈఈ కోటేశ్వరరావు ద్వారా దేవస్థానానికి సమర్పించారు. అమ్మవారి దర్శనానంతరం ఆయనకు ఆశీస్సులు, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

మజ్జిగ పంపిణీ

వేసవి దృష్ట్యా ఆలయంలో భక్తులకోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీలో శనివారం దేవదాయకమిషనర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈవో రామారావు ఈఈ లింగం రమాదేవి పాల్గొన్నారు.

కేశఖండన శాలలో
పంపకాల పేచీ

● కొట్టుకున్న క్షురకులు

వన్‌టౌన్, మార్చి 30: దుర్గగుడి కేశఖండనశాలలో భక్తుల నుంచి అదనంగా వసూలు చేసిన డబ్బు పంపకాల్లో తేడా రావడంతో విధుల్లో ఉన్న ఇద్దరు క్షురకులు కలియబడి కొట్టుకున్నారు. దీంతో అక్కడున్న భక్తులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కేశఖండనశాలలో 13, 14 సీటింగులలో పమ్మి నాగేశ్వరరావు, పిఠాపురం ఉమాశంకర్ విధులు నిర్వర్తిస్తున్నారు.

టోకెన్ల ప్రకారం సూపర్‌వైజర్ భక్తులను ఆయా నెంబర్ల సీటింగ్‌లలో ఉన్న క్షురకులను కేటాయిస్తారు. దీని ప్రకారం శనివారం ఒక కుటుంబంలోని ఐదుగురు సభ్యులు తలనీలాల సమర్పణకు వచ్చారు. టోకెన్లు తీసుకున్న వీరిలో ఇద్దరిని నాగేశ్వరరావు వద్దకు, ముగ్గురిని ఉమాశంకర్ వద్దకు పంపించారు. తలనీలాలు సమర్పించిన భక్తులను మామూలు ఇవ్వాలని క్షురకులు అడిగారు. దీంతో ఒకే కుటుంబం గనుక వారిలో పెద్దగా ఉన్న వ్యక్తి అందరి తరఫున కొంతమొత్తం ఇచ్చారు. అయితే ఇద్దరి మధ్య పంపకాల్లో రూ.50 వద్ద వాదన జరిగింది. మాటా మాటా పెరగడంతో ఇద్దరూ కలియబడి కొట్టుకున్నారు. కేశఖండనశాలలో ఏఈవో, సూపరింటెండెంట్, గుమస్తా నిత్యం అక్కడ విధులు నిర్వహించాల్సి ఉండగా, వారెవరూ కనిపించడం లేదని చెబుతున్నారు. దీంతో క్షురకులు తమ ఇష్టానుసారం భక్తుల నుంచి అదనంగా డబ్బు గుంజుతున్నట్టు భక్తులు ఆరోపిస్తున్నారు.



పాపికొండల్లో జలధార వృక్షం!

గాటు పెడితే చాలు.. ఆ చెట్టు నుంచి జల జలా నీరు వస్తోంది. ఏలూరు జిల్లా పోలవరం మండలం పాపికొండల అభయారణ్యంలో ఈ అరుదైన జలధార వృక్షం కనిపించింది. కింటుకూరు అటవీ ప్రాంతంలోని బేస్ క్యాంప్ పరిశీలనకు వెళ్లిన అటవీ శాఖ సిబ్బంది ఈ వృక్షానికి కొంతమేర గాటు పెట్టగా ఎగదన్నినట్టుగా నీరు బయటకు వచ్చింది. దీనిపై అటవీ శాఖ క్షేత్రాధికారి ఎస్.దావీదురాజు వివరణ ఇస్తూ.. నల్లమద్ది, చంద్రమద్దిగా పిలవబడే ఈ వృక్షం సాంకేతిక నామం టెర్మినాలియా ఎలిప్టికా అని, దీనికి 20 నుంచి 40 లీటర్ల నీటిని నిల్వ ఉంచుకునే సామర్థ్యం ఉంటుందన్నారు. చెట్టుకు ఒకసారి గాటు పెట్టి.. నీరు వచ్చిన తర్వాత మళ్లీ ఏడాది వరకూ నీరు రాదని అటవీ అధికారులు తెలిపారు. ఒకసారి వృక్షం నుంచి నీరు వస్తున్న వీడియోలు శనివారం ప్రసార మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. **- పోలవరం, దేవీపట్నం**



నిర్మించకపోయినా.. బోర్డు పెట్టేశారు!

అక్కడ ప్రహరీగా పెట్టిన రేకులు మాత్రమే కనిపిస్తున్నాయి. మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇంతలోనే అక్కడ 'డా. వైఎస్సార్ గవర్నమెంటు కాలేజీ, ఆదోని' అంటూ బోర్డు పెట్టేశారు. ఆరా తీస్తే.. జగన్ బస్సు యాత్ర శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మీదుగా ఆదోని నుంచి పత్తికొండకు వెళ్లింది. ఆదోని-ఆరేకల్లు మధ్యలో ఈ మెడికల్ కాలేజీ భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. వాటి పనులు 20శాతం కూడా పూర్తి కాలేదు. అయినా సరే.. జగన్ ఈ రహదారిలో వెళ్తున్నాడని అక్కడ మెడికల్ కాలేజీ బోర్డు పెట్టేశారు. భవనాలు పూర్తికాకుండానే బోర్డు పెట్టేయడంతో స్థానికులు నవ్వుకుంటున్నారు. **- ఆదోని రూరల్**

జగన్ బస్సు యాత్ర తుస్సు: ఉమా

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): జగన్‌రెడ్డి బస్సు యాత్ర తుస్సుమందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. శనివారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఓటమి భయంతో చెప్పిన అబద్ధాన్నే పదేపదే చెబుతూ, ప్రజల్ని ఇంకా మోసం చేయాలని చూస్తున్నాడు. ఒక్క చాన్స్ అంటూ పాదయాత్రలో ముద్దులు పెట్టి, ఐదేళ్లూ అందర్నీ ఇబ్బంది పెట్టి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. సొంత చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, బాబాయిని చంపిన హంతకుల్ని పక్కన పెట్టుకుని, ఓట్లు ఎలా అడుగుతాడు? మద్య నిషేధం చేసిన తరువాతే ఓట్లు అడుగుతానన్న వ్యక్తి హామీని అమలు చేయకుండానే ఓట్లు అడగటానికి సిగ్గుండాలి' అని ఉమా మండిపడ్డారు.

జగన్‌రెడ్డిని తరిమేందుకు ప్రజలు సిద్ధం: బుద్దా వెంకన్న



విజయవాడ, మార్చి 30: జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు రాజ్యాంగ పదవులను దూరం చేసిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డి అని పేర్కొన్నారు. పెత్తందారులనే పదానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి అన్నారు. కరుడుకట్టిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి మాయమాటలను నమ్మేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేరు. వైసీపీని కట్టకట్టి చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జగన్‌రెడ్డి తానేదో పేదలను ఉద్ధరిస్తున్నట్టు, చంద్రబాబు పేదల ద్రోహి అన్నట్టు అబద్ధాలను చెబుతూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటు' అని వెంకన్న విమర్శించారు.

ఒకటో తేదీనే పింఛన్లు పంచాలి: అచ్చెన్న

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పింఛన్లు ఒకటో తేదీన లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఇచ్చేలా యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఆయన ఓ ప్రకటన చేస్తూ, 'జగన్‌రెడ్డి వలంటీర్లను సేవకుల్లా ప్రజాసేవకు కాకుండా, వైసీపీ కార్యకర్తల్లా వాడుకున్నాడు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించేలా చేసి, వందల మంది వలంటీర్లు సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు కారకుడయ్యాడు. మరోవైపు ఒకటో తేదీన పెన్షన్లకు ఇవ్వాల్సిన సొమ్మంతా తన అనుకూల కాంట్రాక్టర్లకు ఊడ్చిపెట్టాడు. ఈనెల పెన్షన్లు ఇవ్వడానికి ఖజానాలో డబ్బులు లేకుండా పోయాయి. తన దుర్మార్గాన్ని కప్పిపుచ్చుకోవటానికి ఎన్నికల కమిషన్‌పైన, నిమ్మగడ్డ రమేశ్‌కుమార్‌పైనా దుష్ప్రచారం చేస్తున్నాడు. రాబోయే టీడీపీ ప్రభుత్వం నెలకు రూ.4,000ల పెన్షన్‌ను ఇంటి వద్దకే వచ్చి ఇస్తుంది. వలంటీర్లను వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా, ప్రజాసేవ మాత్రమే చేసేలా కొనసాగిస్తుంది' అని అచ్చెన్న స్పష్టం చేశారు.

వక్ఫ్ కమిటీ సభ్యులు ప్రచారంలో పాల్గొనకుండా చూడాలి: మైనార్టీ మోర్చా

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): 'వక్ఫ్ చట్టం 1995, సెక్షన్ 101 కింద వక్ఫ్ సంస్థల ముతవల్లిలు, మేనేజ్‌మెంట్ కమిటీలోని సభ్యులు పబ్లిక్ సర్వెంట్స్ కిందకి వస్తారు. వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చూడాలి' అని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి షేక్ కమ్రుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. 'గతంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈవోగా వ్యవరించిన షేక్ అబ్దుల్ ఖాదర్‌ను కోనసీమ జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షునిగా నియమించారు. ఆయన ప్రస్తుతం ఎన్నికల్లో అధికార వైసీపీకి మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఈ విషయమై విచారణ చేసి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆయనను జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్ష పదవి నుంచి సస్పెండ్ చేయాలి' అని కమ్రుద్దీన్ కోరారు.

వైసీపీకి ఓటేస్తే రాష్ట్రం వందేళ్లు వెనక్కి: లంకా దినకర్

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): 'వైసీపీకి ఒక్కసారి ఓటేస్తే 20 ఏళ్ల రాష్ట్రం వెనక్కి పోయింది. ఇప్పుడు జాగ్రత్త పడకుంటే వందేళ్ల కోలుకోలేం' అని బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. 'నరకాసురుడు, రావణుడు, దుర్యోధనుడి కలబోతే జగన్‌రెడ్డి. రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమ గీతం పాడి రాముడి పాలనకు శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉంది' అని దినకర్ విజ్ఞప్తి చేశారు.

లోకేశ్‌తో సుజనా భేటీ

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి సుజనా చౌదరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌తో భేటీ అయ్యారు. ఎన్నికల్లో విజయానికి సహకరించాలని, టీడీపీ నుంచి టికెట్ ఆశించి అసంతృప్తితో ఉన్న జలీల్ ఖాన్, బుద్దా వెంకన్నతో మాట్లాడాలని కోరినట్లు తెలిసింది. మరోవైపు జనసేన నుంచి టికెట్ ఆశించిన పోతిన మహేశ్ కూడా అసంతృప్తితో ఉన్నారు. ఆయన్ను బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.



ఏలూరు జిల్లా కోర్టులో ఏసీలను ప్రారంభిస్తున్న జస్టిస్ బి.కృష్ణమోహన్

కోర్టుల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

»» రాష్ట్రవ్యాప్తంగా 643 కోర్టుల్లో ఏసీలు: జస్టిస్ బి.కృష్ణమోహన్

ఏలూరు క్రైం, మార్చి 30: కోర్టుకు వచ్చే కక్షిదారులకు, న్యాయవాదులకు, సిబ్బంది, న్యాయాధికారులకు మౌలిక సదుపాయాల్లో భాగంగా కోర్టు హాల్స్‌లో ఎయిర్ కండిషన్స్ ఏర్పాటు చేస్తామని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పోర్టు పోలియో జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రప్రథమంగా ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని అన్ని కోర్టు హాళ్లల్లో ఏర్పాటు చేసిన ఏసీలను, రూ.22 లక్షలతో ఏర్పాటు చేసిన లిఫ్టును, సోలార్ సిస్టమ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 'రాష్ట్రవ్యాప్తంగా 643 కోర్టులలో ఎయిర్ కండిషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 48 కోర్టులు ఉండగా 209 ఏసీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు' అన్నారు.

27 మందితో బీజేపీ మేనిఫెస్టో కమిటీ

న్యూఢిల్లీ, మార్చి 30: కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టాలనుకుంటున్న బీజేపీ.. లోక్‌సభ ఎన్నికలకు 27 మంది సభ్యులతో మేనిఫెస్టో కమిటీని నియమించింది. కమిటీకి ఛైర్మన్‌గా రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, కన్వీనర్‌గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కో-కన్వీనర్‌గా కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను నియమించింది.

ప్రపంచ నేతలందు మోదీ వేరయా!

»» భారత ప్రధానికి విద్యావంతుల మద్దతు.. 'ది ఎకనమిస్ట్' కథనం

న్యూఢిల్లీ, మార్చి 30: అత్యంత ప్రజాకర్షణ కలిగిన రాజకీయ నేతల నాయకత్వాన్ని ఉన్నతవర్గాలవారు వ్యతిరేకించడం సర్వసాధారణం కానీ భారత ప్రధాని నరేంద్ర మోదీ విషయంలో మాత్రం అలా జరగడంలేదని అంతర్జాతీయ వారపత్రిక 'ద ఎకనమిస్ట్' పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా జనాకర్షణ కలిగిన నాయకుల అంశంలో ఉన్న ట్రెండ్‌కు విరుద్ధంగా మోదీకి విద్యావంతుల మద్దతు నానాటికి అధికమవుతోందని తెలిపింది. ఈ మేరకు 'వై ఇండియాస్ ఇలీట్స్ బ్యాక్ నరేంద్ర మోదీ' పేరిట ఓ కథనాన్ని ప్రచురించింది.

పీకల్లోతు కష్టాల్లో విశాఖ ఉక్కు

»» విద్యుత్ బిల్లు బకాయి 120 కోట్లు

»» కర్మాగారానికి ఈపీడీసీఎల్ అధికారులు

»» డబ్బులు కట్టకుంటే సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిక

»» 20 కోట్లు చెల్లించిన యాజమాన్యం

»» ఉత్పత్తి తగ్గించుకోవాలని నిర్ణయం



స్టీల్‌ప్లాంటు (ఫైల్ ఫొటో)

విశాఖపట్నం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. ఆర్థిక ఇబ్బందులు అధికం కావడంతో కార్మికులకు జీతాలు చెల్లించలేకపోతోంది. విద్యుత్ బిల్లును కూడా సకాలంలో కట్టకపోవడంతో సరఫరా నిలిచిపోయే పరిస్థితి ఎదురైంది. ప్లాంటు నడపడానికి అవసరమైన విద్యుత్‌ను తయారుచేసుకునేందుకు 340 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటును నిర్మించుకుంది. అయితే దీనికి అవసరమైన బొగ్గును కోల్ ఇండియా సరఫరా చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడింది. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) నుంచి గత కొన్ని నెలలుగా విద్యుత్ వాడుకుంటోంది. అయితే దానికి కూడా బిల్లును సకాలంలో కట్టలేకపోతోంది. ప్రతి నెలా 50 శాతం నుంచి 60 శాతం చెల్లిస్తోంది. ప్రస్తుతం విద్యుత్ బిల్లు బకాయి రూ.126 కోట్లకు చేరింది. ఆర్థిక సంవత్సరం ఆఖరు రోజులు కావడంతో ఎంతో కొంత చెల్లించాలని, లేదంటే సరఫరా ఆపేస్తామంటూ ఈపీడీసీఎల్ అధికారులు ప్లాంటుకు వెళ్లి అధికారుల ముందు కూర్చున్నారు. శనివారం ఉదయం నుంచి రాత్రి ఏడు గంటల వరకూ అక్కడే ఉన్నారు. కానీ యాజమాన్యం రూ.20 కోట్లు కంటే ఎక్కువ చెల్లించలేకపోయింది.

ఉత్పత్తి తగ్గించుకునేందుకు ఏర్పాట్లు

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సోమవారం నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ అందే అవకాశం లేకపోవడంతో ఆ మేరకు ఉత్పత్తి తగ్గించుకోవాలని యాజమాన్యం నిర్ణయించింది. విద్యుత్ అందకపోతే ప్రత్యామ్నాయం ఏమిటనే దానిపై అధికారులంతా కలసి చర్చించారు. సొంతంగా విద్యుత్ తయారుచేసుకునే అవకాశం లేదు కాబట్టి వచ్చినంత మేరకే ఉత్పత్తి చేయాలని, అనవసరమైన విద్యుత్ వినియోగం తగ్గించుకోవాలని నిర్ణయించారు. టౌన్‌షిప్‌లో రాత్రిపూట వీధి దీపాలు వేయకుండా ఉంటే కొంతవరకు విద్యుత్ ఆదా అవుతుందని, ఆ విధంగా ముందుకువెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకు ముడి పదార్థాలకు మాత్రమే కొరత ఏర్పడి స్టీల్ ఉత్పత్తిని తగ్గించుకున్నారు. ఇప్పుడు విద్యుత్ సరఫరా అందక ఉత్పత్తి మరింత తగ్గించుకోవలసిన రావడంతో ఉద్యోగ, కార్మిక వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.



విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేస్తున్న అమితాబ్ చౌదరి

సవాళ్ల స్వీకరణకు సిద్ధంగా ఉండాలి

»» అప్పుడే ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం

»» జీవితంలో ఎప్పుడూ పరిధులు పెట్టుకోకూడదు

»» యాక్సిస్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అమితాబ్ చౌదరి

»» ఘనంగా ఐఐఎం విశాఖపట్నం ఎనిమిదో స్నాతకోత్సవం

విశాఖపట్నం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సవాళ్ల స్వీకరణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, అప్పుడే ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు అవకాశం ఉంటుందని యాక్సిస్ బ్యాంకు ఎండీ అండ్ సీఈవో అమితాబ్ చౌదరి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం విశాఖ నగరంలోని నోవాటెల్ హోటల్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం (ఐఐఎంవీ) ఎనిమిదో స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వృత్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లే ఆ రంగంలో మెరుగైన స్థానంలో ఉండేలా చేస్తాయన్నారు. జీవితంలో ఎప్పుడూ లిమిటేషన్స్, బౌండరీస్ పెట్టుకోకూడదని విద్యార్థులకు అమితాబ్ సూచించారు. రానున్న ఆరేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతోందన్నారు. సత్తా కలిగిన వారికి అనేక రంగాల్లో గొప్ప అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు. భారత్ రానున్న రోజుల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగబోతోందని, డిజిటల్ లావాదేవీల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. కొన్నిసార్లు రిస్క్‌తో కూడిన నిర్ణయాలు ఉన్నత స్థానానికి తీసుకువెళతాయన్నారు. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, అప్పుడే ఉన్నత స్థానాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. కొత్త ఆలోచనలను ఆవిష్కృతం చేయాలని ఈ సందర్భంగా చౌదరి సూచించారు. వృత్తిరీత్యా ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు యత్నించాలని, అందుకు ఉన్న మార్గాలను అనుసరించాలన్నారు. ఇష్టంతో పనిచేస్తే మంచి ఫలితాలు రాబట్టడం సాధ్యపడుతుందన్నారు. ఐఐఎం బోర్డు ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్ హరి భార్టియా మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్‌కు గొప్ప పేరు తీసుకువచ్చేలా విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఐఎం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్‌తోపాటు ప్రొఫెసర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తొలిసారి ఇద్దరు విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలను ప్రదానం చేశారు.

ఎన్నికల క్షేత్రంలోకి దొంగ ఓట్ల వైరస్

»» ఏపీ మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేశ్

హైదరాబాద్ సిటీ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): "దొంగ ఓట్ల రూపంలో ఎన్నికల క్షేత్రంలో కరోనాకన్నా భయంకరమైన ఓ కొత్త వైరస్ ప్రవేశించింది. 2021 నాటి తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక ఇందుకు నిదర్శనం. ఆ ఎన్నికల్లో 35 వేల దొంగ ఓట్లు, ఓ నకిలీ ఎన్నికల అధికారిని ఈసీ గుర్తించింది. అధికార వైసీపీ అన్ని వేల దొంగ ఓట్లను సృష్టించింది. ఇతర ప్రాంతాల నుంచి దొంగ ఓటర్లను బస్సులు, రైళ్ల ద్వారా తిరుపతికి తరలించి మరీ దొంగ ఓట్లు వేయించింది" అని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం విశ్రాంత అధికారి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బేగంపేటలోని ప్లాజా హోటల్‌లో చిన్న, మధ్యతరహా దినపత్రికల అసోసియేషన్ ఆధ్వర్యంలో 'స్వేచ్ఛ-నిష్పక్షపాతంగా ఎన్నికలు: రాజ్యాంగ హక్కులను ఎలా కాపాడుకోవాలి' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా మాట్లాడారు. టీఎన్ శేషన్ లాంటి అధికారులు ఇప్పుడు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించినందుకు గతంలో భారత ఎన్నికల సంఘం పలువురు ప్రజా ప్రతినిధులను పదవీచ్యుతులను చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల కమిషన్ ఉదాసీన వైఖరి వల్ల దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవ్వగానే.. సీఎం, క్యాబినెట్ పదవులను రద్దుచేసి, గవర్నర్ పాలనను విధిస్తే కొంతవరకు ఎన్నికలు సజావుగా సాగే అవకాశాలుంటాయని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేని వ్యక్తులు సీఎం పీఠంపై కూర్చోవాలని పరితపించడం వల్లే దొంగోట్ల వంటి అనైతిక చర్యలు తీవ్రరూపు దాలుస్తున్నాయన్నారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రభుత్వానికి సున్నితమైన మెజారిటీ ఉండడం, రాజకీయ నాయకులకు నైతికత, నిలకడ లేకపోవడం, ప్రతిపక్షంలో పదినిమిషాలు కూడా ఉండలేనితనం వంటి కారణాలతో రాజకీయ బలాబలాలు వేగంగా మారడం చూస్తున్నామని ప్రస్తుత పరిస్థితులపై వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలు నియమించుకునే వివిధ కన్సల్టెన్సీలు ఈవీఎంకు-ఓటరుకు మధ్య దూరి ఓటరు అభిప్రాయాన్ని ప్రభావితం చేస్తున్నాయని విమర్శించారు. "ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ దౌర్జన్యాలను నిలువరించడం కోసం.. ప్రజా బలంలేని బీజేపీతో తెలుగుదేశం పొత్తు పెట్టుకుంది. దీనిబట్టి ఎన్నికల ప్రక్రియ అధికారంలో ఉన్నవారికి అనుగుణంగా ఉన్నదని అర్థమవుతోంది" అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో నుంచి అధికార పక్షంలోకి వెళ్లడం కూడా ఒకలాంటి రిగ్గింగేనన్నారు. స్కైలైన్ డైలీ ఎడిటర్ కేఎస్ రంగసాయి సభాధ్యక్షత వహించిన ఈ సదస్సులో తాటికొండ కృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తుల ఈడీ అటాచ్‌మెంట్ చెల్లదు

»» సీఐడీ జప్తు చేయని ఆస్తుల విషయంలో పీఏవో ఉత్తర్వులను సమర్థించిన హైకోర్టు

»» డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడేందుకు పీఎంఎల్ఏ చట్టంలో ప్రొవిజన్ లేదని వెల్లడి

»» ఏపీ డిపాజిటర్ల చట్టంలోని నిబంధనలు బాధితులకు రక్షణగా ఉన్నాయని స్పష్టీకరణ

అమరావతి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): సీఐడీ జప్తు చేసిన అగ్రిగోల్డ్ ఆస్తులను తిరిగి జప్తు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఇచ్చిన ప్రొవిజనల్ అటాచ్‌మెంట్(పీఏవో) ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ప్రత్యేక కోర్టు అనుమతితో ఏపీ డిపాజిటర్స్ యాక్ట్ నిబంధనలు అనుసరించి సీఐడీ చేసిన ఆస్తుల జప్తును సమర్థించింది. సీఐడీ జప్తు చేయని ఆస్తుల విషయంలో పీఎంఎల్ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చని ఈడీకి స్పష్టం చేసింది. వాటి విషయంలో ఈడీ ఇచ్చిన ప్రొవిజనల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ అమల్లో ఉంటాయని పేర్కొంది. అగ్రిగోల్డ్ వ్యవహారంలో ఈడీ తన దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తెలిపింది. బ్యాంకుకు తనఖా పెట్టి ఆస్తులు, అప్పుల రికవరీ ట్రిబ్యునల్ వేలంలో కొనుగోలు చేసిన ఆస్తులు, అగ్రిగోల్డ్ సంస్థపై కేసు నమోదు చేయకముందు కొనుగోలు చేసిన భూములను, అపార్ట్‌మెంట్‌ను సీఐడీ జప్తు చేసిన వ్యవహారాన్ని ఏలూరు ప్రత్యేక కోర్టులోనే తేల్చుకోవాలని యునియన్ బ్యాంక్, బీఎల్‌జీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఆల్ ఇండియా అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ అసోసియేషన్‌ను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి తీర్పు ఇచ్చారు.

అగ్రిగోల్డ్‌కి సంబంధించిన ఆస్తులను జప్తు చేస్తూ ఈడీ, రాష్ట్ర సీఐడీ పోలీసులు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఆస్తుల జప్తు ఉత్తర్వులను సవాల్ చేస్తూ అగ్రిగోల్డ్ ఫామ్స్ ఎస్టేట్స్ యాజమాన్యం, అగ్రిగోల్డ్ నుంచి కనుగోలు చేసిన భూముల్లో కట్టిన అపార్ట్‌మెంట్‌ను జప్తు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏలూరు ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ అసోసియేషన్, అగ్రిగోల్డ్ సంస్థపై కేసు నమోదు చేయకముందే ఆస్తులు కొనుగోలు చేసినందున వాటిని ఈడీ, సీఐడీ జప్తు చేయడానికి వీల్లేదని ఆల్ ఇండియా అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆస్తులను తనఖా పెట్టుకొని రుణాలు ఇచ్చినందున వాటిని వేలం వేసే హక్కు తమకే ఉంటుందని యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రుణాల రికవరీ ట్రిబ్యునల్ ఆక్షన్ ద్వారా అగ్రిగోల్డ్ ఆస్తులు కొనుగోలు చేశామని, వాటిని జప్తు చేయడానికి వీల్లేదని బీఎల్‌జీ ఇన్‌ఫ్రా వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యాజ్యాలపై న్యాయస్థానం తుది విచారణ జరిపింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి ఇటీవల నిర్ణయాన్ని వెల్లడించారు.

తీర్పులో ఏముందంటే

"అధిక వడ్డీలు, ప్రయోజనం ఆశచూపి డిపాజిటర్ల వద్ద అగ్రిగోల్డ్ సంస్థ సొమ్ము వసూలు చేసింది. ఇచ్చిన హామీకి అనుగుణంగా సొమ్ము చెల్లించడంలో సంస్థ విఫలమైందనేది ప్రాథమిక ఆరోపణ. ఇది ఏపీ డిపాజిటర్ల చట్టంలోని సెక్షన్ 5ని ఉల్లంఘించడమే. ఆర్థిక నేరాల విషయంలో నిందితుల నుంచి సాధ్యమైనంత రికవరీ చేసి కష్టార్జితం కోల్పోయినవారికి తిరిగి చెల్లించడమే చట్టాల ముఖ్య ఉద్దేశం. ఆస్తులు జప్తు చేసినంత మాత్రాన చట్టం ఉద్దేశం నెరవేరదు. బాధితులకు ఎలాంటి ప్రయోజనం కలగదు. పీఎంఎల్ఏ చట్టంలో డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడేందుకు ఎలాంటి ప్రొవిజన్ లేదు. డిపాజిటర్లకు రక్షణ కల్పించే విషయంలో ఏపీ డిపాజిటర్ల చట్టంలోని సెక్షన్లు ఉపయుక్తంగా ఉన్నాయి. జప్తు చేసిన సంస్థ ఆస్తులు విక్రయించి బాధితులకు సమానంగా పంచేందుకు డిపాజిటర్ల చట్టం అవకాశం కల్పిస్తోంది. డిపాజిటర్ల చట్టాన్ని అనుసరించి ఏలూరు ప్రత్యేక కోర్టు ఇచ్చే ఉత్తర్వులు డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడతాయి. ఈ నేపథ్యంలో 2015లో సీఐడీ జప్తు చేసిన అగ్రిగోల్డ్ ఆస్తులను తిరిగి జప్తు చేస్తూ 2020 డిసెంబరు 4న, 2021 నవంబరు 30న ఈడీ ఇచ్చిన ప్రొవిజనల్ అటాచ్‌మెంట్ ఉత్తర్వులను కొట్టివేస్తున్నాం. సీఐడీ జప్తు చేయని ఆస్తుల విషయంలో పీఎంఎల్ఏ యాక్ట్ ప్రకారం ఈడీ చర్యలు తీసుకోవచ్చు. వాటి విషయంలో ఈడీ ఇచ్చిన ప్రొవిజనల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ అమల్లో ఉంటాయి. ఈడీ తన దర్యాప్తును కొనసాగించుకోవచ్చు" అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

వైసీపీకి అడ్డాగా నెల్లూరు ఎస్పీ ఇల్లు

»» ఆయనను ఎన్నికల విధుల నుంచి తప్పించాలి

»» ఇసుక అక్రమ రవాణాను వెంటనే ఆపాలి

»» టీడీపీకి ఓటేస్తే ఎన్ఆర్‌ఐలను తొక్కేస్తానని బాపట్ల వైసీపీ అభ్యర్థి హెచ్చరించారు

»» ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

»» సీఈవోకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల ఫిర్యాదు

అమరావతి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డిని వెంటనే ఎన్నికల విధుల నుంచి తొలగించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు అమరావతి సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాను కలసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "నెల్లూరు ఎస్పీ మామ దుగ్గిరెడ్డి గురవారెడ్డి అధికార వైసీపీ జడ్పీటీసీగా పని చేశారు. ఎస్పీ ఇంటికి గురవారెడ్డి వైసీపీ కార్యకర్తలను తీసుకుని రోజు భోజనానికి వస్తున్నారు. ఎస్పీ ఇల్లు వైసీపీ కార్యాలయంలా మారింది. ఎస్పీని వెంటనే నెల్లూరు జిల్లా నుంచి బదిలీ చేయాలి. ఆయనకు నైతిక విలువలు ఉంటే వెంటనే అక్కడ నుంచి తప్పుకోవాలి. గురవారెడ్డి నెల్లూరు ఎంపీ విజయసాయిరెడ్డిని గెలిపించాలని రోజు ప్రచారం చేస్తూ ఎస్పీ ఇంటిలో ఉంటే ప్రజల్లోకి ఏమి మెసేజ్ వెళుతుంది? తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో ఇసుక రీచ్‌లో విపరీతంగా అక్రమ మైనింగ్ జరుగుతుంది. ఇది వెంటనే ఆపాలి. అక్రమ మైనింగ్ ద్వారా వచ్చిన డబ్బుతో వైసీపీ గెలవాలని చూస్తోంది. అక్రమ ఇసుక రవాణా జరగడం లేదని ప్రతి జిల్లా కలెక్టరు, సీఎస్‌కు మూడు రోజులకొకసారి నివేదిక ఇవ్వాలి. అయితే సీఎస్‌ను కూడా ఏ జిల్లా కలెక్టరు పట్టించుకోవడం లేదు. వైసీపీ వాళ్లు ఇసుక అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన డబ్బుని ఎన్నికలకు వాడుతున్నారు. ఇది వెంటనే ఆపాలి. అక్రమ మార్గంలో ఎన్నికల్లో గెలవాలని సీఎం జగన్ ప్లాన్. అందుకే రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎవ్వరు అక్కడకు వెళ్లడంలేదు. బాపట్ల జిల్లా ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్‌బాబు బాగా డబ్బుతో మదించి ఉన్నారు. ఆయన శుక్రవారం ప్రెస్ మీట్‌లో... 'ఎన్ఆర్‌ఐలు అందరు వైసీపీకి ఓట్లు వెయ్యకుండా టీడీపీకి సపోర్టు చేస్తున్నారు. టీడీపీకి ఓట్లు వేయాలని చూస్తున్నారు. అలా గనుక జరిగితే మీ మీ దేశాలకు వెళ్లరు. తొక్కేస్తా' అంటూ ఎన్ఆర్‌ఐలపై బెదిరింపులకు దిగుతున్నారు. ఆయనపై ఈసీ చర్యలు తీసుకోవాలి. ఆయన అలా మాట్లాడుతుంటే అక్కడ ఉన్న పోలీసులు అరెస్టు చేయ్యవద్దా..! డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఒక్క పోలీసూ వారి వారి విధులు నిర్వహించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు" అని వర్ల విమర్శించారు.

తిరుమల ఘాట్‌లో ప్రమాదం

»» చెట్టును ఢీకొన్న కారు: బెంగళూరు భక్తురాలి మృతి



భవాని మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, ప్రమాదానికి గురైన కారు

తిరుమల, మార్చి 30(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ భక్తురాలు మృతి చెందింది. మరో భక్తుడికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురు పిల్లలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. బెంగళూరుకు చెందిన మురళీధర్, భవాని దంపతులు 10 మంది కుటుంబ సభ్యులతో మూడు కార్లలో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటలకు తిరుమల నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. మురళీధర్, భవానీ, వారి ఇద్దరు పిల్లలు ప్రజ్వల్, నిసర, మురళీధర్ అన్న కుమార్తె రక్షితతో కలిసి సాంత్రో కారులో తిరుమల నుంచి బయలుదేరారు. ఏనుగుల ఆర్చి దాటిన తర్వాత కారు అదుపుతప్పి ఎడమవైపున్న అడవిలోకి దూసుకెళ్లి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో భవాని మృతి చెందింది. కారు నడుపుతున్న ఆమె భర్త మురళీధర్ తీవ్ర గాయాలతో తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పిల్లలు ముగ్గురూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.



కాకినాడ సముద్ర తీరంలో సైనికుల యుద్ధ విన్యాసాలు

ముగిసిన ఇండో-అమెరికా సైనిక విన్యాసాలు

సర్పవరం జంక్షన్, మార్చి 30: కాకినాడ సముద్ర తీరంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న 'ఎక్స్ టైగర్ ట్రయంఫ్-24' సీ ఫేజ్ విన్యాసాలు శనివారం ముగిశాయి. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట నేవెల్ ఎన్‌క్లేవ్‌లో భారత్-అమెరికా యాంపీబీఎస్ విన్యాసాల్లో భాగంగా ఇరుదేశాలకు చెందిన సుమారు 1100 మంది త్రివిధ దళాల సైనికులు, అధికారులు ఈ నెల 27 నుంచి 30 వరకు నిర్వహించిన సైనిక విన్యాసాలు దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణాన్ని తలపించేలా జరిగాయి. నేవీ రియల్ అడ్మిరల్ ఫ్లాగ్ ఆఫీసర్ రాజేష్ ధనకర్, ఆర్మీ మేజర్ జనరల్ అఖిలేష్‌కుమార్, అమెరికా నేవీ రియర్ అడ్మిరల్ వైస్ కమాండర్ జాక్విన్ మార్టినైజ్ పాల్గొని త్రివిధ దళాలు నిర్వహించిన విన్యాసాలను తిలకించి పలు సూచనలు చేశారు.

ఫైబర్ నెట్ ప్రసారాలలో అంతరాయం

»» జగన్ బొమ్మ మార్చటానికి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో తీవ్ర జాప్యం

»» ఇప్పటికీ పూర్తిగా అందుబాటులోకి రాని ప్రసారాలు

విజయవాడ, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఫైబర్ నెట్ ప్రసారాలలో తీవ్ర అంతరాయాలు నెలకొన్నాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ చిత్రాలను తొలగించటానికి వీలుగా సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేపట్టడంలో నెలకొన్న నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. ఇప్పటికి సగానికి పైగా జిల్లాల్లో ఏపీ ఫైబర్‌నెట్ ప్రసారాలు నిలిచిపోయాయి. ఏపీ ఫైబర్‌నెట్‌ను కూడా ప్రభుత్వం తన ప్రచారానికి వాడుకుంటోంది. ముఖ్యమంత్రి జగన్‌కు సంబంధించిన ప్రచారాన్ని పెద్ద ఎత్తున ఏపీ ఫైబర్‌నెట్ ద్వారా నిర్వహిస్తున్నారు. సెటాప్ బాక్స్ ఆన్‌చేయగానే.. టీవీ తెరపై ముఖ్యమంత్రి జగన్ బొమ్మ కనిపిస్తుంది. ఆ తర్వాత వచ్చే ఇంటర్ ఫేజ్‌లో కూడా ముఖ్యమంత్రి బొమ్మలు, పథకాల ప్రచారం కనిపిస్తుంటుంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు అందాయి. దీంతో ఫైబర్‌నెట్‌లో ముఖ్యమంత్రి బొమ్మలను, పథకాల ప్రచారాల పోస్టర్లను తొలగిస్తూ సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ ప్రారంభించారు. ఈ ప్రక్రియలో అంతులేని జాప్యం చోటు చేసుకోవటం వల్ల ఫైబర్‌నెట్ ప్రసారాలలో అవాంతరాలు తలెత్తాయి. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ప్రసారాలు నిలిచిపోయాయి. ఫైబర్ నెట్ సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్‌లో భాగంగా సిబ్బంది తగిన విధంగా స్పందించకపోవటమే ఈ సమస్యకు కారణమని తెలుస్తోంది. ఏపీ ఫైబర్‌నెట్ సాంకేతిక సిబ్బంది ఆ సంస్థ ఉన్నతాధికారి ఫంక్షన్‌కు హాజరు కావటం, ఆ పనుల్లో పాలు పంచుకోవటం వల్ల కూడా నిర్ణీత సమయంలో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయలేదు. దీంతో మూడు రోజులకు పైగా ఫైబర్ నెట్ ప్రసారాలు ఆగిపోయాయి. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసినా.. ఆపరేటర్ల స్థాయిలో అప్‌డేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించలేదు. ఆపరేటర్ల స్థాయిలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోవటం వల్ల ఇప్పటికీ కూడా చాలా ప్రాంతాలకు ఏపీ ఫైబర్ నెట్ ప్రసారాలు అందటం లేదు.

ఆంధ్రజ్యోతి
నవ్య | దృశ్యం
ఆదివారం • 31 మార్చి 2024

రాఖీ భాయ్ సోదరిగా?




కేజీఎఫ్' చిత్రంతో ఒక్కసారిగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న హీరో యశ్ తాజా చిత్రం 'టాక్సిక్. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఉపశీర్షిక. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంపై అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి ఇందులో బాలీవుడ్ నటి కరీనా కపూర్ కథానాయికగా నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తాజాగా అందిన సమాచారం మేరకు ఈ చిత్రంలో కరీనా ఓ కీలక పాత్ర పోషించనున్నారు. ఇందులో ఆమె యశ్‌కు సోదరిగా నటిస్తున్నారని తెలిసింది. ఇప్పటి వరకు కరీనా పోషించని ఒక శక్తిమంతమైన పాత్రలో ఆమె కనిపించబోతున్నారు. కాగా, ఇందులో కథానాయికగా కియారా అద్వానీ నటిస్తారు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. డ్రగ్స్, మాఫియా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కే ఈ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభించి వచ్చే ఏడాది ఏప్రిల్ 10న రిలీజ్ చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

రీ ఎంట్రీ



తేజ దర్శకత్వంలో దివంగత నటుడు ఉదయ్ కిరణ్ నటించిన 'నువ్వు నేను' చిత్రంతో తెలుగులో అడుగుపెట్టారు అనిత హస్సనందని. 2001లో విడుదలైన ఈ సినిమా అప్పట్లో సెన్సేషనల్ సక్సెస్‌ను అందుకుంది. ఇందులో వసుంధర పాత్రతో అందరినీ ఆకట్టుకున్నారు అనిత. ఈ చిత్రం ఘన విజయం సాధించడంతో ఆమెకు అవకాశాలు క్యూ కట్టాయి. ఈ చిత్రం తర్వాత వరుసగా పలు తెలుగు, తమిళ్, బాలీవుడ్ చిత్రాల్లో నటించారు. తెలుగులో 'నేను పెళ్లికి రెడీ', 'నేనున్నాను', 'నిన్నే ఇష్టపడ్డాను', 'ఆడంతే అదో టైపు' చిత్రాల్లో నటించిన అనిత.. ఆ తర్వాత వెండి తెరపై విరామం తీసుకుని పలు హిందీ సీరియల్స్, టెలివిజన్ షోలలో నటించారు. ఆమె నటించిన 'కావ్యాంజలి' అనే హిందీ సీరియల్‌లో అంజలి పాత్ర అనితకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. 2013లో అనిత వ్యాపారవేత్త రోహిత్‌రెడ్డిని పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత కూడా ఆమె హిందీ సీరియల్స్, టెలివిజన్ షోలలో నటనను కొనసాగిస్తూనే..'గల్తీ సే మిస్-టెక్' అనే వెబ్ సిరీస్‌లో నటించారు. తాజాగా అనిత 'ఓ భామ అయ్యో రామ' చిత్రంతో వెండితెరపై రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో కథానాయకుడు సుహాస్‌కు అక్కగా ఆమె నటిస్తున్నారు. ఈ మధ్యే అనిత నటించిన 'నువ్వు నేను' చిత్రం రీ రిలీజ్ అయ్యింది. ఈ సందర్భంగా ఆమె రీ ఎంట్రీ ఇవ్వడం విశేషం.

అన్న మీద అలిగిన అనిల్ కపూర్



సల్మాన్ ఖాన్, అనిల్ కపూర్, ఫర్దీన్ ఖాన్ ప్రధాన పాత్రలు పోషించిన 'నో ఎంట్రీ' చిత్రం 2005లో విడుదలై ఘన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ తీస్తున్నారు నిర్మాత బోనీ కపూర్. 'నో ఎంట్రీ 2' పేరుతో తయారయ్యే ఈ చిత్రంలో ఏకంగా పది మంది హీరోయిన్లు ఉంటారట. అర్జున్ కపూర్, దిల్జిత్, వరుణ్ ధావన్ హీరోలు. ఈ విషయం తెలిసి తన అన్న బోనీకి అనిల్ కపూర్ 'ఇందులో నీకు వేషం లేదు' అని నిర్మొహమాటంగా చెప్పేశారట బోనీ. దాంతో అన్న మీద అలిగి ఆయన ఫోన్ చేస్తున్నా తీయడం లేదట అనిల్.









కెప్టెన్ కుర్చీలో కథానాయకులు

టేక్ ఓకే అయింది చాల్లే అని ఊరుకోవడం లేదు కొందరు హీరోలు. దర్శకులుగా మారి 'యాక్షన్, కట్' చెబుతున్నారు. హీరోగానే కాదు డైరెక్టర్లగానూ సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. తాము మాత్రమే న్యాయం చేయగలం అనుకునే కథలను తెరపైకి తెచ్చేందుకు దర్శకత్వ పగ్గాలను అందుకుంటున్నారు. ఈ ట్రెండ్ టాలీవుడ్‌లో తక్కువే గానీ, కోలీవుడ్, బాలీవుడ్‌లో పలువురు సీనియర్ హీరోలు దర్శకులుగా సినిమాలు చేస్తున్నారు.

కమర్షియల్ సినిమాలతో అభిమానులను మెప్పిస్తూనే నటుడిగా ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటారు ధనుష్. గతంలో 'పవర్‌పాండి' చిత్రంతో దర్శకుడిగానూ ప్రశంసలు అందుకొన్నారు. ఇప్పుడు మరోసారి ఆయన మెగాఫోన్ పట్టారు. తన 50వ చిత్రం 'రాయన్'కు ఆయనే హీరో, దర్శకుడు. చెన్నై నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. ఎస్‌జే సూర్య, సందీప్ కిషన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది.

సీక్వెల్‌తో వస్తున్నారు

తన సినీ కెరీర్‌లో సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు విశాల్. హీరోగా పాతికేళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకున్న ఆయన ఇప్పుడు 'తుప్పరివాలన్ 2' (తెలుగులో 'డిటెక్టివ్') చిత్రంతో దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన హీరోగా మిస్కిన్ దర్శకత్వం వహించిన 'డిటెక్టివ్' చిత్రం ప్రేక్షకాదరణ పొందింది. ఇప్పుడు సీక్వెల్‌కు కూడా తొలుత మిస్కిన్‌నే దర్శకుడిగా అనుకున్నారు. కానీ సృజనాత్మక విభేదాల వల్ల ఆయన వైదొలగడంతో విశాల్ దర్శకత్వ బాధ్యతలు సైతం చేపట్టారు. 'దర్శకుడు అవ్వాలనేది నా కల, కోరిక, ఇన్నేళ్లకు 'డిటెక్టివ్ 2' చిత్రంతో అది నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉంద'న్నారు విశాల్. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది.

తమిళ సీనియర్ హీరో అర్జున్ సర్జా దర్శకుడిగా ఎన్నో చిత్రాలను రూపొందించారు. గతేడాది తన కూతురు ఐశ్వర్యను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ ఆయన దర్శకత్వంలో ఓ చిత్రాన్ని ప్రారంభించారు. కొన్ని కారణాల వల్ల ఈ చిత్రం నిలిచిపోయింది. కమల్‌హాసన్ సైతం 'హేరామ్', 'విశ్వరూపం' తదితర చిత్రాలతో దర్శకుడిగా తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం ఆయన దర్శకత్వానికి దూరంగా ఉన్నారు. 'బిచ్చగాడు 2' చిత్రంతో హీరోగా మళ్లీ నిలదొక్కుకున్నారు విజయ్ ఆంటోని. ఈ చిత్రానికి ఆయనే దర్శకుడు. తన దర్శకత్వంలో 'బిచ్చగాడు 3' చిత్రాన్ని ప్రకటించారు. 'వల్లవన్' చిత్రంతో శింబు సైతం దర్శకుడిగా ప్రేక్షకులను మెప్పించారు. తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథ్ డైరెక్టర్‌గానూ సత్తా చాటారు. ఆయన హీరోగా నటిస్తూ తెరకెక్కించిన 'లవ్ టుడే' చిత్రం తెలుగు నాట కూడా మంచి వసూళ్లను అందుకొంది.

కన్నడ సీమలో

హీరోగా తెలుగునాట సైతం అభిమానుల మనసులు గెలుచుకున్నారు ఉపేంద్ర. దర్శకుడిగానూ ప్రేక్షకులకు గుర్తుండిపోయే పలు చిత్రాలు అందించారు. 'ఉపేంద్ర', 'ఓం', 'సూపర్' లాంటి చిత్రాలతో దర్శకుడిగా విజయాలను అందుకున్నారు. 2015లో వచ్చిన 'ఉప్పి 2' దర్శకుడిగా ఆయన చివరి చిత్రం. కొన్నాళ్ల విరామం తర్వాత ఆయన మళ్లీ దర్శకుడిగా మారారు. 'యూఐ: ది మూవీ' అనే సినిమాలో హీరోగా నటిస్తూ, దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం పలు భాషల్లో విడుదల చేయనున్నారు. ఒక కొత్త తరహా కాన్సెప్ట్‌తో ఉపేంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని ప్రచార చిత్రాలను బట్టి తెలుస్తోంది. దర్శకుడిగా ఉపేంద్రకు ఇది 11వ చిత్రం.

ఈసారి ప్రీక్వెల్‌తో

'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు రిషబ్ శెట్టి. హీరోగానే కాదు దర్శకుడిగాను ఆయన ఖాతాలో పలు హిట్ చిత్రాలున్నాయి. 'కేజీఎఫ్' చిత్రంతో కన్నడ సినిమా రేంజ్‌ను పాన్ ఇండియా స్థాయికి పెంచారు ప్రశాంత్ నీల్. ఆ ఒరవడికి కొనసాగింపుగా అన్నట్లు 'కాంతార' చిత్రం జాతీయ స్థాయిలో వసూళ్ల సునామీని సృష్టించింది. రిషబ్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన ఈ లో బడ్జెట్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 500 కోట్లకు పైబడి వసూళ్లను సాధించి సినీ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు ఈ సినిమా ప్రీక్వెల్ కోసం మరోసారి దర్శకుడిగా మారారు రిషబ్. దీనికి 'కాంతారా: ఛాప్టర్ 1' టైటిల్‌ను ఖాయం చేశారు. 'కాంతారా'కు ముందు జరిగిన కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తన దర్శకత్వంతో మరోసారి ఆయన ప్రేక్షకులను అలరించడం ఖాయం అంటున్నారు సినీజనాలు.





రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఈగ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు కిచ్చా సుదీప్. 'విక్రాంత్ రోణ' చిత్రంతో తెలుగు నాట హీరోగా సత్తా చాటారు. ఈ కన్నడ సూపర్‌స్టార్ హీరోగానే కాదు దర్శకుడిగానూ తన సత్తా చాటి అరడజనుకు పైగా సినిమాలకు దర్శకత్వం వహించారు. 2014లో ఆయన దర్శకత్వంలో వచ్చిన 'మాణిక్య' చిత్రం తర్వాత మళ్లీ ఇప్పుడు ఓ సినిమా రూపొందించనున్నారు. దీనికి 'కిచ్చా 48' అని వర్కింగ్ టైటిల్ అనుకుంటున్నారు.

దర్శకుడిగా ఎంట్రీ

దశాబ్దాల కెరీర్‌లో తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్. ఇప్పుడు ఆయన సైతం డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన 'బరోజ్' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో ఓ నిధిని రక్షించే వ్యక్తిగా సరికొత్త మేకోవర్‌తో ఆయన కనిపించనున్నారు.

ఇక బాలీవుడ్ విషయానికి వస్తే 'దిల్ చాహ్తా హై', 'లక్ష్య' చిత్రాలతో దర్శకుడిగా సక్సెస్‌ను సొంతం చేసుకున్నారు ఫర్హాన్ అక్తర్. తర్వాత రూటు మార్చి 'భాగ్ మిల్కా భాగ్', 'జిందగీ నా మిలేగీ దొబారా'లాంటి సినిమాలతో హీరోగానూ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత మరోసారి మెగాఫోన్ అందుకొని 'డాన్ 2' చిత్రంతో షారూఖ్‌ఖాన్‌కు సూపర్‌హిట్ ఇచ్చారు ఫర్హాన్. ఇప్పుడు రణ్‌వీర్‌సింగ్ హీరోగా 'డాన్ 3' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇంకా పలువురు బాలీవుడ్ హీరోలు సైతం డైరెక్టర్లగా అభిమానులను అలరించేందుకు సిద్ధమౌతున్నారు.

తెలుగులోనూ..

ప్రస్తుతం టాలీవుడ్ హీరోలు దర్శకత్వంపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కానీ కొందరు హీరోలు ఆ ప్రయత్నం చేసి, సక్సెస్ అందు కొంటున్నారు. 'ఫలక్‌నుమా దాస్' చిత్రంతో విష్వక్‌సేన్ హీరోగా, డైరెక్టర్‌గా సక్సెస్ కొట్టారు. తన దర్శకత్వంలో ఈ చిత్రానికి సీక్వెల్ ప్రకటించారు. గతేడాది 'దాస్ కా ధమ్కీ'తో మరోసారి హీరోగా, డైరెక్టర్‌గా ప్రయత్నించారు. ఇక 'కర్మ, కిస్' అనే చిత్రాలతో దర్శకుడిగా కమర్షియల్ సక్సెస్ అందుకోకపోయినా క్రియేటర్‌గా ప్రశంసలు దక్కించుకున్నారు అడివి శేష్. ఇప్పుడు ఆయన హీరోగా బిజీ అయ్యారు. మంచి కథ కుదిరితే మరోసారి దర్శకుడిగా అలరించేందుకు సిద్ధం అంటున్నారు శేష్.



నటరత్న క్లాప్.. మెగాస్టార్ యాక్షన్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'అల్లుడా.. మజాకా'(1995). రమ్యకృష్ణ, రంభ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో చిరంజీవి చెల్లెలుగా ఊహ నటించారు. 1994 ఆగస్టు 26న హైదరాబాద్‌లోని సంజీవయ్య పార్క్‌లో 'అల్లుడా మజాకా' చిత్రం షూటింగ్ మొదలైంది. ఈ చిత్రనిర్మాత కె.దేవీవరప్రసాద్ నటరత్న ఎన్టీఆర్‌కు సన్నిహితుడు. ఆయనతో 'కథానాయకుని కథ', 'కేడీ నంబర్ వన్', 'తిరుగులేని మనిషి', 'నా దేశం' చిత్రాలను నిర్మించారు. పైగా ఎన్టీఆర్ దగ్గర చనువు ఎక్కువ. ప్రారంభంలో బాలకృష్ణ డేట్స్ కూడా దేవీవరప్రసాద్ చూసేవారు. 'అల్లుడా మజాకా' చిత్ర ప్రారంభోత్సవానికి రావాలని ఆయన ఆహ్వానించగానే సరేనన్నారు ఎన్టీఆర్. మెగాస్టార్, రమ్యకృష్ణపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు క్లాప్ ఇచ్చారు. ఎన్టీఆర్, చిరంజీవి కాంబినేషన్‌లో వచ్చిన ఏకైక చిత్రం 'తిరుగులేని మనిషి' కి నిర్మాత కూడా దేవీవరప్రసాద్ కావడం గమనార్హం.



మూడు భాషల్లోనూ సూపర్ హిట్



విక్టరీ వెంకటేశ్ నటించిన రీమేక్ చిత్రాల్లో అధిక శాతం విజయం సాధించాయి. రీమేక్ చిత్రాల కారణంగా విభిన్న పాత్రలు పోషించే అవకాశం ఆయనకు దక్కింది. అలా ఆయన ఓ వెరైటీ పాత్ర పోషించిన చిత్రం 'అబ్బాయిగారు'(1993). ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలో సీనియర్ నిర్మాత రాశీ మూవీస్ నరసింహారావు ఈ సినిమా నిర్మించారు. ఈ చిత్రం వెనుక ఓ చిన్న కథ ఉంది. అదేమింటే.. తమిళ నటుడు, దర్శకుడు భాగ్యరాజా 1987లో 'ఎంగ చిన్న రాజా' సినిమా తీశారు. అందులో ఆయనే హీరో. రాధ హీరోయిన్. లో బడ్జెట్‌తో రూపుదిద్దుకున్న ఈ సినిమా సాధించిన ఘన విజయం, వసూలైన డబ్బు ఇతర భాషల నిర్మాతలను ఆకట్టుకొంది. సౌత్‌లో ఏ సినిమా హిట్ అయినా వెంటనే హక్కులు కొనేసి హిందీలో రీమేక్ చేయడం బాలీవుడ్ నిర్మాతలకు అలవాటు. అలా 'ఎంగ చిన్న రాజా' చిత్రం రీమేక్ హక్కులు కొని అనిల్ కపూర్, మాధురీ దీక్షిత్ జంటగా 'బేటా' పేరుతో తీశారు. 1992లో విడుదలైన ఈ చిత్రం ఆ ఏడాది హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ఈ సినిమా రీమేక్ హక్కుల్ని పద్మాలయా సంస్థ కొంది. సూపర్ స్టార్ కృష్ణ హీరోగా తెలుగులో రీమేక్ చేయాలని ప్లాన్ చేసింది. అయితే అనుకున్న కాంబినేషన్స్ కుదరక పద్మాలయా సంస్థ ఆ ప్రాజెక్ట్ ను వదులకొంది. అప్పుడు రాశీ మూవీస్ నరసింహారావు పద్మాలయా వారి దగ్గర 'బేటా' రైట్స్ కొని, వెంకటేశ్, మీనా జంటగా 'అబ్బాయిగారు' పేరుతో సినిమా తీశారు. తెలుగులోనూ ఈ సినిమా సూపర్ హిట్ అయింది. 'అబ్బాయిగారు' చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చి తొలి క్లాప్ ఇవ్వడమే కాకుండా, చిత్ర శతదినోత్సవానికి హాజరై జ్ఞాపికలు అందజేశారు హీరో కృష్ణ.


ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
టుగెదర్	వెబ్‌సిరీస్	ఏప్రిల్ 02
ఫైల్స్ ఆఫ్ ది అన్ ఎక్స్‌ప్లైన్‌డ్	వెబ్‌సిరీస్	ఏప్రిల్ 03
రిప్‌లే	వెబ్‌సిరీస్	ఏప్రిల్ 04
పారసైట్ : ది గ్రే	కొరియన్ సిరీస్	ఏప్రిల్ 05
స్కూప్	హాలీవుడ్ మూవీ	ఏప్రిల్ 05
అమెజాన్ ప్రైమ్		
మ్యూజికా	హాలీవుడ్ మూవీ	ఏప్రిల్ 04
యే మేరీ ఫ్యామిలీ	వెబ్‌సిరీస్ 3	ఏప్రిల్ 04
హౌటూ డేట్ బిల్లీ వాల్ష్	హాలీవుడ్ మూవీ	ఏప్రిల్ 05
జీ 5		
ఫర్రే	హిందీచిత్రం	ఏప్రిల్ 05
ఆపిల్ టీవీ ప్లస్		
లూట్	వెబ్‌సిరీస్ 2	ఏప్రిల్ 03
సుగర్	హాలీవుడ్ మూవీ	ఏప్రిల్ 05







ఆంధ్రజ్యోతి
దిక్సూచి
విజయవాడ ● ఆదివారం 31 మార్చి 2024
diksuchi@andhrajyothy.com



న్యూఢిల్లీలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్(కేవీఎస్)- దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటోతరగతి నుంచి పన్నెండోతరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే బాలవాటిక- 1/2/3ల్లో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రవేశాలకు కూడా విడిగా మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు; వాటి అనుబంధ సంస్థలు; రక్షణ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారి పిల్లలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. గడచిన ఏడేళ్లలో తల్లిదండ్రులు పొందిన ట్రాన్స్‌ఫర్‌ల సంఖ్యను అనుసరించి ప్రవేశ ప్రక్రియలో ప్రాధాన్యం కల్పిస్తారు. కేవీఎస్ ఉద్యోగుల పిల్లలకు; ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాలకు ప్రత్యేకించిన విశిష్ట పురస్కారాలు, మెడల్స్ పొందిన ఉద్యోగుల పిల్లలకు; ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ సాధించినవారి పిల్లలకు; ఖేలో ఇండియా/నేషనల్/స్టేట్ లెవెల్ క్రీడల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన పిల్లలకు; స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో రాష్ట్రపతి పురస్కారం, నేషనల్ బ్రేవరీ అవార్డ్, బాలశ్రీ అవార్డ్, పీఎం రాష్ట్రీయ బాల పురస్కారం పొందిన పిల్లలకు; లలిత కళల్లో నేషనల్/స్టేట్ లెవెల్ గుర్తింపు పొందిన పిల్లలకు ఏడాది పొడవునా తరగతి స్ట్రెంత్‌తో పనిలేకుండా ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తిగలవారు తరగతులకు నిర్దేశించిన మేరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

సీబీఎస్ఈ నుంచి పదోతరగతి ఫలితాలు వచ్చిన వెంటనే పదకొండో తరగతిలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమౌతుంది.

కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలు

బాలవాటికల అడ్మిషన్స్

- కనీసం మూడేళ్లు నిండి ఆరేళ్లలోపు వయసున్న పిల్లలు బాలవాటికల్లో ప్రవేశాలు పొందవచ్చు. 2024 మార్చి 31 నాటికి మూడు నుంచి నాలుగేళ్ల మధ్య ఉన్న పిల్లలకు బాలవాటిక-1లో, నాలుగు నుంచి అయిదేళ్ల మధ్య ఉన్న పిల్లలకు బాలవాటిక-2లో, అయిదు నుంచి ఆరేళ్ల మధ్య ఉన్న పిల్లలకు బాలవాటిక-3లో అడ్మిషన్స్ ఇస్తారు.
- ఎంపిక చేసిన 50 కేవీల్లో బాలవాటిక-1, 445 కేవీల్లో బాలవాటిక-3 అడ్మిషన్స్ నిర్వహిస్తారు. కేవీల్లో మిగిలిన సీట్ల ప్రకారం బాలవాటిక-2/3 అడ్మిషన్స్ ఉంటాయి.

కేవీఎస్ అడ్మిషన్స్

సీట్లు: ఫ్రెష్ అడ్మిషన్స్ కేటగిరీలో ఒకటి నుంచి పది వరకు ప్రతి తరగతిలో 32 సీట్లు ఉంటాయి. పదకొండో తరగతిలో సైన్స్, కామర్స్, హ్యూమానిటీస్ గ్రూప్‌లకు సంబంధించి ఒక్కో తరగతిలో 40 సీట్లు ఉంటాయి. ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం, ఎస్టీ అభ్యర్థులకు 7.5 శాతం, ఓబీసీ అభ్యర్థులకు 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం సీట్లు కేటాయించారు.

వయసు: ఒకటోతరగతిలో ప్రవేశం పొందాలంటే 2024 మార్చి 31 నాటికి విద్యార్థి వయసు ఆరు నుంచి ఎనిమిదేళ్ల మధ్య ఉండాలి. రెండో తరగతిలో ప్రవేశానికి ఏడు నుంచి తొమ్మిదేళ్ల మధ్య, మూడు, నాలుగు తరగతుల్లో ప్రవేశానికి ఎనిమిది నుంచి పదేళ్ల మధ్య, అయిదోతరగతికి తొమ్మిది నుంచి పదకొండేళ్ల మధ్య, ఆరోతరగతికి పది నుంచి పన్నెండేళ్ల మధ్య, ఏడోతరగతికి పదకొండు నుంచి పదమూడేళ్ల మధ్య, ఎనిమిదోతరగతికి పన్నెండు నుంచి పద్నాలుగేళ్ల మధ్య, తొమ్మిదోతరగతికి పదమూడు నుంచి పదిహేనేళ్ల మధ్య; పదోతరగతికి పద్నాలుగు నుంచి పదహారేళ్ల మధ్య వయసు ఉండాలి. పదకొండు, పన్నెండు తరగతుల్లో ప్రవేశానికి వయోపరిమితి నిబంధనలు లేవు. వీరికి పది, పదకొండు తరగతులు పాసైన ఏడాదే అడ్మిషన్స్ ఇస్తారు. రిజర్వ్‌డ్ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుంది.

ప్రవేశ ప్రక్రియ

- ఒకటోతరగతి నుంచి ఎనిమిదోతరగతి వరకు ఎటువంటి అడ్మిషన్ టెస్ట్‌లు ఉండవు. ప్రయారిటీ కేటగిరీ సిస్టం ప్రకారం అడ్మిషన్స్ ఇస్తారు. సీట్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా వస్తే లాటరీ సిస్టం ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు.
- తొమ్మిదో తరగతిలో ప్రవేశానికి అడ్మిషన్ టెస్ట్ ఉంటుంది. దీనికి పరీక్ష సమయం మూడు గంటలు. మొత్తం మార్కులు 100. ఇందులో హిందీ, ఇంగ్లీష్, మేథ్స్, సోషల్ సైన్స్, సైన్స్ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 20 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే జనరల్ అభ్యర్థులకు కనీసం 33 శాతం మార్కులు రావాలి. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 25 శాతం మార్కులు చాలు.
- పదకొండో తరగతిలో సైన్స్, కామర్స్, హ్యూమానిటీస్ విభాగాలు ఎంచుకోవచ్చు. పదోతరగతి(సీబీఎస్ఈ) మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. సైన్స్ విభాగాల్లో ప్రవేశానికి 60 శాతం, కామర్స్ విభాగానికి 55 శాతం మార్కులు ఉండాలి. అడ్మిషన్స్ ముగిసేనాటికి ఇంకా సీట్లు మిగిలిన పక్షంలో ఎన్ఐఓఎస్, ఐసీఎస్ఈ, స్టేట్ బోర్డ్‌ల విద్యార్థులకు అవకాశం కల్పిస్తారు.
- పదోతరగతి నుంచి పన్నెండో తరగతి వరకు సీట్లు మిగిలితే ఫ్రెష్ అడ్మిషన్స్ నిర్వహిస్తారు. సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలల్లో చదివి తొమ్మిదోతరగతి/పదకొండోతరగతిలో కనీసం 55 శాతం మార్కులు సాధించినవారికి అవకాశం కల్పిస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఒకటో తరగతికి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మిగిలిన తరగతులు, బాలవాటికల్లో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఫారాన్ని వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని నింపి విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రం, ఫొటో, ఆధార్ కార్డ్ జతచేసి కేవీఎస్ ఈ-మెయిల్‌కు పంపాలి.
- **బాలవాటికలు, ఒకటోతరగతిలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్:** ఏప్రిల్ 1 నుంచి 15 వరకు
- **మొదటి ప్రొవిజనల్ లిస్ట్ విడుదల:** ఏప్రిల్ 19న
- **రెండో ప్రొవిజనల్ లిస్ట్ విడుదల:** ఏప్రిల్ 29
- **మూడో ప్రొవిజనల్ లిస్ట్ విడుదల:** మే 8
- **సెకండ్ నోటిఫికేషన్ విడుదల:** మే 7
- **సెకండ్ ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ తేదీలు:** మే 8 నుంచి 15 వరకు
- **అడ్మిషన్స్:** మే 22 నుంచి 27 వరకు
- **రెండు నుంచి అన్ని తరగతుల్లో(పదకొండో తరగతి మినహా) మిగిలిన సీట్ల భర్తీకి రిజిస్ట్రేషన్:** ఏప్రిల్ 1 నుంచి 10 వరకు
- **మిగిలిన సీట్ల కోసం ఎంపికైనవారి లిస్ట్‌లు విడుదల:** ఏప్రిల్ 15
- **మిగిలిన సీట్లకు అడ్మిషన్స్:** ఏప్రిల్ 16 నుంచి 29 వరకు
- **కేవీఎస్, బాలవాటికల్లో అడ్మిషన్స్‌కు చివరి తేదీ:** జూన్ 29
- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్:** https:// kvsonlineadmission.kvs.gov.in
- **వెబ్‌సైట్:** https://kvsangathan.nic.in

హోమీబాబా ఇన్‌స్టిట్యూట్‌లో పీహెచ్‌డీ



ముంబైలోని హోమీ బాబా నేషనల్ ఇన్‌స్టిట్యూట్(హెచ్‌బీఎన్ఐ)- రెగ్యులర్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

స్పెషలైజేషన్‌లు

- **ఫిజికల్ సైన్సెస్:** థియరిటికల్ హై ఎనర్జీ న్యూక్లియర్ ఫిజిక్స్-క్యూజీపీ, క్యూసీడీ
- **ఇంజనీరింగ్ సైన్సెస్:** కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, థర్మల్ హైడ్రాలిక్స్ అండ్ సేఫ్టీ, ఎనర్జీ సిస్టమ్స్, మల్టీ ఫేజ్ ఫ్లో

అర్హత

- ఫిజికల్ సైన్సెస్ విభాగానికి ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్ట్‌గా ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్/ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. కనీసం 75 శాతం మార్కులతో బీఎస్(ఫిజిక్స్) పూర్తిచేసినవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.
- ఇంజనీరింగ్ సైన్సెస్ విభాగానికి ప్రథమ శ్రేణి మార్కులతో (ఎంఈ/ఎంటెక్)(మెకానికల్/కెమికల్/న్యూక్లియర్ ఇంజనీరింగ్) పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- సీఎస్ఐఆర్ నెట్ జేఆర్ఎఫ్/యూజీసీ నెట్ జేఆర్ఎఫ్/గేట్/జెస్ట్ అర్హత పొంది ఉండాలి. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం తప్పనిసరి.

ఫెలోషిప్: డీఏఈ నిబంధనల మేరకు ఫెలోషిప్ చెల్లిస్తారు. మొదటి రెండేళ్లు నెలకు రూ.37000; చివరి మూడేళ్లు నెలకు రూ.42000 ఇస్తారు. కంటింజెన్సీ గ్రాంట్, బుక్ అలవెన్స్‌ల కింద ఏడాదికి రూ.40,000 ఇస్తారు. హాస్టల్ సౌకర్యం ఉంది. లేదంటే హెచ్ఆర్ఏ ఇస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
- **ఇంటర్వ్యూలు:** ఏప్రిల్ రెండో వారంలో
- **వెబ్‌సైట్:** www.hbni.ac.in

సీమ్యాట్ నోటిఫికేషన్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)-కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్(సీమ్యాట్) 2024 నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందులో సాధించిన స్కోర్ ఆధారంగా పార్టిసిపేటింగ్ సంస్థలు గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్‌లు వర్తిస్తాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. వయోపరిమితి నిబంధనలు లేవు.

సీమ్యాట్ 2024 వివరాలు: ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. పరీక్ష సమయం మూడు గంటలు. మొత్తం 100 ప్రశ్నలు అడుగుతారు. క్వాంటిటేటివ్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్, లాజికల్ రీజనింగ్, లాంగ్వేజ్ కాంప్రహెన్షన్, జనరల్ అవేర్‌నెస్, ఇన్నోవేషన్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అంశాల నుంచి ఒక్కోదానిలో 20 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు నాలుగు మార్కులు చొప్పున మొత్తం మార్కులు 400. నెగెటివ్ మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన సమాధానానికి ఒక మార్కు కోత విధిస్తారు. ఈ పరీక్షని ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు.



ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.2000; మహిళలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 18
- **కరెక్షన్ విండో ఓపెన్:** ఏప్రిల్ 19 నుంచి 21 వరకు
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం
- **వెబ్‌సైట్:** exams.nta.ac.in/CMAT/

జాబ్ కార్నర్

హైదరాబాద్ ఎన్ఆర్‌సీలో సైంటిస్ట్‌లు

ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(హైదరాబాద్) తాత్కాలిక ప్రాతిపదికన 71 రీసెర్చ్ సిబ్బంది నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రాతపరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. తాత్కాలిక ప్రాతిపదికన ఏడాది కాలానికి ఎంపిక చేసినప్పటికీ ప్రాజెక్టు అవసరాలు, అభ్యర్థుల పనితీరు ఆధారంగా పొడిగించే అవకాశం ఉంటుంది.

రీసెర్చ్ సైంటిస్ట్: వివిధ విభాగాల్లో 20 పోస్టులున్నాయి. గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు.

- ఎమ్మెస్సీ ఇన్ జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ/ తత్సమాన కోర్సు పూర్తిచేయాలి. ఫిజిక్స్/ మేథ్స్/ జియాలజీ తప్పనిసరి సబ్జెక్టులుగా బీఎస్సీ ఉత్తీర్ణత అవసరం.
- ఎంఈ/ ఎంటెక్ ఇన్ రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్/ జియో ఇన్ఫర్మాటిక్స్ చేయాలి. ఏదైనా బ్రాంచ్‌తో బీఈ/ బీటెక్ పాసవ్వాలి.
- **ప్రాజెక్టు సైంటిస్ట్ 2-6:** ఎంఈ/ ఎంటెక్ ఇన్ అండ్ జీఐఎస్/ జియో ఇన్ఫర్మాటిక్స్/ తత్సమాన కోర్సు, బీఈ/ బీటెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్/ జియో ఇన్ఫర్మాటిక్స్ పాసవ్వాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.
- **ప్రాజెక్టు సైంటిస్ట్-బి-4:** బీఈ/ బీటెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్/ తత్సమాన కోర్సు పూర్తిచేయాలి. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.
- **ప్రాజెక్టు అసోసియేట్-1-2:** ఎమ్మెస్సీ ఇన్ రిమోట్ సెన్సింగ్/ జీఐఎస్, బీఎస్సీ పూర్తిచేయాలి.
- **ప్రాజెక్టు అసోసియేట్-2-12:** ఎంఈ/ ఎంటెక్ ఇన్ జియో ఇన్ఫర్మాటిక్స్/ తత్సమాన కోర్సు, బీఈ/ బీటెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్/ జియో ఇన్ఫర్మాటిక్స్ పాసవ్వాలి.
- ఇండస్ట్రియల్ అండ్ అకడమిక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **ప్రాజెక్టు అసోసియేట్ 27:** వివిధ భాగాల్లో ఈ పోస్టులున్నాయి. సబ్జెక్టుల స్పెషలైజేషన్‌లో తేడా ఉంటుంది. గరిష్ఠ వయసు 28 సంవత్సరాలు.
- వాటర్ రిసోర్సెస్ స్పెషలైజేషన్‌తో ఎంఈ/ ఎంటెక్(సివిల్ ఇంజనీరింగ్). బీఈ/ బీటెక్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్/ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ఉత్తీర్ణులవ్వాలి.
- ఎంఈ/ ఎంటెక్ ఇన్ రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్/ జియో ఇన్ఫర్మాటిక్స్/ తత్సమాన కోర్సు, బీఎస్సీ ఇన్ అగ్రికల్చర్ పాసవ్వాలి.
- ఓపన్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో ప్రొఫెషనల్ కోర్సు పూర్తిచేసిన వారు దరఖాస్తుకు అనర్హులు.

పోస్టులను బట్టి గరిష్ఠ వయసులో తేడాలు ఉంటాయి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు లేదు.

ఎంపిక: విద్యార్హతల ఆధారంగా దరఖాస్తుల స్క్రీనింగ్ నిర్వహించి ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తే హైదరాబాద్‌లో రాతపరీక్ష నిర్వహించి షార్ట్‌లిస్టింగ్ చేస్తారు. ఈ పరీక్షను అభ్యర్థుల షార్ట్‌లిస్టింగ్ కోసమే నిర్వహిస్తారు. దీనిలో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభ ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది. ఇంటర్వ్యూ సమాచారాన్ని అభ్యర్థుల ఈమెయిల్‌కు తెలియచేస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 8

వెబ్‌సైట్: https://www.nrsc.gov.in/

నిట్ మేఘాలయలో నాన్ టీచింగ్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేఘాలయ రెగ్యులర్ ప్రాతిపదికన ఆరు నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ఖాళీలు

1. టెక్నికల్ అసిస్టెంట్: 1
2. టెక్నీషియన్(సీఎస్ఈ): 1
3. టెక్నీషియన్(సీసీ): 1
4. టెక్నీషియన్(ఈసీఈ): 1
5. సూపరింటెండెంట్: 1
6. జూనియర్ అసిస్టెంట్: 1

అర్హత: సీనియర్ సెకండరీ(10+2), సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత.

దరఖాస్తు రుసుము: రూ.200

ఎంపిక: రాతపరీక్ష, స్కిల్‌టెస్ట్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 30

వెబ్‌సైట్: https://www.nitm.ac.in/recruitment



లిటిల్స్



పాట పాడే గాడిద

ఒక ఊరిలో బట్టలు ఉతికే ఓ వ్యక్తి ఉండేవాడు. అతడు తన పని కోసం రోజూ బట్టలను గాడిద మీద వేసేవాడు. ఎంత బరువైనా ఎత్తుకుని వెళ్లేది. పొరబాటున కూడా కింద పడేసేది కాదు. దీంతో దాని మీద బరువులు ఎక్కువ పడ్డాయే కానీ తక్కువ పడలేదు. ఆ గాడిదకు ఓ బలహీనత ఉండేది. దానికి ఆనందం వేసినా, బాధ వేసినా గట్టిగా అరిచేది. తన పాట తనకు శ్రావ్యంగా ఉండేది. తనో గొప్ప పాటలు పాడే జంతువుగా తనకు తాను గొప్పగా అనుకునేది. గాడిద తన మీద బరువు ఎక్కువైనప్పుడు అరుస్తూండేది. ఆ యజమాని కర్రతో బాది తీసుకెళ్లేవాడు. తన పాట బాగా లేదని మాత్రం ఆ గాడిద అనుకునేది కాదు. యజమాని తన మీద ద్వేషం చూపిస్తున్నాడని అనుకునేది.

ఆ గాడిద కష్టాలను చూసి ఓ నక్క వచ్చింది. గాడిదతో ఆ నక్క ఇలా అన్నది.. 'నీ కష్టం ఎవరికీ రాకూడదు. నీ గొప్పతనం నాకు తెలుసు' అన్నది. ఆ గాడిద పొంగిపోయింది. నక్కను స్నేహితుడిగా అంగీకరించింది. గాడిద పాడుతోంటే.. నక్క 'భలే స్వరం' అన్నది. దీంతో గాడిదకు ఎక్కడలేని హుషారు వచ్చింది. ఆ ఊరిలోని రైతు పొలంలో కూరగాయలు, ద్రాక్ష విరగ్గాసింది. మంచి తిండి ఉందని ఆ గాడిదను నక్క తీసుకెళ్లింది.. అది కూడా ఓ అర్ధరాత్రి పూట. ఆ చీకట్లో గాడిద, నక్క ఆ పొలంలో కలియదిరిగాయి. అందిన పండ్లను, కూరగాయలను తిని వెళ్లిపోయాయి.




నక్క తెలివైనది కాబట్టి ఆ గాడిదతో ఇలా అన్నది.. 'ఈ తోటలో ఏమి తిన్నా మనం కాలి ముద్రలు కూడా ఉండకూడదు. మనం వచ్చామని తెలిస్తే రైతు జాగ్రత్త పడతాడు' అన్నది. జాగ్రత్తగా బురదలో కాలు పెట్టకుండా ఉండేవి. రైతుకు అనుమానం వచ్చింది. ఉన్న దుంపలు, కూరగాయలు, పండ్లలో ఏదో తేడా వచ్చింది. దీంతో కాపలా ఉండాలనుకున్నాడు తోటలో. రాత్రిపూట వరకూ ఎంత తిరిగినా ఏ జంతువూ కనపడేది కాదు. దీంతో రైతుకు అర్థం కాలేదు. ఏ జంతువు వస్తుందో అని నిద్రలేకుండా ఎదురుచూసేవాడు. రైతు నిద్రపోయాక దొంగగా ఈ రెండు జంతువులు తిండి తిని వచ్చేవి.

ఒక రోజు యధావిధిగా తోటలోని కూరగాయలు తింటోంది. తనకు మధురమైన ద్రాక్ష తినాలని ఉందని గాడిద అన్నది. అక్కడ తియ్యగా ఉన్నది అన్నది. ఆ ద్రాక్ష తినగానే గాడిద పొంగిపోయింది. ఆ మధురమైన ద్రాక్ష తింటూనే పాట పాడాలనుకుంది. నక్క మాత్రం 'నీ పాట మానేయ్' అన్నది. 'నువ్వు చెప్పావు కదా.. ' అంటూ తన గొంతును సవరించుకుని అరిచింది. ఎంత అద్భుతమైన పాటనో అన్నది నక్క. గాడిద కళ్లు మూసుకుని ఒకటే గాండ్రింపు. ఆ అరుపు తట్టుకోలేక దూరంగా ఉండే రైతు పరిగెత్తుకొచ్చాడు. ఆ గాడిదను చితకబాదాడు. నక్క తప్పించుకుంది. ఆ గాడిదను బంధీచేసి యజమాని దగ్గరకు తీసుకెళ్లాడు రైతు. దానికి ఇంకో పది తగిలించు అన్నాడు. కనీసం తన పాట కూడా నచ్చలేదా? అనుకున్నది గాడిద. 'ఈ అరుపు భరించలేం. అరవకపోతే ఈ దొంగ దొరికేది కాదు' అంటూ ఆ గాడిదను రైతుతో పాటు యజమాని చితకబాదారు.



ఎంత మంది పిల్లలు ఉన్నారు

సరైన నీడ ఏది?





దారి కనుక్కోండి

డైలీ సుడోకు - 269

4				9	7			3
	2					5		7
7							9	
		4	7					2
			4		6			
1					9	6		
	1							5
2		3					1	
9			8	2				4

సుడోకు - 268 సమాధానం

2	1	6	8	9	5	3	4	7
4	7	9	6	1	3	8	2	5
3	5	8	4	2	7	1	6	9
8	4	5	7	6	1	2	9	3
6	9	3	5	4	2	7	8	1
1	2	7	3	8	9	6	5	4
7	3	2	9	5	6	4	1	8
9	8	1	2	3	4	5	7	6
5	6	4	1	7	8	9	3	2

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.